26-11Pg1exHMNWJQET.qxd:26-11Pg1exHMNWJQET.qxd 1/1/02 6:56 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
26-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 295 పేజీలు: 16 వెల: 6.50



రాష్ట్ర పండుగగా

## జగ్గన్నతోట 'ప్రభల తీర్థం'

-మంత్రి కందుల దుర్గేష్

**రాజోలు, నవంబరు 25, ప్రభాతవార్త:** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే 'జగ్గన్న తోట ప్రభలతీర్థాన్ని' రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సిఎం చంద్రబాబు సమ్మతించారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి కోనసీమ వాసులు ఈ అంశాన్ని తీసుకువచ్చి వినతి పత్రం అందించగా మంత్రి దుర్గేష్ స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు వారి పెద్ద >>2

# 3 కొత్త జిల్లాలకు పచ్చజెండా

### త్వరలో పోలవరం, మార్కాపురం, మదనపల్లె ఏర్పాటు

### రాష్ట్రంలో 26 నుంచి 29కి పెరగనున్న జిల్లాలు

### కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం.. వాసవీ పెనుగొండ మండలంగా పేరు మార్పు

### మంత్రుల కమిటీ నివేదికను ఆమోదించిన సిఎం చంద్రబాబు

### కేబినెట్ ముందుకు ప్రతిపాదనలు, అనంతరం నోటిఫికేషన్

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదాన్ని తెలియచేశారు. మార్కాపురం, మదనపల్లె జిల్లాలు, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు సిఎం నిర్ణయించారు. మంత్రులకమిటీ ఇచ్చిన నివేదికపై మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సిఎం ఈ మార్పు చేర్పులకు ఆమోదాన్ని తెలియచేశారు. ఈ నిర్ణయంతో మొత్తంగా రాష్ట్రంలో 29 జిల్లాలు ఏర్పడనున్నాయి. అలాగే కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకారం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా పెద్దహరివనం మండలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు జిల్లాల భౌగోళిక స్వరూపాన్ని పరిశీలించిన ప్పుడు, జిల్లాకేంద్రం మండల,రెవెన్యూ డిజన్ కార్యా లయాలు ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా మంత్రివర్గ ఉపసంఘం నివేదికను పరిశీలించిన తరువాత సిఎం చంద్రబాబు ఆమోదించారు.



మంగళవారం సచివాలయంలో కొత్తజిల్లాలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**పోలవరం జిల్లా**

రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటు కానుంది. రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లో రంపచోడవరం, దేవీపట్నం, వైరామవరం,గుర్తేడు,అడ్డతీగల,గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉండనున్నాయి. ఇక చింతూరు డివిజన్‌లో యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. రంపచోడవరం కేంద్రంగా కొత్తగా ఏర్పాటయ్యే పోలవరం జిల్లాలో 3.49 లక్షల జనాభా ఉంది.

**మార్కాపురం జిల్లా**

యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మార్కా >>2

నకిలీ మద్యం కేసు:

## పోలీసు కస్టడీకి జోగి రమేష్

**విజయవాడ, నవంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో వైఎస్సార్సీ నేత జోగి రమేష్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. రేపటి నుంచి 4 రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఎక్సైజ్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసులో జోగి రమేష్‌ను పోలీసులు ప్రశ్నించనున్నారు.ఈ కేసులో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావు, ఏ2గా ఉన్న అద్దేపల్లి జగన్‌మోహన్‌రావు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే మొదటి నుంచి ఈవ్యవహారం వెనుక జోగి రమేష్‌ఉన్నారని, ఆయన సమక్షంలో లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై అధికారులు ఇప్పటికే అద్దేపల్లి బ్రదర్స్‌ను >>2



మంగళవారం మంగళగిరి విద్యార్థిని కనకపుట్లమ్మను అభినందిస్తున్న మంత్రి లోకేష్

## ప్రభుత్వ బడుల్లో మరింత నాణ్యత

### నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్

### మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థినిని అభినందించిన మంత్రి లోకేష్

**విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** అందరూ రాజ్యాంగం కల్పించిన హక్కులు గురించి మాట్లాడతారు. కానీ బాధ్యతల గురించి ఎవరూ మాట్లాడరు. హక్కులతో పాటు బాధ్యతలు కూడా ముఖ్యమని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రేపటి స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థిని కూర్మాల శ్రీ కనక పుట్లమ్మను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఉండవల్లి నివాసానికి సదరు విద్యార్థినితో పాటు కుటుంబ సభ్యులను పిలిపించుకుని మాట్లాడారు. మంగళగిరి బిఆర్ నగర్ లోని మున్సిపల్ హైస్కూల్‌లో 8వ తర >>2

## పూర్వోదయ నిధులతో రాయల సీమ అభివృద్ధి

### రూ. 40 వేల కోట్లతో సీమరైతుల అభివృద్ధికి కార్యాచరణ

### 50 లక్షల ఎకరాల్లో ఉద్యానసాగు లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల్లో 18 రకాల పంటలు రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లోనే పండుతాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.దీన్ని అందిపుచ్చుకునేలా ఉద్యాన పంటలు సాగుచేసే రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పూర్వోదయ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్వోదయ స్కీంలో భాగంగా రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. రాయల సీమ, ప్రకాశం జిల్లాలో 92 క్లస్టర్ల ద్వారా రైతులకు జీవనోపాధి పెంచేలా కార్యాచరణ రూపొందించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రహదారులు, జలవనరుల ప్రాజెక్టులు, పంచాయతీ రోడ్లు లాంటి పనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు రూ.40 వేల కోట్లతో



ప్రణాళిక అమలు చేయనున్నారు. మొత్తం 5.98 లక్షల ఉద్యాన రైతులకు మరింత లబ్ది కలిగేలా ప్రణాళికపై సమీక్షించారు. అలాగే ప్రపంచ బ్యాంకు నిధులతో రాయలసీమ అభివృద్ధికి ఏయే అంశాల్లో దృష్టి సారించాలనే అంశంపై సిఎం చంద్రబాబు చర్చించారు. నీతిఆయోగ్ సిఫార్సులతో ఉమ్మడి రాయల సీమ, ప్రకాశం జిల్లాల పరిధిలోని 9 జిల్లాల్లోని హార్టికల్చర్, రహదారులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్ల వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దటం లక్ష్యంగా పెట్టుకోవాలి. సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. రాయలసీమలో మొత్తంగా 65 రకాల ఉద్యాన పంటలు పండు తుంటే.. డిమాండ్ డ్రివెన్ హార్టికల్చర్ 18 రకాల పంటలకు మంచి డిమాండ్‌ఉంది. ఈ రకాల పంట లను పండించేలా ఉద్యాన రైతులను ప్రోత్సహించాలి. అప్పుడు సీమలో ఉద్యాన పంటల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడం సులువుగా ఉంటుంది. దీనికోసం రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. రెగ్యులర్ క్రాప్స్ కంటే... భవిష్యత్తులో ప్రజల అలవాట్లకు >>2

## గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారు

### ఇప్పటికే రూ. 100 కోట్లు కేటాయించిన కేంద్రం

**విజయవాడ,నవంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారయింది. 2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణకు నిర్ణయం తీసుకుంది. కేంద్రం ముందస్తుగానే గోదావరి పుష్కరాల కోసం నిధులు కేటాయింపు జరిపినట్లు సమాచారం. ఇప్పటికే రూ 100 కోట్లను పుష్కరాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా రైల్వే శాఖ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పన కోసం రాజమండ్రి రైల్వేస్టేషన్‌కు రూ 271. 43 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రెండేళ్ల తరువాత వచ్చే గోదావరి పుష్కరాలు అత్యంత భద్రత చర్యల మధ్య నిర్వహించేందుకు ఎపి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. ఘాట్‌ల పటిష్టత, కొత్త ఘాట్‌ల ఏర్పాటు,దేవాలయాల అభివృద్ధి, ప్రాచీన దేవాలయాల జీర్ణోద్ధరణ,పుష్కర యాత్రీకుల బస కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.



మగళవారం అయోధ్యలో ఆవిష్కృతమైన 'ధర్మధ్వజం'

## అయోధ్యలో ఎగిరిన 'ధర్మధ్వజం'

### సిద్ధించిన రామభక్తుల సంకల్పం: ప్రధాని మోడీ

### కాషాయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రధాని

### ధ్వజారోహణం కొత్త యుగానికి శుభారంభం: సిఎం ఆదిత్యనాథ్

**అయోధ్య, నవంబరు 24:** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం అయోధ్యలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. ఎంతోకాలంగా వేచి చూస్తున్న రామాలయ ధ్వజారోహణం ఘనంగా జరిగింది. గర్భగుడిపై కాషాయ వర్ణంలోని ధర్మ ధ్వజాన్ని ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్, ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్‌పటేల్, సిఎం యోగి ఆదిత్యనాథ్‌తో >>2



ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

## 29 నుంచి వాయుగుండం ప్రభావం

**విజయవాడ, నవంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** నైరుతి బంగాళఖాతం, దక్షిణ శ్రీలంక సమీపంలో ఉపరితల ఆవర్తనం అల్పపీడ నంగా మారింది. ఈ అల్పపీడనం ఉత్తర వాయువ్య దిశగా ప్రయాణించి మరింత బలపడి వాయుగుండంగామారే ఆవకాశం ఉందని విశాఖపట్నం తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతంలో విస్తారంగా వర్షాలు పడే అవకాశాలున్నాయన్నారు. గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది దక్షిణ అండ మాన్, మలక్కా జలసంధివద్ద ఏర్పడిన ఆల్ప పీడనం వాయుగుండంగా మారింది. >>2
అండమాన్ ప్రాంతానికి 750 కిలో

## పత్తి రైతులకు పూర్తి భరోసా

### సిసిఐ నిబంధనల సడలింపులపై కేంద్రంతో చర్చలు వేగవంతం

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

### సత్తెనపల్లి, పేరేచెర్ల పత్తి కొనుగోలు కేంద్రాలు పరిశీలన

**సత్తెనపల్లి (పల్నాడు జిల్లా), నవంబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పత్తి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ మంత్రి మంగళవారం పేరేచెర్ల, సత్తెనపల్లిలోని సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించి, రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పత్తి తేమశాతం నమోదుతో పాటు, కొనుగోలు విధానం, యాప్ సమస్యలు, ఎల్1 నుండి ఎల్4 గ్రేడింగ్ సమస్యలపై వివరంగా పరిశీలించారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం చేస్తామని రైతులకు హామీఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రతి కిలో పత్తి కొనుగోలు అయ్యేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుంది అని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం పత్తి రైతులకు పలు కష్టాలు వర్షాలు, దిగుబడితగ్గడం, సిసిఐ కఠిన నిబంధనలు రూపంలో వచ్చాయని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో 5 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు జరిగింది. దాదాపు 8 లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల పత్తి నాణ్యత దెబ్బతింది. దిగుబడి తగ్గిన రైతులకు పైగా సిసిఐ అనేక కఠిన నిబంధనలు పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులు పెరిగాయి. ముఖ్యంగా కొత్తగా అమలు చేస్తున్న ఎల్1, ఎల్2, ఎల్3, ఎల్4 గ్రేడింగ్ విధానం రైతులకు పెద్ద భారమవుతోంది. పంటే నష్టపోయింది.. దానిపై ఇంకా నిబంధనలు పెట్టడం సరైంది కాదు. రైతులకు అన్యాయం జరగకుండా అన్ని నియమాలను పునఃసమీక్షించాలని కొద్ది రోజుల క్రితమే కేంద్రాన్ని కోరామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**కేంద్ర ప్రభుత్వంతో చర్చలు, డిసెంబరు 1 నుండి అదనపు కొనుగోలు కేంద్రాలు**

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి మంత్రి అచ్చెన్నాయుడు ఫోన్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పూర్తిగా వివరించారు. కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి, సిసిఐ చైర్మన్, ఎండీతో నేరుగా మాట్లాడి పత్తి >>2



ప్రజల సమస్యలు వింటున్న జగన్

## అవసరమైతే న్యాయ పోరాటం

### భయపడొద్దు.. నేనున్నా: ప్రజాదర్బార్‌లో జగన్

**పులివెందుల నవంబరు 25 ప్రభాత వార్త :** అధైర్య పడకండి మీకు తోడుగా నేనున్నా, సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పాలని, వచ్చే ఎన్నికల్లో గెలిచేది మనమేనని, న్యాయం కోసం పోరాటం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా దర్బారులో వైఎస్సార్సీ శ్రేణులకు తెలిపారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందులకు చేరుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి హెలిప్యాడ్ దగ్గర కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి, శాసనమండలి సభ్యులు రామ సుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఘన స్వాగతం పలికారు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయనని కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు పోరాటం చేసే దానికి సిద్ధంగా ఉన్నామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపై ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని నాయకులకు స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి, జిల్లాలోని వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిరునవ్వుతో సమస్యలు వింటూ భరోసా ఇస్తూ**

ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రజల, వైఎస్సార్సీ శ్రేణుల సమస్యలను ఓపిగ్గా వింటూ , చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ తోడుగా నేనుంటానని వారికి భరోసాఇచ్చారు. ప్రజలు ఈ సందర్భంగా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తానని, మనకు అన్యాయం జరిగితే న్యాయపరంగా ముందుకు వెళ్దామని, ఎవరు అధైర్య పడకుండా

## గోరంట్ల గురుకుల పాఠశాలలో ఆరుగురు విద్యార్థులకు అస్వస్థత

3లో

26-11pg2exHMNWJQETR.qxd:26-11pg2exHMNWJQETR.qxd 1/1/02 6:58 AM Page 1





మంగళవారం అయోధ్యలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# ఎగిరిన 'ధర్మధ్వజం'

>> కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. సీతారాముల కల్యాణం జరిగిన మార్గశిర మాసం శుక్లపంచమిరోజున అభిజిత్ ముహూర్తంలోధ్వజారోహణ కార్యక్రమం జరగడంవిశేషం. రామ్‌లల్లా ఆలయంపై ఏర్పాటుచేసిన కాషాయ ధ్వజం త్రిభుజాకారంలో 10 అడుగుల ఎత్తు, 20 అడుగుల పొడవు ఉంది. జెండాపై ఆధ్యాత్మిక ధ్వనికి ప్రతీకగా 'ఓం' అక్షరాన్ని రాముడి సూర్యవంశ వంశానికి సూచికగా 'సూర్యుడు, కశ్యప మహర్షి మందార, పారిజాత మొక్కలను కలిపి సృష్టించిన 'కోవిదార్ చెట్టు' చిహ్నాలను ఉంచారు. వాల్మీకి రామాయణం అయోధ్య కాండలోనూ ఈ జెండా గురించి ప్రస్తావన ఉందని ప్రముఖ సాంస్కృతిక వ్యవహారాల పరిశోధకుడు లలిత్ మిశ్రా గుర్తించారు. ఆ సమాచారం మేరకే ఈ జెండాను రూపొందించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోగల పారాచ్యూట్ తయారీ సంస్థ ఈ జెండాను తయారుచేసింది. సుదీర్ఘకాలం మన్నేలా పారాచ్యూట్ గ్రేడ్ వస్త్రంతో, పట్టుదారాలతో 25 రోజుల పాటు శ్రమించి దీన్ని తీర్చిదిద్దారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తయ్యిందనే దానికి సంకేతంగా ఈ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. గతేడాది జనవరి 22న ఈ ఆలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ చేశారు.

**500 యేళ్ల నాటి కల నెరవేరింది: ప్రధాని**

అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ జై శ్రీరామ్ నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. శతాబ్దాల గాయాలు, బాధలు నేడు నయమైనట్లు, 500 ఏళ్ల నాటి కల నెరవేరినట్లు తెలిపారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మధ్వజం కేవలం జెండాకాదని.. భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నామని ప్రధాని మోడీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నామని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. 2047 నాటికి దేశానికి స్వాతంత్రం వచ్చి వందేళ్లు పూర్తవుతాయని అప్పటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని మోడీ ఆకాంక్షించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోడీ అభినందనలు తెలిపారు. రామజన్మభూమి ఆలయంలో శేషావతార్ మందిరంలో మోడీ ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ప్రధాని మోడీ గర్భగుడిలో బాలరాముడికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు అయోధ్యలో ధ్వజారోహణం కొత్త యుగానికి శుభారంభమని యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రామభక్తులకు ఇది ఎంతో శుభదినమని పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణంతో అయోధ్యకు అనుసంధానం పెరిగిందన్నారు. అయోధ్య బాలరాముడి గర్భగుడిపై కాషాయ వర్ణంలోని ధర్మ ధ్వజాన్ని ఎగురవేసిన ప్రధాని మోడీకి, ఉత్తర్‌ప్రదేశ్ ప్రజల తరఫున యోగి అదిత్యనాథ్ అభినందనలు తెలిపారు.

**ప్రపంచానికి శాంతి, శ్రేయస్సును ఇచ్చిన ధ్వజం శిఖరమెక్కింది: ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్**

భారతీయుల కల నెరవేరిన రోజు అని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. రామ మందిరం కోసం ఎంతో మంది త్యాగాలు చేశారని గుర్తుచేశారు. ఈ నిర్మాణం కోసం ఎంతో మంది ఆశతో ఎదురుచూశారని, వారి సంకల్పం నేటితో నెరవేరిందన్నారు. ప్రపంచానికి శాంతి, శ్రేయస్సును వ్యాపింపజేసిన రామరాజ్య ధ్వజం ఇప్పుడు శిఖరంపై కూర్చుందని అన్నారు. ధ్వజం అనేది ఒక చిహ్నం అని పేర్కొన్నారు.

# కొత్త జిల్లాలకు పచ్చజెండా

>> పురం, కనిగిరి రెవెన్యూ డివిజన్‌తో కొత్త జిల్లాగా మార్కాపురం ఏర్పాటు కానుంది. మార్కాపురం రెవెన్యూ డివిజన్ లోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు,తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, అలాగే కనిగిరి డివిజన్ లోని హనుమంతుని పాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు కొత్తజిల్లాల్లో ఉండనున్నాయి. మొత్తం 11.42 లక్షల జనాభాతో ఈ జిల్లా ఏర్పాటు కానుంది.

**మదనపల్లి జిల్లా**

మదనపల్లి, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాల్లోని మదనపల్లె, పీలేరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా మదనపల్లి జిల్లా ఏర్పాటు కానుంది. మదనపల్లి రెవెన్యూ డివిజన్ లోని మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, ములకల చెరువు, పెద్దమండ్యం, కురబలకోట, పీటీ సముద్రం, బీకొత్తకోట, కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు మండలాలు, అలాగే పీలేరు డివిజన్ లోని సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారి పల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాలు ఉండనున్నాయి. మొత్తం 11.05 లక్షల జనాభాతో కొత్త జిల్లా ఏర్పడనుంది.

**రెవెన్యూ డివిజన్లలో మార్పు చేర్పులు**

శ్రీకాకుళం జిల్లా పలాస డివిజన్‌లోని నందిగాం మండలాన్ని టెక్కలి డివిజన్‌లో కలిపేందుకు మంత్రుల కమిటీ చేసిన సిఫార్సుకు ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని పాయకరావు పేట యలమంచిలి నియోజకవర్గాల్లోని మండలాలతో కొత్తగా నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. కాకినాడ డివిజన్‌లోని సామర్లకోట మండలాన్ని పెద్దాపురం డివిజన్‌లో విలీనం చేసేందుకు ఆమోదం తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గంలోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం, మండలాలను రాజమహేంద్రవరం డివిజన్‌లో కలపాలని నిర్ణయం తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలాన్ని ఇక నుంచి వాసవీ పెనుగొండ మండలంగా పేరు మార్చనున్నారు. బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపనున్నారు. దీంతో పాటు అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లోని మండలాలను కలుపుతూ కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది. ప్రస్తుతం కనిగిరి రెవెన్యూ డివిజన్‌లో ఉన్న మర్రిపూడి, పొన్నలూరు మండలాలను కందుకూరు రెవెన్యూ డివిజన్‌లో కలపనున్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో విలీనంచేయనున్నారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూర్, సైదాపురంలను తిరుపతి జిల్లా గూడురు డివిజన్‌లో విలీనం చేయనున్నారు. పలమనేరు డివిజన్‌లోని బంగారుపాళ్యంను చిత్తూరు డివిజన్ లో కలుపనున్నారు. సదుం, సోమల, పీలేరు, గుర్రం కొండ, కలకడ, కేవీ పల్లి, కలికిరి, వాల్మీకిపురం మండలాలతో పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది. పలమనేరు డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరు మండలాలను మదనపల్లి రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయనున్నారు. కడప జిల్లాలోని ఒంటిమిట్ట, సిద్ధవటంలను రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో కలపనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని మడకశిరను కొత్త రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయనున్నారు. కదిరి డివిజన్‌లోని ఆమడగూరు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయనున్నారు. పుట్టపర్తి డివిజన్ లో ఉన్న గోరంట్ల మండలాన్ని పెనుకొండ డివిజన్‌లో కలపనున్నారు. నంద్యాల జిల్లా డోన్ రెవన్యూ డివిజన్‌లోని బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల నంద్యాల డివిజన్‌లోని సంజామల, కొలిమిగుండ్ల మండలాలతో కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది.

**తొమ్మిది జిల్లాల్లో ఎలాంటి మార్పులూ లేవు.**

మంత్రుల కమిటీ సిఫార్సులతో కొత్తగా ఏర్పాటు చేసే జిల్లాలు, రెవెన్యూ డివిజన్లతో ప్రస్తుతం ఉన్న 17 జిల్లాల్లో మార్పు చేర్పులు చోటు చేసుకున్నాయి. మిగతా 9 జిల్లాలు విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పలనాడు, అనంతపురం జిల్లాల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. మంత్రుల కమిటీ చేసిన ఈ ప్రతిపాదనలు వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. మంత్రివర్గం ఆమోదం అనంతరం కొత్త జిల్లాల ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ల మార్పు చేర్పులపై అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది.

# పోలీసు కస్టడీకి జోగి రమేష్

>> రెండు సార్లు విచారించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఈ స్కామ్‌లో జోగి రమేష్ పాత్రపై జనార్దన్ రావు, జగన్‌మోహన్ రావు ఇచ్చిన వాంగ్మూలాలను రికార్డ్ చేశారు. ఈ పరిణామల నేపథ్యంలో జోగి రమేష్‌ను 10 రోజుల పాటు కస్టడీ కోరుతూ ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన న్యాయస్థానం 4 రోజుల పాటు విచారించేందుకు అనుమతి ఇచ్చింది.

ఎపి లిక్కర్ స్కామ్‌లో జోగి రమేష్ కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఎపి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు జోగి రమేష్ నకిలీ మద్యం గురించి వార్తలను లీక్ చేసినట్లు తేలింది. దీంతో పోలీసులు దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశారు. జోగి రమేష్ నకిలీ మద్యం తయారీకి ఆదేశించారని, ఆ సమాచారాన్ని వైఎస్సార్సీ మీడియాకు లీక్ చేశారని అధికారులు నిర్ధారించారు. జోగి రమేష్ సూచనల మేరకే తాము నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్దన్ రావు పోలీసుల ముందు అంగీకరించాడు.



మంగళవారం రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్‌కు వినతపత్రం అందజేస్తున్న దృశ్యం

# జగ్గన్నతోట 'ప్రభల తీర్థం'

>> పండుగగా జరుపు కునే సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా లక్షలాది మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే జగ్గన్న తోట ప్రభల తీర్థ మహోత్సవానికి ప్రత్యేకత ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, పర్యాటక మంత్రిగా తాను, సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ తేజస్విని పొడపాటి వేర్వేరు సందర్భాల్లో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని సిఎం దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. ఈ క్రమంలో ప్రభల తీర్థాన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సిఎం వెంటనే సమ్మతించారని స్పష్టం చేశారు. ప్రతి ఏటా కన్నుల పండువగా జరిగే ఈ ఉత్సవానికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి భక్తి పారవశ్యంలో మునిగి తేలుతారన్నారు. ఎన్నో తరాల నుండి సంప్రదాయంగా వస్తోన్న ఈ ప్రభల తీర్థం జరిగేసమయంలో పండుగ వాతావరణం నెలకొని అధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందన్నారు. వీటన్నింటితో పాటు కోనసీమ వాసుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఏకాదశ రుద్రులతో పాటు వివిధ రూపాలతో తీసుకువచ్చే జగ్గన్నతోట ప్రభల తీర్థ అద్భుత ఘట్టాన్ని అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందామని, అదే విధంగా ప్రపంచానికి చాటి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# పత్తి రైతులకు పూర్తి భరోసా

>> కొనుగోలు నిబంధనల సడలింపులు చేయాలని కోరినట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కేంద్రమంత్రి స్థాయిలో మాట్లాడి, ఒకసారి ప్రభుత్వం ఎంఎస్పీ ప్రకటించిన తర్వాత రైతుకు కొత్త నిబంధనలు పెట్టే అవకాశం ఉండకూడదు అంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న మిల్లులతో పాటు అదనంగా మరిన్ని మిల్లులు తక్షణం ఓపెన్ చేయండి అని సిసిఐ ఎండికి కేంద్ర మంత్రి రామ్మోహన్ కోరడంతో కొనుగోలు వేగవంతానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని, ప్రతిస్పందనగా సిసిఐ ఎండి నుంచి డిసెంబరు 1 నుంచి అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ చేస్తాం అన్న హామీ ఇచ్చుటినట్లు తెలిపారు. పేరేచెర్ల సెంటర్‌లో ఒక మిల్ అదనంగా, సత్తెనపల్లిలో అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ కానున్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరం తడిసిన పత్తి కారణంగా తేమ శాతం పెరగడంతో, 12 నుండి 18 వరకు తేమ ఉన్న పత్తిని కూడా సిసిఐ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు, ప్రతి రైతుకి న్యాయం జరుగుతుందనే పూర్తి హామీ ఇచ్చారు. పత్తి విక్రయం కోసం ఎవరూ ఇబ్బంది పడకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నారు. రైతులు కూడా నాణ్యమైన పంటలు పండించాలి, డిమాండ్ ఉన్న పంటల వైపు ముందుగా ప్రణాళికతో వెళ్లాలి అని సూచించారు.

# 29 నుంచి వాయుగుండం ప్రభావం

>> మీటర్ల దూరంలో ఈ వాయుగుండం కొనసాగుతోంది. రాబోయే రెండురోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా పయనించి, మరింతగా బలపడుతుంది. దీని ప్రభావంతో నవంబరు 29 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు విశాఖపట్నం తుఫాను హెచ్చరికల కేంద్రం తెలిపింది. ప్రస్తుతం ఈ వాయుగుండం మలేసియాలోని జార్జ్‌టౌన్‌కు 70 కి.మీ. దూరంలోనూ, ఇండోనేసియాలోని కుటామక్కూర్‌కు 290 కి.మీ. దూరంలోనూ, అండమాన్ నికోబార్ దీవులకు 750కి.మీ. దూరంలోనూ కేంద్రీకృతమై ఉంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## నకిలీ మద్యం కేసులో జోగి రమేష్‌కు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో జోగి రమేష్‌తో సహా ఏడుగురు నిందితులకు విజయవాడ ఎక్సైజ్ కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. నకిలీ మద్యం కేసులో వైకాంగ్రెస్ పార్టీ నేత,మాజీ మంత్రి జోగి రమేష్, అతని సోదరుడు జోగి రాము,. అద్దేపల్లి జనార్దన్‌రావుతో మరో నలుగురు నిందితు రిమాండ్ మంగళవారంతో ముగిసింది.దాంతో ఇవాళ వారిని విజయవాడ ఎక్సైజ్ పోలీసులు కోర్టులో హాజరు పరిచారు.దీంతో నిందితుల రిమాండ్‌ను డిసెంబరు 9 వరకు పొడిగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# కంగుతిన్న కర్రిగుట్టలు!

## 10 వేల మంది భద్రతా బలగాలతో రెండు మూడు నెలలపాటు ఉధృతంగా 'సెర్చ్'

## ఎన్‌కౌంటర్లలో 30 మంది పైగా మృతి

## లొంగిపోయిన కొన్ని డజన్ల మంది

**చర్ల,నవంబరు 25,(ప్రభాతవార్త):** చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన నారాయణపూర్ కాంకేర్ దంతెవాడ బీజాపూర్ సుకుమా జిల్లలో గత నాలుగు దశాబ్దాలుగా ఎదురులేని శక్తుగా ఏకచక్రాదిపత్యంతో అక్కడి ప్రభుత్వంతో పాటు జనతర ప్రభుత్వం ఏర్పాటు సామాంతర పాలన సాగించిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురౌతున్నాయి.కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టుల నిర్మూలన చివరి అంఖానికి చేరిందని చెప్పవచ్చు గత రెండేళ్ల కాలంలో మావోయిస్టుల ఏరివేతకు ప్రణాళికా బద్దంగా అడుగులు వేసింది.నక్సల్స్ ప్రభావిత జిల్లాలలో ప్రతి మూడు కిలోమీటర్ల కు ఫార్వడింగ్ ఆపరేషన్ బేస్ (ఎఫ్ ఓ బి)లను ఏర్పాటు చేసారు.ఆయా క్యాంపుల ద్వారా నిత్యం సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది.మరోవైపు మావోయిస్టు ప్రభావిత ప్రాంతలైన అబూజ్ మఢ్ నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలో వరుస సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.మరోవైపు తెలంగాణా సరిహద్దు ప్రాంతాలలో బేస్‌ల ఏర్పాటు చేసి మావోయిస్టులపై ముప్పేట దాడిచేసారు.ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్లు జరిగి అనేక మంది మావోయిస్టు కేంద్రకమిటి సభ్యులు అగ్రనేతలు మృతిచెందారు.ఉద్యమాన్ని నడిపించే ముఖ్యనేత నంబాల వంటి నాయకులు మృతిచెందారు.ఇక ఒకే ఒక్క షెల్టర్ జోన్ గా ఉన్న కర్రిగుట్టల్లో మావోయిస్టు నేతలు కేడర్ తలదాచుకోవాల్సిన పరిస్దితులు ఉత్పన్న అవ్వడంతో ఆపరేషన్ కర్రిగుట్టలు చేపట్టారు.ఆపరేషన్ కర్రిగుట్టలుమావోయిస్టులే లక్షంగా చేసుకోని కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి.కర్రిగుట్టలను టార్గట్ చేసి సిఆర్ పిఎఫ్ కోబ్రా డిఆర్జి ఎస్టిఎఫ్ బలగాలు సూమారు మూడు రెండునెలలపాటు 10 వేల మంది భద్రతా బలగాలతో భారీ ఆపరేషన్ చేపట్టింది.

కర్రిగుట్టలు 280 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం చత్తీస్‌గఢ్ తెలంగాణ రాష్ర్టాలలో విస్తరించి ఉండటం నిటారైన గుట్టల్లో సెర్చ్ ఆపరేషన్ పెద్ద సవాల్‌గా మారింది.ఆపరేషన్ జరిగిన రెండు నెలలపాటు హెలికాప్టర్లు డ్రోన్ల ధర్మల్ ఇమేజింగ్ వంటి అత్యాధుని పద్దతిలో నిఘా ఉంచి ఆపరేషన్ నిర్వహించారు. ఆ ఆపరేషన్ వేసవికాలం కావడంతో అక్కడ కూబింగ్ భద్రతా బలహాలకు సవాల్ గా మారింది.ఎంతో మంది అనార్యంపాలైనా సెర్చ్ ఆపరేషన్ కొనసాగించారు.ఎన్ కౌంటర్లో ముప్పైకి పైగా మావోయిస్టులు మృతిచెందారు.ఆపరేషన్ కొనసాగుతుండగానే పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ చేపట్టింది.కేంద్ర ప్రభుత్వం దీంతో కర్రిగుట్టల్లో ఉన్న భద్రతా బలగాలను వెనక్కి రప్పించింది.దీని వలన మావోయిస్టులకు కొంత ఉపశమనం కలిగింది.కర్రిగుట్టల్లోని గుహల్లో దాగి ఉన్న నక్సల్స్ ఇక మనుగడ కష్టతరం అని భావించి లొజగుబాటు ఉపక్రమిజచారు.మరికొందరు అనేక ధఫల్లో జరిగిన ఎన్ కౌంటర్లలో మృతిచెందగా కేంద్ర కమిటి సభ్యులు ఆశన్న మల్లోజులు రాష్ట్ర కమిటి సభ్యులు చంద్రన్న బండి ప్రకాష్ ఆజాద్ మరికొందరు ముఖ్యనేతలు వివిధ కేడర్లకు చెందిన నాయకులు సభ్యులు భారీగా లొంగిపొయారు.అయితే ఆపరేషన్ కర్రిగుట్టల సమయంలో అక్కడ బేస్ క్యాంపుల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాధ్యపడలేదు.

వర్షాకాలంలోను సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన బలగాలు సత్ఫలితాలు సాదించారు.కర్రిగుట్టలను షెల్డర్ జోన్ ఏర్పాటు చేసుకొని మరికొంత మంది మావోయి స్టులు ఉన్నారని వారిని సైతం కట్టడి చేసేందుకు నూతనంగా రెండు బేస్‌ల నిర్మాణం చేపట్టగా నూతనంగా వాజేడులో మరోబేస్‌ను ఏర్పాటుచేసింది కేంద్ర ప్రభుత్వం ఆయా బేస్‌ల ద్వారా కర్రిగుట్టల్లో సెర్చ్ ఆపరేషన్ భద్రతా బలగాలకు సులభతరం కాగా మావోయిస్టుల మనుగడ మరింత ప్రశ్నార్ధకంగా మారనుంది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 30 నాటికి మావోయిస్టు రహిత దేశం చూస్తారని ప్రకటించిన గడువులోపే మావోల అంతం తప్పగా అన్న సందేహాలు విష్లేషకుల్లో వ్యక్తం అవుతుండగా మావోల అంతం సాద్యంకాదని ఉద్యమానికి అంతం ఉండదని మారో మార్గంలో నూతన విప్లవానికి నాంది పలుకుందని మేధావి వర్గాల వాదనలు వినిపిస్తున్నారు.

# రాయల సీమ అభివృద్ధి

>> అనుగుణంగా పంటలు పండించాల్సి ఉంటుంది. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో ఉత్పత్తి, టేబుల్ వెరైటీలను పండించి ఆ పంటలకు విలువ జోడించాలి. అప్పుడే రైతులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. మైక్రో ఇరిగేషన్‌ద్వారా ఈ ఉద్యాన పంటలకు నీటిని అందించాలి. హార్టికల్చర్ జోన్లుగా తీర్చిదిద్ది ప్రోత్సాహకాలు కల్పించాలి. ఆర్గానిక్ సేద్యం ద్వారా ఉద్యాన పంటలు పండించాలి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఉద్యాన పంటలు పండిస్తే అది రైతులకు మేలు కలుగుతుంది. ఆక్వా రంగం తరహాలోనే ఉద్యాన రంగం కూడా భవిష్యత్తులో అగ్రస్థానానికి చేరుతుంది. ఈ 9 జిల్లాల పరిధిలో ప్రస్తుతమున్న 10 రకాల ఉద్యాన పంటలతో పాటు...డిమాండ్ ఉన్న మరో 8 పంటలను కూడా పండించేలా చర్యలు తీసుకోండి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**అంతర్జాతీయ మార్కెట్‌కు సీమ ఉత్పత్తులు..**

50 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల ద్వారా పెద్ద ఎత్తున రైతులకు ప్రయోజనం కలుగుతుంది. 18 ముఖ్యమైన పంటలను లక్ష్యంగా చేసుకుని వాటికి మంచి సాగు సదుపాయాలు కల్పించటం, రవాణా, లాజిస్టిక్స్, మార్కెటింగ్, కోల్డ్ చైన్‌లాంటి మౌలిక సదుపాయాలుకల్పించాలి. దుబాయ్ లాంటి ప్రాంతా లకు ఎయిర్ కార్గోద్వారా రవాణా చేయగలగాలి. దుబాయ్ నుంచి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు పండ్లను రవాణా చేసే అవకాశం ఉంటుంది. స్పెషల్ కార్గోగా ఈ పండ్లను అంతర్జాతీయ మార్కెట్లకు తరలిస్తే రైతులు, ఈ ప్రాంత భవిష్యత్ మారిపోతుంది. రాయలసీమ ప్రాంతంలో ఇంకా కవర్ కానీ గ్యాప్స్‌ను గుర్తించి అక్కడకూ నీటి సరఫరా కోసం ఎంత వ్యయం అవుతుందో అంచనా వేయండి. రాయలసీమకు మంచి రహదారులువచ్చాయి. మారుమూల ప్రాంతాలను కలు పుతూ మరికొన్ని రహదారులు రావాల్సి ఉంది. తద్వారా మార్కెటింగ్ మెరుగు పడుతుంది. ఉద్యాన పంటల సాగు మొదలుకుని మార్కెటింగ్ వరకు వివిధ ప్రాజెక్టులను చేపడుతున్నాం. ఈమేరకు మొత్తంగా రూ.14,800 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఖర్చు పెట్టబోతున్నాం. ఇందులో సబ్సిడీ రూపంలో రూ.9,000 కోట్లు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఈ విషయం రైతులకు అర్థమయ్యేలా చెప్పాలి. అరటి, చినీ, బొప్పాయి, దానిమ్మ, మామిడి, ఉల్లి, టమోటా, మిరప, నిమ్మ లాంటి వివిధ ఉద్యాన పంటలపై ఫోకస్ పెట్టాలి"అని సీఎం వివరించారు. ఈ సమీక్షలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల భూగర్భ జలాలు రాయలసీమలో మెరుగ్గా ఉన్నాయనే ప్రస్తావన వచ్చింది. హంద్రీనీవా సహా వివిధ ప్రాజెక్టుల ద్వారా నీటిని సరఫరా చేస్తుండడం వల్ల సీమలో ఉద్యాన సాగు గతంతో పోల్చుకుంటే సులభతరం అయిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అభిప్రాయపడ్డారు. పంటలు చక్కగా పండడం వల్ల ఓవైపు రైతులకు ఆదాయం రావడంతోపాటు... భూముల రేట్లు పెరిగాయని దానికి తమ ప్రాంత మైన ఉమ్మడి అనంతపుర జిల్లానే ప్రత్యక్ష ఉదాహరణ అని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక, వ్యవసాయ, హార్టికల్చర్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మోగిన పంచాయతీ నగారా

## డిసెంబరు 11,14,17 తేదీల్లో ఎన్నికలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 25:** తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగరా మోగింది. ఈ మేరకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలుల్లోకి వచ్చింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో 564 మండలాల్లో 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు మొత్తం 3 విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు ఎస్ఈసీ చెప్పారు. పంచాయతీ ఎన్నికలను డిసెంబర్ 11, 14, 17వ తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లుగా రాణి కుముదిని వివరించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని వెల్లడించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నియమావళి (కోడ్)అమల్లోకి వస్తుందని రాణి కుముదిని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1 కోటి.66 లక్షల 55వేల 186 మంది ఉన్నారు. అందులో 81లక్షల 42వేల 231 మంది పురుషులు, 85లక్షల 12వేల 455 మంది మహిళలు,ఇతరులు 500 మంది ఉన్నారు.

# ప్రభుత్వ బడుల్లో మరింత నాణ్యత

>> గతి చదువుతున్న శ్రీ కనకపుట్లమ్మ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైంది.

**నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. "రాజ్యాంగ దినోత్సవం రోజున విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహణకు సిఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరిగింది. నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్. సిఎం చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ కూడా యువశక్తి గురించి మాట్లాడుతున్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషిచేస్తున్నాం. అమ్మకు చెప్పకూడని పనులు చేయకూడదని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు విలువల విద్యాసదస్సు కార్యక్రమంలో చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తాం. విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులుగా మారాలి. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. ప్రతి ఏడాది స్టూడెంట్ మాక్ అసెంబ్లీ నిర్వహిస్తాం. మిమ్మల్ని చూసి మరో పదిమంది విద్యార్థులు స్ఫూర్తి పొందుతారు" అని మంత్రి అన్నారు. రేపటి మాక్ అసెంబ్లీలో మాకేమైనా సలహాలు, సూచనలు ఇస్తున్నారా అని మంత్రి సరదాగా వ్యాఖ్యానించారు. రేపటి కార్యక్రమానికి సిఎం, స్పీకర్ హాజరవుతున్నారని, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికకావడం పట్ల చాలా ఆనందంగా ఉందని, ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని విద్యార్థిని పేర్కొన్నారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలలో భోజనం బాగుందని తెలిపారు. మంత్రి స్పందిస్తూ.. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుచేస్తామని చెప్పారు.

**మంగళగిరి నా కుటుంబంలా మారిపోయింది**

ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి 11వ వార్డులో నివాసం ఉండే విద్యార్థిని తండ్రి రాము పుట్టుకతో దివ్యాంగుడు. ట్రై స్కూటీపై కూరగాయలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన ఇద్దరు కుమార్తెలకు తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సాయం అందిందని, తనకు రూ.6 వేల పెన్షన్ వస్తోందని విద్యార్థిని తండ్రి రాము తెలిపారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. మంగళగిరి తన కుటుంబంలా మారిపోయిందని, మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. విద్యార్థిని శ్రీ కనకపుట్లమ్మ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షి ంచారు. మంత్రి నారా లోకేష్‌ను కలవడం పట్ల విద్యార్థిని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

26-11-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
షష్ఠి రా.11.59
శ్రవణ రా.1.30,అనూరాధ కార్తె
వర్జ్యం : తె.5.40-7.20
దు.ఉ.11.33-12.18
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు. వాహనాలు, స్థలాలు, గృహం కొనుగోలు యత్నాలు సాగిస్తారు.

**వృషభం:** ప్రముఖులను కలుసుకుని ముఖ్యమైన విషయాలపై సంప్రదింపులు జరుపుతారు. మీరు చెప్పిందే వేదంగా ఉంటుంది.

**మిథునం:** శత్రువర్గం మరింత విజృంభించకుండా జాగ్రత్తలు తీసుకోగలుగుతారు. నరఘోష అధికంగా ఉంటుంది.

**కర్కాటకం:** బాధ్యతలు నెరవేర్చి ప్రశంసలు పొందుతారు. విద్యార్థులు అదిక శ్రమను కనబరచ వలసి ఉంటుంది.

**సింహం:** వివాదాలతో కన్నా సామరస్యంగా వ్యవహరించడం వల్లనే పనులు సానుకూల పడతాయి. వాహన యోగం కలదు.

**కన్య :** మరుగున పడిన సమస్యలు ఒక్కొక్కటిగా ముందుకు వస్తాయి. అయితే పరిష్కార మార్గాలు వెనువెంటనే లభిస్తాయి.

**తుల :** దూరప్రాంత ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. అపురూపమైన వస్తువులు సేకరిస్తారు. వస్త్రలాభం కలుగుతుంది.

**వృశ్చికం:** కీలకమైన వ్యవహారాలలో తీసుకునే నిర్ణయాలు, పెట్టుబడులు వంటి అంశాలు వాయిదా వేయండి.

**ధనుస్సు:** ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు. వ్యవహారాలలో పురోగతి ఉంటుంది. స్థిరాస్తిని వృద్ధి చేసుకుంటారు.

**మకరం:** ఉద్యోగంలో చికాకులు తొలగుతాయి. కారణం లేకపోయినా మనస్సు మారుమూలలో అప్రశాంతత.కాంట్రాక్టులు చివరిలో దక్కించు కొంటారు.

**కుంభం:** ప్రకటనలు లాభిస్తాయి. ప్రచార మాధ్యమాలకు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు. ప్రయాణాలు సౌకర్యంగా వుంటుంది.

**మీనం:** ఏదో సాధించాలి! ఎంతో చేయాలనే తపనను కలిగి ఉంటారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి. వస్త్రలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

26-11Pg3fVS.qxd:26-11Pg3fVS.qxd 1/1/02 7:00 AM Page 1





## మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలా కాలం తర్వాత కూడా.. ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయాత్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తుందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం (జెండా ఎగురవేయడం) కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని.. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# అన్ని సంక్షేమ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు



**సంక్షేమశాఖలకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్**

**ప్రతి విద్యార్థి బ్లడ్ శాంపిల్స్, హాస్టళ్లలో వాటర్ శాంపిల్స్ తీసుకోండి**

**: సిఎం చంద్రబాబు ఆదేశం**

**విజయవాడ, నవంబర్ 25, ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లల్లో తనిఖీలను మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు తమ విధి నిర్వహణలో భాగంగా చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లోని మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఇతర సదుపాయాలపై మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షి ం చారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లా డుతూ "సంక్షేమ శాఖ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లో పారిశుద్ధం నూటికి నూరు శాతం నిర్వహించాలి. ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరిగినా సహించేది లేదన్నారు. ఇటీవల కాలంలో హాస్టళ్లల్లో జరిగిన తప్పిదాలు మళ్లీ రిపీట్ కాకూడదు. అలాంటివి పునరావ ృతమైతే... ఏం జరిగిందని తెలుసుకునేది ఉండదన్నారు.. నేరుగా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. 20 శాతం హాస్టళ్లల్లో టాయిలెట్ల నిర్మాణం ఇంకా జరపాల్సి ఉంది. ఈ టాయిలెట్ల నిర్మాణం కోసం అవసరమైన రూ.40 కోట్లు విడుదల చేస్తాం. టాయిలెట్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.జ ఆర్వో ప్లాంట్లు, టాయిలెట్లు లేకుండా హాస్టళ్లు ఉండడం సరి కాదు. గత ప్రభుత్వం చేసిన నిరక్ష ్యం వల్ల ఇవన్నీ జరి గాయి. ఆర్వో ప్లాంట్లు లేని ప్రతి హాస్టల్లోనూ... ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. డాక్టర్లతో విద్యార్థులకు రెగ్యులర్ హెల్త్ చెకప్స్ చేయించాలి. హాస్టళ్లలోని 4.17 లక్షల మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి సమస్యలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి చికిత్సలు అందించాలి. బడుగు విద్యార్థులకు చేసే సాయాన్ని బాధ్యతగా తీసుకోవాలి. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో హాస్టళ్లు పెట్టారు. దీనికి విఘాతం కల్గించేలా అలక్ష ్యం చేస్తే ఊరుకునేదే లేదు. హాస్టళ్లల్లో పరిస్థితి పరిశీలించేందుకు క్షేత్రస్థాయి పర్యటనల చేపట్టడంతో పాటు పరిస్థితులపై నిత్యం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించుకోవాలి. సంక్షేమ రంగానికి చెందిన శాఖలన్నీ కలిపి ఉమ్మడిగా ఓ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలి. అన్ని హాస్టళ్లల్లోని విద్యార్థులకు డిజిటల్ హెల్త్ రికార్డ్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. వైద్య పరీక్షలు నిర్వహించే సందర్భంగా విద్యార్థు ల్లో ఏమైనా ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే... ఆ అనారోగ్య సమస్యలకు గల మూలాలను విశ్లేషించాలి. దానికి అనుగుణంగా వైద్యం అందేలా చూడాలి. ఏజెన్సీ ప్రాంతాల్లోని హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరిగేలా ప్రత్యేక కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇప్పించండి. బాలుర హాస్టళ్లల్లోని వారికి మగ కౌన్సిలర్ల ద్వారా... బాలికల హాస్టళ్లోని వారికి మహిళా కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునే ఆత్మ స్థైర్యంతో నిలబడగలిగేలా విద్యార్థులను తీర్చి దిద్దాలి.

## ఉద్యాన పంటలు ప్రభుత్వ ఆదాయానికి కీలక వనరులు - మంత్రి పయ్యావుల



**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** 'రాయలసీమ రైతులకు మరింత ఆదాయం పెరగాలంటే ఉద్యాన పంటల సాగును మరింత విస్తృతం చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.ఉద్యాన పంటలు ప్రభుత్వ ఆదాయానికి కీలక వనరులేనని చెప్పారు. .ఉద్యాన పంటల సమాచారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పయ్యావుల మీడియాతో మాట్లాడుతే తెలిపారు. కోనసీమలో వరి సాగు చేసే రైతుల కన్నా రాయలసీమలో ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ఆదాయం ఎక్కువ వస్తోంది.రెండు ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేసి రూ.కోట్లలో ఆదాయం పొందిన వారూ ఉన్నారు. రూ.లక్షల్లో ఆదాయం పొందిన రైతులూ ఉన్నారు. ఆర్గానిక్ పంటలతో రాబడి ఎంతో బాగుంది..తెలంగాణ,తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలను అనుకుని రాయలసీమ ఉంది. ఇది ఎంతో అనుకూలాంశం ఉద్యాన పంటల ఉత్పత్తులను ఆయా రాష్ట్రాలకు ఎగుమతి చేయవచ్చు. కొన్ని ఉద్యాన పంటలకు విదేశాల్లో ఎంతో డిమాండ్ ఉంది. ఆ పంటల సాగు చేపట్టడం వల్ల విదేశాలకు ఎగుమతి చేస్తే మంచి ఫలితాలు వస్తాయిఇప్పటికే సీమలో గతంలో ఎన్నడూ లేని స్థాయిలో సాగునీటిని అందిస్తున్నాం. ఆ నీటిని సద్వినియోగం చేసుకొని పంటలే కాదు పండ్ల తోటల పెంపకం చేపట్టాలి. అధికారులు సైతం ఈ విషయంలో అక్కడి రైతులకు అవగాహన కల్పించాలి సీమలో మరింత అభివృద్ధి జరిగేందుకు అవసరమైన అనిన వనరులూ ఉన్నాయి. ఇప్పటికే అనేక పరిశ్రమలు,కంపెనీలను ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయిస్తోంది. దీనికి తోడు పండ్ల ఎగుమతుల ద్వారా చక్కని ఆదాయం పొందొచ్చు' అని. సోమవారం ఆయన రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక,ఇతర శాఖల అధికారులతో సమావేశమయ్యారు. రాయలసీమ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు..కియా పరిశ్రమ వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లాలో జీఎస్‌డీపీ పెరిగింది. పరిశ్రమల వల్లే కాదు.

## మరో గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలి : సిపిఎం

**విజయవాడ,నవంబరు 25,ప్రభాత వార్తప్రతినిధి:** పాలనా సౌలభ్యం, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని చింతూరు, రంపచోడవరం, పోలవరం రెవెన్యూ డివిజన్‌లను కలిపి ప్రత్యేక గిరిజన జిల్లాగా ఏర్పాటు చేయాలనే తీర్మానాన్ని సిపిఐ(యం) కమిటీ ఆమోదించింది. విజయవాడలో మంగళవారం నిర్వహించిన సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సమావేశానికి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం అధ్యక్షత వహించారు. జిల్లాలు, మండలాల సరిహద్దుల పునర్విభజన కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం కొత్తగా రెండు కొత్త జిల్లాలను (మదనపల్లె, మార్కాపురం) ప్రతిపాదించినట్లు మీడియాలో వార్తలొచ్చాయి. గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చింతూరు, రంపచోడవరం, పోలవరం ప్రాంతాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దాని గురించి స్పష్టత ఇవ్వకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని కమిటీ పేర్కొంది. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న చింతూరు, రంపచోడవరం డివిజన్లు తూర్పుగోదావరి జిల్లాలో కలపాలనుకోవడం సరైంది కాదనీ.. ఈ మూడు డివిజన్‌లు ఆదివాసీ మెజారిటీ ప్రాంతమే కాదు పోలవరం మునక ప్రాంతం కూడా. దీర్ఘకాలం కొనసాగే ప్రత్యేక సమస్యలున్నాయని తెలిపింది. చింతూరు, రంపచోడవరం ఈ రెండు రెవెన్యూ డివిజన్‌లతోపాటు, పోలవరం నియోజకవర్గాన్ని కూడా కలిపి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్నది అక్కడ ప్రజల వాంఛగా ఉంది అని వివరించింది. ఆ మేరకు గతంలో సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది కాబట్టి కొత్తగా మరో గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తోందని కమిటీ పేర్కొంది. ఈ సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సిమ్‌కార్డులు దుర్వినియోగమైతే కఠిన చర్యలు : టెలికాం శాఖ

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** మొబైల్ వినియోగదారులకు టెలికం శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. తమ పేరుతో ఉన్న సిమ్ కార్డుల దుర్వినియోగం జరిగితే అందుకు వినియోగదారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. సైబర్ మోసాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సిమ్ కార్డులను వాడినట్లు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తమ గుర్తింపుతో అనుసంధానమైన సిమ్ కార్డులు, పరికరాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఐఎంఈఐ నంబర్లను మార్ఫింగ్ చేసిన ఫోన్లను వాడకూడదని కోరింది.

## హోంగార్డు అసభ్య ప్రవర్తన - సస్పెన్షన్ వేటు

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** హోం గార్డ్ (304) బి.అజయ్ కుమార్ అసభ్య నృత్యాలు చేస్తూ అనుచిత ప్రవర్తన కలిగి పోలీస్ శాఖ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించడంతో అతడిపై క్రమశిక్షణ చర్యలకు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో పాల్గొనవలసిన హోం గార్డ్ అసభ్య నృత్యాలు చేస్తూ ఆ వీడియోలు సామాజిక మాధ్యమాల వేదికగా విస్తృతంగా వ్యాప్తి చేయడంతో ఆ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. వాటిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఆ వీడియోల ద్వారా ప్రచురితమవుతున్న వార్త నిజ నిర్ధారణ కావడంతో మంగళవారం హోం గార్డు అజయ్ కుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి పోలీస్ సిబ్బంది, అధికారుల ప్రవర్తన పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచేలా ఉండాలి కానీ అప్రతిష్టకు గురి చేసేలా ఎవరు వ్యవహరించినా వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడేదిలేదని, మంచి విధి నిర్వహణ కనపరిస్తే ఏ విధంగా అభినందిస్తామో, అలాగే విధుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరించినా అంతే కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ హెచ్చరించారు.

# మొదటి మూడురోజులు ఎలక్ట్రానిక్ డిప్‌ద్వారానే 'వైకుంఠ'దర్శన టోకెన్లు జారీ

**- రేపటి నుండి ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం - జనవరి 2 నుండి 8 వరకు సాధారణ సర్వదర్శనం - ఆ పదిరోజులు ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు**

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి మొదటిమూడురోజులు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారానే టిటిడి టోకెన్లు జారీచేస్తుంది. డిసెంబర్ 30,31, 2026 జనవరి 1వతేదీ దర్శన టోకెన్ల కోసం ఈనెల 27వతేదీ (రేపు)గురువారం నుండి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు డిసెంబర్ 1వతేదీ వరకు అవకాశం కల్పించింది. జనవరి 2వతేదీ నుండి 8వరకు పూర్తిగా ఎలాంటి టోకెన్లు, టిక్కెట్లు లేకున్నా సాధారణ సర్వదర్శనంలో వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ నుండి భక్తులను అనుమతించి వైకుంఠమార్గం దర్శనం చేయిస్తారు. డిసెంబర్ 30వతేదీ నుండి జనవరి 8వరకు పదిరోజులు పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఎస్ఎస్‌డి టోకెన్లు జారీని నిలుపుదలచేశారు. ఆన్‌లైన్‌లో కుటుంబసభ్యులకు 1+3 విధానంలో టోకెన్లు నమోదు చేసుకోవడానికి టిటిడి అవకాశం కల్పించింది.

**-రేపటి నుండి ఆన్‌లైన్‌లో డిప్ నమోదు:** మొదటిమూడురోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 27వతేదీ ఉదయం 10గంటల నుండి డిసెంబర్ 1వతేదీ సాయంత్రం 5గంటల వరకు టిటిడి వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్://టిటిడిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్//,మొబైల్‌యాప్ యాప్స్.ఆపిల్.కామ్/ఇన్/యాప్/టిటిడిదేవస్థానమ్స్/,వాట్సాప్‌లో ఏపి ప్రభుత్వబాట్‌లో టిటిడి ఆలయాల విభాగంలో ఎలక్ట్రానిక్ డిప్‌కు వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. డిసెంబర్ 2వతేదీ మధ్యాహ్నం 2గంటలకు ఎలక్ట్రానిక్ డిప్ వివరాలు భక్తులకు అందించబడతాయి.

**-వాట్సాప్‌లో నమోదుకు:** వాట్సాప్‌బాట్‌ద్వారా ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకునే భక్తులు ఏపి గవర్నమెంట్ సర్వీసెస్ నంబ్ 9552300009కు ముందుగా గోవింద, హాయఅని మెసేజ్ చేయాలి. ఆ తరువాత ఆంగ్లం, తెలుగుభాషలను సెలక్ట్ చేసుకోవాలి. ఇంగ్లీష్‌కోసం ఇన్ అని, తెలుగుకోసం టిఇ అని జవాబివ్వాలి.అనంతరం డిసెంబర్ 30,31,జనవరి 1వతేదీల్లో దర్శనం కావాల్సిన రోజును లేదా మూడురోజులను ప్రయారిటీగా ఎంపిక చేసుకోవచ్చు. తరువాత భక్తులు ఆధార్‌కార్డులో ఉన్న మేరకు పేరు, వయస్సు, లింగం,ఆధార్‌నంబర్, మొబైల్‌నంబర్‌ను నమోదు చేయాలి. వివరాలను సరిచూసుకుని సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.

**-మొదటి మూడురోజులు ఎస్ఇడి ,శ్రీవాణి రద్దు:** వైకుంఠద్వార దర్శనాల్లో మొదటి మూడురోజులు డిసెంబర్ 30,31,జనవరి 1తేదీల్లో ఎస్ఇడి, శ్రీవాణి ,ఇతర ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. జనవరి 2నుండి 8వరకు ఎస్ఇడి, శ్రీవాణి ఆన్‌లైన్‌లో జారీచేస్తారు. కాగా స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు. ఎలాంటి సిఫార్సులేఖలు స్వీకరించారు.

**-ఆన్‌లైన్‌ద్వారా దాతలకు దర్శనాలు:** కోటిరూపాయలు ఆపై విరాళమిచ్చిన దాతలకు వారి కుటుంబసభ్యులకు డిసెంబర్ 30నుండి జనవరి 8వరకు రోజుకు 125మందికి, లక్షరూపాయల నుండి

99లక్షలు రూపాయల వరకు విరాళం ఇచ్చినదాతలకు డిసెంబర్ 30,31న వెయ్యిమందికి ,

జనవరి 1నుండి 8వరకు రోజుకు రెండువేల మందికి దర్శనం కల్పించనున్నారు. వీరు కూడా ఆన్‌లైన్‌లోనే అప్లికేషన్‌లో డిసెంబర్ 5వతేదీ విడుదల చేస్తారు.

## దుష్టచతుష్టయం కుట్రతోనే విచారణకు పిలిచారు

**- పరకామణి చోరీకేసులో ఎలాంటి సంబంధంలేదు :టిటిడి మాజీ ఛైర్మన్ భూమన ఆగ్రహం**

**తిరుపతి,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** 2023లో తిరుమల పరకామణిలో జరిగిన చోరీ కేసులో తదనంతరం పరిణామాలతో తనకెలాంటి సంబంధం లేదని,ఈ కేసులో తనను ఇరికించాలని దుష్టచతుష్టయం ప్రయత్నిస్తోందని టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఈ కేసులో ఇరికించేందుకు కుట్ర జరుగుతోందని అన్నారు. టిటిడి పరకామణి చోరీ కేసు దర్యాప్తులో భాగంగా రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతో సిఐడి అధికారులు విచారణ చేస్తున్న విషయం విదితమే. ఇందులోభాగంగా మంగళవారం విచారణకు రావాలని ఉదయం ఆయన నివాసంలో సిఐడి అధికారులు నోటీసులిచ్చారు. సాయంత్రం 3.30గంటలకు తిరుపతి పద్మావతి విశ్రాంతి గృహంలో సిఐడి విచారణకు హాజరు కావడానికి ముందు న్యాయవాదితో కలసి భూమన మీడియాతో మాట్లాడారు. పరకామణిలో డాలర్ల చోరీ కేసులో దర్యాప్తు వేగవంతంగా సాగుతున్న పరిణామాల్లో భూమన హాజరయ్యారు.



సిఐడి విచారణకు ముందు మీడియాతో భూమన

## కర్నూలు - విజయవాడ కొత్త రైలు

**- రైల్వే మంత్రికి రాష్ట్ర మంత్రి టిజి భరత్ వినతి**

**విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన విధంగా పూర్తి సహకారం అందించాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ చెప్పారు. ఢిల్లీలో మంగళవారం కేంద్ర మంత్రిని కలిసినట్లు టిజి భరత్ కలిశారు. పారిశ్రామిక లాజిస్టిక్‌లను బలోపేతం చేయడానికి, రాష్ట్ర ప్రధాన పారిశ్రామిక పార్కుల పోటీతత్వాన్ని పెంచడానికి ఓర్వకల్, శ్రీ సిటీ వద్ద రైల్వే సైడింగ్‌ల విషయంపై ఆయనతో చర్చించినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు టిజి భరత్ పేర్కొన్నారు. అంతేకాకుండా కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు, వ్యాపార వర్గాలకు రైలు సౌకర్యం ఉండటం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయనకు వివరించినట్లు తెలిపారు. దీనిపై కర్నూలు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

## ప్రవాసాంధ్రుల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధ్యేయం

**: మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**సచివాలయం,నవంబర్ 25,ప్రభాతవార్త :** మయన్మార్ సైబర్ క్రైమ్ ముఠాల చెర నుండి విముక్తి పొంది,స్వదేశానికి తిరిగివచ్చిన భారతీయులకు ఏపి ప్రభుత్వం భరోసా కల్పించిందని,మయన్మార్ నుండి 370మంది భారతీయులతో కూడిన మూడు ప్రత్యేక విమానాలు ఢిల్లీచేరుకోగా అందులో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ,విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన 43మంది బాధితులను స్వస్థలాలకు చేర్చామని రాష్ట్ర సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ,

ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

# తిరుమల సమాచారం

## గోవిందుని సారెకు తిరుపతిలో పూజలు



**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** సిరులతల్లి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్టపురాణి పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరిదైన పంచమీతీర్థం రోజు శ్రీవారి నుండి సారేను పంపడం ఆనవాయితీ. ఈ సారేను టిటిడి అధికారులు భక్తిశ్రద్ధలతో తలపై పెట్టుకుని కాలినడకన ఆధ్యాత్మిక నగరం తిరుపతి అలిపిరి నుండి నగరవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళతారు. ఆ సమయంలో సారెకు తిరుపతివాసులు భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికి కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకుంటారు. మంగళవారం ఉదయం అలిపిరి మీదుగా తిరుపతిలోని బజారువీధి, గాంధీరోడ్డు, గోవిందరాజ స్వామి ఆలయ ఉత్తరమాఢవీధి, బండ్లవీధి, నెహ్రూవీధి,టిపి ఏరియా మీదుగా సాగిన పద్మావతి అమ్మవారి సారెకు రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, కొట్టేసుబ్రమణ్యంరెడ్డి, జేజిరెడ్డి, పొన్నాల సుధాకర్ ,మహిళలు స్వాగతం పలికి సారేతో కలసి ఊరేగింపుగా వెళ్ళారు. అత్యంత భక్తిశ్రద్ధలతో తిరుపతిలో భక్తివాతావరణం ఉట్టిపడింది.


## శ్రీవారి నుండి దేవేరి పద్మావతికి సారె



**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియు గప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి నుండి దేవేరి తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారికి సంప్రదాయంగా పంచమితీర్థంరోజు సారేను సమర్పించడం ఆనవాయితీ. అత్యంత పవిత్రమైన పంచమి ఘడియల్లో మంగళవారం మధ్యాహ్నం తిరుచానూరు పద్మపుష్కరిణిలో జరిగిన పంచమీతీర్థం మహోత్సవానికి వేకువజామున 2.30గంటలకు తిరుమలేశుని ఆలయం నుండి సాంప్రదాయంగా సారేను తీసుకెళ్ళారు.. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం విమానప్రాకారంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గర్భాలయంలో శ్రీవారి వక్షస్థల లక్ష్మీ అమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం చేపట్టారు. ఉదయం 4.30గంటలకు తిరుమల ఆలయం నుండి పసుపు, కుంకుమ, 51పెద్దలడ్డూలు, వడలు, దోసెలు, ప్రసాదాలు, తులసి, పట్టువస్త్రాలు,ఆభరణాలు సారే మంగళవాయిద్యాల నడుమ గజరాజులతో కలసి ఊరేగింపుగా మొదలైంది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, జెఇఒ వీరబ్రహ్మాం, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ దంపతులు,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ తదితరులు కాలినడకన సారేను తిరుపతి నగర వీధుల మీదుగా తిరుచానూరుకు చేర్చారు. తిరుచానూరు పసుపుమండపం వద్ద భక్తులు భక్తితో సారేకు కర్పూరహారతులిచ్చారు. అనంతరం పద్మావతిఅమ్మవారి ఆలయంలోనికి చేర్చి ఆ తరువాత పంచమీతీర్థంకు తీసుకెళ్ళారు.

## పద్మపుష్కరిణిలో పంచమీతీర్థం





**తిరుచానూరుత్రిరుపతి,ప్రభాతవార్తప్రతినిధి:** అలిమేలుమంగమ్మ తిరుచానూరు పద్మావతిఅమ్మవారు అవతరించిన పంచమి తిథిన కార్తీకబ్రహ్మోత్సవాల్లో చివరిదైన పంచమీతీర్థం మంగళవారం ఉదయం పద్మపుష్కరిణిలో అత్యంతం వైభవంగా జరిగింది. శుభముహూర్తాన మధ్యాహ్నం 12.10గంటలకు అమ్మవారి చక్రస్నానం ఘట్టం వేడుకగా ముగిసింది. అదే సమయంలో అసంఖ్యాకంగా పుష్కరిణిలోకి వేంచేసిన భక్తులు తన్మయత్వంతో పద్మావతిదేవి నమోనమ: నామస్మరణలతో పుణ్యస్నానాలాచరించారు. తిరుచానూరు ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందింది. లక్షలాదిమంది భక్తులు సమూహంలో అమ్మవారి పంచమీతీర్థం మహోత్సవం అత్యంత ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం వెనుక టిటిడి,పోలీసు,విజిలెన్స్ ప్రణాళికలు అమలుచేయడం జరిగింది. వేకువజామున నుండి భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మాం, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపుఎస్పీలు రవిమనోహరచారి, నాగసుబ్బన్న, డిఎస్పీలు, విజిలెన్స్ అధికారులు, పోలీసులు విశేషంగా కృషి చేసి భద్రత నిర్వహించారు. ఉదయం పద్మావతిఅమ్మవారి ఉత్సవమూర్తి పల్లకీలో ఆలయ మాఢవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. మెల్లగా పుష్కరిణికి చేరుకున్న అమ్మవారికి విశేషంగా స్నపపతిరుమంజనం అభిషేకించారు. అమ్మవారికి అలంకరించిన సువాసనలు పుష్పాలు, సుగందపరిమళద్రవ్యాలుతో పుష్కరిణిలో భక్తులు పుణ్యస్నానాలాచరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ఆలయ అర్చకులు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధికారులు, బోర్డు సభ్యులు, భక్తులు పుణ్యస్నానాలాచరించి ముకిని పొందారు. నేడు పుష్పయాగం జరగనుంది.

# గోరంట్ల గురుకుల పాఠశాలలో ఆరుగురు విద్యార్థులకు అస్వస్థత

**- వంటగదిలో కుళ్లిన కూరగాయలు, ఎలుకలు న- అందుబాటులో లేని ప్రిన్సిపల్ - బాధ్యులపై కఠిన చర్యలకు మంత్రి సవిత ఆదేశాలు**



ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న విద్యార్థులు

**గోరంట్ల నవంబర్ 25 ప్రభాతవార్త** కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోలేక చదువుపై ఉన్న మమకారంతో రాజీ పడలేక చదివి భవిష్యత్తుకు మంచి మార్గం అని భావించి ప్రాంతం ఏదైనా దూరం ఎంత ఉన్న మాకు చదివే ముఖ్యమని భావించిన పేద గిరిజన విద్యార్థులు గురుకుల పాఠశాలలో చేరితే అక్కడ సిబ్బంది నిర్లక్ష్యమో, లేక నాసీ రకం వంటలో ఇలా ఏదో ఒక సమస్య వల్ల ఆ పేద విద్యార్థులకు శాపంగా మారుతుందని గోరంట్ల గురుకుల పాఠశాల విద్యార్థుల పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది.ఇందుకు నిదర్శనమే మంగళవారం మధ్యాహ్నం ఆ గిరిజన విద్యార్థులు తిన్న పప్పు అన్నం వల్ల ఆరు మందికి పైగా విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటన నిదర్శనంగా తెలుస్తోంది. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ హుటాహుటిన స్పందిస్తూ పిల్లల ఆరోగ్యం పై వైద్యాధికారులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ఈ సంఘటనకు కారకులైన వ్యక్తులపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సైతం ఆదేశించినట్లు "ప్రభాత వార్త "కు మంత్రి తెలియజేశారు. ఈ సంఘటనలు కళ్యాణదుర్గం ప్రాంతంలోని వర్లీ గ్రామానికి చెందిన 8వ తరగతికి చెందిన జాహ్నవి, అనంతపురం రూరల్ ప్రాంతానికి చెందిన ఆరవ తరగతి విద్యార్థి భానుప్రియ లతోపాటు వైష్ణవి, జైష్ణవి, ఎం దీపిక, జైష్ణవి, ఆర్ దీపిక తదితర విద్యార్థులకు మంగళవారం మధ్యాహ్నం తిన్న భోజనం వల్ల అస్వస్థకు గురై గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందారు.అయితే ప్రధానంగా గత మూడు నెలల క్రితం నూతన ప్రిన్సిపాల్ వచ్చిన నాటి నుంచి ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని ఆమె ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటూ వస్తు వెళుతోందని, ముఖ్యంగా ప్రతిరోజు .

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.

**e-Tender Notice**

The APEPDCL invites e-Tender for the work of Construction of new office building for accommodating Rajamahendravaram Rural Division, Sub-division and ERO-Rural of Operation Circle, Rajamahendravaram from the registered GST Contractors. Further details can be viewed in **www.apeprocurement.gov.in**. Contact Phone No: **0891-2582107**.


Advt-117 **Sd/- Chief General Manager/OCS & Civil**

నిన్ను నీవు మోసగించుకున్నంతగా ఇంకొకరెవరూ నిన్ను మోసగించరు.

-గోథె

# 'సర్' ప్రకంపనలు

'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ వంటి మీద జెర్రిలు పాకుతున్నాయి. నిన్నగాక మొన్న ఎన్నికల కమిషన్‌పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిల పడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడుతున్నాయి. బ్యాలెట్ బాక్స్‌లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్నికల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ ప్రక్రియలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పించేవారు. వారు వీరుగా, వీరు వారుగా అధికార విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. బీహార్‌లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ పార్టీ విపరీతంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్‌లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో 'ఓట్ చోరీ' ర్యాలీకి సిద్ధమవుతున్నాయి. డిసెంబరు 14న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ ర్యాలీ నిర్వహించే ఏర్పాట్లు చేస్తోంది. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూభావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి. కర్ణాటక నుంచే బిజెపి 'ఓట్ చోరీ'కి మద్దతు ఇస్తోందని, తాజాగా బీహార్ ఎన్నికల ఫలితాలు 'ఓట్ చోరీ' ప్రభావమేనని కాంగ్రెస్ తమ పార్టీ శ్రేణుల్లో నమ్మకం కలిగించింది. కర్ణాటక కాంగ్రెస్ 1.12కోట్ల సంతకాలు సేకరించగా పంజాబ్,కాంగ్రెస్ యూనిట్ 27 లక్షల సంతకాలను సేకరించి పార్టీకి సమర్పించింది. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్‌పై రుసరుసలాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. బీహార్‌లో 'సర్' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెస్ ఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర్' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎల్‌ఓలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. వివిధ రాష్ట్రాల్లో చేపట్టిన ఎస్‌ఐఆర్ ప్రక్రియ బిఎల్‌ఓల పాలిట మృత్యుపాశంలా తయారయ్యిందని కాంగ్రెస్ జాతీయ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా ఇసి నిర్ణయాలపై ఆరోపించారు. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటేన్ ఘసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా ఏరివేతలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పుడీ కార్యక్రమం వలన పశ్చిమబెంగాల్‌లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డాయి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్‌లో ఉండేవారి పత్రాలను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీలించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రే షన్‌తో బెంగాల్ పోలీసులు సతమతమవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించిన ప్పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడలాంటి ఎన్నో బయ టపడి పత్రాలన్నీ నకిలీవని తేలుతున్నందున ఎంతోమంది బంగ్లాదేశీయులు ఇక్కట్ల పాలవుతున్నారు. తాత్కాలికంగా నైనా ఆ వారికి భద్రత కల్పించడం పోలీసులకు అంతే తేలికైన పనిలా లేదు. ఎస్‌ఐఆర్ కారణంగా అసాధారణ వలస దారులను పట్టుకోవడం సాధ్యమౌతోంది.



జీవితంలో స్వయంగా పైకి వెళ్లినవాడు వినమ్రంగా ఉంటాడు. అణుకువగా జీవించేవాడే పైకి వెళ్లగలడు.

షేక్స్పియర్



జీవితం ఒక తరంపాటే ఉంటుంది. మంచిపేరు చిరకాలం ఉంటుంది.

ఎమర్సన్

# చట్టం ముందు అందరు సమానులే

**జాతీయ న్యాయ దినోత్సవం, న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల్లో అవగాహనను పెంపొందించే వేదికగా మారింది. చట్టం ముందు అందరూ సమానము అన్న రాజ్యాంగ స్ఫూర్తిని సమాజం సార్థకంగా ఆచరించేటపుడు ఈ దినం నిజమైన ఉద్దేశ్యం నెరవేరుతుంది. ప్రజలకు న్యాయం చేరేటట్లు, న్యాయ సహాయం అందుబాటులో ఉండేటట్లు వ్యవస్థ కృషి చేస్తూనే ఉండాలి. జాతీయ న్యాయ దినోత్స వం మన దేశంలో చట్టపరమైన చైతన్యాన్ని పెంపొందిం చేందుకు ఒక విలువైన సందర్భం. న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి, చట్టంముందు సమానత్వం అమ లులో ఉండాలి, న్యాయస్ఫూర్తి సామాజిక జీవనంలో ప్రతి ఫలించాలి ఇవి ఈదినం ఇచ్చే ప్రధాన సందేశాలు. రాజ్యాంగ విలువలను మనం మన జీవనంలో ఆచరిస్తూ, న్యాయా నికి గౌరవం చూపుతూ సమాజంలో న్యాయం మరియు సమానత్వం పెంపొందించే ప్రయత్నం కొనసాగిం చినప్పుడే ఈ దినోత్సవం నిజమైన అర్థాన్ని పొందుతుంది.**

సొప్పరి నరేందర్

మన భారతదేశంలో న్యాయవ్యవస్థ రాజ్యాంగ వ్యవస్థ ఎంతో ముఖ్యమైనవి. ఈ వ్యవస్థలు భారతీయ ప్రజలకు అవగాహన పెరిగే అవకాశాన్ని ఇస్తుంది. సమాజంలో హక్కులు, బాధ్యతలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. ఈ రోజు విద్యార్థులు, యువత, సామాన్యులు, చట్టం, న్యాయం, సమానత్వం రాజ్యాంగ విలువలపై ప్రయోగాత్మకంగా ఆలోచించాలి. న్యాయవాదులు, న్యాయసంస్థలు ఈ రోజును వినియోగించి చట్టం ముందు అందరూ సమానత్వం అనే సందేశాన్ని వినిపించాలి. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయం జరగకూడదన్న సూత్రమే న్యాయవ్యవస్థకు పునాది. రాజ్యాంగం అనేది కేవలం న్యాయవాదుల పత్రం కాదు ఇది జీవితానికి వాహనం,దాని స్ఫూర్తి ఎల్లప్పుడూ యుగ స్ఫూర్తి. స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థంగా నవంబర్ 26 న భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఇది 1949 లో కొత్త శకానికి నాంది పలికిన చారిత్రాత్మక సంఘటన. 76వ వార్షికోత్సవాన్ని సూచించడం జరుగుతుంది. ఈ రోజును జాతీయ న్యాయ దినోత్సవం లేదా జాతీయ రాజ్యాంగ దినోత్సవం అని కూడా పిలుస్తారు, దీనిని భారత రాజ్యాంగం గురించి అవగాహన పెంచడానికి కూడా జరుపుకుంటారు. రాజ్యాంగ నిర్మాతల సహకారాన్ని గుర్తించి గౌరవించడానికి రాజ్యాంగం కల్పించే ప్రముఖ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది. 1949లో ఈ రోజున భారత రాజ్యాంగంఆమోదించబడింది ఇది జనవరి 26, 1950న అమలులోకి వచ్చింది. భారత దేశంలో న్యాయ వ్యవస్థ ముందు పెండింగ్ కేసుల సంఖ్య ఇంకా భారీగా ఉంది. ప్రజలలో చట్టపరమైన అవగాహన ఇంకా పూర్తిగా లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలు సరిగా జరగకపోవడం ఒక విషయం. న్యాయ సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వారి వినియోగంపై కూడా దృష్టి అవసరం పెట్టాలి. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగసభ భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించింది. ఇది జనవరి 26, 1950న అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ దినోత్సవం రాజ్యాంగం,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగాపెట్టుకుంది. ముసాయిదా కమిటీ ఛైర్మన్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్‌ను భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పిగా పరిగణిస్తారు. ఆయనను భారతరాజ్యాంగ పితామహుడు అని కూడా పిలుస్తారు. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ సభ్యులు రూపొందించారు. రాజ్యాంగం అనేది భారత ప్రభుత్వం లిఖిత సూత్రాలు. ఇది ప్రభుత్వం దేశ పౌరుల ప్రాథమికరాజకీయ సూత్రాలు, విధానాలు, హక్కులు, నిర్దేశక సూత్రాలు, పరిమితులు విధులను రూపొందిస్తుంది. భారత రాజ్యాంగం దేశాన్ని సార్వభౌమ, లౌకిక, సోషలిస్ట్ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటిస్తుంది. ఇది దాని పౌరుల సమానత్వం, స్వేచ్ఛ న్యాయాన్ని నిర్ధారిస్తుంది. ప్రవేశిక అనేది భారత ప్రజల లక్ష్యాలు ఆకాంక్షలను నమోదు చేసే ఒక సంక్షిప్త ప్రకటన. భారత రాజ్యాంగం ఇలా చెబుతోంది భారతదేశ ప్రజలమైన మేము, భారతదేశాన్ని సార్వభౌమ,



లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటు చేయాలని,దాన్ని పౌరులందరికీ న్యాయం, సామాజిక, ఆర్థిక రాజకీయ స్వేచ్ఛ, ఆలోచన, వ్యక్తీకరణ, నమ్మకం, విశ్వాసం,ఆరాధన స్వేచ్ఛ, హోదా, అవకాశాల సమానత్వం, వారందరిలో సోదరభావాన్ని పెంపొందించడం, వ్యక్తి గౌరవాన్ని దేశం ఐక్యత సమగ్రతను నిర్ధారించడం. 1949 నవంబర్ ఇరవై ఆరవ రోజున మన రాజ్యాంగ సభలో ఈ రాజ్యాంగాన్ని ఇందుమూలంగా స్వీకరించి, అమలు చేసి మాకు మేము ఇచ్చుకుంటున్నాము. రాజ్యాంగాన్ని అనేక వనరుల నుండి తీసుకోబ డింది,అయితే భారతదేశ అవసరాలు పరిస్థితులకు అత్యం త ప్రాముఖ్యత ఇవ్వబడింది. బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించే ముందు 60కి పైగా దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేశారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా అంబేద్కర్ ఆలోచనలను వ్యాప్తి చేయడానికి మంత్రిత్వ శాఖలు విభాగాలు ఏడాది పొడవునా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. నవంబర్ 25, 1949న రాజ్యాంగ సభ తన కార్యకలాపాలను ముగించే ముందు అంబేద్కర్ ఒక హృదయ స్పర్శి ప్రసంగం చేశారు. ఇది భవిష్యత్తు కోసం మూడు హెచ్చరికలతో ముగిసింది. మొదటిది ప్రజాస్వామ్యంలో ప్రజా నిరసన స్థానం గురించి. పౌర అవిధేయత, సహాయ నిరాకరణ, సత్యాగ్రహ పద్ధతులను వదిలివేయాలి అని ఆయన అన్నారు, రెండవ హెచ్చరిక ఆలోచన లేకుండా సమర్పించడం గురించి చర్చించింది. ఆకర్షణీయమైన అధికారం, మతంలో భక్తి అనేది ఆత్మ మోక్షానికి మార్గం కావచ్చు, కానీ రాజకీయాల్లో భక్తి లేదా హీరో ఆరాధన అనేది అధోకరణానికిచివరికి నియంతృత్వానికి ఖచ్చితంగా మార్గం అని అంబేద్కర్ అన్నారు. భారతీయ సమాజంలో అసమానత సోపానక్రమం ఇప్పటికీ పాతుకుపోయినందున భారతీయులు రాజకీయ ప్రజాస్వామ్యంతో సంతృప్తి చెందకూడదని ఆయన చివరి హెచ్చరిక. మనం దానిని ఎక్కువ కాలం నిరాకరిస్తూనే ఉంటే మన రాజకీయప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేస్తాము. భారత రాజ్యాంగం ఇప్పుడు ప్రతి భారతీయుడికి అర్థమయ్యేలా ఉంది, వారు ఏ భాష లేదా మాండలికం మాట్లాడినా. విదేశాంగ మంత్రిత్వ శాఖ అన్ని విదేశీ భారతీయ పాఠశాలలను నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని ఆదేశించింది. రాజ్యాంగాన్ని ఆ దేశ స్థానిక భాషలోకి అనువదించి వివిధ అకాడమీలు, గ్రంథాలయాలు, ఇండాలజీ ఫ్యాకల్టీలకు పంపిణీ చేయాలని రాయబార కార్యాలయాలను ఆదేశించింది. వాస్తవానికి, అధికారికంగా భారతదేశంలో 22 కంటే ఎక్కువ భాషలుమాట్లాడబడుతున్నాయి. భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశంగా వాస్తవానికి రాజ్యాంగంలో తన పౌరుల హక్కులను వివరించింది, దానిని ఎల్లప్పుడూ తదనుగుణంగా పాటించాలి. అందువల్ల ప్రతి పౌరుడు తమ హక్కులను తెలుసుకోవాలి. భారత రాజ్యాంగ ఆవిష్కరణ వార్షికోత్సవంగా ఆవిర్భవించిన జాతీయ న్యాయ దినోత్సవం, న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల్లో అవగాహనను పెంపొందించే వేదికగా మారింది. చట్టం ముందు అందరూ సమానము అన్న రాజ్యాంగ స్ఫూర్తిని సమాజం సార్థకంగా ఆచరించేటపుడు ఈ దినం నిజమైన ఉద్దేశ్యం నెరవేరుతుంది. ప్రజలకు న్యాయం చేరేటట్లు, న్యాయ సహాయం అందుబాటులో ఉండేటట్లు వ్యవస్థ కృషి చేస్తూనే ఉండాలి. జాతీయ న్యాయ దినోత్సవం మన దేశంలో చట్టపరమైన చైతన్యాన్ని పెంపొందించేందుకు ఒక విలువైన సందర్భం. న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి, చట్టంముందు సమానత్వం అమలులో ఉండాలి, న్యాయస్ఫూర్తి సామాజిక జీవనంలో ప్రతిఫలించాలి ఇవి ఈదినం ఇచ్చే ప్రధాన సందేశాలు. రాజ్యాంగ విలువలను మనం మన జీవనంలో ఆచరిస్తూ, న్యాయానికి గౌరవం చూపుతూ సమాజంలో న్యాయం మరియు సమానత్వం పెంపొందించే ప్రయత్నం కొనసాగించినప్పుడే ఈ దినోత్సవం నిజమైన అర్థాన్ని పొందుతుంది. •

# ఎఐ రంగంలో పెరుగుతున్న పెట్టుబడులు

సయ్యద్ నిసార్ అహ్మద్

సుస్థిర, శాశ్వత ఉపాధి రంగాలలో పెట్టుబడులు పెరిగితేనే భారత్ లాంటి దేశాలకు ప్రయోజనకరం. కానీ నేడు అందుకు విరుద్ధమైన రీతిలో మనదేశంలో పెట్టుబడుల తీరు సాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ ఏఐ ప్రభావం విపరీతంగా పెరుగుతోంది. మరోవైపు ఏఐ వల్ల చాలా మంది నిరుద్యోగులవుతున్నారు. ఈ క్రమంలో ఓ ఆసక్తికర నివేదిక వెల్లడైంది. భారతదేశంలో దాదాపు సంగం అంటే 47శాతం కంపెనీలు బహుళ జనరేటివ్ ఏఐని ఉత్పత్తిలో వినియోగిస్తున్నట్లు ఈవైసీఐఐ సంయుక్తంగా రూపొందించిన నివేదిక వెల్లడించింది. 'ది ఏఐడియా ఆఫ్ ఇండియా' అవుట్ లుక్ 2026' పేరుతో ఈ నివేదికను రూపొందించారు. దీనికోసం 200 భారతీయ సంస్థల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ క్రమంలో 95శాతం కంటే ఎక్కువసంస్థలు మొత్తం ఐటీ వ్యయంలో 20 శాతం కంటే తక్కువగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) బడ్జెట్‌లను నిర్వహిస్తున్నాయి. ఇక్కడితో ఆగని ఎంతోమంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు విపరీతమైన ఆసక్తిని ప్రదర్శిస్తున్నట్లు తేలింది. ఆ రంగంలోకి పెట్టుబడుల వరద సాగిస్తున్నారు. అయితే ఇదెంత వరకు సేఫ్? మన దేశంలో ఈ పరిణామం ఎంత వరకు మేలు చేస్తుందన్నది. ఇప్పుడు చర్చగా మారుతోంది. మన దేశానికి మనవ వనరు భారీ స్థాయిలో ఉంది. అంటే మన దేశంలో యువత సంఖ్య అధికంగా ఉంది. ఇది ఏ దేశానికైనా పురోగతి కోసం ఉపయోగపడుతుంది. కానీ ఈ యువతకు పూర్తి స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరికినప్పుడే. ఇప్పటికే మన దేశంలో చాలా మంది యువతకు ఉపాధి అవకాశాలు పూర్తి స్థాయిలో లేవు. ఈ క్రమంలో ఉపాధి అవకాశాలు పెంచే దిశగా పరిశ్రమల ఏర్పాటు, కార్పొరేట్ కంపెనీ స్థాపన, ఇలాంటి రంగాల్లో పెట్టుబడులు పెరగాలి. కానీ తాజాగా తేలిన అధ్యయనంలో ఆందోళనకరమైన వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఏఐ ప్రభావం వల్ల ఉద్యోగల కల్పన కంటే సాంకేతికత కారణంగా ఉద్యోగాలు ఊడిపోతున్న సంఖ్యయే అధికంగా ఉంది. ఈ తరుణంలో పెట్టుబడులు ఉపాధి కల్పన రంగాల్లో జరగాల్సిందిపోయి ఏఐ రంగంలోకి మళ్లడం మన భారత్ లాంటి దేశాలలో ఓ శాపమే. ఏఐ రంగంలో పెట్టుబడులపై ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఏఐ రంగంలో పెట్టుబడులు పెడితే ఆశించినంత రాబడులు రాని పక్షంలో ఆశలు రేకెత్తిస్తున్న ఈ బుడగ బద్దలయ్యే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. ఏఐ రంగంలో పెట్టుబడులు ఏ మాత్రం శ్రేయస్కరం కాదన ఏఐ అనేఆశల బుడగ బద్ధలయ్యే రోజు దగ్గర్లోనే ఉందని పలువురువ్యాఖ్యానిస్తున్నారు. అదే జరిగితే డాట్‌కామ్ సంక్షోభం నాటి రోజులు మళ్లీ వస్తాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఏఐ రంగం వైపు పెట్టుబడులు పెరగడానికి కారణాలు కూడా ఉన్నాయి. ఇతర రంగాలలో పెట్టుబడులు పెట్టాలంటే ప్రస్తుతంకంపెనీ మార్కెట్ విలువ అమాంతం పెరిగిపోవటం. అసాధారణంగా పెరిగిన అంచనాల నేపథ్యంలో నిధుల సేకరణ జరగటమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ కారణం చేతనే ప్రస్తుతం ఏఐరంగంలో భారీగా పెట్టుబడులు వచ్చి పడుతున్నాయి. అయితే ఇదెంతో కాలం సాగదని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ఏమైనా ఏఐ రంగంలో పెట్టుబడులు పెట్టేవారంతా ఆచితూచి అడుగులు వేయటం మంచిదని ఆర్థిక నిపుణుల మాట. ఈపరిస్థితుల నేపథ్యంలో మన దేశ ఆర్థిక వ్యవస్థకు ఏది మంచిది, మన దేశంలో ఉపాధి అవాశాలు పెరిగేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి. పెట్టుబడిదారులను ఏ వైపు ప్రోత్సహించాలి, ఏ రకమైన ప్రోత్సాహకాలు అందించి మన దేశంలో ఉపాధి కల్పన రంగాలలో పెట్టుబడులను ప్రోత్సహించాలి అన్నది ప్రభుత్వం వైపు నుంచి కూడా ఆలోచన చేయాలి. దేశంలోని ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పన బాధ్యత ప్రభుత్వానిదే. •

# శ్రామిక చట్టాలకు నూతన శకం



వాసం శెట్టి సుభాష్

భారతదేశంలో శ్రామిక చట్టాలకు కొత్త శకం ఆరంభమైంది. కేవలం చారిత్రక సంస్కరణ మాత్రమే కాదు, దేశంలోని ప్రతి శ్రామికుడికి గౌరవాన్ని, భద్రతను కల్పించే దిశగా ఎన్డీయే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. కేంద్రప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయంతో కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపనున్నాయి. దశాబ్ధాలుగా అమలులో ఉన్న కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కార్మిక కోడ్‌లను అమలు చేయడంవల్ల దేశ వ్యాప్తంగా కార్మికులు హర్షాతీరేకాలు వ్యక్తం చేస్తున్నారు. నూతన కార్మిక చట్టాలు దేశాభివృద్ధికి బాటలు వేసే సంస్కరణలు. దేశంలోని కార్మిక చట్టాల చరిత్రలో ఇది ఒక గొప్ప సంస్కరణగా నిలుస్తుంది. సరళత, పారదర్శకత, సమర్థత, కార్మికుల సంక్షేమానికి నాలుగు నూతన కార్మిక చట్టాలు దోహదపడతాయి. నూతన చట్టాల వల్ల కీలక మార్పులతో అందరికీ సాంఘీక భద్రత, అసంఘటిత రంగం, గిగ్ వర్కర్లు, ప్లాట్‌పార్మ్ వర్కర్లవంటి వర్గాలకు కూడా రక్షణ పొందే అవకాశం లభించింది. నూతన కార్మిక చట్టాలతో పరిశ్రమలకు సరళీకృత విధానాలు, పెట్టుబడులు, ఉత్పత్తి, ఉద్యోగావకాశాలు పెరిగేలా వ్యవస్థను రూపొందించారు. అంతేకాకుండా వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, తదితర అంశాలు ఈ చట్టాలతో మెరుగైన పద్ధతిలో అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ చట్టాలు కాగితాలపైనే కాకుండా కార్మికుల జీవితాల్లో మార్పు తీసుకువస్తాయి. ఇప్పటివరకు ఉన్న 29పాత కార్మిక చట్టాలను సరళతరం చేస్తూ, దేశంలోని 40కోట్ల మందికి పైగా కార్మికులకు కనీస వేతనం, సామాజిక భద్రత, గ్రాట్యుటీ వంటి కీలక ప్రయోజనాలకు హామీ లభిస్తున్నది. దేశంలోని 40 కోట్ల మంది, మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సంఘటిత, అసంఘటితక రంగాల్లోని లక్షలాది మంది కార్మికులకు కనీసవేతనం, సామాజిక భద్రత, గ్రాట్యుటీ వంటి కీలక ప్రయోజనాలను లభించనున్నాయి. తాజా కోడ్‌లలో మహిళలకు హక్కులు, భద్రతను మరింత పెంచడం, ప్రమాదకరమైన ప్రాసెసింగ్ కేంద్రాలు సహా అన్ని చోట్లా దేశవ్యాప్తంగా ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం, సింగిల్ రిజిస్ట్రేషన్, లైసెన్స్, రిటర్న్ వ్యవస్థలు ఏర్పాటు చేయడం వంటి ప్రధాన సంస్కరణలు ఉన్నాయి. ఈ నాలుగు స్మృతులతో ఉపాధిని సంఘటితం చేయడం, కార్మికుల సంరక్షణను బలోపేతం చేయడం, కార్మిక నిర్వహణ వ్యవస్థను సులభతరం, సురక్షితం చేయడంతోపాటు అంతర్జాతీయంగా అనుసంధానించవచ్చు. మనదేశంలో 1930–50 మధ్య రూపొందించిన కార్మిక చట్టాలే నేటికి అమలులోఉన్నాయి. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో ప్రస్తుత తరానికి ఆ చట్టాలు సరిపోవనే ఆందోళనలు ఉన్న సంగతి విదితమే. దశాబ్దాల నాటి పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన చట్టాలను అమలు చేయడం వల్ల ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపారాలు, ఫ్యాక్టరీలకు కష్టంగా మారింది. అలాగే కార్మికులకు సరైన భద్రత, సంక్షేమం




అందడం లేదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఈ సమస్యలను అధిగమించేందుకు నూతన కార్మిక కోడ్‌లను కేంద్రం రూపొందించడం ద్వారా కార్మికులకు ఎంతో మేలు చేసింది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న కార్మిక చట్టాలను సమీక్షించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా నాలుగు కొత్త లేబర్ కోడ్లను ప్రకటించింది. వేతనాల కోడ్ 2019, సామాజిక భద్రతా కోడ్ 2020, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, వృత్తి భద్రత,ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020 ఇందులో ఉన్నాయి. ఇవి ఈ నెల 21 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇప్పటి వరకు అమల్లో ఉన్న కార్మిక చట్టాలను సమీక్షించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా నాలుగు కొత్త లేబర్ కోడ్లను ప్రకటించింది. వేతనాల కోడ్ 2019, సామాజిక భద్రతా కోడ్ 2020, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020 ఇందులో ఉన్నాయి. ఇవి ఈ నెల 21 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇవి అన్ని రంగాలకూ వర్తించనున్నాయని...కార్మికుల భద్రత మెరుగుపర్చడానికి, అలసటను తగ్గించడానికే కాక భద్రత, అదనపు ప్రయోజనాలు లభిస్తాయని చెబుతున్నారు. దీంతో ఇప్పటి వరకు అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను హేతుబద్ధం చేసినట్లు అవుతుందని కేంద్ర ప్రభుతం చెబుతోంది. దీని ద్వారా మెరుగైన కార్మిక, ఉద్యోగ విధానాలు అమలల్లోకి రానున్నాయి. కొత్త కార్మిక నియమావళి ప్రకారం అతిపెద్ద మార్పులలో ఒకటి రోజువారీ పని పరిస్థితులు, ఉద్యోగులు ఎంత కాలం పని చేస్తారు, వారు ఎప్పుడు వేతనంతో కూడిన సెలవులకు అర్హులు, వారు ఎంత ఓవర్ టైం తీసుకోవచ్చు, వారు ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలకు అర్హులు లాంటివి నిర్ణయిస్తుంది. ఇప్పటివరకు, ఉద్యోగులు వార్షిక వేతనంతో కూడిన సెలవుకు అర్హత సాధించడానికి ముందు ఒక క్యాలెండర్ సంవత్సరంలో 240పని దినాలను పూర్తి చేయాల్సి ఉండేది. కొత్త కోడ్‌లు ఆ అవసరాన్ని 180రోజులకు తగ్గించాయి. అంటే ఇప్పుడు ఒక కార్మికుడు ఏడాదిలో చాలా ముందుగానే సెలవుకు అర్హుడు అవుతాడు. ఇది తయారీ, వస్త్రాలు, రిటైల్, నిర్మాణం,హాజరు నియమాలు సాంప్రదాయకంగా కఠినంగా ఉండే ఇతర రంగాలలోని వారికి పెద్ద మార్పు అని చెప్పవచ్చు. కొత్త కోడ్‌ల ప్రకారం రోజుకు ఎనిమిది గంటలు, వారానికి 48 గంట లు పనిచేయాలనే నియమం అలానే ఉంటుంది. కానీవాటిని ఎలా ఏర్పాటు చేసేకోవచ్చనేది మాత్రం మారుతుంది. దీనిని వారంలో నాలుగు రోజులు 12గంటలు, ఐదు రోజులు వారాంలో దాదాపు 9.5 గంటలు, ఆరు రోజులు వారంలో రోజుకు ఎనిమిది గంటలు కింద విభజించుకోవచ్చును. దీంతో పాటూ ఓవర్‌టైమ్ పరిమితిని స్థానిక అవసరాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమసొంత పరిమితులను నిర్ణయించుకోవచ్చు. కొత్త కోడ్‌లలో మరో ప్రధాన మార్పుఆరోగ్యం, వైద్యకవరేజ్. 40 ఏళ్లు పైబడిన ప్రతి ఉద్యోగికి ఇప్పుడు ఉచిత వార్షిక ఆరోగ్య తనిఖీ లభిస్తుంది. ముఖ్యంగా ఎక్కువ గంటలు, ప్రమాదకర వాతావరణాలు లేదా శారీరకఒత్తిడి సాధారణంగా ఉండేరంగాలలో, నివారణ ఆరోగ్య సంరక్షణ వైపు విస్తృత ప్రయత్నంలో ఇది భాగంగా ఉంటుంది. ముఖ్యంగా, తోటల కార్మికులకు ఇప్పుడు గతంలో ఒకేవిధంగా అందుబాటులో లేని వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఈ నిబంధన కార్మికులకు అనుకూలంగా ఎన్డీయే ప్రభుత్వం ఈ కోడ్‌లను రూపొందించింది. ఈ కోడ్‌లతో కార్మికులందరికీ కనీస వేతనాలు లభిస్తాయి. యువతకు నియామక పత్రాలు అందుతాయి, మహిళలకు సమాన వేతనాలు, గౌరవం లభిస్తుంది. 40కోట్లమంది కార్మికులకు సామాజిక భద్రత లభిస్తుంది, ఫిక్స్‌డ్ టెర్మ్ ఉద్యోగులకు ఏడాది పనిచేసిన తర్వాత గ్రాట్యుటీ వంటివి దక్కుతాయి. 2047కల్లా అభివృద్ధి చెందిన భారత్‌గా నిలవాలన్న లక్ష్యానికి ఊతం. •

(రచయిత : కార్మికశాఖ మంత్రి)

# ప్రజావాక్కు



### పాత చట్టాల విలీనం

**భారత** దేశంలో భూమి, కార్మిక విధానాల సంస్కరణలు ఎన్నో దశాబ్దాలుగా చర్చలో ఉన్నా, అమలులో మాత్రం నెమ్మదిగా ముందుకువచ్చాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 29 పాత చట్టాలను విలీనం చేస్తూ నాలుగు కొత్త కార్మిక నియంత్రణ వ్యవస్థలను అమలు చేయాలని ప్రకటించడం ఈదిశలో ఒక ముఖ్యమైన అడుగు. ఇవి నియమాల క్లిష్టత తగ్గించి, కార్మికుల భద్రతను విస్తరించి, సంస్థలకు స్పష్టమైన, ఆధునిక విధానాలను అందించడమే లక్ష్యం. ఒక్క సంస్థ నడిపేందుకు వేలకొద్దీ నియమాలను అనుసరించాల్సి రావడంవల్ల వ్యాపారాలకు భారీఖర్చులు, ఆలస్యం, అపనమ్మకం ఏర్పడింది. తాత్కాలిక ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులతోసమానహక్కులు ఇవ్వడంవంటి నూతనచర్యలు ఉద్యోగ వాతావరణాన్ని సమానంగా మార్చగలవు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రయత్నం తప్పనిసరి

**మనదేశంలో** అభ్యర్థులు ఉన్నత విద్యాభ్యాసం తరువాత ఉద్యోగ ప్రయత్నాలకు వారిసమర్థత, అభిలాష బట్టి దేశ వ్యాప్తంగా ప్రయత్నాలు సులువుగా చేయొచ్చు. ఒక నిర్దేశ వ్యవధి దాటినాక ప్రయత్నం తప్పనిసరి. మరి ఏదైనా, కేవలంఇతరదేశంలోని ఉద్యోగమేవిలువ,గౌరవం, డబ్బుకు ప్రజలు గుర్తిస్తారనుకోవడం సరికాదు. అది మన భవిష్యత్తు, జీవనం,తృప్తికోసమని గుర్తించాలి. మనో భావాలు మన సొంతం. ఆత్మగౌరవం, పనిలోతృప్తి ఉంటేనే సంపాదనకు పరమార్థం. ఈ ప్రాథమిక భావన విస్మరించి విదేశీ విద్యాలయంలో కాలు పెట్టేందుకే కోట్ల ధనం అప్పులు చేసి చివరికి అనుమతి రాలేదని నిండు జీవితం అంతం చేసుకోవడం వ్యక్తిగతమైనప్పటికీ అభిలషణీయం కాదు.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### ప్రత్యేక రైళ్లు నడపాలి

**ప్రకాశం** జిల్లాలోని కంభంఇంకా పూర్తిస్థాయిలో అభివృద్ధి కాలేదు. కంభంలో చాలా వీధులలో సిసి రోడ్ల నిర్మాణం జరగాల్సి ఉంటుంది. ఆసియాఖండంలోనే ప్రసిద్ధి గాంచిన చెరువు ఈ గ్రామంలో ఉంది. ఈ చెరువును సైతం పర్యాటక ప్రదేశంగా పూర్తిస్థాయి హంగులతో తీర్చిదిద్దాలి. ఈ ఊరి మీదుగా ఎక్కువగా రైళ్ల నడుపుటకు దక్షిణ మధ్య రైల్వేవారు చర్యలుతీసుకోవాలి. ప్రత్యేక రైళ్లను నడపాలి.

- సాగర్, కంభం

### సాక్ష్యాలు ముఖ్యం

**ఈమధ్య** సుప్రీంకోర్టు సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా హత్యానేరం మోపబడిన వారిని విడుదల చేయడం జరిగింది. మరి ఈ హత్యలు ఎవరు చేసినట్టు? ఏళ్లు గడుస్తున్నా వివేకానందరెడ్డి కేసు తెమలటంలేదు. సాక్షులు కాలక్రమంలో చనిపోవడమో లేక హత్య చేయబడడమో జరుగుతున్నది. తిరుపతి పరకామణిలోకోట్లసొమ్మును దొంగిలించినవారిని బయటపెట్టిన పోలీసు అధికారి రైలులో హత్య చేయబడ్డారు. సాక్ష్యాలు దొరకటం లేదు. కోర్టుకున్న గంతలు తొలగించినా అవి కనలేవు. వాటికి సాక్ష్యాలే కావాలి. అవి దొరకవు. సాక్ష్యాలకు దొరకకుండా పకడ్బందీగా నేరాలు చేయడం నేర్చుకున్నారు. ఈ కారణంగా దొంగలు, హంతకులుహాయిగా, హుందాగా బయట తిరుగుతుంటారు. అవినీతి ఆరోపణలు చేయబడ్డవారు ఏళ్ల తరబడి బెయిల్ మీద ఉంటారు. వేలకొలది వాయిదాలు ప్రసాదిస్తాయి.

- డా.ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### ధైర్యానికీ దృఢసంకల్పానికీ నిదర్శనం

**అంధ** మహిళల టీ20 క్రికెట్ జట్టు అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవడం భారత మహిళా క్రీడా చరిత్రలో ఒక గర్వ కారణమైన ఘట్టంగా నిలిచింది. శారీరక పరిమితులు ఉన్నా కూడా అజేయ సంకల్పంతో, నిరంతర సాధనతో, అపారమైన ఆత్మవిశ్వాసంతో ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తూ సాధించిన ఈవిజయం సాధారణమైనది కాదు. ఇది కేవలంఒక క్రీడా టైటిల్ గెలుపు మాత్రమే కాదు. అంధుల సామర్థ్యాన్ని ప్రపంచానికి రుజువుచేసిన శక్తివంతమైన సందేశం. అంధ మహిళా క్రీడాకారిణులు ఎదుర్కొనే సవాళ్లుఎన్నో. వారికి ఆటను అర్థం చేసుకోవడం, శబ్ద సంకేతాలను అనుసరించడం, బంతి ధ్వనిని గ్రహించడం వంటి ప్రతి దశలోని కఠినతరమైన సమస్యలను దాటుకుని టీ20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం విశేషం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ప్లాస్టిక్‌పై నిషేధం విధించాలి

**ఇప్పటికి** గ్రామాలలో, మున్సిపాలిటీలలో ప్లాస్టిక్‌ను యధేచ్ఛగా వాడుతున్నారు. విద్యావంతులు సైతంప్లాస్టిక్‌కవర్‌లను వినియోగించడం విస్మయానికి గురి చేస్తుంది. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ముప్పుఉందని చెబుతున్నప్పటికీ వాటిని వినియోగించకుండా ఉండలేకపోతున్నాం. ప్లాస్టిక్ కవర్‌ల స్థానంలో బట్ట సంచులు, జూట్ బ్యాగులు వినియోగించడం అలవాటు చేసుకోవాలి. ప్లాస్టిక్‌పైప్రభుత్వ యంత్రాంగం ఉక్కుదపాదం మోపాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



## ఖోస్ట్ ప్రావిన్స్‌పై పాక్

# వైమానిక దాడులు

### 9 మంది చిన్నారులు సహా పది మంది మృతి

**కాబూల్, నవంబరు 25:** ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అర్ధరాత్రి ఆఫ్ఘన్‌లోని ఖోస్ట్ ప్రావి న్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ డ్రోన్ దాడుల్లో నివాస గృహాలు ధ్వంసం కాగా, 9 మంది చిన్నారులు సహా మొత్తం 10 మంది మరణించినట్లు తాలిబన్ ప్రభుత్వం ధ్రువీకరించింది. పలు ఇతర ప్రావిన్స్‌లపైనా ఈ దాడుల ప్రభావం ఉందని పేర్కొంది. ఆఫ్ఘనిస్థాన్ వాణిజ్య మంత్రి అల్హాజ్ నూరుద్దీన్ అజీజ్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉండగా ఈ దాడులు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్థాన్‌లోని పెషావర్‌లో నిన్న జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగానే ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. తెహ్రీక్‌ఇతాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం ఇస్తోందని పాక్ ప్రభుత్వం చాలా కాలంగా ఆరోపిస్తోంది. గతంలోనూ ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తాఖీ భారత్‌లో పర్యటిస్తున్న సమయంలో పాకిస్థాన్ ఇలాంటి దాడులకే పాల్పడింది. అప్పుడు టీటీపీ చీఫ్ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు పాక్ ప్రకటించింది. కీలకమైన సందర్భాల్లో పాక్ ఇలా దాడులకు దిగడం ఇరు దేశాల మధ్య వైరాన్ని మరింత పెంచుతోంది. ఇటీవల ఖతార్, తుర్కియేల మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయితే, తాజా దాడులతో ఆ ఒప్పందం నీరుగారిపోయింది. ఈ ఘటనతో సరిహద్దుల్లో మళ్లీ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఆ సైనికాధికారి తొలగింపు సరైనదే

### - ఆర్మీ నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** తన రెజిమెంట్‌లోని సైనికులతోపాటు గురుద్వారాలో మతపరమైన ఆచారాలలో పాల్గొనడానికి నిరాకరించిన క్రైస్తవుడైన సైనిక అధికారి శామ్యూల్ కమలేసన్‌పై క్రమశిక్షణ చర్య కింద ఆర్మీ తొలగించింది. ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థిస్తూ మంగళవారం సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విస్పష్ట తీర్పునిచ్చింది. అంతేగాక సదరు సైనికాధికారి ఆర్మీకి పనికి రాడు అంటూ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అతడిని అసమర్థుడిగా ముద్ర వేసింది. తన తోటి సిక్కు సైనికులు విశ్వాసాన్ని గౌరవించనందుకు అతడిని తొలగిస్తూ ఆర్మీ తీసుకున్న నిర్ణయాన్ని అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. అతను ఎలాంటి సందేశం పంపుతున్నాడు? ఒక ఆర్మీ అధికారి చేసిన తీవ్రమైన క్రమశిక్షణారాహిత్య చర్య. అతడిని తొలగించాలి. ఇలాంటి వ్యక్తులు సైన్యంలో ఉండటానికి అర్హులా? అని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. అతను అత్యుత్తమ అధికారి కావచ్చు కానీ అతను భారత సైన్యానికి సరిపడడు అని అభిప్రాయపడింది. కమలేసన్ తరపున న్యాయవాది గోపాల్ శంకరనారాయణ వాదించారు. కమలేసన్ హోలీ, దీపావళి వంటి పండగల్లో పాల్గొనడం ద్వారా ఇతర మతాల పట్ల గౌరవాన్ని ప్రదర్శించారని అన్నారు. అతను గురుద్వారా వెలుపల ఉండీ చేయాల్సింది అంతా చేశాడని, కానీ గురుద్వారాలోకి ప్రవేశించడం తన విశ్వాసానికి విరుద్ధమని వారితో చెప్పాడని శంకరనారాయణ కోర్టుకు తెలిపారు. తన ఉన్నతాధికారితోనే కమలేసన్‌కు సమస్య ఉందని చెప్పాడు. అయితే సుప్రీంకోర్టు ఈ వాదనలతో ఏకీభవించలేదు. ఇక కేసు వివరాలను పరిశీలిస్తే, 3వ అశ్వికదళ రెజిమెంట్‌లో గతంలో లెఫ్టినెంట్‌గా ఉన్న శామ్యూల్ కమలేషన్‌ను సైనిక క్రమశిక్షణను ధిక్కరించినందుకు ఆర్మీ తొలగించింది. పూజ నిర్వహించడానికి గురుద్వారాలోకి ప్రవేశించాలని తన ఉన్నతాధికారి ఆదేశాలను పట్టించుకోకుండా తిరస్కరించాడు. ఇది తన క్రైస్తవ ధర్మాన్ని ప్రభావితం చేస్తుందని వాదించాడు. మే నెలలో ఢిల్లీ హైకోర్టు ఈ కేసును విచారించింది. కమలేసన్



తన ఉన్నతాధికారి నుంచి వచ్చిన ఆదేశాల కన్నా మతాన్ని ఎక్కువగా చూస్తున్నారని, ఇది స్పష్టంగా క్రమశిక్షణారాహిత్య చర్య అని తీర్పు చెప్పింది. ఇది సైనిక ధర్మాన్ని ఉల్లంఘించడమే అని చెప్పింది. సుప్రీంకోర్టు కూడా ఇదే తరహా తీర్పును వెల్లడించింది. కమలేసన్ పిటిషన్‌ను తిరస్కరించింది.

## డిసెంబర్ 1నుంచి పార్లమెంటు

### ఈ నెల 30న అఖిలపక్ష భేటీ


### శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధం



**న్యూఢిల్లీ, నవంబరు 25:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబరు 1 నుంచి 19వ తేదీ వరకు జరుగనున్నాయి. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు నవంబరు 30న అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. పది కీలక బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి మోడీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే, ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)పై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సభలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం వంటి అంశాలపై చర్చించేందుకు విపక్షాలు కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం ఉంది. మొత్తం మీద, ఈ సమావేశాలు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి వేదికగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

## 'ముస్లిం బ్రదర్‌హుడ్' సంస్థలకు ట్రంప్ సీరియస్ షాక్

### విదేశీ ఉగ్రవాద సంస్థలుగా ముద్ర వేసిన అమెరికా



**వాషింగ్టన్, నవంబరు 25:** అరబ్ ప్రపంచంలో అత్యంత పురాతనమైన, ప్రభావవంతమైన ఇస్లామిక్ ఉద్యమంగా పరిగణించే 'ముస్లిం బ్రదర్‌హుడ్' సంస్థలకు అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు గట్టి షాక్ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సంస్థను 'విదేశీ ఉగ్రవాద సంస్థ'గా ముద్ర వేసేందుకు అవసరమైన చర్యలను చేపట్టారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా అరబ్ ప్రపంచంలో ఈ సంస్థ కార్యకలాపాలపై తీవ్ర ఆంక్షలు పడే అవకాశం ఉంది. వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ద్వారా వెల్లడైన వివరాల ప్రకారం ఈ నిర్ణయానికి సంబంధించి విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్లకు ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. లెబనాన్, ఈజిప్ట్, జోర్డాన్ వంటి దేశాలలో ఉన్న ముస్లిం బ్రదర్‌హుడ్ అనుబంధ సంస్థలపై చర్యలు తీసుకునే విధంగా ఒక సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ నివేదిక అందిన తర్వాత 45 రోజుల్లోపు ఆ సంస్థలపై ఎలాంటి ముద్ర వేయాలనే అంశంపై మంత్రులు ముందుకు వెళ్లాలని కార్యనిర్వాహక ఉత్తర్వుల్లో ట్రంప్ స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులపై ఇప్పటికే ఆయన సంతకాలు చేశారు. ట్రంప్ నిజంగానే ముస్లింలందరినీ ద్వేషిస్తారా బెర్నీ సాండర్స్ కామెంట్ల వెనుక కారణం ఏంటంటే ముస్లిం బ్రదర్‌హుడ్ నెట్‌వర్క్‌పై చర్యలు తీసుకోవడానికి ట్రంప్ పరిపాలన గట్టి కారణాలను చూపిస్తోంది. ఈ సంస్థ అనుబంధ విభాగాలు ఇజ్రాయెల్, అమెరికా భాగస్వాములపై హింసాత్మక దాడులకు మద్దతు ఇవ్వడం, ప్రోత్సహించడం వంటి కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నాయని ట్రంప్ ప్రభుత్వం ఆరోపించింది. ముఖ్యంగా ఈ సంస్థ మిలిటెంట్ గ్రూప్ హమాస్‌కు మద్దతుగా వ్యవహరిస్తోందని పేర్కొంది.

వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ప్రకారం.."ఈ ముస్లిం బ్రదర్‌హుడ్ నెట్‌వర్క్‌పై చర్యలు తీసుకోవాలని ట్రంప్ నిర్ణయించుకున్నారు. ఇది పశ్చిమాసియాలో అమెరికా ప్రయోజనాలు, మిత్ర దేశాలకు వ్యతిరేకంగా ఉగ్రవాదం, అస్థిరత ప్రచారాలకు ఆజ్యం పోస్తుంది" అని వివరించింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఈజిప్ట్‌తో సహా అనేక అరబ్ ప్రభుత్వాలు స్వాగతించే అవకాశం ఉంది. ముస్లిం బ్రదర్‌హుడ్ సంస్థను 1920లలో ఈజిప్ట్‌లో స్థాపించారు. ఇస్లామిక్ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం, ఇస్లామిక్ చట్టాల ఆధారిత పాలనను స్థాపించడం దీని ప్రధాన లక్ష్యం. ఇది అరబ్ దేశాలకు వేగంగా వ్యాపించింది. అలాగే ఈ సంస్థ తరచుగా రహస్యంగా పని చేస్తోంది.

## ఉక్రెయిన్‌లోశాంతిస్థాపనను 19 పాయింట్లకు కుదించిన అజెండా!



**వాషింగ్టన్, నవంబరు 25:** ఉక్రెయిన్‌రష్యా మధ్యజరుగుతున్న యుద్ధాన్ని నివారించి కాల్పుల విరమణ, శాంతిస్థాపనకు అమెరికా నిర్దేశించిన 28 పాయింట్ల అజెండాను ఎట్టకేలకు కుదించారు. ఇది కేవలం రష్యా రూపొందించి ఇచ్చిన పత్రాన్నే ఇచ్చారని అటు ఉక్రెయిన్‌తోపాటు ఐరోపాదేశాలు కూడా తీవ్రస్థాయి విమర్శలుచేయడంతో అమెరికా పునరాలోచనలోప డింది. 28 పాయింట్ల అజెండాను 19 పాయింట్లకు కుదించినట్లు సమాచారం. ఇందుకోసం జెనీవాలో అమెరికా, ఉక్రెయిన్‌ప్రతినిధులు భేటీ అవుతారని అంచనా. వివాదాస్పదమైన అంశాలను సవరించడం లేదా కొంత తీవ్రతను తగ్గించడం వంటి చేసారని అంచనా. అమెరికా అధ్యక్షుడు నిజానికి గురువారమే డెడ్‌లైన్ విధించారు. అయితే 28 పాయింట్ల అజెండాను 19 పాయింట్లకు కుదించడంతో వీటిని పునఃపరిశీలన కూడా చేయాల్సి ఉంటుందని ఉక్రెయిన్ అధికారి ఒలెక్జాండర్ బెవ్జ్ అన్నారు. ఉక్రెయిన్ ఫస్ట్ డిప్యూటీ విదేశాంగమంత్రి సెర్గి కిస్లిస్త్యా మాట్లాడుతూ మొదటి అజెండా కంటే కొంతమేర తగ్గినట్లు కనిపించిందని అన్నారు. ఇపుడున్న కొత్త అజెండాలో కూడా ఉన్న వివాదాస్పద అంశాలను అటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, ఇటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలు మాత్రమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. తూర్పు ఉక్రెయిన్‌ప్రాంతాన్ని రష్యాకు వదిలివేయడం, మిలిటరీని ప్రస్తుతం ఉన్న 8 లక్షలనుంచి ఆరులక్షలకు కుదించడం, నాటోలోసభ్యత్వం తీసుకోకూడదని ఇలా రష్యా నిబంధనలు ప్రతిపాదించింది. నాటో సైనికస్థావరాలు ఉండకూడదని, నాటో సైనిక, ఆయుధ సాయాలు అందించకూడదన్న షరతులు అన్నీ కూడా రష్యారూపొందించినవేనని అప్పట్లో ఐరోపాకూటమి ఇతర అగ్రరాజ్యాలు తీవ్రస్థాయిలో విమర్శించాయి. ఇపుడు 19 పాయింట్ల కొత్త అజెండాపై అమెరికా, రష్యాల స్పందన ఏమిటన్నది తేలాల్సి ఉంది.

## ఢిల్లీలో ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం!

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకోవడంతో ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించింది. గాలి నాణ్యత సూచి (ఏక్యూఐ) 300 పైగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బందికి హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. ప్రతిరోజూ 50 శాతం మంది ఉద్యోగులు మాత్రమే కార్యాలయాలకు రావాలని, మిగిలిన సిబ్బంది ఇంటి నుంచే పనిచేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు చర్యలు చేపట్టాలని సంబంధిత ప్రభుత్వ విభాగాల అధిపతులను ఆదేశించింది. ఢిల్లీతో పాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్సీఆర్) పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సిబ్బంది హాజరును తగ్గించాలని సూచించింది. అత్యవసర సిబ్బంది మినహా మిగిలిన ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ఇవ్వాలని ప్రైవేటు కంపెనీలను ఆదేశించింది. ఎన్విరాన్ మెంట్ (ప్రొటెక్షన్) యాక్ట్ 1986 లోని సెక్షన్ 5 ప్రకారం పర్యావరణ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీలో రోజురోజుకూ వాయు కాలుష్యం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. శీతాకాలం కావడం, ముంచు దట్టంగా కురుస్తుండటంతోప్రజలకు శ్వాసకోస ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

గ్రాప్-3 స్టేజి కార్యాచరణలు అమలుచేయాలని నిర్ణయించినప్పటికీ రోజు రోజుకూ పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారవుతోంది. అందుకోసమే ఉద్యోగులకు కొంత మినహాయింపునిస్తూ వర్క్‌ఫ్రంహోమ్ వెసులుబాటు కల్పించింది.

## జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై మరోసారి దాడి!

### ప్రాణహానిలేదన్న పాకిస్థాన్ పోలీస్




**క్వెట్టా, (పాకిస్తాన్), నవంబరు 25:** పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు మరోసారి దాడికి గురైంది. క్వెట్టా, సిబి మధ్య గత నెలన్నర రోజుల్లో ఈ ప్రయాణికుల రైలుపై దాడి జరగడం ఇది ఆరోసారిగా అధికారులు చెపుతున్నారు. ఈ వరుస దాడులతో ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని బోలన్ పాస్ సమీపంలోని ఆబ్‌ఇగమ్ వద్ద సాయుధులు కాల్పులకు తెగబడ్డారు. రైలులో ఉన్న రైల్వే పోలీస్, ఇతర భద్రతా సిబ్బంది వెంటనే ఎదురుకాల్పులు జరిపారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారని రైల్వే అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని, అందరూ సురక్షితంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. గతంలోనూ ఇదే రైలుపై అనేకసార్లు దాడులు జరిగాయి. అక్టోబర్ 7న సింధ్ ప్రావిన్స్‌లో జరిగిన బాంబు పేలుడులో ఏడుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 24న బలూచిస్థాన్‌లోని మస్తుంగ్ ప్రాంతంలో జరిగిన మరో పేలుడులో 12 మంది గాయపడగా, రైలుకు చెందిన ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఏడాది మార్చిలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ)కి చెందిన ఉగ్రవాదులు ఇదే రైలును హైజాక్ చేసి, 400 మందికి పైగా ప్రయాణికులను బందీలుగా పట్టుకున్నారు. 24 గంటల తర్వాత ఈ హైడ్రామా ముగియగా, 20 మంది భద్రతా సిబ్బందిని చంపినట్లు ఉగ్రవాద సంస్థ ప్రకటించింది.

## 'బూడిద మేఘాల' ఎఫెక్ట్

### పలు విమాన సర్వీసులు రద్దు

### 12 వేల యేళ్ల తర్వాత పేలిన అగ్నిపర్వతం



**అడ్డిస్‌అబాబా, నవంబరు 25:** 12వేల ఏళ్ల తర్వాత తొలిసారిగా ఇథియోపియాలో అగ్నిపర్వతం బద్దలవ్వడంతో వెలువడిన బూడిద మేఘాలు ఉత్తర భారతంపైకి విస్తరించాయి. ఈ పరిణామంతో దేశంలో పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. విమానయాన సంస్థలు, విమానాశ్రయాలు అప్రమత్తంగా ఉండాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డీజీసీఏ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఇథియోపియాలోని హేలీ గుబ్బి అగ్నిపర్వతం దాదాపు 12,000 ఏళ్ల తర్వాతత ఆదివారం బద్దలైంది. దీని నుంచి వెలువడిన దట్టమైన బూడిద మేఘాలు ఎర్ర సముద్రం మీదుగా యెమెన్, ఒమన్ వైపు ప్రయాణించి, ప్రస్తుతం ఉత్తర అరేబియా సముద్రం మీదుగా భారత్‌లోకి ప్రవేశించాయి. ఈ బూడిద మేఘాలు ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలపై కేంద్రీకృతమై ఉన్నాయి. అయితే, ఈ మేఘాలు వాతావరణంలో చాలా ఎత్తులో ఉండటంతో ఢిల్లీ గాలి నాణ్యతపై ప్రభావం చూపే అవకాశాలు తక్కువని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా ఆకాశ ఎయిర్, ఇండిగో, కేఎల్‌ఎం వంటి విమానయాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేశాయి. నిన్న, ఈరోజు జెడ్డా, కువైట్, అబుదాబికి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేసినట్లు ఆకాశ ఎయిర్ ప్రకటించింది. కేఎల్‌ఎం రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్ కూడా ఆమ్‌స్టర్‌డామ్‌ఢిల్లీ రాకపోకల సర్వీసులను నిలిపివేసింది.

## సంక్షిప్తంగా..

### గ్రహాంతరవాసుల ఉనికి గుర్తింపుకోసం భారీ టెలిస్కోప్



**టోక్యో, నవంబరు 25:** గ్రహాంతర వాసుల ఉనికిని గుర్తించేందుకు జరుగుతున్న పరిశోధనల్లో జపాన్ తాజాగా సరికొత్త టెలిస్కోప్ నిర్మాణం తలపెట్టింది. థర్టీ మీటర్ టెలిస్కోప్ (టీఎంటీ) పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో భారత దేశానికీ భాగస్వామ్యం ఉంది. ప్రపంచంలోనే అత్యంత భారీ టెలిస్కోప్ ల సరసన చోటు సంపాదించుకునేలా నిర్మించాలని ప్రయత్నిస్తోంది. ఈ టెలిస్కోప్ తో గ్రహాంతరవాసులు ఉన్నారా అనే ప్రశ్నకు సమాధానం కనుగొనేందుకు ఇరు దేశాలు పరిశోధనలు ప్రారంభించాయి. 40 ఏళ్ల క్రితం అంతరిక్షంలోకి రేడియో సిగ్నల్స్ జపాన్ ఖగోళ శాస్త్రవేత్తలు 40 సంవత్సరాల క్రితం అంతరిక్షంలోకి రేడియో సిగ్నల్స్ పంపించారు. వాటికి ప్రతిస్పందనను గుర్తించేందుకు తాజాగా ఈ టెలిస్కోప్ తో ప్రయత్నిస్తున్నారు. జపాన్‌లోని హ్యోగో యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్త షిన్యా నరుసావా నేతృత్వంలోని బృందం గ్రహాంతరవాసుల నుంచి వచ్చే ప్రతిస్పందనను వినడానికి సిద్ధమవుతోంది.

### మూడోసారి వాయిదాపడిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పర్యటన



**న్యూఢిల్లీ, నవంబరు 25:** ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు భారత పర్యటన మరోసారి వాయిదా పడింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుడు, తదనంతర భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాదిలో ఆయన పర్యటన రద్దు కావడం ఇది మూడోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది సెప్టెంబర్ 9న నెతన్యాహు భారత్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ, సెప్టెంబర్ 17న ఇజ్రాయెల్ పార్లమెంటులో ఓటింగ్ జరగడంతో ఆ పర్యటన రద్దయింది. అంతకుముందు ఏప్రిల్‌లో కూడా ఆయన పర్యటన ఇదే విధంగా వాయిదా పడింది. ఇప్పుడు ఢిల్లీ పేలుడు కారణంగా మూడోసారి పర్యటనను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.

### ఎల్టీటిఇ మహిళ వద్ద భారత్ ఓటర్ ఐడికార్డు




**న్యూఢిల్లీ, నవంబరు 25:** నిషేధిత ఉగ్రవాద సంస్థ ఎల్‌టీటీఈతో సంబంధాలున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీలంక మహిళ వద్ద భారత ఓటర్ ఐడీ ఉన్నట్టు తేలడం కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), భారత ఎన్నికల సంఘాన్ని అప్రమత్తం చేసింది. గుర్తింపు పత్రాల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరింది. మేరీ ఫ్రాన్సిస్కా అనే శ్రీలంక మహిళను 2022లో ఓ బ్యాంకు మోసం కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా ఆమెను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా అధికారులు ఆమె నుంచి భారత ఓటర్ ఐడీ, పాన్ కార్డు, ఆధార్ కార్డు, ఇండియన్ పాస్‌పోర్ట్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇవన్నీ ఇంకా యాక్టివ్‌గా ఉండటంతో అధికారులు ఆశ్చర్యపోయారు.

### భర్తపై గృహహింస కేసు పెట్టిన బాలీవుడ్ నటి సెలీనా జైట్లీ



**ముంబయి, నవంబరు 25:** బాలీవుడ్ నటి సెలీనా జైట్లీ తన భర్త పీటర్ హాగ్ పై గృహ హింస ఫిర్యాదుచేయడంతో కేసు నమోదయింది. తన భర్త నుంచి గృహ హింస, క్రూరత్వం, మానిప్యులేషన్ ఎదుర్కొంటున్నానని ఆరోపిస్తూ ఆమె ముంబై కోర్టును ఆశ్రయించారు. డొమెస్టిక్ వయొలెన్స్ యాక్ట్ కింద కేసు దాఖలు చేయగా, న్యాయస్థానం పీటర్ హాగ్ కు నోటీసులు జారీ చేసింది. ఆస్ట్రియాకు చెందిన వ్యాపారవేత్త, హోటలియర్ అయిన పీటర్ హాగ్‌ను సెలీనా 2011లో వివాహం చేసుకున్నారు. వీరికి 2012లో కవల కుమారులు జన్మించారు. ఆ తర్వాత 2017లో మరోసారి కవలలకు జన్మనివ్వగా, వారిలో ఒకరు గుండె సంబంధిత సమస్యతో మరణించారు. సెలీనా జైట్లీ ప్రస్తుతం ఒకేసారి రెండు వైపులా న్యాయపోరాటం చేస్తున్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేను వెంటాడుతున్న లైంగిక వేధింపుల కేసులు!



**తిరువనంతపురం, నవంబరు 25:** కేరళలోని పాలక్కాడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాహుల్ మామ్కూటతిల్‌ను లైంగిక ఆరోపణల వివాదం వీడటం లేదు. ఇప్పటికే ఇలాంటి ఆరోపణలతో పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆయనపై తాజాగా మరిన్ని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయనకు సంబంధించినవిగా చెబుతున్న ఓ వాట్సాప్ చాట్ స్క్రీన్‌షాట్, ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో కలకలం రేపుతున్నాయి. లీకైన ఆడియోలో రాహుల్ ఒక మహిళతో మాట్లాడుతున్నట్లు ఉంది. గర్భం దాల్చిన మొదటి నెలలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ఆ మహిళ వివరిస్తుండగా, 'హాస్పిటల్‌కు వెళ్లు' అంటూ ఆయన కఠినంగా మాట్లాడినట్లు ఆ క్లిప్‌లో ఉంది. అంతేకాకుండా, నిన్ను గర్భవతిని చేయాలి, మన బిడ్డ కావాలి అని రాహుల్ సందేశం పంపినట్లుగా ఉన్న వాట్సాప్ చాట్ స్క్రీన్‌షాట్ కూడా బయటకు వచ్చింది. అయితే ఈ ఆడియో, చాట్‌ల వాస్తవికత ఇంకా నిర్ధారణ కాలేదు. ఈ కొత్త ఆరోపణలపై రాహుల్ మామ్కూటతిల్ స్పందించారు. తాను విచారణకు పూర్తిగా సహకరిస్తున్నానని, ఈ ఆరోపణలపై చట్టపరంగా ముందుకెళ్తానని తెలిపారు. నా ఫొటో పెట్టి ఆడియోను విడుదల చేశాక, అది నా గొంతు అవునో కాదో నన్ను అడగటంలో అర్థం లేదు. దేశంలోని ఏ చట్టాన్నీ నేను ఉల్లంఘించలేదు. విచారణ సరైన దశకు చేరుకున్నాక నేను చెప్పాల్సింది చెబుతానని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కేరళ కాంగ్రెస్ నేత కె. మురళీధరన్ స్పందిస్తూ, రాహుల్‌పై చర్యలు తీసుకోవాల్సింది ప్రభుత్వమేనని అన్నారు. రాహుల్ ప్రస్తుతం పార్టీలో లేరు. ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకుంటే, పార్టీ తదుపరి అడుగు వేస్తుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఆగస్టులో ఒక నటి, రచయిత్రి చేసిన లైంగిక ఆరోపణల నేపథ్యంలో రాహుల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి, పార్టీ నుంచి సస్పెండైన విషయం తెలిసిందే.

26-11pg6exHMNWJQE.qxd:26-11pg6exHMNWJQE.qxd 1/1/02 5:49 AM Page 1






మంత్రి కొలుసు పార్థసారథిని సత్కరిస్తున్న ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులు

## పరిశ్రమల స్థాపనకు ఏపి అనుకూలం

- డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో బిజినెస్ ఎక్స్‌పో
- మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: పరిశ్రమల స్థాపనకు రాష్ట్రం ఎంతో అనుకూలమని ఏపీ సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. భారీగా పెట్టుబడులను ఆహ్వానించే దిశలో సీఎం చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారన్నారు. ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్స్ పో ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 12 నుండి 14 తేదీల్లో మూడు రోజుల పాటు విజయవాడ ఎస్ ఎస్ కన్వెన్షన్ లో నిర్వహించనున్న బిజినెస్ ఎక్స్‌పోకు సంబంధించిన బ్రోచర్, ఏపీ లోగోను లాంఛనంగా మంగళవారం గుణదలలోని హోటల్ హయత్‌లో విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలతతో ముందుకు వెళ్లుతుందన్నారు. శాంతియుత వాతావరణంలో రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్రంలో పెట్టేందుకు ముందుకు వచ్చే వారి కోసం అనేక రాయితీలతో కొత్తగా పారిశ్రామిక పాలసీలను ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. బిజినెస్ ఎక్స్ పోను పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, ప్రజలు సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచేలా విజయవంతం చేయాలని దీనికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందిస్తుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు, జనరల్ సెక్రటరీ రావూరి సుబ్బారావు, కోశాధికారి ఎస్. అక్కయ్య నాయుడు, ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్వీ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మకి 7.37కిలోల వెండి వస్తువుల కానుక

ఇంద్రకీలాద్రి, నవంబరు 25 ప్రభాతవార్త: దుర్గమ్మ వారికి ప్రకాశం జిల్లా, చీమకుర్తికి చెందిన మారమ్ కుటుంబసభ్యులు ఎం శివపార్వతి ఒక వెండి ప్లేట్, మారమ్ వెంకటరెడ్డి వెండిగిన్నె, మారమ్ శైలజ వెండి పళ్ళెం, గోపిరెడ్డి సుధీర్‌రెడ్డి వెండిపళ్ళెం, మారమ్ పిచ్చమ్మ ఒక వెండిప్లేటు, మారం వెంకట నాగజ్యోతి ఒక వెండి ప్లేటు వెరసి రు.12,82,000ల విలువైన 7.37 కిలోల వెండి వస్తువులను కానుకలుగా ఇఓకు మంగళవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన ఇఓ అనంతరం దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విజయవాడకు చెందిన దేవినేని రాజశేఖర్ పేరిట ఆయన కుమారుడు దేవినేని అవినాష్ కుటుంబసభ్యులు రు.1,01,116ల విరాళం మంగళవారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

సర్వదర్శనం క్యూలైన్లు మధ్యాహ్న సమయంలో అంతరాలయ క్యూలైన్లలోకి అనుమతించి సుమారు 1500 మంది భక్తులకు అంతరాలయ దర్శనం కల్పించారు. మంగళవారం ట్రైల్‌రన్‌గా నిర్వహించిన ఈ అంతరాలయ దర్శనంతో భక్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా



రాదాకృష్ణలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయోగాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమయిందని, ధర్మకర్తల మండలితో చర్చించి దేవదాయశాఖ కమీషనర్, మంత్రికి ఈ కార్యక్రమం వివరాలు తెలిపి వారి ఆమోదం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

**నేడు శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం**

దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం మార్గశిరమాసం శుద్ధషష్ఠి సందర్భంగా శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనాలన్నారు.

### బంగారు సూత్రాలు కానుక

దుర్గమ్మవారికి చిత్తూరుకు చెందిన లక్ష్మిశిల్ప 27 గ్రాముల బరువైన రు.3.50 లక్షల విలువైన సూత్రా లను మంగళవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన ఇఓ అనంతరం దుర్గమ్మ వారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనా లందించారు.



# పాఠశాల విద్యార్థులచే నేడు మాక్ అసెంబ్లీ

విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: భారత రాజ్యాంగ దినోత్సవం – 2025 ను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "పాఠశాల విద్యార్థులచే శాసనసభ నమూనా(మాక్ అసెంబ్లీ) సమావేశం ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 9.00 గంటలకు అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రాంగణంలో నిర్వహించబడుచున్నది. పాఠశాల విద్యార్థుల్లో రాజ్యాంగ పట్ల గౌరవం, భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, శాసనసభా ప్రక్రియలు, ప్రజా ప్రతినిధుల పాత్రలపై అవగాహన కల్పించడంతో పాటు నాయకత్వ లక్షణాలను, నైపుణ్యాలను పెంపొందించడమే ముఖ్య లక్ష్యంతో ఈ "మాక్ డ్రిల్ అసెంబ్లీ" నిర్వహిస్తున్నారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, మంత్రి కందుల దుర్గేష్ విశిష్ట అతిథులుగా హాజరుకానున్నారు. రాష్ట్ర మంత్రులు, విద్యార్థుల నీతి, విలువలు సలహాదారులు చాగంటి కోటేశ్వరరావు, శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ మయాన జకీయా ఖానమ్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, చీఫ్ విప్‌లు, విప్‌లు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లు, మేయర్లు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్‌పర్సన్లు, గ్రంథాలయ సంస్థ, ఇతర ప్రజా ప్రతినిధులు గౌరవ అతిథులుగా హాజరవుతున్నారు. అదే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు వి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు.

# అమరావతి జిల్లా కేంద్రం ఏమైంది?

**- ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు**

విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతి జిల్లా కేంద్రం ఏమైందని? అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణం అమరావతిని కొత్త జిల్లా కేంద్రంగా ప్రకటించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలన్నారు. అమరావతి టెంపుల్ టౌన్ రైతులు ప్రజలు నరసరావు పేటకు వెళ్తున్నారున్నారు. మీడియాతో మాట్లాడుతూ ఈ రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది. కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు తెలిసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. మంత్రుల కమిటీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతిని కొత్త జిల్లా కేంద్రంగా రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని గతంలో వినతి పత్రాలు ఇచ్చామని జాస్తి వీరాంజనేయులు గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిగా ఏర్పాటై 11 సంవత్సరాలు పూర్తయినా గాని నేటికి రెవెన్యూ డివిజన్ లేకపోవడం విచారకరమని అన్నారు. తక్షణం ప్రభుత్వం అమరావతిని రెవెన్యూ డివిజన్‌గా, కొత్త జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు.

**మాజీ సైనికోద్యోగులకు శుభవార్త**

# అసైన్డ్ భూములు పదేళ్ళ తర్వాత విక్రయించుకోవచ్చు




విజయవాడ, నవంబరు 25 పభాతవార్త ప్రతినిథి: మాజీ సైనికోద్యోగులకు ప్రొవిజనల్(తాత్కాలిక) ఎసైన్‌మెంట్ చేశారనే కారణంతో భూములపై హక్కులను నిరాకరించడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ భూమిని ఒకసారి సాగులోకి తెచ్చినపుడు డి-ఫారం పట్టా జారీ చేయడం లాంఛనప్రాయమేనని తెలిపింది. ఎసైన్ చేసిన పదేళ్ళ తర్వాత ఆ భూములను విక్రయించుకోవచ్చని సూచించింది. ఇండియన్ నేవీలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ హోదాలో పనిచేసిన అధికారి మాజీ సైనికోద్యోగుల కోటా కింద ఎసైన్డ్ భూమి పొందేందుకు అర్హులని స్పష్టం చేసింది. పిటీషనర్‌కు కేటాయించింది 'ఇసుక దిబ్బ పోరంబోకు' భూములని, వాటిని ఎసైన్ చేయడానికి వీల్లేదన్న ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజీపి) వాదనను త్రోసిపుచ్చింది. పిటీషనర్ అప్పారావు భూమిని నిషేధిత జాబితా (సెక్షన్ 22) నుంచి తొలగించాలని, ఆరు వారాల్లో నిరభ్యంతర పత్రం జారీ చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందనరావు,జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తితో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చింది. విశాఖపట్నానికి చెందిన పిసి అప్పారావు ఇండియన్ నేవీలో జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్ హోదాలో పదవీ విరమణ చేశారు. విశాఖ జిల్లా కొత్తవలస గ్రామంలో ఆయనకు 1978లో మాజీ సైనికోద్యోగుల కోటా కింద 5.10 ఎకరాలను ప్రభుత్వం ఎసైన్ చేసింది. ఆ భూములను నిషేధిత జాబితాలో చేర్చడంతో 22ఏ నుంచి తొలగించాలని ఆయన విశాఖ కలెక్టర్‌ను కోరారు. ఆ అభ్యర్థనను తిరస్కరిస్తూ కలెక్టర్ 2020 జూన్ 19న ఉత్తర్వులిచ్చారు. దీన్ని సవాలు చేస్తూ అప్పారావు 2022 లో హైకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది సెప్టెంబరు 15న విచారణ జరిపిన సింగిల్ జడ్జి..22ఏ నుంచి తొలగించే వ్యవహారంపై కలెక్టర్‌కు తాజాగా విజ్ఞప్తి చేయాలని సూచించారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆయన ధర్మాసనం ముందు అప్పీల్ చేశారు. పిటీషనర్ తరపున న్యాయవాదిల జీఎల్ నర్సింహారెడ్డి వాదనలు వినిపించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం అప్పారావుకు చెందిన భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది.

# లింగ వివక్షతపై విస్తృత ప్రచారం కల్పించాలి

- పురుషులతో సమానంగా మహిళాభివృద్ధే లక్ష్యం
- గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ సిఇఓ వాకాటి కరుణ




విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: లింగ ఆధారిత వివక్షపై పోరాటం, స్త్రీ, పురుష సమానత్వం ఆవశ్యకతపై పౌరుల్లో అవగాహన పెంచడం నయీ చేతన జాతీయ జెండర్ క్యాంపెయిన్‌ను 4.0 ముఖ్య ఉద్దేశ్యం అని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ సీఈవో వాకాటి కరుణ తెలిపారు. మంగళవారం సెర్ప్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ సీఈవో వాకాటి కరుణ మాట్లాడుతూ కుటుంబం, సమాజంలో మహిళలు పోషించే పాత్ర అద్వితీయమైనదని నేడు అన్ని రంగాల్లో మహిళలు ప్రగతి పథంలో కొనసాగుతున్నారన్నారు. అయినా కొన్ని సందర్భాల్లో మహిళల పట్ల వివక్ష కొనసాగుతోందని, ఈ వివక్షను తగ్గించడం లేదా పూర్తిగా రూపు మాపటానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ ముఖ్యంగా పురుషులు ముందుకు రావాలని తెలిపారు.

కేంద్ర గ్రామీణా భివృద్ధి మంత్రిత్వ శాఖ జెండర్ అసమానత్వ సమస్యలు ఎదుర్కొనేందుకు నిర్మాణాత్మక వ్యూహాలను అమలు చేసేందుకు దీన్ దయాళ్ అంత్యోదయ యోజన, నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్, స్వయం సహాయక సంఘాలు, ఇతర ప్రభుత్వ విభాగాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు/ పౌర సమాజ సంస్థలు (సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్) అనుసంధానంతో చేపట్టారన్నారు. నేటి నుండి 23 డిశంబర్ 2025 వరకు అన్ని జిల్లాల్లో జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. సెర్ప్‌కు సంబంధించిన 26 జిల్లాల జిల్లా పథక సంచాలకులు, జిల్లా సమాఖ్యలు, హెచ్.డి విభాగాలు వారు ఇందులో పాల్గొనాలన్నారు. మానవాభివృద్ధి విభాగం డైరెక్టర్ డా. వి. శివశంకర ప్రసాద్ మాట్లాడుతూ నాలుగు వారాలపాటు నిర్వహించే కార్యక్రమంలో వివిధ రకాల థీమ్స్ ద్వారా ప్రజలకి అవగాహన కల్పిస్తామన్నారు. స్వేచ్ఛ ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమములో అన్ని జిల్లాల పథక సంచాలకులు, జిల్లా స్థాయి సిబ్బంది మండల, గ్రామ స్థాయి వరకు వర్చ్యువల్ పద్దతిలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సెర్ప్ అడిషనల్ సీఈవో ఎన్. శ్రీరాములు నాయుడు, డైరెక్టర్లు పి. సుశీల, బి.కృష్ణ మోహన్, ఏ.కళ్యాణ చక్రవర్తి, ఎస్.జె. దీపక్, సోమయాజులు, స్త్రీనిధి జెనరల్ మేనేజర్ సిద్ది శ్రీనివాస్ రావు, అదనపు డైరెక్టర్‌లు, ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్‌లు, సెర్ప్ సిబ్బంది, స్త్రీ నిధి సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



తూర్పు కనుమల సింపోజియంలో అతిథులకు వివరిస్తున్న ఫారెస్టు అధికారులు

# తూర్పు కనుమల పరిరక్షణ ఎంతో అవసరం

**ఐసర్‌లో ఉన్నత స్థాయి అధికారులతో సింపోజియం**

శ్రీకాళహస్తి, నవంబరు 25 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం విద్యాసంస్థలైన తిరుపతి ఐసర్, ఐఐటిలలో సామాజిక అంశాలపై దృష్టి సారిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఐసర్‌లో ఏర్పాటు చేసిన 'తూర్పు కనుమల సింపోజియం'ను ఏర్పాటు చేసారు. సామాజిక అవగాహనను విద్యార్థులకు కల్పించుటకు ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు అనూహ్య స్పందన వచ్చింది. విద్యార్థులకు శాస్త్రాల పరిశోధనలతో పాటు సామాజిక సమస్యలపై అవగాహన కల్గి ఉండటానికి చేపట్టిన కార్యక్రమాలు ఎంతో ప్రాముఖ్యత కల్గిందని వక్తలు వివరించారు. తూర్పు కనుమలు రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయన్నారు. వీటి పరిరక్షణ ఎంతోముఖ్యం అని వివరించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలకు ఆస్కారమేర్పడింది. తూర్పు కనుమల భౌగోళిక స్వరూపం నుంచి ఇక్కడ జీవన విధానానికి సంబంధించి ప్రదర్శనలు ఏర్పాటు చేసారు. ముఖ్య అతిథులుగా తిరుపతి సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ సి.సెల్వం, డివిజినల్ ఫారెస్టు ఆఫీసర్ వి.సాయిబాబు, స్టేట్ సిల్వికల్చరిస్ట్ ఎం.బబిత, స్టేట్ సిల్వికల్చరిస్ట్ (రాజమండ్రి) శ్రీనివాస్, డెప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ ఆత్మకూరు డివిజన్ జి.విఘ్నేష్ అప్పావు, కాకినాడ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ ఎన్ రామచంద్రారావు, విశాఖ పట్టణం డిఎఫ్ఓ శ్రీవాణిలు హాజరయ్యారు.



ఎన్టీఆర్ జిల్లా కలెక్టరును సత్కరిస్తున్న ఎన్జీవోస్ కార్యవర్గం

# సమష్టి కృషితోనే సమగ్రాభివృద్ధి

- జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల ప్రాత కీలకం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: సమష్టి కృషితోనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా అభివృద్ధిలో ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువలేనిదని ప్రజలకు పారదర్శకమైన సేవలందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో భాగస్వాములు కావాలని ఏపీ రాజధాని హెడ్ క్వార్టర్ డిస్ట్రిక్ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి, సహాధ్యక్షులు వేమూరి ప్రసాద్, కార్యదర్శి డి.రమేష్, నగర అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ విడిది కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు విజయవంతం కావడంలో ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువ లేనిదన్నారు. ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో సుస్థిరాభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. జిల్లాలో వ్యవసాయ పారిశ్రామిక పర్యాటక సేవారంగాల్లో వార్షికవృద్ధి లక్ష్య సాధనకు సమష్టి కృషి అవసరమన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించేందుకు మరింత కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వి. ప్రసాద్, పి.రమేష్, బి.సతీష్ కుమార్, ఎం.రాజుబాబు, డి.విశ్వనాథ్, బీవీ రమణ, రామకృష్ణ, మహిళా ప్రతినిధి కె.శివలీల, నగర కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్ కే నజీరుద్దీన్, వి.రాజశేఖర్, దిలీప్ కుమార్, కె.మధుసూదనరావు, శ్రీనివాసరావు, విజయశ్రీ, సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇవిఎం, వివిప్యాట్ల గోదాముకు పటిష్ట భద్రత

- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్లు (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాముకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని.. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా విజయవాడ గ్రామీణం, గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని సూచించినట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.



ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్లు (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాములను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

# వైద్యసేవలకు ప్రాధాన్యత

- రూ.2,450 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి
- మనుబోలులో ఆయుష్మాన్ భవ ఆరోగ్యకేంద్రం ప్రారంభం

మనుబోలు (నెల్లూరు), నవంబరు 25 ప్రభాతవార్త: మనుబోలులో నూతనంగా 1.68 కోట్లతో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భవ ఆరోగ్య కేంద్రాన్ని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం వైద్యశాలలను మంజూరు చేయడం తప్ప వాటికి విధులను ఏర్పాటు చేయలేదన్నారు. మనుబోలులోని పిహెచ్‌సి నాలుగు సంవత్సరాల క్రితం మంజూరు చేయడం జరిగిందని కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు కాకపోవడంతో నిర్మాణాలను నిలిపివేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ ప్రభుత్వంపై నమ్మకంతో కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి నిర్మాణాలను చేపట్టి పూర్తి చేశారన్నారు. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రూ.2,450 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాబట్టి వైద్యసేవలు అందించడానికి కృషి చేశామన్నారు. పిహెచ్‌సి మంజూరు అయి నాలుగు సంవత్సరాలు కాలం పూర్తి అయిందని ఇక్కడ గత ప్రభుత్వ ప్రజా ప్రతినిదులు నిర్మాణం పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకోకపోవడంపై విమర్శించారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 15 మెడికల్ కాలేజిలలో మంజూరు చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప నిధులు మంజూరు చేసిన పాపాన పోలేదని పేదలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించలేదని గత ప్రభుత్వాన్ని దుయ్య బట్టారు, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2005 విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లో మంజూరు చేశామని, ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలో 35 విలేజి హెల్త్ క్లినిక్ సెంటర్లు మంజూరు చేయడం జరిగిందని దీంతోపాటు ముత్తకూరులో మరో పిహెచ్‌సి కోసం కోటి 95 లక్షలు నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఇప్పటికే ఉదయగిరిలో రూ.6 కోట్లతో ఆసుపత్రిలో అభివృద్ధి, వింజమూరులో డయాలసిస్ సెంటర్, పొదలకూరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సీనియర్ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అంతే తనకు ఆదర్శమని వీరిద్దరు తమ ప్రాంతాలలో పేద ప్రజల అభివృద్ధికి కృషి చేయాలన్న ఆకాంక్షతో పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, వాసిరెడ్డి రామిరెడ్డి, వెంకటరమణయ్య, పచ్చిపాలరామిరెడ్డి, చేరెడ్డి పద్మనాభరెడ్డి, శివుడి రాజాగౌడ్, జనసేన ప్రసాద్, మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# స్వస్థలాలకు మయన్మార్ సైబర్‌క్రైమ్ బాధితులు

గన్నవరం, నవంబర్ 25 ప్రభాతవార్త: మయన్మార్ సైబర్‌క్రైమ్ ముఠాల చెర నుండి మన రాష్ట్రానికి చెందిన 43మంది బాధితులను క్షేమంగా వారి స్వస్థలాలకు సాగనంపినట్లు రాష్ట్ర మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలనా, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మయన్మార్ నుండి మూడు ప్రత్యేక విమానాల్లో 370మంది బాధితులు డిల్లీ విమానాశ్రయానికి చేరుకోగా, వారిలో 43మంది మన రాష్ట్రానికి చెందిన వారిని డిల్లీలోని ఏపి.భవన్ అధికారులు ఏపి.భవన్‌కు చేర్చి వారికి ఆహార వసతి కల్పించారని, ఆర్థికంగా సాయం అందించినట్లు మంత్రి వివరించారు. అనంతరం రైల్వేశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఎమర్జెన్సీ కోటా ద్వారా టిక్కెట్‌లను ఖరారు చేయించి మంగళవారం బాధితులను రైళ్ళలో వారి గమ్యస్థానాలకు సాగనంపామని తెలిపారు. ఈఆపరేషన్‌తో కలుపుకుని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19నెలల కాలంలో మొత్తం 79మందిని మయన్మార్ సైబర్ క్రైమ్ నుండి ఏపి.భవన్ బృందం సురక్షితంగా స్వస్థలాలకు పంపించినట్లు మంత్రి పేర్కొన్నారు.

26-11P0g7exHMNWJQE.qxd:26-11P0g7exHMNWJQE.qxd 1/1/02 6:21 AM Page 1



# 4,018 విద్యుత్తు ఛార్జింగ్ కేంద్రాలు

**• ఎలక్ట్రిక్ వాహనాలు ప్రోత్సహించడమే లక్ష్యం • రూ.385.57 కోట్లతో ఏర్పాటుకు చర్యలు**

**• పిఎం ఈ డ్రైవ్' కింద ప్రతిపాదనలు రెడీ • రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కార్యాచరణ**




విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో విద్యుత్ వాహనాలను భారీ ఎత్తున ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తుంది. విద్యుత్తు వాహనాలకు ఇబ్బంది లేకుండా రాయితీపై విద్యుత్తు చార్జింగ్ చేసే కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వస్తుంది. అందులో భాగంగా ఛార్జింగ్ నెట్‌వర్క్, మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించింది. నెడ్‌క్యాప్ అధికార వర్గాల సమాచారాన్ని అనుసరించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో పీఎం ఈ డ్రైవ్ పథకం క్రింద విద్యుత్ బైక్‌లు, ఆటోలు, కార్లు, బస్సుల కోసం 4,018 ఛార్జింగ్ కేంద్రాలు అందుబాటులోకి తెచ్చేందుకు రూ.385.57 కోట్లతో ప్రాజెక్టును రూపొందించింది. దీని కోసం ఈపీడీసీఎల్ పరిధిలో 628, సీపీడీసీఎల్ పరిధిలో 165, ఎస్‌పీడీసీఎల్ పరిధిలో 209 లోకేషన్లను గుర్తించింది. ప్రధాన పట్టణాలు,జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉన్న ప్రాంతాలను ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించింది. ఈ మేరకు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు వెళ్ళాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ భాధ్యతలను నెడ్‌క్యాప్ నిర్వహిస్తుంది. ఈవీ పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్‌లు (ఈవీ పీసీఎస్) మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడంలో డిస్కంలు ఏజెన్సీలుగా వ్యవహరిస్తాయి. పీఎం ఈ డ్రైవ్ పథకం క్రింద దేశవ్యాప్తంగా విద్యుత్ ఛార్జిగంగ్ కేంద్రాల కోసం కొనుగోలు చేసే పరికరాలపై రాయితీలు ఇచేచందుకు రూ.2వేల కోట్లు వాహనానికి ఛార్జింగ్ కోసం ప్లగ్ ఇన్ చేసేందుకు అవసరమైన ఈవీ సప్లై ఎక్విప్‌మెంట్ (ఈవీఎస్‌ఈ)కు కేంద్రం పలు రాయితీలు నిర్ధేశించింది. డిస్కంలు, ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే వాటిని ఛార్జ్ పాయింట్ ఆపరేటర్ల(సీపీఓ) ద్వారా నిర్వహించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. సీపీవోలు ఛార్జింగ్ సేవలు వినియోగించుకున్న వారి నుంచి యూనిట్‌కు రూ.15 చొప్పున వసూలు చేస్తారు. అందులో కొంత మొత్తాన్ని డిస్కంలకు చెల్లించాలి. ఈ ప్రక్రియ టెండరు ద్వారా నిర్వహించనున్నారు. పట్టణాలు, జాతీయ రహదారుల వెంట వాహనాలు నిలిపేందుకు అనువైన ప్రాంతాల్లోనే ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కేంద్రం సూచించింది. 2011 జనాభా లెక్కల అధారంగా 10 లక్షలకు పైగా జనాభా ఉండాలి. స్మార్ట్ సిటీల కింద ఇప్పటికే కేంద్రం గుర్తింపు క్రింద రాష్ట్ర రాజధాని నగరం జాతీయ శుద్ద గాలి పథకం (ఎన్‌సీఏపీ) కింద ఎంపికైన పట్టణాలు వాటితో పాటు అర్హత కల్గిన సంస్థలు వాటి అవసరాలకు అనుగుణంగా ఇతర నగరాల్లో ఈవీ పీసీఎస్ ఏర్పాటు చేయచ్చు. రాష్ట్ర, అంతరాష్ట్ర రహదారుల వెంట ఈవీ కేంద్రాలు ఏర్పాటుకూ కేంద్రం అనుమతిస్తుంది. టోల్‌గేట్‌లోని వాహనాల సంఖ్య ఆధారంగా ఎక్కువ రద్దీ ఉండే రహదారులు, పెద్ద నగరాలు, పారిశ్రామిక హబ్‌లు, పోర్టులకు అనుసంధానంగా ఉన్న హైవేలపై ఏర్పాటు చేయచ్చు. డిస్కంలు ప్రతిపాదించిన ఛార్జింగ్ కేంద్రాలను పరిశీలిస్తే ద్విచక్ర/ ఆటోలు 2,371 కేంద్రాలు ఉన్నాయి, కార్లు 1,512 కేంద్రాలు విద్యుత్ బస్సులు/ ట్రక్కులు 135 కేంద్రాలు ఉన్నాయి.

# 6న అమెరికాకు మంత్రి లోకేశ్

**• నాలుగు రోజులు సుడిగాల పర్యటన • పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం**

**• డల్లాస్‌లో ప్రవాసాంధ్రులతో సమావేశం • పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యే చాన్స్**



విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ మొదటి వారంలో ఆయన అమెరికాలో పర్యటించనున్నారు. రాష్ట్రంలోకి కొత్త పరిశ్రమలను ఆహ్వానించడంతో పాటు, ప్రవాసాంధ్రులను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఖరారైన షెడ్యూల్ ప్రకారం, డిసెంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు లోకేశ్ అమెరికాలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా తొలిరోజు డిసెంబర్ 6న డల్లాస్‌లో తెలుగు కమ్యూనిటీ విత్ నారా లోకేశ్ అనే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్క్ వంటి నగరాల్లోనూ పర్యటించి పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యే అవకాశాలున్నాయి. ఈ పర్యటనలో భాగంగా డల్లాస్‌కు సమీపంలోని గార్లాండ్‌లో ఉన్న కర్టిస్ కల్వెల్ సెంటర్‌లో ఒక భారీ సభను నిర్వహించనున్నారు. దాదాపు 8 వేల మంది ప్రవాసాంధ్రులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని, కెనడా నుంచి కూడా పలువురు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, పెట్టుబడులతో భాగస్వాములు కావాలని లోకేశ్ ఈ సభలో ప్రవాసాంధ్రులను కోరనున్నారు. టెక్, ఐటీ రంగాల్లో అవకాశాలు, యువ నాయకత్వం వంటి అంశాలపై చర్చించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సులో రూ.13 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు సాధించినట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ స్ఫూర్తితోనే మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు తాజా పర్యటన చేపడుతున్నట్లు తెలుస్తోంది.

# సంక్రాంతి వరకు ఆప్కోలో రాయితీ విక్రయాలు

గన్నవరం(విజయవాడ), నవంబర్ 25, ప్రభాతవార్త: ఆప్కో విక్రయశాల ద్వారా విక్రయిస్తున్న 40శాతం రాయితీ చేనేత వస్త్రాల విక్రయాలను వచ్చే సంక్రాంతి వరకు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర చేనేత జౌళిశాఖామంత్రి ఎస్.సవిత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చేనేత వస్త్రాల కొనుగోలులో ప్రజల నుంది వస్తున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని రాయితీ విక్రయాలు పొడిగిస్తున్నట్లు చెప్పారు. రాయితీపై చేనేత వస్త్రాలు విక్రయిస్తుండటంతో అటు ప్రజలకు, ఇటు చేనేత కార్మికులకు మెలు కలుగుతుందన్నారు. రాయితీపై విక్రయాలు చేపట్టడంతో ప్రజల్లో చేనేత వస్త్రాలపట్ల ఆదరణ పెరుగుతుందన్నారు. ఆప్కో షోరూంలలో రాయితీ విక్రయాల వల్ల అమ్మకాలు పెరిగినట్లు మంత్రి వివరించారు. రాయితీ ఇవ్వక ముందు రోజుకు రూ.3లక్షల విలువగల విక్రయాలు జరుగగా, 40శాతం రాయితీ విక్రయాలు ప్రారంభించిన తరువాత రోజు నుండి రోజువారి అమ్మకాలు రూ.9లక్షలకు చేరినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుత ట్రెండ్‌ను గమనించి చిన్నారులతోపాటు అన్ని వయసుల వారికి రెడీమెడ్ చేనేత దుస్తులు అందుబాటులోకి తెచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేందుకు సియం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత ్వం పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనిలో భాగంగా ప్రధాన నగరాల్లో చేనేత బజార్లు, చేనేత ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే విజయవాడ, గుంటూరు, రాజమండ్రిలో చేనేత ఎగ్జిబిషన్‌లు నిర్వహించిన సంగతి గుర్తుచేసారు. త్వరలో విశాఖపట్నం, కడప నగరాలతోపాటు, జిల్లాకేంద్రాల్లో చేనేత ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేస్తామని మంత్రి సవిత తెలియచేసారు.

# డిసెంబర్ 3,4,5 తేదీల్లో ఉద్భవ్

**• ఎపిలో గిరిజనుల జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు**

**• 22 రాష్ట్రాల నుంచి 1644 మంది విద్యార్థులు హాజరు**

**• గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో తొలిసారిగా గిరిజన చిన్నారులకు సాంస్కృతిక ఉత్సవాలకు రంగం సిద్దమవుతుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఏపీ ఏలకవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ఆధ్వర్యంలో సాంస్కృతిక, సాహిత్య ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు గిరిజన సంక్షేమ శాఖ సన్నద్ధమయింది. గిరిజన విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో జాతీయ సమైక్యతను ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 3, 4, 5 తేదీల్లో నిర్వహించడానికి సమాయత్తమవుతోంది. రాష్ట్ర రాజధాని అమరావతి సమీపంలోని కేఎల్ యూనివర్శిటీలో ఈ ఉత్సవాలు నిర్వహించడానికి ఆమోదించారు. ఉద్భవ్ 2025 పేరుతో నిర్వహించనున్న ఈ సాంస్కృతిక, సాహిత్య ఉత్సవాలలో ప్రతిభ చాటేందుకు 22 రాష్ట్రాలకు చెందిన 405 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నుంచి 1644 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. విద్యార్థులతో పాటు ఆయా రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు, సంరక్షకులు, కంటింజెంట్ మేనేజర్స్ మరో 278 మంది హాజరవుతున్నారు. దేశంలోని సాంస్కృతిక, కళా వైవిద్యం మరియు గిరిజనుల జీవిత ముఖచిత్రాలను ప్రతిబింబించే సంగీతం, సాహిత్యం, నృత్యం, థియేటర్ ఆర్ట్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేయనుంది. వెలగపూడి సచివాలయంలో మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సన్నాహకాల వివరాలను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదాభార్గవి, గురుకులం కార్యదర్శి ఎం. గౌతమి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి విలేఖరుల సమావేశంలో వివరించారు. ఉద్భవ్2025లో పాల్గొనేందుకు వచ్చే వారికి సదుపాయాల్లో లోటుపాట్లు తలెత్తకుండా రవాణా, వసతి, భోజన ఏర్పాట్లు ఉండాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పేరు ప్రతిష్టలను జాతీయ స్థాయంలో ఇనుమడింపజేసేలా పోటీలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఉద్భవ్2025 పోస్టర్, లోగోను మంత్రివర్యులు ఆవిష్కరించారు.

# రేషన్‌కార్డులు విభజన కోసం ఎదురుచూపులు

**కార్డులు లేక ఇంటినిర్మాణ సాయానికి నోచుకోని వైనం**

గన్నవరం(కృష్ణా), నవంబరు 25 ప్రభాతవార్త: గత కొన్నాళ్ళుగా రేషన్ కార్డులు విభజన చేపట్టకపోవటంతో సంక్షేమ పధకాల లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వంత స్థలం ఉన్న పేదవారు ఈనెలాఖరులోగా ఇంటినిర్మాణానికి ప్రభుత్వ సాయం కోసం ధరఖాస్తు చేసుకోవాలని గడువు విధించింది. ఈనేపధ్యంలో ధరఖాస్తు దారులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కులదృవీకరణ పత్రం, ఆదాయదృవీకరణ పత్రం, తమ ధరఖాస్తుకు జత చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పేదలు రేషన్‌కార్డులు లేకపోవటంతో ఈపధకానికి ధరఖాస్తు చేసుకునేందుకు అర్హత కోల్పోతున్నారు. కొత్తగా పెళ్ళయిన వారు, తల్లిదండ్రులతో విడిపోయి వేరుగా ఉంటున్న వారి పేర్లను తల్లిదండ్రుల రేషన్‌కార్డునుండి తొలగించి వారికి కొత్తగా కార్డులు జారీచేయాల్సి ఉండగా ఈప్రక్రియ చేపట్టడంలేదు. దీంతో వీరు పలు పధకాలకు అనర్హులుగా మిగిలిపోతున్నారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణం వీరికి అందని దాక్షగా మారింది. ఈవిధంగా ఇబ్బందులు పడుతున్న పేదలు ఇప్పటికే రేషన్‌కార్డులు విభజన చేయాలంటూ సచివాలయాల్లో ధరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం వీరి విషయంలో తగు నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేయటం వీరిని పలు పధకాలకు దూరం చేస్తుంది. కార్డులు విభజన చేయకపోవటం వల్ల కార్పోరేషన్ రుణాలు, చేతివృత్తుల వారికి అందే పధకాలు వీరికి దక్కటంలేదు. తక్షణం ప్రభుత్వం రేషన్‌కార్డుల విభజన చేపట్టి ఇళ్ళు నిర్మించుకునే పేదలకు సొంత ఇంటికలను నెరవేర్చాల్సి ఉంది.



# త్వరలో అమరావతి జర్నలిస్ట్ హౌసింగ్ ప్రాజెక్టు అమలు

గన్నవరం(విజయవాడ), నవంబర్ 25, ప్రభాతవార్త: సాధ్యమైనంత త్వరలో అమరావతిలో జర్నలిస్ట్ హౌసింగ్ ప్రాజెక్టును అమలు చేస్తామని రాష్ట్ర సమాచారశాఖా మంత్రి కె.పి.సారధి జర్నలిస్ట్ నాయకులకు హామీ ఇచ్చారు. అమరావతి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు మంగళవారం మంత్రి సారధిని కలిసి ఈప్రజెక్టును త్వరగా అమలు చేయాలని వినతి పత్రం అందచేసారు. జర్నలిస్టుల కోసం సిఆర్డీఏ ఆధ్వర్యంలో బహుళ అంతస్తుల గృహసముదాయాన్ని నాలుగు కేటగిరిల్లో నిర్మించేందుకు 30 ఎకరాల భూమిని మందడం, తుళ్ళూరు పరిధిలో అమరావతి హౌసింగ్ సొసైటీకి ప్రభుత్వం 2019లో కేటాయించిందని, సిఆర్డీఏ సంస్థనే డెవలపర్‌గా దాని ఆధ్వర్యంలోనే ప్రాజెక్టు నిర్మించాలని సొసైటీ కొరిందని మంత్రికి వివరించారు. ఈమేరకు సొసైటీకి కేటాయించిన భూమిని తిరిగి ప్రభుత్వానికే ఇచ్చామని చెప్పారు. ఈప్రతిపాదనకు అంగీకరించిన సియం చంద్రబాబు జిఓ 107ను ఇస్తూ హ్యాపినెస్ట్ మోడల్‌లో నిర్మిస్తామని చెప్పారు. ఈజిఓను అమలు చేయాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సారధి జర్నలిస్ట్ సొసైటీ విజ్ఞప్తిని మంత్రి నారాయణ, సిఆర్డీఏ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్ళి త్వరగా ఈప్రాజెక్టు అమలు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. అమరావతి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి పాటిబండ్ల నాగశ్రీనివాసరావు, డైరెక్టర్‌లు చావా రవి, ఈశ్వర్, శ్రీనివాస్, గోపీ, సత్యన్నారాయణ, శ్రీనాథ్, మల్లిఖార్జున్, నాగేశ్వరావు తదితరులు మంత్రిని కలిసారు.

# పరకామణి చోరీ కేసులో రాజీ చేయాల్సిన అవసరమేంటి?!

**• నిందితుడు రవికుమార్ మీకు తెలుసా! • చోరీ చేసిన అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదు**

**• టిటిడి మాజీ ఛైర్మన్ భూమనను విచారణచేసిన సిఐడి అధికారులు**

తిరుపతి, నవంబరఉ 25 ప్రభాతవార్త ప్రతినిధి: భక్తులు కానుకలుగా సమర్పించిన వాటిని జాగ్రత్తగా కాపాడాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తి, అమెరికన్ డాలర్లు చోరీచేసినా చర్యలు ఎందుకు తీసుకోలేకపోయారని, పోలీస్ కేసు నమోదైన తరువాత చట్టప్రకారం చర్యలు తీసుకోలేకపోవడం, రాజీచేయడం వెనుక ఎవరి పాత్ర ఉందనే కోణంలో టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. చోరీ జరిగిన సమయంలో టిటిడి బోర్డు సభ్యుడుగా కూడా ఉన్న మీరు ఈ విషయాన్ని ఎందుకు తీవ్రంగా పరిగణించలేదని, పరకామణిలో కీలకమైన సివి రవికుమార్ అమెరికన్ డాలర్లు దొంగతనం చేశాడని తెలిసినా తదుపరి చర్యలకు ఎందుకు బోర్డు అనుమతించక పోయిందని ఆరా తీసినట్లు సమాచారం. రవికుమార్ అనే వ్యక్తి మీకు తెలుసా అనే ప్రశ్నలు వేయడంతో భూమన కరుణాకర్‌రెడ్డి తన ప్రమేయం ఏమీ లేదని, తానూ ఓ బోర్డు సభ్యుడిగానే వ్యవహరించానని సమాదానం ఇచ్చారనేది తెలిసింది. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేయలేకపోవడం, ఆపై పోలీస్ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారనే ఆరోపణలపై కూడా ప్రశ్నించినట్లు సమాచారం. దొంగతనం చేసిన వ్యక్తిని కాపాడటంలో తనప్రమేయం ఏమీ లేదనే వాదన వినిపించారు. 2023 ఆగస్ట్‌లో టిటిడి ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన తరువాత కూడా ఈ కేసుపై తాను పెద్దగా పట్టించుకోలేదనేది ఆయన సమాధానమిచ్చినట్లు తెలిసింది. ఉద్యోగుల సంక్షేమం, హిందూ ధర్మపరిరక్షణ, దేవుని ఖ్యాతి వ్యాప్తిచేయడంపై, అభివృద్ధిపనులు చేపట్టడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టానని సిఐడికి భూమన వివరించడం జరిగింది. అంతేగానీ పరకామణి చోరీ కేసులో నిందితుడిపై చర్యలు తీసుకోకుండా ఎవరినీ ఎప్పుడూ ఆదేశించలేదని, పోలీసుఅధికారులను తాను ఆ విషయం చర్చించలేదనేది, తన ప్రమేయం అస్సలు లేదని వెల్లడించారనేది తెలిసింది. దీంతో సిఐడి అధికారులు మంగళవారం సాయంత్రం తిరుపతి పద్మావతి విశ్రాంతి గృహంలో అర్ధగంటపాటు భూమన కరుణాకర్‌రెడ్డిని విచారణ చేసి ఆ తరువాత ఆయన వాంగ్మూలం నమోదు చేసి పంపించేశారు. భూమన సిఐడి విచారణ నుండి బయటకు వచ్చి నేరుగా కారు ఎక్కి వెళ్ళిపోయారు.

### ఉదయం నోటీసులు, సాయంత్రం విచారణ

2023లో తిరుమల పరకామణి భవనంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన సివి రవికుమార్ పెద్దజీయర్ మఠంలో ఉద్యోగి. పరకామణిలో ఎవరి ప్రమేయంతో చేరారో గానీ ఆయన ఏకంగా దేవుని కానుకలనే చోరీ చేస్తూ అప్పట్లో విజిలెన్స్‌కు పట్టుబడ్డాడు. దీనిపై తిరుమల వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆపై 2023 సెప్టెంబర్ 9న లోక్‌అదాలత్ ద్వారా కేసు రాజీచేసుకున్నారు. అయితే వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి సొమ్మును దొంగతనం చేస్తూ పట్టుబడిన రవికుమార్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు తదుపరి అరెస్ట్ చేయకుండా కాపాడుతూ చివరకు అప్పటి టిటిడి బోర్డు ఛైర్మన్, ఓ ఉన్నతాధికారి, విజిలెన్స్ అధికారులు కలసి పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చారు. దీంతో పోలీసులు అతనిపై చర్యలు తీసుకోలేదనేది ఆరోపణలు. చోరీ కేసు రాజీవెనుక 14కోట్ల రూపాయలు రవికుమార్ ఆస్తులను శ్రీవారి కానుకగా దేవునికి విరాళంగా రాసివ్వడంలో అప్పటి బోర్డులో ఛైర్మన్, సభ్యులు కీలకంగా వ్యవహరించారనేది సమాచారం. ఆ బోర్డులో భూమన సభ్యుడుగా కూడా ఉన్నారు. 2023 ఆగస్ట్‌లో భూమన రెండవసారి ఛైర్మన్‌గా నియమితులయ్యారు. అప్పటికే ఈ కేసు ఓ కొలిక్కి చేరింది. అయితే ఈ చోరీ కేసు వెనుక భారీ మొత్తంలో లబ్ధిపొందారనేది శ్రీనివాసులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం, తదుపరి హైకోర్టు ధర్మాసనం విచారణకు సిఐడిని ఆదేశించడం జరిగింది. సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో సభ్యులు గత ఇరవైరోజులుగా దర్యాప్తు వేగవంతం చేస్తున్నారు. చోరీ కేసులో కీలకమైన, ఫిర్యాదిదారుడు పూర్వ ఏవిఎస్ఓ వై.సతీశ్‌కుమార్ సిఐడి విచారణకు రెండవసారి వస్తూ హత్యకు గురవడంతో ఈ కేసులో ఇప్పుడు మాజీలను విచారణ చేస్తున్నారు. భూమన విచారణలో తనకెలాంటి సంబంధంలేదని, పరకామణి చోరీ అనంతరం పరిణామాల్లో తన ప్రమేయం ఏమీ లేదనేది సిఐడికి వాంగ్మూలం ఇచ్చారు. ఇదంతా ఓకుట్రతోనే జరుగుతోందని ఆయన ఆరోపించారు.

# సచివాలయాల ఉద్యోగుల పదోన్నతులపై అధ్యయనం



విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామ సచివాలయాల పని తీరు, ఆ వ్యవస్థ నిర్మాణంపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరపాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. గ్రామ స్థాయిలో వివిధ శాఖల నిర్మాణం, సచివాలయం ఉద్యోగులను ఆయా శాఖలకు ఎలా అనుసంధానించాలి అనే అంశంపైనా కూలంకషంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం మంత్రుల బృందం తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. మంత్రులు పొంగూరి నారాయణ, కింజారపు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, డోలా బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంత్రుల బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బందికి పదోన్నతుల కల్పన, ఇతర శాఖల్లో అనుసంధానించడానికి ఉన్న అవకాశాలపై మంత్రుల బృందం, ఆయా శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించినప్పటికీ సచివాలయ వ్యవస్థ నిర్మాణం దెబ్బతినకుండా ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే అంశాన్ని పరిగణలోకి తీసుకుని ముందుకు వెళ్లాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ మొత్తం ప్రక్రియపై వచ్చే మార్చి నాటికి పూర్తి అధ్యయనం చేసి ఒక నివేదిక ఇవ్వాలని తెలిపారు. సచివాలయ ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అవసరమైన పక్షంలో ప్రతి నెలా ఒకసారి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి లోటుపాట్లపై చర్చిద్దామని చెప్పారు. ఈ సమావేశంలో జి.ఎస్.డబ్ల్యూ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, సాంఘిక సంక్షేమ, వ్యవసాయ, హోమ్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# వచ్చే నాలుగేళ్ళలో 12.59లక్షల గృహాలను పూర్తిచేస్తాం

**• ఇళ్ళులేని పేదలందరికి 2029కల్లా శాశ్వత గృహవసతి • రాష్ట్ర గృహా నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి**




సచివాలయం, నవంబరు 25 ప్రభాతవార్త: రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ళు,ఇళ్ళస్థలాలు ఇవ్వాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. ఐదేళ్ళలో 15.59లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఉందని, ఇందులో ఇప ్పటికే 3.00 లక్షల గృహాలను పూర్తిచేయడం జరిగిందని, మిగిలిన 12.59లక్షల గృహాలను వచ్చే నాలుగేళ్ళలో పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఇప్పటికే పూర్తిచేసిన 3.00లక్షల గృహాలతోపాటు వచ్చే ఉగాదికి 5.00లక్షల గృహాలను, జూన్ కల్లా మరో 87వేల గృహాలను పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. పిఎంఏవై-1.00 పథకం అమలు గడువును కేంద్ర మరో ఏడాది పాటు పొడిగించిన నేపధ్యంలో ఈ పథకం కింద ఇప్పటివరకు ప్రారంభం కాని 3.03లక్షల గృహాలను కూడా ఈ ఏడాది డిసెంబర్ కల్లా పూర్తిచేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు.

**16నెలల్లో 3లక్షల గృహాలను పూర్తిచేశాం**

ఈ గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రతిపక్ష పార్టీ సభ్యులు వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేయడం ఎంతో దురదృష్టకరమన్నారు. ఐదేళ్ళ కాలంలో గత ప్రభుత్వం కేవలం 6.00 లక్షల గృహాలను మాత్రమే పూర్తిచేస్తే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 16నెలల కాలవ్యవధిలోనే 3.192 లక్షల గృహాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వ హయాంలో 8.687 లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. 2014- 19 మధ్యకాలంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం క్రింద మంజూరు చేసి వివిధ దశల్లో ఉన్న 4.7లక్షల గృహాలను గత ప్రభుత్వం రద్దు చేయడమే కాకుండా పూర్తయిన 2.7లక్షల గృహాలకు రూ.920 కోట్లు చెల్లింపు చేయకుండా ఎగ్గొట్టి ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి వర్గాల వారికి అన్యాయం చేయడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పక్షపాత ధోరణితో ఏమాత్రం వ్యవహరించకుండా గత ప్రభుత్వం మంజూరుచేసి 18.61లక్షల గృహాల్లో మిగిలి ఉన్న 11.90లక్షల గృహ నిర్మాణాలను కొనసాగించడం జరుగుతుందన్నారు.

**81వేల మందికి ఇళ్ళ స్థలాలు....**

**1.15లక్షల మందికి పొజిషన్ సర్టిఫికెట్లు**

ఇళ్ళ స్థలాలు కావాల్సిన వారిని గుర్తించేందుకు చేస్తున్న సర్వేలో ఇప్పటివరకు 81వేలమందికి ఇళ్ళ స్థలాలు కావాల్సి ఉందనే విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. అదే విధంగా దాదాపు 1.15లక్షల మందికి ప్రభుత్వం, పోరంబోకు స్థలాల్లో ఉంటున్నవారికి పొజిషన్ సర్టిఫికేట్లు అందజేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు.

**రూ.80 కోట్ల మేర అవినీతికి పాల్పడిన రాక్రీట్ నిర్మాణ సంస్థ**

గృహ నిర్మాణాల విషయంలో గతంలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ నివేదిక అందజేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ నివేదిక ప్రకారం రాక్రీట్ నిర్మాణ సంస్థ గృహ నిర్మాణాల విషయంలో పలు అవకతవకలకు పాల్పడినట్లు వెల్లడైందన్నారు. ఈ సంస్థకు 50,402ఇళ్ళ నిర్మాణ పనులను అప్పటించడం జరిగిందని, అయితే వీటిలో 47850గృహ నిర్మాణాలను ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసి గృహ లబ్ధిదారులను తీవ్ర అన్యాయానికి గురిచేయడం జరిగిందన్నారు. దాదాపు రూ.80 కోట్ల మేర అవినీతికి ఈ సంస్థ పాల్పడినట్లు వెల్లడైందని, ఈ సొమ్మును ఆ సంస్థ నుండి రికవరీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు, ఏఏ జిల్లాల్లో అవకతవకలకు పాల్పడటం జరిగిందో ఆయా జిల్లాల్లో లీగల్‌గా అవకాశం ఉన్న అన్ని రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించినట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు.

26-11pg10.qxd:26-11pg10.qxd 1/1/02 5:53 AM Page 1



# సుల్తాన్ అజ్లాన్ కప్‌లో భారత్ ఓటమి

### 2-3 తేడాతో బెల్జియం విక్టరీ



**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్-2025 టోర్నమెంట్‌లో భారత్ బెల్జియం చేతిలో పరాజయం పాలైంది. సుల్తాన్ అజ్లాన్ షా కప్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో భారత పురుషుల హాకీ జట్టును బెల్జియం 2 -3 తేడాతో ఓడించింది. భారత్ తరపున అభిషేక్, శిలానంద్ లక్రా గోల్స్ కొట్టగా, బెల్జియం తరపున రోమన్ దువేకోట్ రెండు సార్లు, నికోలస్ డి కెర్పెల్ ఒక గోల్ మొత్తంగా 3 గోల్స్ చేశారు. భారత్ తొలి క్వార్టర్‌లో రెండు పెనాల్టీ కార్నర్‌లతో సహా బెల్జియం ఒత్తిడిని బాగా ఎదుర్కొంది. గోల్ కీపర్ పవన్ కీలక సేవ్‌లను అందించాగా, భారత్ క్రమంగా మరింత నియంత్రణ సాధించింది. అయితే 17వ నిమిషంలో దువేకోట్ పవన్‌ను ఓడించి బెల్జియం ఆధిక్యంలోకి వెళ్లింది. దిల్‌ప్రీత్ సింగ్ ద్వారా గోల్ సాధించినట్లు భారత్ భావించినా, ఆ గోల్ రద్దయింది. దీంతో బెల్జియం హాఫ్ టైం ముగిసే సమయానికి 1-0 ఆధిక్యంలో ఉంది. పునఃప్రారంభం తర్వాత భారత్ ప్లేయర్ అభిషేక్ 33వ నిమిషంలో గోల చేసి స్కోరును సమం చేశాడు. మూడవ క్వార్టర్ చివరిలో కెర్పెల్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చడంతో బెల్జియం తిరిగి ఆధిక్యంలోకి వచ్చింది. నాల్గవది ప్రారంభంలో దువేకోట్ ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. భారత్ పట్టుదల కొనసాగించడంతో 57వ నిమిషంలో రబిచంద్ర సింగ్ క్రాస్ నుండి లక్రా ఒక గోల్‌ను వెనక్కి తీసుకున్నాడు. ఇది ఉత్కంఠభరితమైన ముగింపును ఏర్పాటు చేసింది. చివరి నిమిషాల్లో మోహిత్ హెచ్‌ఎస్ కీలకమైన సేవ్ చేసి బెల్జియన్ నాల్గవ గోల్‌ను సాధించి గెలుపొందింది.


### వరల్డ్ యూత్ ఛాంపియన్‌షిప్‌లో

# తొలిసారి ఫైనల్స్‌కు భారత్

### బాలికల విభాగంలో కాంస్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ యువ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. భారత టేబుల్ టెన్నిస్ చరిత్రలో తొలి సారిగా, అండర్ 19 బాలుర జట్టు రొమేనియాలో జరిగిన ఈ టోర్నీలో ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్స్‌లో బలీయమైన ప్రత్యర్థి చైనీస్ తైపీని ఓడించింది. రైజింగ్ స్టార్లు అంకుర్ భట్టాచార్జీ, పిబి అభినందన్ మరియు ప్రియానుజ్ భట్టాచార్యలతో కూడిన భారత జట్టు 3-2 తేడాతో విజయం సాధించిబంగారు పతకపోరుకు దూసుకెళ్లింది. సెమీఫైనల్‌లో భట్టాచార్జీ భారతదేశానికి మంచి ఆరంభాన్ని అందించాడు, హ్సు హ్సియెన్‌చియాపై తన మొదటి మ్యాచ్‌ను 3-2 తేడాతో గెలుచుకున్నాడు. తదుపరి మ్యాచ్‌లో కువో గువాన్‌హాంగ్ అభినందన్‌ను 3-1 తేడాతో ఓడించడంతో చైనీస్ తైపీ సమం చేసినప్పటికీ, భట్టాచార్య లిన్ చిన్‌టింగ్‌పై పోరాడి 3-2 తేడాతో భారత్‌ను తిరిగి ఆధిక్యంలోకి తెచ్చాడు. అయితే చైనీస్ తైపీ మరోసారి పోరాడి సమం చేసింది. కువో భట్టాచార్జీని వరుస గేమ్‌లలో 3-0 తేడాతో ఓడించాడు. కానీ మొదటి మ్యాచ్‌లో ఓడిపోయిన అభినంద్, హ్సుపై 3-0 తేడాతో విజయం సాధించి భారత్‌కు ప్రసిద్ధ విజయాన్ని నమోదు చేశాడు. అంతకుముందు, క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ ఫ్రాన్స్‌ను 3-0 తేడాతో ఓడించి, చైనీస్ తైపీతో సెమీఫైనల్ పోరుకు సిద్ధమైంది. కాగా భారత అండర్ 15 బాలికల జట్టు సెమీఫైనల్లో దక్షిణ కొరియా చేతిలో 0-3 తేడాతో ఓడిపోయి కాంస్య పతకానికి పరిమితమైంది. అంకోలికా చక్రవర్తి, దివ్యాంశి భౌమిక్, అనన్య మురళీధరన్‌లతో కూడిన భారత జట్టు దక్షిణ కొరియన్లకు ఏమాత్రం సరితూగలేకపోయింది. ఈ అమ్మాయిలు అంతకుముందు క్వార్టర్ ఫైనల్స్‌లో జర్మనీని 3-1 తేడాతో ఓడించారు.




### ఫిఫా ప్రపంచ కప్:

# ఫైనల్‌కు పోర్చుగల్

**న్యూఢిల్లీ:** ఫిఫా అండర్17 ప్రపంచ కప్ టోర్నీలో పోర్చుగల్ పెనాల్టీ షూటౌట్‌లో బ్రెజిల్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. దీంతో ఈ నెల 27న జరిగే ఫైనల్‌లో ఆస్ట్రియా, పోర్చుగల్ తలపడనున్నాయి. అదే రోజు బ్రెజిల్, ఇటలీ మధ్య మూడో స్థానం కోసం మ్యాచ్ జరుగుతుంది. పోర్చుగల్, ఆస్ట్రియా రెండు జట్లూ తొలిసారి ఫైనల్‌కు చేరుకోవడంతో అండర్17 ఫిఫా ప్రపంచ కప్‌లో కొత్త ఛాంపియన్ వస్తాడు. సడన్ డెత్‌లో పోర్చుగల్ బ్రెజిల్‌ను 6-5 తేడాతో ఓడించగా, ఆస్ట్రియా ఇటలీని 2-0 తేడాతో ఓడించింది. టోర్నమెంట్‌లో అత్యధిక గోల్స్ చేసిన మోజర్ (ఏడు ఆటల్లో ఎనిమిది గోల్స్) ఈ మ్యాచ్‌లో 57వ నిమిషంలో స్కోరింగ్‌ను ప్రారంభించి త్రూ బాల్‌ను గోల్‌గా మార్చాడు. రెండవ అర్ధభాగంలో స్టాపేజ్ సమయంలో అద్భుతమైన ఫ్రీ కిక్‌తో ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. ఇక పోర్చుగల్, బ్రెజిల్ మధ్య జరిగిన మరో సెమీఫైనల్ చాలా క్లిష్టంగా మారింది. మొత్తం ఆటలో 35 ఫౌల్‌లు ఉండగా, 4 షాట్లు మాత్రమే ప్రతి వైపు నుండి రెండు లక్ష్యాన్ని చేరుకున్నాయి. అయితే, పోర్చుగల్ గోల్ కీపర్ రొమారియో కున్హా ఎట్టకేలకు గోల్‌ను కాపాడుకున్నాడు. మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌లకు దారితీసిన రెండు ప్రయత్నాలను అడ్డుకున్నాడు. రెండు జట్లు మొదటి నాలుగు స్పాట్ కిక్‌లను గోల్‌గా మార్చాయి. కున్హా పోర్చుగల్ తరపున ఐదవ పెనాల్టీని మిస్ చేసి, దాన్ని బార్ మీదుగా షూట్ చేశాడు. బ్రెజిల్ ఆట గెలిచే పరిస్థితిలో రువాన్ పాబ్లో వుడ్‌వర్క్‌ను కొట్టాడు. జోస్ నెటో పోర్చుగల్ తరపున ఏడవ పెనాల్టీని గోల్ చేశాడు. ఇదే సమయంలో ఏంజెలో కాండిడో బ్రెజిల్ తరపున గోల్ చేయడంలో విఫలమయ్యాడు. దీంతో పోర్చుగల్ తన మొట్టమొదటి అండర్ 17 ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది.

# టెస్టులో విజయం దిశగా సౌతాఫ్రికా

### 522 రన్స్ వెనుకబడిన టీమిండియా



**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం దిశగా దూసుకువెలుతోంది. 549 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు కోల్పోయి 27 పరుగులు చేసింది. సాయి సుదర్శన్ (2), కుల్దీప్‌యాదవ్ (4) లు క్రీజులో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించడానికి ఆఖరి రోజు 8 వికెట్లు అవసరం కాగా భారత్ గెలవాలంటే 522 పరుగులు చేయాల్సి ఉంది. 549 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. ఓ సిక్స్, ఓ ఫోర్ కొట్టి ఊపుమీద కనిపించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్ 13 రన్స్‌కే ఔట్ అయ్యాడు. మార్కో జాన్సెన్ బౌలింగ్ షాట్‌కు యత్నించగా బంతి బ్యాట్ ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ చేతుల్లో పడింది. దీంతో భారత్ 17 పరుగుల వద్ద తొలి వికెట్‌ను కోల్పోయింది. ఇక మరికాసేపటికే ఆరంభం నుంచి ఇబ్బంది పడుతున్న కేఎల్ రాహుల్ (6) స్పిన్నర్ సైమన్ హార్మర్ చేతిలో క్లీన్ బౌల్డ్ అయ్యాడు.

దీంతో భారత్ 22 రన్స్‌కు 2 వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో పడింది. నైట్ వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్‌తో కలిసి వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ మరో వికెట్ పడకుండా రోజును ముగించారు. అంతకముందు నాలుగో రోజు 26/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 5 వికెట్ల నష్టానికి 260 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. సఫారీ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్ (94) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. టోని డి జోర్జి (49), రికెల్టన్ (35), వియాన్ ముల్డర్ (35 నాటౌట్) రాణించారు. భారత్ బౌలర్లలో రవీంద్ర జడేజా 4 వికెట్లు, వాషింగ్టన్ సుందర్ 1 వికెట్ పడగొట్టాడు. కాగా ఈ మ్యాచ్‌లలో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగులు చేసింది. ఆ తరువాత భారత్ 201 పరుగులకు ఆలౌటైంది. దీంతో 288 పరుగుల ఆధిక్యం సఫారీలకు లభించింది.

### టి20 వరల్డ్ కప్‌లో

# పాక్‌తో భారత్ బిగ్ ఫైట్

### ఫిబ్రవరి 15న దాయాదుల పోరు



**న్యూఢిల్లీ:** సొంతగడ్డపై జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్, పాకిస్థాన్ మధ్య మరోసారి బిగ్ ఫైట్ జరగనుంది. ఫిబ్రవరి 15న ఈ హై వోల్టేజ్ మ్యాచ్ మ్యాచ్ శ్రీలంక వేదిక కాబోతోంది. ఈ మేరకు మంగళవారం షెడ్యూల్ ఖరారైంది. తొలిసారి ఈ మెగా టోర్నీకి అర్హత సాధించిన 20 టీముల్లో భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, యూఎస్ఏ, వెస్టిండీస్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఐర్లాండ్, కెనడా, ఇటలీ, నెదర్లాండ్స్, జింబాబ్వే, నమీబియా, ఒమన్, నేపాల్, యూఏఈ ఉన్నాయి. ఐదు జట్లు 4 గ్రూప్ లుగా విభజించబడతాయి. తొలి 2 స్థానాల్లో నిలిచిన జట్లు తదుపరి రౌండ్‌కు అర్హత సాధిస్తాయి. సూపర్8లో మొత్తం 8 జట్లు 4 జట్లతో రెండు గ్రూప్‌లుగా విభజించబడతాయి. ఒక్కో జట్టు మిగిలిన టీముతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. నాలుగింటిలో టాప్2 లో ఉన్న జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ టోర్నీలో ఇండియా, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. వీటితో పాటు, యూఎస్ఏ, నమీబియా, నెదర్లాండ్స్ కూడా ఇందులో ఉన్నాయి. పాకిస్థాన్ తమ మ్యాచ్ లన్నీ శ్రీలంకలోని ఆడనుంది. టీమిండియా షెడ్యూల్ చూస్తే ఫిబ్రవరి 7న ప్రారంభ మ్యాచ్ లో యూఎస్ఏ తో తలపడుతుంది. ముంబై వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. ఫిబ్రవరి 12 న నమీబియాతో ఢిల్లీ వేదికగా, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో ఫిబ్రవరి 15న కొలంబోలో, లీగ్ దశలో చివరి మ్యాచ్ నెదర్లాండ్స్‌తో అహ్మదాబాద్ వేదికగా ఆడనుంది. సూపర్8కు అర్హత సాధిస్తే వరుసగా మూడు మ్యాచ్‌లు అహ్మదాబాద్, చెన్నై, కోల్‌కతా వేదికలుగా జరుగుతాయి. భారత జట్టు సెమీ ఫైనల్ కు వస్తే ముంబైలో, ఫైనల్ మ్యాచ్ అహ్మదాబాద్ లో ఆడనుంది.

# ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి రిలయన్స్




**ముంబయి, నవంబరు 25:** భారత స్టాక్ మార్కెట్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు రికార్డులు సృష్టిస్తున్నాయి. దేశంలోనే అత్యంత విలువైన ఈ కంపెనీ షేరు, మంగళవారం ట్రేడింగ్‌లో ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికిచేరి ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించింది. ఈ ర్యాలీతో కంపెనీ మార్కెట్ విలువ రూ. 21 లక్షల కోట్లకు చేరింది. ఈరోజు ఉదయం ట్రేడింగ్‌లో రిలయన్స్ షేరు దాదాపు 2 శాతం లాభపడి, ఇంట్రాడేలో రూ. 1559.60 వద్ద జీవితకాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఇదే ఈ షేరుకు 52 వారాల గరిష్ఠ ధర కూడా కావడం విశేషం. ఈ స్టాక్ 52 వారాల కనిష్ఠ ధర రూ. 1114.85 కాగా, అక్కడి నుంచి సుమారు 40 శాతం మేర వృద్ధి చెందింది. రిలయన్స్ షేరు తాజా ర్యాలీకి ప్రముఖ గ్లోబల్ బ్రోకరేజీ సంస్థ జెపి మోర్గాన్ ఇచ్చిన నివేదికే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. జెపి మోర్గాన్ ఈ స్టాక్‌కు ఓవర్‌వెయిట్ రేటింగ్ ఇచ్చింది. అంతేకాకుండా ప్రస్తుత ధర నుంచి 11 శాతం అధికంగా రూ. 1727 టార్గెట్ ధరను అంచనా వేసింది. ఈ సానుకూల నివేదికతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. దీనికితోడు ఇటీవల వెలువడిన రెండో త్రైమాసిక (క్యూ2) ఫలితాల్లో కంపెనీ నికర లాభం 9.6 శాతం పెరగడం కూడా షేరుకు కలిసొచ్చింది. గత కొంతకాలంగా ఈ షేరు నిలకడగా కొనసాగుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 27 శాతం, గత ఐదేళ్లలో 60 శాతానికి పైగా లాభాలను అందించింది.

# రెపోరేట్లు తగ్గుతాయన్న సంకేతాలు!



**ముంబయి, నవంబరు 25:** రుణ గ్రహీతలకు త్వరలో శుభవార్త అందే సూచనలు కనిపిస్తున్నాయి. వడ్డీ రేట్లను మరింత తగ్గించేందుకు బలమైన అవకాశాలు ఉన్నాయని భారత రిజర్వ్‌బ్యాంకు (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. రెపో రేటు కోతకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని కీలక సంకేతాలిచ్చారు. అక్టోబర్‌లో జరిగిన ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపిసీ) సమావేశంలోనే భవిష్యత్ రేట్ల కోతపై సూచనలు ఇచ్చామని, ఆ తర్వాత వెలువడిన స్థూల ఆర్థిక గణాంకాలు కూడా సానుకూలంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా, అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 0.25 శాతం వద్ద రికార్డు కనిష్టానికి చేరడం రేట్ల తగ్గింపునకు మార్గం సుగమం చేస్తోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆహార పదార్థాల ధరలు తగ్గడం, వినియోగ వస్తువులపై పన్నుల కోత వంటివి ఇందుకు దోహదపడ్డాయి. 2025 ప్రథమార్ధంలో ఎంపిసి రెపో రేటును 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన విషయం తెలిసిందే. ఆగస్టు నుంచి దాన్ని స్థిరంగా కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చేనెల (డిసెంబర్)లో జరగనున్న కమిటీ సమావేశంలో రేట్ల కోతపై తుది నిర్ణయం తీసుకుంటామని గవర్నర్ వెల్లడించారు. ప్రస్తుతం రెపో రేటు 5.5 శాతంగా ఉంది. ఒకవేళ డిసెంబర్‌లో 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే అది 5.25 శాతానికి చేరుతుంది. అదే జరిగితే గృహ, వాహన, ఇతర రుణాలపై ఇఎంఐల భారం గణనీయంగా తగ్గుతుంది. ఆర్బీఐ గవర్నర్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రభుత్వ పదేళ్ల బాండ్ల రాబడులు నాలుగు పాయింట్లు తగ్గి 6.48 శాతానికి చేరాయి.



# లేఆఫ్‌ల బాటలో యాపిల్ కూడా!

**శాన్‌ఫ్రాన్సిస్కో, నవంబరు 25:** ప్రపంచంలోనే అత్యంత విలువైన టెక్నాలజీ కంపెనీ యాపిల్ తన గ్లోబల్ సేల్స్ ఆపరేషన్స్‌లో డజన్లకొద్దీ ఉద్యోగాలను తొలగించింది. సాధారణంగా భారీ లేఆఫ్స్‌కు దూరంగా ఉండే యాపిల్‌లో ఈ పరి ణామం అత్యంత అరుదు అని చెపుతున్నారు. రెండు వారాల్లో ప్రభావిత ఉద్యోగులకు యాజమాన్యం సమాచారం అందించినట్లు వార్తలు వెలువడ్డాయి. ప్రధానంగా కార్పొరేట్ సంస్థలు, పాఠశాలలు, ప్రభుత్వ ఏజెన్సీలతో పనిచేసే సేల్స్ బృందాలపై ఈ కోతల ప్రభావం పడింది. వీరితో పాటు, కొత్త కస్టమర్లకు ఉత్పత్తి డెమోలు ఇచ్చే బ్రీఫింగ్ సెంటర్ల సిబ్బందిని కూడా తొలగించారు. అయితే, మొత్తం ఎంతమందిని తొలగించారనే దానిపై కంపెనీ స్పష్టతను ఇవ్వ లేదు. ఈ విషయంపై యాపిల్ స్పందిస్తూ తమ కార్పొరేట్ సేల్స్ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు ధ్రువీకరించింది. మరింత ఎక్కువ మంది కస్టమర్లతో అనుసంధానం కావడానికి, మాసేల్స్ బృందంలో కొన్నిమార్పులు చేస్తున్నాం. దీనివల్ల తక్కువసంఖ్యలో ఉద్యోగాలపై ప్రభావం పడుతుంది. మేము నియామకాలు కొనసాగిస్తున్నాం. ప్రభావితమైన ఉద్యోగులు కొత్త పాత్రలకు దరఖాస్తు చేసుకోవచ్చని యాపిల్ ప్రతినిధి ఒకరు తెలిపారు. తొలగించిన వారిలో 20నుంచి 30 ఏళ్ల అనుభవం ఉన్న మేనేజర్లు కూడా ఉన్నారు. ఉద్వాసనకు గురైన వారు జనవరి 20లోగా కంపెనీలో మరో ఉద్యోగం వెతుక్కోవాల్సి ఉంటుంది, లేదంటే సెవరెన్స్‌తో పాటు వారిని విధులనుంచి తొలగిస్తారు. ఒకవైపు రికార్డు స్థాయిలో దాదాపు 140 బిలియన్‌డాలర్ల ఆదాయాన్ని ఆర్జిస్తూనే, యాపిల్ ఈనిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగామారింది. అమెజాన్, మెటా వంటి ఇతర టెక్ దిగ్గజాలు కూడా ఇటీవల ఉద్యోగాల కోతలు ప్రకటించిన నేపథ్యంలో యాపిల్ కూడా అదే బాట పట్టడం ఆందోళన కలిగిస్తోంది.

### జిడిపిలో 6%కి కుటుంబీకుల

# ఆదాయ వనరులు

### 2025లో రూ.9.9 లక్షలకోట్లు అని ఆర్థికశాఖ అంచనా




**న్యూఢిల్లీ, నవంబరు 25:** దేశంలో కుటుంబీకుల ఆదాయం ఇప్పటివరకూ ఉన్న పరిస్థితులను పరిశీలిస్తే రూ.9.9 లక్షలకోట్లుగా ఉంది. అంటే జిడిపిలో 6శాతంగా ఉన్నట్లు అంచనా. అంతకుముందు సంవత్సరంలో 5.3శాతంగా ఉన్న ఈ రాబడులు ఈఏడాది గణనీయంగా పెరిగాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇక కుటుంబాల్లో నెలకొన్న ఆర్థిక రుణాలు కూడా గత ఏడాదితో చూస్తే గణనీయంగా తగ్గాయన్నారు. మొత్తంగా 2025 ఆర్థిక సంవత్సరంలో 15.7 లక్షలకోట్ల వ్యయాలుమాత్రమే ఉన్నట్లు తెలిపారు. నికరంగా కుటుంబాల్లో ఆస్తులు 9.9 లక్షలకోట్లకు పెరిగినట్లు తేలింది. రెండేళ్లక్రితం కుటుంబాల్లో ఉన్న పొదుపు జిడిపిలో 4.9శాతంగా నమోదయ్యాయి. 1970 తర్వాత అత్యంత తక్కువస్థాయిలో గృహవాసుల్లో పొదుపు నమోదుకావడం ఇదే తొలిసారి. అలాగే ఇక కుటుంబీకుల్లో రుణభారం కూడా అంతకుముందు త్రైమాసికంలో రూ.18.8 లక్షలకోట్లవరకూ ఉంటే అదికాస్తా జిడిపిలో 4.7శాతానికి తగ్గింది. అంటే 15.7 లక్షలకోట్లుగా ఉంది. వీటన్నింటిని పరిగణనలోనికి తీసుకుని పరిశీలిస్తే రుణభారం గణనీయంగా 16 శాతంనుంచి 12శాతానికి తగ్గినట్లు తెలుస్తోంది. అరక్షిత, రిటైల్‌రుణాల్లో నిబంధనలు కఠినతరం చేయడం కూడా ఇందుకు ఒకకారణంగా చెప్పుకోవచ్చు. ఇక బంగారం తనఖా రుణాలు మాత్రం పెరుగుతున్నాయి. అత్యధికంగావేగంగా లభించే రుణసదుపాయం కావడంతో కుటుంబీకులు బంగారంపై తాకట్టురుణాలకు ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. ఇక మార్కెట్ అనుసంధానిత ఉత్పత్తులపరంగా చూస్తే కుటుంబీకుల ఆర్థికవనరుల్లో 15.1శాతంగా ఉన్నాయి. గత ఏడాది 8.7శాతంగాను, 2023లో 7.3శాతంగాను నమోదయ్యాయి. దీన్నిబట్టిచూస్తే గృహవాసులకు మూలధన మార్కెట్లపై విశ్వాసం పెరుగుతోంది. అదే సమయంలో బ్యాంకు డిపాజిట్ల వాటా కూడా 35.2శాతం తగ్గింది. తక్కువ రిటర్నులు ఇచ్చే సాంప్రదాయ పొదుపు పథకాలనుంచి డిపాజిటర్లు బదలీ కావడమే ఇందుకు మూలం.

### నిరుద్యోగ సమస్యకు కొత్త కార్మికచట్టాలతో

# పరిష్కారం



### ఎస్బీఐ రీసెర్చి నివేదిక వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబరు 25:** నిరుద్యోగ సమస్యకు అమలులోకి వచ్చిన కార్మిక చట్టాలు పరిష్కారం చూపే అవకాశం ఉందని భారతీయ స్టేట్‌బ్యాంకు రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. ఈచట్టాల అమలుతో నిరుద్యోగం 1.3 శాతం వరకు తగ్గి, దాదాపు 77 లక్షల కొత్త ఉద్యోగాలు వస్తాయని తాజాగా విడుదల చేసిన నివేదికలో అంచనావేసింది. ఈ ఉపాధి కల్పనతో పాటు వినియోగం కూడా భారీగా పెరగనుందని ఎస్‌బిఐ గ్రూప్ చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్ తెలిపారు. ఒక్కో వ్యక్తి రోజువారీ వినియోగం రూ.66 పెరిగి, దేశవ్యాప్తంగా వినియోగ వ్యయం సుమారు రూ.75,000 కోట్లకు చేరుకుంటుంది. ఇది వినియోగానికి పెద్ద మద్దతునిస్తుందని ఆయన వివరించారు. దేశంలో 44 కోట్లమంది అసంఘటిత రంగంలో పనిచేస్తుండగా, వీరిలో 31 కోట్ల మంది ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదయ్యారు. కొత్త చట్టాల వల్ల వీరిలో కనీసం 20 శాతం మంది, అంటే దాదాపు 10కోట్ల మంది సంఘటిత రంగం లోకి మారతారని నివేదిక అంచనా వేసింది. దీంతో దేశంలో సంఘటిత రంగ కార్మికుల వాటా 60.4 శాతం నుంచి 75.5 శాతానికి పెరుగుతుందని పేర్కొంది. రాబోయే 23 ఏళ్లలో సామాజిక భద్రత పరిధి 8085 శాతానికి చేరుకోవచ్చని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం 2019,2020 సంవత్సరాల్లో పార్లమెం టులో ఆమోదించిన నాలుగు కార్మిక కోడ్‌లను ఈ నెల 21నుంచి అమలులోకి తెచ్చిన విషయం తెలి సిందే. ఈ సంస్కరణలు కార్మికులు, యాజమా న్యాలు ఇద్దరికీ సాధికారత కల్పిస్తాయని, తద్వారా దేశం మరింత పోటీతత్వంతో స్వావలంబన దిశగా పయనిస్తుందని నివేదిక అభిప్రాయపడింది.

# మూడోరోజూ మార్కెట్లకు తప్పని నష్టాలు!



**ముంబయి, నవంబరు 25:** దేశీయ ఈక్విటీ మార్కెట్లు వరుసగా మూడోరోజు కూడా స్వల్ప నష్టాలతో గట్టెక్కాయి. నెలవారీ డెరివేటివ్స్ కాల పరిమితి ముగుస్తుండటం, రూపాయి కొంతమేర మెరుగుపడటం వంటివి మార్కెట్లలో అమ్మకాలకు బీజంవేసాయి. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 313.70 పాయింట్లు క్షీణించి 84,587.01 పాయింట్లకు చేరింది. నిఫ్టీ 50 సూచీ 74.70 పాయింట్లు క్షీణించి 25,884.80 పాయింట్లుగా ట్రేడింగ్ ముగించింది. మూడు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 1.22శాతం, నిఫ్టీ 1.17 శాతం క్షీణిం చాయి. ఆదాని సంస్థలు 2.71శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.92శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 0.73 శాతం నష్టపోయాయి. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.19శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్‌సూచీ కూడా 0.20శాతం వరకూ పెరుగుదల సూచించింది. మార్కెట్లపరంగా చూస్తే బిఎస్ఇలో 2095 కంపె నీల షేర్లు పెరిగాయి. 2076 కంపెనీలు కొంతమేర క్షీణించాయి. 171 కంపెనీలషేర్లు మాత్రం స్థిరంగా కొనసాగాయి. పదేళ్ల బెంచ్‌మార్క్ బాండ్లు 0.54శాతం క్షీణించి 6.490కి చేరాయి. విదేశ ఈ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 89.18వద్ద మారకం నడిచింది. ఎంసి ఎక్స్‌లో గోల్డ్ ఫ్యూయచర్స్ డిసెంబరు ఐదో తేదీనాటికి 0.87శాతంగా పెరిగి 1,24,927కి చేరింది. ఇక అమెరికా పదేళ్ల బాండ్లుకూడా 0.17 శాతం పెరిగి 4.028గా నడిచింది. ఇక స్టాక్స్ పరంగాచూస్తే ముత్తూట్ మైక్రోఫిన్ 5.95శాతంగా ఉంది. భారత్ ఎలక్ట్రానిక్స్ కూడా 1.57శాతంగా ఉంది. మాక్స్ ఇండియా 2.41శాతంగా పెరిగితే ఏసిఎంఇ సోలార్ హోల్డింగ్స్ 1.67శాతంగా ఉంది. తెఇఒలయ రోష్ని 1.91శాతం పెరిగింది. అలాగే స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్స్ 3.29శాతం పెరిగింది. కంపెనీకి కొత్త ఎండి రాక కూడా కొంత మద్దతునిచ్చింది. గ్లెన్‌మార్క్ ఫార్మాక్యూటికల్స్ 2.10శాతంగా ఉంది. డెస్కో ఇన్‌ఫ్రాటెక్ 5.39 శాతం ర్యాలీతీసింది. వన్‌పాయింట్‌వన్ సొల్యూ షన్స్ మూడుశాతం పెరిగాయి. ఇక ఐపిఒల పరంగాచూస్తే సుదీప్‌ఫార్మా అంచనాలకు మించి బిడ్లు రాబట్టింది. 98,72,92,575 షేర్లకు బిడ్లు వచ్చినట్లు ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# భారత్ - దక్షిణాఫ్రికా మ్యాచ్‌ల ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

వచ్చే నెల 6న విశాఖ వేదికగా జరగనున్న భారత్-దక్షిణాఫ్రికా పురుషుల వన్డే మ్యాచ్‌ను విజయవంతం చేయడానికి చేపడుతున్న ఏర్పాట్లపై మంగళవారం సాయంత్రం విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ మైదానంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్

# ఆక్రమణదారులపై

## వార్త ప్రభావం

**నిర్మాణాలు తొలగింపు....హెచ్చరికబోర్డులు -ఆక్రమణ దారులకు నోటీస్‌లు -ఉక్కు భూముల ఆక్రమణ దారులను ఉపేక్షించేది లేదు -ఎస్‌డిసి సునీత -ఆక్రమణ దారులపై చట్ట పరమైన చర్యలు తప్పవు -తహశీల్దార్ అమల**

# 'ఉక్కు' పాదం




గాజువాక,నవంబర్ 25,(ప్రభాతవార్త :

స్టీల్ ప్లాంట్‌కు చెందిన కోట్ల విలువైన భూములను అక్రమణలకు పాల్పడిన కబ్జాకోరులపై స్టీల్ ప్లాంట్ రెవెన్యూ విభాగం, పెద గంట్యాడ రెవెన్యూ యంత్రాంగం "ఉక్కు పాదం" మోపింది. నిర్మాణాలను తొలగించి హెచ్చరిక బోర్డులు పెట్టారు. గాజువాక నియోజకవర్గం పెద గంట్యాడ మండలం గవర్నమెంట్ న్యూ ఐటీఐ సమీపంలోని సర్వే నెం.153/2లో ఉన్న స్టీల్ ప్లాంట్‌కు చెందిన అర ఎకర విలువైన భూమిపై ఆదివారం అర్ధరాత్రి కబ్జాకోరులు చొరబడ్డారు. సుమారు రూ.10 కోట్ల విలువైన ఈ భూమిలో 18 రేకుల షెడ్ల నిర్మాణం చేపట్టారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఉక్కు రెవెన్యూ అధికారులు, పెద గంట్యాడ తహసీల్దార్ అమల ఆధ్వర్యంలోని డీటీ, ఆర్ఐల బృందం ఘటనాస్థలానికి చేరుకుని అక్రమంగా వేసిన రేకుల నిర్మాణాలను వెంటనే తొలగించి హెచ్చరిక బోర్డులు పెట్టారు. ప్రముఖ దిన పత్రిక వార్తలో "ఉక్కు భూములకు ఎసరు" అనే వార్తకు స్పందించిన అధికారులు ఆక్రమణ దారులకు నోటీస్‌లు జారీ చేశారు. ఈ భూమికి సంబంధించి కోర్టు పరిధిలో కేసు కొనసాగుతోందని, కబ్జా ప్రయత్నం చేసిన వారికి ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, గడువు బుధవారంతో ముగుస్తుందని, అనంతరం భూమిని 10వ పేజీలో

# అనధికార భవనాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు స్వీకరణ

**బిపిఎస్ సదవకాశాన్ని వినియోగించుకోవాలి..**




విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త:

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు నగరంలో 1985 నుండి ఆగస్టు 31, 2025లోపు నిర్మించిన అనధికార భవనాలను క్రమబద్దీకరణ చేయుటకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన బిపిఎస్ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకర రావు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 1985 నుండి ఆగస్టు 31, 2025 మధ్య నిర్మించిన బిల్డింగ్స్, మున్సిపాలిటీ, కార్పొరేషన్,యుడిఏ, సిఆర్డీఏ, విఎంఆర్డీఏ, ఐఏఎల్ఏ పరిధిలో ఉన్నవారికి ఈ అవకాశం వర్తిస్తుందని, ప్రభుత్వ భూములు/ఎండోమెంట్స్/ సాగర్ /నది వాగు /ట్యాంక్ బెడ్, మాస్టర్ ప్లాన్ రోడ్/ ఓపెన్ స్పేస్ /పార్కు వినియోగించే భూములు, ఈ ఏడాది ఆగస్టు 30 తర్వాత కట్టిన నిర్మాణాలు, భూ వివాదం ఉన్నవాటికి అవకాశం లేదని తెలిపారు. బీపీఎస్‌కి తుది అవకాశమని ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్నారని తెలిపారు. కావున, మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో గల ప్రజలు, భవన నిర్మాణదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోగలరని జీవీఎంసీ కమిషనర్ తరపున ఆయన తెలిపారు.

# 28న మెగా జాబ్ మేళా



విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త:

ఈ నెల 28న జైలు రోడ్, ఉమెన్స్ మహిళ కళాశాల వద్ద సౌత్ నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళాను స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలియజేశారు. మంగళవారం జాబ్ మేళా పోస్టర్‌ను ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆవిష్కరించారు.ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లా డుతూ, నిరుద్యోగులకు ప్రభుత్వం కల్పిస్తున్న మంచి అవకాశం అని, ఈ జాబ్‌మేళాలో ప్రముఖ కంపెనీలు వస్తున్నందున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని, ఉద్యోగాన్ని పొందగలరని ఆశిస్తు న్నానని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులు, స్థానిక జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పీడీ సత్యవేణి, ఏపీడి పద్మతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు

## రద్దీ జంక్షన్లలో రాజకీయ కార్యక్రమాలు..

# పట్టించుకోని మునగపాక ఎస్.ఐ




అనకాపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహనరెడ్డి మెడికల్ కాలేజీలకు మద్దతుగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయి. అయితే కార్యక్రమం నిర్వహణలో స్థల ఎంపిక సరిగా లేకుండా ప్రజల రవాణా సౌకర్యాలు భంగం కలిగాయంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మునగపాక మండల కేంద్రంలోని మునగపాక మెయిన్ జంక్షన్ ం అన్ని గ్రామాలకు వెళ్లే రోడ్లు కలిసే అతి రద్దీ ప్రాంతం. ఇక్కడ ఎప్పుడూ భారీ ట్రాఫిక్ ఉండే పరిస్థితి. అదనంగా, గృహ వినియోగ వస్తువుల దుకాణాలు, ముఖ్యంగా ప్రజలు అత్యవసరంగా వెళుతుంటే అపోలో ఫార్మసీ ఈ జంక్షన్‌లో ఉండటం వల్ల ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఇప్పటికే రద్దీగా ఉండే ఈ కేంద్రంలోనే స్థానిక వైసీపీ నాయకులు సంతకాల సేకరణ ప్రోగ్రామ్ నిర్వహించడంతో ట్రాఫిక్ పూర్తిగా అస్తవ్యస్తమైంది. మెడిసిన్ కోసం అపోలో ఫార్మసీకి వచ్చిన వారు సైతం చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. పరిస్థితిని గుర్తించి స్థానిక ప్రజలు మునగపాక పోలీసులకు విషయం తెలిపినప్పటికీ, ప్రత్యేకంగా యస్ఐ స్పందించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సమస్యను పట్టించుకోకుండా కార్యక్రమాన్ని కొనసాగనివ్వడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా అవసరాలను పక్కన పెట్టి, ట్రాఫిక్ రద్దీ ప్రాంతంలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం సమంజసం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏదైనా ఖాళీ ప్రాంగణం లేదా రోడ్డు రద్దీ లేని ప్రదేశంలో నిర్వహిస్తే ఎవరికీ అసౌకర్యం ఉండేదే కాదని స్థానికులు చెబుతున్నారు.

# అంధబాలలకు ఆసరా

**బ్రెయిలీ లెర్నింగ్ అసిస్టెంట్ పరికరాన్ని అభివృద్ధి చేసిన గీతం అధ్యాపకుడు**

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త



బ్రెయిలీ నేర్చుకోవడం దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు చాలా ముఖ్యం, కానీ సాధారణంగా బ్రెయిలీ బోధనకు అధ్యాపకుల నుండి ఎక్కువ సమయం, వ్యక్తిగత దృష్టి అవసరమవుతుంది. ముఖ్యంగా ప్రాథమిక విద్యాభ్యాసం చేసే బాలలలో అన్నివేళలా అధ్యాపకులు దగ్గరే ఉండి బోధన చేయడం సాధ్యపడదు. ప్రత్యేక పాఠశాలలు లేని ప్రాంతాలలో చదువుకోవాలన్న చిన్నారులకు మరీకష్టం. ఈ సమస్యను పరిష్కరించేందుకు గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇఇసిఇ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మహమ్మద్ ఖ్వాజా ముఇన్‌ద్దీన్ చిష్టి బ్రెయిలీ లెర్నింగ్ అసిస్టెంట్ పేరిట సరికొత్త పరికరాన్ని అభివృద్ధి చేశారు. కంటి చూపులేని బాలలకు గురువు సహాయం లేకుండానే స్వయంగా బ్రెయిలీ నేర్చుకునేలా పరికరాన్ని అభివృద్ధి చేశారు. ఈ ఆవిష్కరణాత్మక లెర్నింగ్ అసిస్టెంట్ 10వ పేజీలో

## ఏపీలో కొత్తగా 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్లు

# ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం

పాడేరు, నవంబర్25, ప్రభాతవార్త

కొత్త జిల్లాలు ఏర్పాటుకు కోత ఐ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఇందులో భాగంగా పోలవరం కొత్త జిల్లా ఏర్పాటు చేస్తూ జిల్లా కేంద్రంగా రంపచోడవరం నిర్ణయించారు. మంగళవారం సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాల యంలో కీలక సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు నిర్ణయించారు. అలాగే మార్కాపురం, మదనపల్లి, పోలవరం జిల్లాల ఏర్పాటుకు అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయించారు.కర్నూలు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయం..ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇక కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

# 29 వరకు అంచనాల కమిటీ ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటన

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంచనాల కమిటీ ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించనుంది. 25వ తేదీ రాత్రికి విశాఖపట్టణం చేరుకోనున్న కమిటీ నాలుగు రోజుల పాటు ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పర్యటించి పలు అధికారిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కానుంది. 29వ తేదీ రాత్రికి శ్రీకాకుళం నుంచి నేరుగా రైలు మార్గంలో కమిటీ విజయవాడ చేరుకోనుంది. ఏపీ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ ఈ మేరకు షెడ్యూల్ తో కూడిన ఓ ప్రకటన విడుదల చేశారు. ఛైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు అధ్యక్షతన కమిటీ సభ్యులైన భూమా అఖిల ప్రియ, నిమ్మక జయకృష్ణ, బండారు సత్యానందరావు, కందుల నారాయణరెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, పార్థసారధి వాల్మీకి, పాసిం సునీల్ కుమార్, యేలూరి సాంబశివరావు, పెనుమత్స వి.వి.సూర్యనారాయణరాజు, వరుదు కళ్యాణిలు నాలుగు రోజుల పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించనున్నట్లు వివరించారు. పర్యటనలో భాగంగా కమిటీ ప్రతినిధులు 25వ తేదీ రాత్రికి విశాఖపట్టణం చేరుకొని స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో బస చేస్తారు. 26వ తేదీ ఉదయం సింహాచలం లక్ష్మీనరసింహ స్వామిని దర్శనం 10వ పేజీలో

# 'ఎలమంచిలి'లో గోవధ, గో మాంసం విక్రయాల్లేకుండా 'సుందరపు' చర్యలు

**గతంలో ఏ ఎమ్మెల్యే దృష్టిసారించలేదు..: జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు**

ఎలమంచిలి, నవంబర్ 25, ప్రభాతవార్త:

ఎలమంచిలి నియోజకవర్గంలో గోవధ, గో మాంసం విక్రయాల్లేకుండా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చర్యలు చేపట్టడం.. స్వాగతించాల్సిన పరిణామమని జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడి తో పాటు నాయకులు పేర్కొన్నారు. జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, పిట్టా శ్రీనివాసరావు,కొటారు శ్రీనివాసరావు, గుర్రాల శేఖర్ మాట్లాడుతూ, పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో నియోజకవర్గంలో ఎక్కడైనా గోవద జరిగిన గో మాంసం విక్రయించిన కఠిన చర్యలకు వెనుకాడమని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఇప్పటికే స్పష్టం చేశారని వివరించారు. నియోజకవర్గంలో ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో పోలీస్ స్టేషన్ వెనకాల సెప్టెంబర్ 14 న గోవధ నిర్వహించి మాంసం విక్రయిస్తున్నారన్న సమాచారం అందడంతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తక్షణమే స్పందించి ఆ ప్రాంతంలో గోవధను పూర్తిగా నివారించే దిశగా చర్యలు చేపట్టారని తెలిపారు. మున్సిపాలిటీలో మండలంలోని గోవదపై ప్రత్యేక దృష్టి సారించారని ఎక్కడ గోవధ జరిగినట్లు సమాచారం ఇస్తే తక్షణమే స్పందించి అక్కడ నిర్వహించే వారిపై కఠిన 10వ పేజీలో



## 7 న ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వన సమారాధన

**మధురవాడ జాతరలో నిర్వహణ -ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక కార్యక్రమాలు -మహిళలకు చీరల పంపిణీ పిల్లలకు ప్రత్యేక బహుమతులు -కలువడి చేయనున్న, సాంస్కృతిక కార్యక్రమాలు -జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల**



విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్.. బ్రాడ్ కాస్ట్ ..స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో డిసెంబర్ 7న వర్కింగ్ జర్నలిస్టుల వన సమారాధన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణులు తెలిపారు.. మంగళవారం ఇక్కడ అక్కయ్యపాలెం జంక్షన్ లోని ఒక ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన యూనియన్ ల కార్యవర్గ సమావేశంలో వన సమారాధన తో పాటు పలు అంశాలపై సభ్యులతో చర్చించారు గంట్ల శ్రీనుబాబు, నారాయణ లు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల కోసం వన సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మధురవాడ జాతరలో 7న ఉదయం 9 గంటల నుండి అల్పాహారం ప్రారంభమవుతుందన్నారు. ఆ తర్వాత కుటుంబం సందడి చేయనున్న సాంస్కృతిక కార్యక్రమాలు.. ఆటపాటలు ప్రసంగాలు ...మహిళలకు చీరలు పంపిణీ.. పిల్లలకు బహుమతులు ఇలా అనే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.. మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేశామన్నారు. ఆ రోజు జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ప్రత్యేకంగా బస్సు సదుపాయం కల్పించామన్నారు. కావున ఈ వన సమారాధనలో జర్నలిస్టులు ,వారి కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని వీరు పిలుపునిచ్చారు.. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ వంతు పాటు పడుతూనే మరోవైపు ఉగాది.. దసరా.. దీపావళి వంటి పండుగలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇ. ఈశ్వరరావు.. కార్యదర్శి మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ ఆయా యూనియన్ల కార్యవర్గ ప్రతినిధులు ప్రసాద్, కిషోర్, కామన్న.. కె.వి శర్మ కృష్ణమూర్తినాయుడు,, పక్కి వేణు గోపాల్, పిల్లా నగేష్ కుమార్ .....రాజశేఖర్, కామన్న పి..నగేశ్వరరావు తదితరులు ఉన్నారు

## టీడీపీ మహిళా నాయకురాలు అనంతలక్ష్మిని సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలి

**సమాజవాద పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురవయ్య యాదవ్...**



విశాఖపట్నం,నవంబర్ 25,ప్రభాతవార్త

టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్పర్తి అనంతలక్ష్మిని పార్టీ నుండి సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలని సమాజవాద పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోలా గురవయ్య యాదవ్ కోరారు. మంగళవారం బాబా గార్డెన్స్, ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 2న గాజువాకలో అనంతలక్ష్మి, కొత్తూరు నరేంద్రను చెప్పుతో కొట్టిందని, దీనిపై గాజువాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ఎఫ్ ఐ ఆర్ కట్టడం జరిగిందన్నారు. అయితే నేటి వరకు ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఈ నెల 21న అనంతలక్ష్మి మీద కోర్టు అరెస్టు వారెంట్ విడుదల చేసిన పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆమెపై ఇప్పటి వరకు 12 ఎఫ్ ఐ ఆర్ లు ఉన్నాయని ఆయన చూపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, డిజిపి, సీపీలకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగమా లేక రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతున్నారా అని ప్రశ్నించారు. అసలు పోలీస్ శాఖ ఆమెని ఎందుకు అరెస్టు చేయడం లేదని మండిపడ్డారు. బాధితుడు కొత్తూరు నరేంద్ర మాట్లాడుతూ తమపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని తెలిపారు. అనంతలక్ష్మి తనను చెప్పె కొట్టేటప్పుడు ఆ భాగం దెబ్బతిందని, తనపై దాడి చేసిన సంఘటనను సీసీ ఫుటేజీ ఆధారాలతో ఫిర్యాదు చేయడంతో కేసు కట్టారని, అరెస్ట్ చేయమని కోర్టు ఆర్డర్ ఇచ్చిన ఎందుకు అరెస్ట్ చేయడం లేదని అడిగారు. అధికార పార్టీ మహిళా అధ్యక్షురాలు అయితే పోలీసులు చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు. అనంతలక్ష్మి గాజువాక పోలీస్ స్టేషన్లో సెటిల్మెంట్లు చేస్తూ ఉంటారని ఆరోపించారు. ఆమె ప్రతిరోజు పోలీస్ స్టేషన్ కు వస్తూ ఉంటారని కోర్టు అరెస్ట్ వారెంట్ ఇచ్చిన ఎందుకు అరెస్ట్ చేయడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఒకే కమ్యూనిటీ అని స్థానిక టిడిపి ఎమ్మెల్యే కూడా పట్టించుకోవడం లేదన్నారు.

## 49వ వార్డు వైయస్సార్సీపి పరిశీలకులుగా బగాది విజయ్

మాధవధార, నవంబర్ 25,ప్రభాతవార్త



పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని 49 వ వార్డు వైసిపి పరిశీలకులు బగాది విజయ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనను వైఎస్ఆర్సిపి వార్డు పరిశీలకులుగా నియమించిన పార్టీ జిల్లా అధ్యక్షులు కే.కే. రాజు, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకలాపాలపై విస్తృత ప్రచారం చేస్తానని ఈ సందర్భంగా విజయ తెలిపారు. బగాది విజయకు నాయకులు, కార్యకర్తలు, వైసిపి అభిమానులు అభినందనలు తెలిపారు.

## మాదకద్రవ్యాల నిషేదంపై అవగాహన ర్యాలీ నిర్వహించిన డ్వాక్రా మహిళలు



పద్మనాభం, నవంబరు 25, ప్రభాతవార్త

మాదకద్రవ్యాల నిషేధంపై మంగళవారం పద్మనాభం గ్రామంలో డ్వాక్రా మహిళలు వెలుగు అధికారుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు మాట్లాడుతూ పిల్లలు మాదకద్రవ్యాలను వాడడం వల్ల భవిష్యత్తు నాశనమవుతుందని, దీంతో పిల్లలపై జాగ్రత్త వహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. నాయకులు ఎర్రినాయుడు, ఎ ఎం సి డైరెక్టర్ కాళ్ల శ్రీను,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మనాభంలో వేద పాఠశాల, గోశాల ఏర్పాటుకి స్థలం ఇప్పించండి..

పద్మనాభం, నవంబరు 25, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పద్మనాభం గ్రామంలో వేద పాఠశాల, గోశాల ఏర్పాటుకి స్థలం ఇప్పించాలని అక్షయపాత్ర ప్రతినిధి అంబరిష్ దాస్ మంగళవారం పద్మనాభం తహాశీల్దారు కె.ఆనందరావును కోరారు. అంబరిష్ దాస్ మాట్లాడుతూ వేద పాఠశాల, గోశాల నిర్వాహణకి సుమారు ముప్పై ఎకరాల స్థలం అవసరమవుతుందని ఆయన తహాశీల్దారుకి వివరించారు. అనంతుని సన్నిధిలో వీటి నిర్వాహణ ప్రాదాన్యతను సంతరించుకుం టాయని అన్నారు. దీనిపై తహాశీల్దారు ఆనందరావు మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్థల సేకరణకు కృషి చేస్తారని అన్నారు.

## జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా మొహ్మద్ రజియా బేగం

గాజువాక,నవంబర్ 25,ప్రభాతవార్త



విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా సీనియర్ నాయకురాలు రజియా బేగం నియమితులయ్యారు. మంగళవారం నగరంలోని కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లయన్ హాసిని వర్మ చేతుల మీదుగా అపాయింటు మెంట్ లెటర్ రజియా అందుకున్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 61వ వార్డ్ మల్కాపురం ప్రకాశనగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ రజియా బేగం నియామకం పట్ల అభిమానులు,స్నేహితులు, కుటుంబసభ్యులు, పార్టీశ్రేణులు హర్షంవ్యక్తంచేస్తున్నారు. ఈసందర్భంగారజియా మాట్లాడుతూ పార్టీ తనకుఅప్పజెప్పిన భాద్యతలు తప్పక నెరవేర్చుతామని, పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని అన్నారు. తనకు ఈపదవివచ్చేందుకుకృషిచేసిన ముఖ్యంగా ఏపీ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిళ రెడ్డి కి,జిల్లా నాయకులకు ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు,ధన్యవాదములు అని అన్నారు. విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ రెడ్డి మధుసూదన్, విశాఖ సౌత్ ఇంచార్జ్ కెవి సూర్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి మోర్చా నాయకులకు మూల వెంకటరావు శుభాకాంక్షలు

విశాఖపట్నం,నవంబర్ 25,ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ విశాఖ జిల్లా మొర్చా అధ్యక్షులుగా నియమితులైన నాయకులకు ఆ పార్టీ సీనియర్ నాయకుడు బీసీ నేత మూల వెంకట్రావు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడిగా షేక్ నూర్ భాషా షరీఫ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నాదెళ్ల జ్యోతి, ఓబిసి మోర్చా అధ్యక్షుడిగా రోణంకి విజయ్ చంద్రుడు, జిల్లా కిషాన్ మోర్చా అధ్యక్షుడిగా పొట్నూరు కృష్ణారావులు నియమితులు కావడం పట్ల మూల వెంకటరావు హర్షం వ్యక్తం చేశారు. ఆయా విభాగాల్లో అనుభవజ్ఞులైన మోర్చా అధ్యక్షులు భారతీయ జనతా పార్టీని విశాఖ జిల్లాలో అన్ని విధాల అభివృద్ధి చేయలిగే సమర్థులని ఆయన కొనియాడారు. పార్టీ పురోగతి కోసం ఎంతో కృషి చేసిన నాయకులకు అధిష్టానం ఉన్నత పదవులను అప్పగించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా పార్టీ అధ్యక్షులు పరుశురాం ఆధ్వర్యంలో విశాఖ జిల్లాలో బిజెపి ప్రగతి ప్రధాన పయనిస్తోందని, మోర్చా అధ్యక్షులు నియామకం దీనికి సంకేతమని వెంకట్రావు పేర్కొన్నారు.

## అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో నిర్వహించే పుష్ప యాగానికి పువ్వుల సేకరణ

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త:



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే పుష్ప యాగానికి విశాఖ నగరం నుంచి పువ్వులు పంపుతున్నట్లు టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం తెలిపారు. ఈ మేరకు నగరంలోని ఎంవిపి కాలని టీటీడీ కళ్యాణ మండపంలో తన సతీమణి పద్మజ తో కలసి ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పెద్ద మొత్తంలో పువ్వులు పంపేందుకు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో హిమాంశు ప్రసాద్, స్వామి సేవకులు లక్ష్మీ ప్రశన్న, రామ లక్ష్మి, శశి కళ, హేమలత, రాజు, సత్య కుమార్, నెక్కంటి సత్తిబాబు, ఈశ్వర రావు, పూసపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైవాడ కాలువపై రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి విశాఖ నగర మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త:



విశాఖ నగర ప్రజల దాహార్తి తీర్చే ప్రధాన నీటి వనరులైన రైవాడ నుండి విశాఖకు నీరు అందించే రైవాడ కాలువపై కొత్తవలస, దేవరపల్లి రోడ్ లో కృష్ణ రాయుడుపేట వద్ద సుమారు రూ . 91 లక్షలు జీవీఎంసీ సాధారణ నిధులతో రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తితో కలిసి శంకుస్థాపన చేశామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చెందుతున్న విశాఖ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం జలాశయాల అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరుగుతుందని, జలాశయాలలో నీటి నిలువ సామర్థ్యం పెంచి ప్రజలకు అవసరమయ్యే తాగునీరు కాలువలు , పైపుల ద్వారా నగరానికి తీసుకురావడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జీవీఎంసీ నిధులతో కృష్ణ రాయుడుపేట వద్ద రూ . 91 లక్షల రైవాడ కాలువపై రోడ్డు, కల్వర్టు నిర్మాణం చేపట్టేందుకు మాడుగుల శాసనసభ్యులు ప్రతిపాదన మేరకు శంకుస్థాపన చేశామన్నారు. అనంతరం మాడుగుల శాసనసభ్యులు మాట్లాడుతూ రైతులకు, పట్టణ ప్రజలకు ప్రాణాధారమైన జలాశయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి డ్యాములు, చెరువులు, ఆనకట్లు నిర్మించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. విశాఖ ప్రజల దాహార్తి తీర్చేందుకు రైవాడ రిజర్వాయర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విశాఖ నగరానికి వచ్చే కాలువపై కృష్ణరాయుడిపేట వద్ద రోడ్డు, కల్వర్టు లు నిర్మించేందుకు శంకుస్థాపన చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ తాగునీటి విభాగం కార్యనిర్వహక ఇంజనీరు మురళీకృష్ణ, ఉప కార్య నిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు, దేవరపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.460 కోట్లు బకాయి బిల్లులు చెల్లించండి...

**13 నెలలుగా పెండింగ్.. పట్టించుకోని యంత్రాంగంజీవీఎంసీ కాంట్రాక్టర్ల ఆవేదన...**

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త:



జీవీఎంసీ కాంట్రాక్టర్లకు 13 నెలలగా బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, అప్పుల బాధతో అనేకమంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉన్నారని తమ బాధను అర్థం చేసుకోవాలని కోరుతూ జీవీఎంసీ కాంట్రాక్టర్లు కన్నీరు మున్నీరై విలపించారు. మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల జీవీఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి వి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం సంజీవరెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. 13 నెలలగా జీవీఎంసీ లో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు జరగడంలేదని, రూ 460 కోట్లు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 75 ద్వారా తమకు మేలు జరుగుతుందని భావించామని, ఎక్కడ నిధులు అక్కడే వాడుకోవాలని చెప్పినప్పటికీ, జీవీఎంసీలో అధికంగా ఆదాయం వస్తున్నప్పటికీ జీవీఎంసీ ఆదాయం రాష్ట్ర ఖజానాకు వెళ్లిపోవడంతో తమ బిల్లులు చెల్లింపు కష్టతరంగా మారిందని కాంట్రాక్టర్లు అంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నిర్వహించిన సిఐఐ సమ్మేట్ కాంట్రాక్టర్లు దాదాపు 50 కోట్లకు పైగా ఖర్చు చేశారని, త్వరలో నిర్వహించబోతున్న ఐఎఫ్ ఆర్ వంటి పనులకు ముందుకు వెళ్లాలంటే తమకు బకాయి బిల్లులు కనీసం ఆరు నెలలైనా కాంట్రాక్టర్లకు చెల్లించాలని లేదంటే పనులు ఇక నిర్వహించలేమని చేతులెత్తేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దాల రమేష్, ఉపాధ్యక్షులు జి సింహాచలం తోపాటు కార్యవర్గ సభ్యులు, కాంట్రాక్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తృప్తి క్యాంటీన్ పై కార్పొరేటర్ సాదిక్ నిరాధార ఆరోపణలు

**క్షమాపణ చెప్పాలంటూ క్యాంటీన్ నిర్వాహకుల డిమాండ్**




విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త:

విశాఖ ఆర్కే బీచ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్ ను నిర్వహిస్తున్న మహిళా నిర్వాహకుల పై 39 వ వార్డు జనసేన కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ చేసిన నిరాధార ఆరోపణలపై క్యాంటీన్ నిర్వహకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను దొంగల తో పోలిస్తూ కార్పొరేటర్ సాదిక్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. తక్షణమే ఆయన తమకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఆర్కే బీచ్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో తృప్తి క్యాంటీన్ నిర్వాహకులు పి.వరలక్ష్మి, సిహెచ్. నందిని మాట్లాడుతూ, వాస్తవాలు ఏవి తెలుసుకోకుండా మహిళలమని తమను చూడకుండా తమపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆరోపణలు గుర్తించడం సరైంది కాదని తెలిపారు. అన్ని అనుమతులతో తాము బీచ్ రోడ్ లో క్యాంటీన్ నిర్వహిస్తూ ఉంటే పేరు ఒకరిది క్యాంటీన్ నిర్వహించేవారు మరొకరు అంటూ ఈ వ్యవహారంలో పెద్ద స్కామ్ జరిగిందంటూ జీవీఎంసీలో సాదిక్ ఫిర్యాదు చేస్తూ మీడియా ముందు తమ పట్ల అసభ్యకరంగా.. లేనిపోని నిందలు వేసారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. లోన్లు ఒకరి పేరు మీద తీసుకొని, మరొకరు క్యాంటీన్లు నిర్వహిస్తున్నారు అంటూ ఆయన ఆరోపించడం పట్ల మండిపడ్డారు. దొంగల చేతిలో తాళాలంటూ అవహేళనగా మాట్లాడటం పట్ల తీవ్రంగా స్పందించారు. నలుగురు మహిళల ము కలిపి ఇంకా కష్టపడి ఈ క్యాంటీన్ నిర్వహిస్తుంటే తమ మీద అసత్య ఆరోపణలు చేస్తూ, నిందలు వేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. దీనికి తోడు బీచ్ రోడ్ లో ఉన్న యూనియన్ల నాయకులు కూడా తమను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో క్యాంటీన్ నిర్వహకులు డి. పైడి రత్నం, జే.ధనలక్ష్మి పాల్గొని మాట్లాడారు.

## చేతి వృత్తుల కళాకారులకు పియం 'విశ్వకర్మ పథకం' గొప్ప వరం :బీజేపీ నేత కేఎన్ఆర్

గాజువాక,నవంబర్ 25,ప్రభాతవార్త :



గాజువాక లయన్స్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఏడి చంద్రమౌళి పియం విశ్వ కర్మ పథకం ఇంచార్జి ఏడి అప్పికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన పియం విశ్వకర్మ పథకం యొక్క లబ్ధిదారుల అవగాహణ సదస్సు మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్, వారికి ఒక్కొక్కరికి పదిహేను వేల రూపాయల విలువైన వాషింగ్ మెషీన్, కార్పెంటర్ కిట్లు ,వంటి పనిముట్లు పోస్టాఫీసు ద్వారా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. విశ్వ బ్రాహ్మిన్ సంఘం అధ్యక్షులు శివకోటి శ్రీనివాసరావు, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీదేవి, ఆర్బిఐ , సిఎఫ్.ఎల్ కో-ఆర్డినేటర్ దీపక్, పిఎం విశ్వకర్మ డిపిఎమ్.ఒ కె.త్రినాధ రావు, నాయీ బ్రాహ్మిన్ రాష్ట్ర అధ్యక్సులు ఏ పెంటా రావు, సిటి అధ్యక్సులు ఎ.సుబ్బారావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంధబాలలకు ఆసరా

9వ పేజీ తరువాయి ..

ఎంబాడిడ్ కిట్ బ్రెయిలీ విద్యను ఇంటి వద్ద ఉంటూ మరింత సులభంగా నేర్చుకోవచ్చునని డాక్టర్ చిష్టి వెల్లడిరచారు. దీన్ని పేటెంట్ కోసం ధరఖాస్తు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరికరంలో 3.2 ఆకారంలో ఉండే ఒక గుల్లగా ఉన్న బ్రయిలీ సెల్ ఉంటుంది. దీనిలో ఉన్న సెన్సర్లు విద్యార్ధి ఉంచిన బ్రెయిల్ ఎంబాస్డ్ డాట్స్ (గుబ్బలు) ని ఖచ్చితంగా గుర్తిస్తాయని, తరువాత సిస్టమ్ ఆ ప్యాటర్న్ను డికోడ్ చేసి, సంబంధిత అక్షరం, సంఖ్య లేదా సూచనను ఆడియో రూపంలో విద్యార్ధులకు వినిపిస్తుందని, తద్వారా విద్యార్ధులు బ్రెయిలీను స్వయంగా నేర్చుకోవడం, పునర్విమర్శ చేయుడం సులభమవుతుందని ఆయన వివరించారు. అన్ని సందర్భాలలో కంటి చూపులేని బాలలలు గురువుల మీద ఆధారపడే అవసరం ఈపరికరం తగ్గిస్తుందని, విద్యార్ధులలో ఆత్మవిశ్వాసం పెంచుతుందని తెలిపారు. ఈ పరికరం దృష్టిలోపం ఉన్న విద్యార్ధులకు సమగ్రంగా అందుబాటులో ఉండే శాస్త్రీయమైన విద్య కోసం అత్యంత ప్రభావవంతమైన పరిష్కారంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ పరికరం తయారీలో తనకు డాక్టర్ చిష్టి గతంలో కూడా అంధుల కోసం వాకింగ్ అసిస్టెంట్ వంటి పరికరాలను రూపొందించారు. తన పరిశోధనకు టి.సూర్య స్వరూప్, మహ్మద్ ఎహసాన్, మహ్మద్ సమీమ్ సుల్తానా ఎంతో సహకరించారని డాక్టర్ చిస్టి తెలిపారు.

## ఆక్రమణదారులపై ..

9వ పేజీ తరువాయి ..

పూర్తిగా స్వాధీనం చేసుకుంటామని స్టీల్ ప్లాంట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత తెలిపారు. అర్ధరాత్రి కబ్జా? ప్రతీ రాత్రి రెవెన్యూ కాపలా! -తహశీల్దార్ అమల "ఉక్కు రెవెన్యూ యంత్రాంగం ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు. కబ్జాదారులు అర్ధరాత్రులు దొంగ చాటున నిర్మాణాలు చేపడుతున్నారని వీరిని అడ్డుకోవడానికి ప్రతీ రాత్రి రెవెన్యూ సిబ్బందితో కాపలా పెడుతున్నామని, స్థలాన్ని పూర్తిగా రక్షణలో ఉంచామని" తహసీల్దార్ అమల పేర్కొన్నారు. ఎంతటి వారైనా ఉపేక్షించం - కఠిన హెచ్చరిక కబ్జాకు పాల్పడిన వారిపై ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు.

## 'ఎలమంచిలి'లో గోవధ, గో మాంసం

9వ పేజీ తరువాయి ..

చర్యలకు వెనుకాడరని తెలిపారు. పట్టణంలోని ఎన్నో సంవత్సరాలుగా గోవధ జరుగుతూ గోమాంసం విక్రయిస్తున్నారని ఇంత జరుగుతున్న అప్పటి నాయకులు గానీ అధికారులు గానీ ఏమాత్రం స్పందించలేదని, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పదవి చేపట్టిన వెంటనే ప్రత్యేకంగా గోవదపై దృష్టి సారించి నియోజకవర్గంలో ఎక్కడ గోవధ లేకుండా చర్యలు చేపట్టారని తెలిపారు. పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలోనే గోవధ జరుగుతున్న పట్టించుకోలేదని ఇప్పుడు అదే ప్రాంతంలో గోవధ ఆనవాళ్లు లేకుండా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో గాని నియోజకవర్గంలో గాని ఎక్కడైనా గోవధ జరిగిన సమాచారం ఇవ్వాల్సిందిగా నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 29 వరకు అంచనాల కమిటీ ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటన

9వ పేజీ తరువాయి ..

చేసుకుంటారు. తదుపరి ఈవో కార్యాలయంలో దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం అవుతారు. అనంతరం కలెక్టరేట్ కు చేరుకొని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించనున్నారు. 2019-20, 2020-21, 2021-22 ఆర్ధిక సంవత్సరాల్లో జరిగిన పనులకు సంబంధించిన అంశాలపై సమీక్షిస్తారు. ఏఏతర్వాత నగరంలో పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించుకుంటూ విజయనగరం చేరుకుంటారు. 26వ తేదీ రాత్రికి రామనారాయణాన్ని సందర్శించి, రాత్రికి విజయనగరం ప్రభుత్వ అతిథి గృహంలో బస చేస్తారు. 27వ తేదీ ఉదయం పైడితల్లి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం కలెక్టరేట్లో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో జరిగిన పనులకు సంబంధించిన అంశాలపై సమీక్షిస్తారు. ఏపే సాయంత్రానికి శ్రీకూర్మనాథ స్వామి వారిని దర్శించుకుంటారు. రాత్రికి ప్రభుత్వ అతిథి గృహంలో బస చేసి మరుసటి రోజు 28వ తేదీ ఉదయం అరసవిల్లి సూర్యనారాయణ ఆలయాన్ని దర్శించుకొని పూజలు చేస్తారు. తదుపరి కలెక్టరేట్లో అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో జరిగిన పనులకు సంబంధించిన అంశాలపై సమీక్షిస్తారు. రాత్రికి శ్రీకాకుళం నుంచే రైలు మార్గం ద్వారా బయలుదేరి విజయవాడ చేరుకుంటారు.

## భారత్ - దక్షిణాఫ్రికా మ్యాచ్‌ల ..

9వ పేజీ తరువాయి ..

నేతృత్వంలో జరిగిన ఈ సమావేశం లో మ్యాచ్‌కు సంబంధించిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మైదానం నిర్వహణ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి కీలక అంశాలపై అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకించి ప్రవేశ ద్వారాల వద్ద రద్దీని నియంత్రించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతను నిర్ధారించడానికి పార్కింగ్ ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని సమర్థవంతమైన కమ్యూనికేషన్ కోసం అప్ గ్రేడ్ చేయబడిన కేంద్రీకృత పబ్లిక్ అడ్రెస్సింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు క్రికెట్ జట్లు వారి బృందాల భద్రత కోసం ప్రత్యేకంగా పోలీస్ అధికారులను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం జివిఎంసీ కమిషనర్ కెతన్ గార్గ్ మాట్లాడుతూ ఈ మ్యాచ్ జీరో వేస్ట్ మేనేజ్మెంట్ తో మ్యాచ్ ను నిర్వహించడానికి ఏసీఏ తో కలిసి సన్నాహాలు చేస్తున్నామని పారిశుద్ధ సమస్యలు ఎక్కడ తలెత్తకుండా సిబ్బందిని ఏర్పాటు చేయనున్నామని స్టేడియంలో జీవీఎంసీ ఆధ్వర్యంలో త్రాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అంతర్జాతీయ మ్యాచ్ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విశాఖ నగరం ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని జట్లు ప్రయాణించే మార్గాల్లోనూ ఇతర ముఖ్య ప్రాంతాల్లోనూ సుందరీ కారణంగా పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశం లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కౌన్సిలర్ విష్ణు దొంతు , ఎసిఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, విశాఖపట్నం డిసిపి - 1 సిహెచ్ మణికంఠ , డిసిపి డి.మేరీ ప్రశాంతి, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్, ఫైర్ డిపార్ట్మెంట్, ఎపిఈపిడిసిఎల్ విభాగం అధికారులతో పాటు ఎసిఎ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూస్తాన్ జింక్ భూములపై హెచ్చరిక బోర్డులు

గాజువాక,నవంబర్ 25,ప్రభాతవార్త



ములగాడ మండలం ఎదురువాని పాలెం ప్రాంతంలో హిందూస్తాన్ జింక్ స్మెల్టర్ కంపెనీ (వేదాంత గ్రూప్)కు చెందిన భూములపై జరిగిన అక్రమ ఆక్రమణలకు సంస్థ చెక్ పెట్టింది. మంగళవారం ఉదయం సంస్థ ఎస్టేట్ అధికారి సురేష్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది భారీ ఎత్తున పరిశీలన నిర్వహించగా, సర్వే నంబర్లు 12/7 మరియు 12/8 పరిధిలో ఉన్న కంపెనీ భూములను కొంతమంది వ్యక్తులు అక్రమంగా కబ్జా ప్రయత్నం చేసినట్టు ధృవీకరించారు. తక్షణమే అధికారులు చర్యలు చేపట్టి భూములను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎలాంటి వ్యక్తిగత నిర్మాణాలు, లేఅవుట్లు, విక్రయాలు లేదా ఇతర అక్రమ పనులు అస్సలు సహించబోమని స్పష్టం చేస్తూ ఆ ప్రాంతంలో స్పష్టమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. సంస్థ ఎస్టేట్ అధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ "కంపెనీ భూములపై ఎవరైనా ఆక్రమణలకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. అవసరమైతే పోలీసు కేసులు కూడా నమోదు గ్రామ కంఠం భూమి పై కన్నేసిన కబ్జాకోరులు ప్రభుత్వాన్నీ తప్పుదారి పట్టించి అడ్డదారిలో ప్రభుత్వ పట్టా పొంది అక్రమణలకు తెగబడి చక...చక నిర్మాణం చేపట్టిన ములగాడ తహసీల్దార్ కన్నెత్తి చూడక పోవడం పై కూడా అనేక ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ములగాడ రెవెన్యూ యంత్రాంగం లక్షలు మింగేసినట్లు వాదన లేకపోలేదు. సంస్థ అధికారులు భూములమీద ఎవరూ తప్పుడు పత్రాలు చూపకూడదని, ఏ విధమైన కొనుగోలు అమ్మకాలకు వెళ్లకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ల


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఆర్ఏసిపిసి-1, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. శ్రీనివాసరావు (అధీకృత అధికారి), మొబైల్ నెం.80743 66181, ఆస్తి తనిఖీ కొరకు సంప్రదించండి : 91003 49279

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

**ఋణగ్రహీత మరియు హామీదారులు:** శ్రీ ఇంటి రామారావు, తండ్రి : లేటు సూరిబాబు, డి. నెం. 8-32-353, ఝాన్సీ నగర్, బంగారమ్మ గుడి దగ్గర, విటి అగ్రహారం, విజయనగరం-535004. **వేరొక చిరునామా:** శ్రీ ఇంటి రామారావు, తండ్రి : లేటు సూరిబాబు, ఫ్లాట్ నెం. 101, సుదుల' స్ కుటీర్, సంగివలస (గ్రామం), భీమునిపట్నం (మండలం), విశాఖపట్నం - 531163.

**డిమాండ్ నోటీసు తేది: 20-06-2022** **బకాయి మొత్తం: తేది.20-06-2022** నాటికి **రూ.19,92,032/-** + తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (ఏమైనా తదుపరి జమలు వున్నచో తీసివేయబడును).

**షెడ్యూల్ ఆస్తి వివరములు:** విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం & మున్సిపాలిటీ పరిధిలో, అనిట్స్ కాలేజీ ఏరియా, బ్లాక్ నెం. 42, వార్డు నెం.9, సమీప డి. నెం. 7-42-169, సంగివలస గ్రామం, ఎస్. నెం.70/1లోని మొత్తం 293.6 చ॥గ॥లలో 37 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో గల స్థలం అందు "సుదుల' స్ కుటీర్" క్రింద అంతస్తులోని 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ లోని 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో పునాది స్థాయి వరకు గల ఫ్లాట్ నెం.101. **ఆస్తి/ప్రాజెక్టునకు హద్దులు: తూర్పు:** మేదా కోదండమ్మ మరియు ఇతరుల స్థలం, **దక్షిణం:** 20 అ॥ల రోడ్డు, **పడమర :** మేదా కోదండమ్మ గారు మరియు ఇతరులు కలిసి ఇతరులకు అమ్మిన స్థలం, **ఉత్తరం :** మేదా కోదండమ్మ గారు మరియు ఇతరులు కలిసి ఇతరులకు అమ్మిన స్థలం. **క్రింది అంతస్థులోని ఫ్లాట్ నెం. 101నకు హద్దులు : ఉత్తరం :** మెట్లు & లిఫ్ట్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై

**రిజర్వు ధర : రూ.19,65,000/- ధరావత్తు : రూ.1,96,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-**

**ఇ-వేలం తేదీ : 02-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

**ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: తేది:26-11-2025 నుండి 01-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బీ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 25-11-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/25/2025 11:18 PM Page 1






## ద్విచక్ర వాహనాలపై యువకుల హల్చల్..

**ఎలమంచిలి, నవంబర్ 25, ప్రభాతవార**

పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో సోమవారం రాత్రి సుమారు ఎనిమిదిన్నర గంటల సమయం లో ద్విచక్ర వాహనాలు పై యువకులు భారీ శబ్ద కాలుష్యంతో అతివేగంగా నడుపుతూ ఎదుట వారిని భయభ్రాంతులకు గురిచేశారు. దీనిపై ఆ ప్రాంతంలో నివసిస్తున్న స్థానికులు యువకులను ప్రశ్నించగా యువకులు ఆ వ్యక్తిపై తిరిగి పడినట్లు సమాచారం. దీనిపై స్థానిక పట్టణ పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా ఆ యువకులిద్దరూ స్థానికులుగా గుర్తించామని తెలిపారు. పట్టణంలోని సాయంత్రం 8:30 సమయంలో ప్రతిరోజు ప్రధాన రహదారి రైల్వే స్టేషన్ రోడ్, గాంధీ నగరం, పెంకుల్ ఫ్యాక్టరీ రోడ్డు వద్ద నిత్యం యువకులు అతివేగంతో వాహనాలు నడుపుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. పోలీస్ శాఖ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి అతివేగంగా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పట్టణ పోలీస్ ప్రత్యేక దృష్టి సారించాలని రాత్రి సమయంలో పోలీసులకు సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించడం లేదని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు.పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

## దుర్గమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీ పప్పల

**ఎలమంచిలి, నవంబర్ 25, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డు కొక్కిరాపల్లి గ్రామంలో వెలిసిన దుర్గమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు దుర్గమ్మ అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పప్పల చలపతిరావు ఘనంగా సన్మానించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొటారు సాంబశివరావు, పట్టణ ఐ టి డి పి అధ్యక్షులు రామకృష్ణ, అనకాపల్లి పార్లమెంట్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, లైన్ కొత్తూరు మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, అగ్రహారం పాల సొసైటీ అధ్యక్షులు బోదెపు రమణ, నాయకులు సురకాసుల రమణబాబు, నానేపల్లి సుబ్బయ్య నాయుడు, భీముని సత్యనారాయణ, కొటారు సూర్య ప్రకాశరావు, పాల్గొన్నారు.

## వినాయకుని గుడి వద్ద హుండీలు చోరీ

**ఎలమంచిలి, నవంబర్ 25, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని ఏ ఎస్ ఆర్ కాలనీలో సోమవారం రాత్రి యాదాద్రి అమ్మవారి గుడి వద్ద రైల్వే గేట్ సమీపంలో ఉన్న వారి సిద్ధి వినాయకుని గుడి వద్ద హుండీలు చోరీ జరిగింది. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హుండీలు కు ఉన్న తాళములు పగలగొట్టి నగదును అపరించినట్లు స్థానికులు తెలియజేశారు. రోడ్డు పక్కనే ఉన్న హుండీలో చోరీ జరగడంతో ఆ ప్రాంత వాసులు భయందోళనకు గురవుతున్నారు.

## భారత రాజ్యాంగంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు.!


**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఈనెల 26 న భారత రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకుని మంగళ వారం మండలంలోని పెద బోదుగల్లం హైస్కూల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించినట్లు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి ఎస్ ఆచార్యులు తెలియజేశారు. హెచ్.ఎమ్ ఎస్.జయశ్రీ పర్యవేక్షణలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఎ.వి.ఎల్.ఎన్ కుమారి తదితర ఉపాధ్యాయులు ఈ పోటీలను నిర్వహించారన్నారు. భారత రాజ్యాంగ విశిష్టత, ముసాయిదా కమిటీ, రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్, వంటి మహనీయుల కృషి తదితర అంశాలపై విద్యార్థులకు ముందుగా అవగాహన కల్పించి క్విజ్ పోటీలను నిర్వహించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని భారత రాజ్యాంగం గురించి పలు అంశాలను తెలుసుకున్నారు.ఈ పోటీలలో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన విజేతలకు రాజ్యాంగదినోత్సవం రోజున ప్రముఖుల చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు .అనంతరం వ్యాసరచన,వక్తృత్వం పోటీలను కూడా నిర్వసించి విజేతలను ఎంపికచేశారు.ఈ పోటీలలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.పాల్గుణరావు, వి.పద్మావతి,శ్రీదేవి,రమేష్ బాబు,నాగేశ్వరరావు,పీడీ.అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్స్ పార్కు మా ప్రాంతంలో భూములు ఇవ్వం


**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు మా భూములు ఇవ్వడం జరగదని పెద్దతీనార్ల రెవెన్యూ పరిధిలోని దొండవాక,పెద్దతీనార్ల భూ సాగు దార్లు,కోళ్ళు ఫారాలు పై ఆధారపడి జీవిస్తున్న వారు మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళ న నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ నరసింహమూర్తి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు కొరకు మాత్రమే భూములు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, భూ సాగు దార్లు, కోళ్ళు ఫారాలు పై ఆధారపడి జీవిస్తున్న వారు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు కానీ రోడ్డు కు కానీ మేము భూములు ఇవ్వడం జరగదని మా విజ్ఞప్తి ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళాలని కోరారు.ఈవిషయం పై స్పందించిన తహశీల్దార్ ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తానని వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో భూసాగు దార్లు కె.నారాయణ, ఎం.సోమోరు,జే.రమణ, ఎం.కాశీ అమ్మోరు,జే.తాతబ్బాయి, కె.దుర్గాలు,కె.దేవి,కె.నూకరాజు, ఎం.మధు, ఎం.దేవుడు,సి.హెచ్.బంగారి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వారోత్సవాలలో రైతులు పాల్గొనాలి.. డిపిఎం లచ్చన్న


**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని అన్ని గ్రామాల్లో ఆయా ఆర్ఎస్కె సిబ్బందితో పాటు గ్రామ సచివాలయం బృందం భాగస్వామ్యంతో రైతన్నా మీకోసం..రైతు వారోత్సవాలు నవంబర్ 24 నుండి 29 వరకు ఈ ప్రచారం చేస్తూ రైతుల ను కలిసి వారి సూచనలు, విశ్లేషణ, ఫిర్యాదులను స్వీకరించి డిసెంబర్ 3 వ తేదీ న ఆర్ ఎస్ కె పరిధిలో 2026 27 ప్రణాళిక ను రూపొందించుకోవాలని డిపిఎం లచ్చన్న తెలిపారు. గ్రామాల్లో రైతులను కలిసినప్పుడు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు తో పాటు ముఖ్య మంత్రి ఐదు సూత్రాలు ఆయిన శాస్త్రీయ వ్యవసాయం తోనే రైతుకు గిట్టుబాటు,ప్రకృతి సేద్యానికి ప్రోత్సాహం,రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి,పండించిన పంటకు వాల్యూ అడిషన్ ,వ్యవసాయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెటింగ్. ముఖ్యం గా రైతులు అందరూ ఆరోగ్య భద్రత పై దృష్టి సారించాలని, ప్రకృతి వ్యవసాయం పై సాగు చేసే విధము గా ప్రోత్సహించాలని కోరుతూ ఆయా ఆర్ ఎస్ కె సిబ్బంది బృందానికి ఆదేశాలు ఇచ్చారు. ముఖ్య మంత్రి లేఖ,కరపత్రం అందచేసి రైతుల యొక్క వివరాలు ఏపీ ఏఐఎంఎస్ యాప్ లో నమోదు చేయాలని కోరారు. ఏఓ ఉమా ప్రసాద్,ఏ ఈ ఓ సాయి కుమారి ధనరాజు,రాజ్యలక్ష్మి,గాయత్రి ఆర్ ఎస్ కె సిబ్బంది బృందం,ఏపీ సిఎన్ఎఫ్,రైతులు పాల్గొన్నారు.

# ఇది ఊహించని పరిణామం.. హోంమంత్రి "అనిత"కు రుణపడి ఉంటాం : కొప్పిశెట్టి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గంలో పారిశ్రామికంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో అడుగులేస్తున్న నక్కపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ కేంద్రంగా రాష్ట్ర క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలపడం ఇది ఊహించిన పరిణామం నక్కపల్లి మండల ప్రజలే కాదు పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆమెకు రుణపడి ఉంటారని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. మంగళవారం సబ్ కమిటీ నివేదికలో నక్కపల్లి మండలం నూతన రెవిన్యూ డివిజన్ జాబితాలో ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పార్టీ కార్యాలయం వద్ద వెంకటేష్ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ మేరకు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ నక్కపల్లి మండల ప్రజలు ఏనాడు కలలో కూడా ఊహించని పరిణామం అని, అటువంటిది రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముందుచూపుతో అభివృద్ధికి బాటలు వేస్తున్న నక్కపల్లి మండలం రెవెన్యూ డివిజన్ కేంద్రం గా నామకరణ చేయడం అది సబ్ కమిటీ ఆమోదం తెలపడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఒకప్పుడు నక్కపల్లి మండలం ఎటువంటి అభివృద్ధి లేకపోవడం వలన వలసలు వెళ్లిపోయే వారిని అటువంటి నక్కపల్లి మండలం ఈనాడు పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం వలన వలసల నిర్మూలన అవడమే కాకుండా ప్రజలు జీవనస్థితిగతులు మెరుగుపడ్డాయని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రతి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఉండాలని రాష్ట్ర హోంమంత్రి అనిత తపన పారిశ్రామికంగా ఎదుగుతున్న నక్కపల్లి మండలం వలన సాధ్యమవుతుంద న్నారు. నక్కపల్లి మండలం రెవిన్యూ డివిజన్ కేంద్రం అయితే డివిజన్ స్థాయి అధికారులు క్యాంపు కార్యాలయాలు, ప్రభు త్వ కార్యాలయాలు, ఆర్టీసీ డిపో, డివిజన్ స్థాయిలో ఉండే అధికా రులు కార్యాలయాలు, పరిపాలన విభాగం అన్ని పొందుపరచబడ తాయని ,ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు నక్కపల్లి మండల ప్రజలే కాదు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఇప్పటివరకు 40 కిలోమీటర్లు నర్సీపట్నం డివిజన్ కేంద్రానికి పనుల నిమిత్తం వెళ్లేప్రజలుఎటు చూసినా 10,15 కిలోమీటర్లు దూరంలోనే రెవెన్యూ డివిజన్ కనిపించడం అదృష్టం అన్నారు. ఇటువంటి నూతన కార్యానికి ద్వారాలు తెరిచిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ఘన సన్మా నం ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. నక్కపల్లి మండలాన్ని పారిశ్రామిక అభివృద్ధి చేయడమే కాకుండా నక్కపల్లి ని రెవిన్యూ డివిజన్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బిజెపి అధినేత మాధవులకు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అయినం పూడి అప్పల రాజు, కాళ్ళ శ్రీను,అద్దూరి లోవరాజు, కొప్పిశెట్టి వీర బాబు, మన బాల కొండబాబు, గణేష్,కొరిమి సూర్య గణేష్,వంగలపూడి శ్రీను తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి బాటలు వేస్తున్న హెటిరో.!

### వారి సేవలకు వెలకట్టలేము "కొప్పిశెట్టి, వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**




నియోజకవర్గం సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులను స్థానిక ప్రజాప్రతి నిధుల ద్వారా తెలుసుకొని ఆ గ్రామ ప్రజలకు ఉపయోగపడేటట్లు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మండలంలోని ఉన్నహెటిరో సంస్థ చైర్మన్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు అడుగులేస్తున్న తీరు వారి సహకరిస్తున్న పరిస్థితులకు వెలకట్టలేమని నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలు అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోనే అతిపెద్ద వారపు సంతగా పేరు ఉన్న నక్కపల్లి వారపు సంత ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి పాకలు దగ్ధమైన విషయం పాఠకులకు తెలిసినదే.! మంగళవారం ఉదయం రాష్ట్ర హోమ్ మంత్రి ఆదేశాల మేరకుహెటిరో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా 30 లక్షల రూపాయలు కేటాయించడంతో సంతోషం వ్యక్తం చేసిన స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు సంత నిర్వాహకులు, నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉదయం హెట్రో సంస్థ ఉపాధ్యక్షులు కుల్లయ్య రెడ్డి, ఫైనాన్స్ డైరెక్టర్ ఎం. సుబ్బారెడ్డి ల ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తదితరులు చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్, నానాజీ లు మాట్లాడుతూ హెటిరో సంస్థ ముందుకు వచ్చి నక్కపల్లి పట్నం తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు వారిని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, హెటిరో, యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిఎం ఎమ్మెస్ ఎన్ రెడ్డి, ఉప సర్పంచ్ వీసం రాజు ,పట్టణ దేశం అధ్యక్షులు అద్దూరి లోవరాజు ,టిడిపి మండల నాయకులు అయినంపూడి అప్పలరాజు, టిడిపి సీనియర్ నాయకులు దేవరపు కొండలరావు, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, గ్రామానికి చెందిన అద్దూరి సోమేశ్, ముఠా కార్మికుల సంఘం నాయకులు అప్పారావు, అయ్యన్నపాలెం శీను ,అల్లాడ తాతారావు, సిఎస్ఆర్ ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బలిఘట్టం హైస్కూల్ విద్యార్థులకు డిసిఇబి స్టడీ మెటీరియల్ పంపిణీ

**నర్సీపట్నం,నవంబర్ 25,ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అల్లాడ సురేష్ మంగళవారం 10వ తరగతి విద్యార్థుల విద్యాప్రమాణాలను మెరుగుపరడం, రాబోయే పబ్లిక్ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం కావడంలో సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో 27 మంది విద్యార్థులకు డిసిఇబి స్టడీ మెటీరియల్ను అందజేశారు. ఈ సందర్భంగా అల్లాడ సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో మంచి స్టడీ మెటీరియల్ ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ డిసిఇబి మెటీరియల్ 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఉపయోగపడాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శ్రీదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ అల్లాడ సురేషను ప్రత్యేకంగా అభినందించారు.

## సి.ఎం. రమేష్ తల్లిని పరామర్శించిన ఎమ్మెల్యేలు

**చోడవరం, నవంబర్ 25, ప్రభాతవార్త**



రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ తల్లి అనారోగ్యంతో తీవ్ర అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఆయన స్వగ్రామమైన కడప జిల్లా పొట్లదుర్తి గ్రామానికి వెళ్లి చోడవరం శాసనసభ సభ్యులు కే.ఎస్.ఎన్.ఎస్ రాజు, మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణ పరామర్శించారు.ఈ సందర్భంగా ఇద్దరు ఎమ్మెల్యేలు సి.ఎం రమేష్ తల్లిని ప్రత్యక్షంగా చూసి వారి ఆరోగ్య స్థితిపై వైద్యుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం తెలియజేసి తల్లి త్వరగా కోలుకోవాలని దేవున్ని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## 8 అక్రమ మద్యం సీసాలు సీజ్ : వ్యక్తిపై కేసు నమోదు

**పాయకరావుపేట,నవంబర్ 25, ప్రభాతవార్త**




మండలంలోని శ్రీరాంపురం గ్రామ శివారులో అక్రమంగా నిల్వచేసిన 8 అక్రమ మద్యం సీసాలను సీజ్ చేసి ఈ నేరంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నాయుడు బాబు తెలిపారు. స్థానిక ఏఎస్ఐ కు ముందుగా వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఏఎస్ఐ నాయుడు బాబు మంగళవారం తమ పోలీస్ సిబ్బందితో నేర స్థలానికి తరలి వెళ్లగా అక్కడ ఈ విషయాన్ని గమనించిన ఒక వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అతన్ని పోలీసులు పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలంలో నిందితుని వద్ద ఎటువంటి రసీదులు లేకుండా అక్రమంగా అధిక ధరకు విక్రయించుటం కోసం బెంగళూరు విస్కీ180 ఎంఎల్ సీసాలు నాలుగు,ట్రాపికోనా విఎస్ఓపి బ్రాందీ 180 ఎంఎల్ సీసాలు నాలుగు వెరసి ఎనిమిది మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్పన్న ఉత్తర్వు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నాయుడు బాబు తెలిపారు.

## ఈనెల 30లోగా మహిళలు ప్రభుత్వ ఇంటి స్థలానికి దరఖాస్తు చేసుకోవాలి

### మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు

**పాయకరావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**



ఎన్డీఏ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకవుపేట పట్టణం సహా మండల పరిధిలో నివాసిత ఇంటి స్థలం లేని అర్హులైన మహిళలు ఈనెల 30వ తేదీలోగా తమ గ్రామాల పరిధిలోని సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్(పద్దు),పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు లు సంయుక్తంగా మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు. వాస్తవంగా ఇంటి స్థలం లేని కుటుంబాలకు ప్రభుత్వం 3 సెంట్లు స్థలం మంజూరు చేయనున్నందున ఇంటి మహిళా యజమానులు ఆధార్ సహా రేషన్ కార్డులతో సంబంధిత గ్రామాల పరిధిలోని సచివాయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విస్తృతంగా గ్రామాల్లో వైకాపా కోటి సంతకాల సేకరణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయొద్దు అంటూ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో మండలంలోని పలు గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీధుల్లో ఉప సర్పంచ్ వీసం రాజు, జిల్లా బీసీ నాయకులు ఏల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీనివాసరావు లు పలు వీధుల్లో ప్రచారం చేపట్టి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలు విషయంలో వ్యవహరిస్తున్న తీరును కళాశాల విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేసి సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగుల బంగార్రాజు, మహేష్ ,త్రిమూర్తులు తదితరులు ఉన్నారు.

## రైతన్నమీకోసం కార్యక్రమంలో పాల్గొన్న యూనిట్ ఇన్చార్జ్ ప్రసాద్

**ఎలమంచిలి, నవంబర్ 25, ప్రభాతవార్త**



నియోజకవర్గం రాంబిల్లి మండలం మూలజంప గ్రామంలో రైతన్న నీకోసం కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్ అధ్యక్షతన సచివాలయం ఆడారి కిషోర్, పకృతి వ్యవసాయ అధికారిని పూర్ణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్ మాట్లాడుతూ అన్నదాతకు లాభసాటి వ్యవసాయం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన పంచ సూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్..ప్రభుత్వాల మద్దతు అనే పంచ సూత్రాలపై అన్నదాతకు అవగాహన కల్పించేందుకు, కూటమి ప్రభుత్వం రైతన్న నీకోసమని ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని, దీనిలోని భాగంగా మూలజంప గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## క్రియా వాలంటీర్ల సభ్యత్వంలో మూడో స్థానంలో పిక్కి స్వామి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జనసేన పార్టీ క్రియాశీల వాలంటీర్ల సభ్యత్వం చేర్పింపు విషయంలో మండలంలోని రాజయ్య పేటకు చెందిన పిక్కి స్వామి కి మూడో స్థానం దక్కడంతో ఎమ్మెల్సీ పార్టీ ప్రధాన కార్యదర్శి పార్టీ రాష్ట్రాల్లో స్వామి సమక్షంలో ప్రమాదవశాత్తు చనిపోయిన మునసా అప్పలరాజు కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా చెక్కును జనసేన పార్టీ ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు చేతుల మీదుగా అందజేశారు.క్రియాశీలక సభ్యత్వాలు చేసేటప్పుడు సభ్యత్వం 500 కట్టాల్సి వస్తే, కొన్ని పేద కుటుంబాలకు పిక్కి స్వామి ముందుకొచ్చి 200 రూపాయలు తన సొంత ఆర్థిక సాయం చేసి, వాళ్లని ప్రోత్సహపరిచి సభ్యత్వాలు చేసిన విషయాన్ని పార్టీ రాష్ట్ర కమిటీ అభినందించింది. జనసేన పార్టీ పేదప్రజలకు అండగా ఉంటుందని పిక్కి స్వామి తెలియజేశారు. మూడో స్థానం దక్కడం పట్ల జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి,సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాతకృష్ణాదేవిపేటలో నేడు మెగా వైద్య శిబిరం

**గొలుగొండ నవంబర్ 25, ప్రభాతవార్త**

శారద హాస్పిటల్ ఆధ్వర్యంలో పాతకృష్ణదేవిపేటలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కామ్రేడ్ మేక సూరిబాబు వర్థంతి సందర్భంగా బుధవారం గ్రామంలో గల రామాలయం వద్ద ఈ మెగా వైద్య శిబిరం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ అజయ్ స్రావంత్ ఆధ్వర్యంలో నైపుణ్యం గల డాక్టర్ల బృందంచే అన్ని రకాలైన వ్యాధులకు వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు అందిస్తారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో సత్తా చాటిన గురుకుల పాఠశాల విద్యార్థినిలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన హాకీ అండర్14 పోటీలలో స్థానిక గురుకులపాఠశాల విద్యార్థిని సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ ఉషారాణి పేర్కొన్నారు.తిరుపతి జిల్లా చంద్రగిరిలో ఈ నెల 22 నుండి 24 వరకు ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో అండర్14 విభాగంలో విశాఖ జిల్లానుంచి తృతీయస్థానం సాధించారన్నారు. జే.అస్మిత,ప్రసన్నకుమారి విశాఖ జిల్లానుండి పాల్గొనగా అస్మిత గోల్ కీపర్ గా జాతీయస్థాయికి ఎంపికయిందన్నారు.అదేవిధంగా అండర్ 19 విభాగంలో నక్కపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో గురుకుల పాఠశాలనుండి కుసుమవిద్యా వాసిని,మేఘనా అంజలి, విశాఖజిల్లా నుండి తృతీయస్థానం కైవసం చేసుకున్నారన్నారు.విజేతలకు సిల్వర్ మెడల్ ప్రశంసాపత్రాలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.పద్మ,శశికళ,వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సువర్ణకుమారి తదితరులు ఉన్నారు.

## టిడిపి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా "కురందాసు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘమైన బీసీ సెల్ జిల్లా కమిటీలో ఎస్.రాయవరం మండలం గుర్రాజుపేట కు చెందిన మాజీ సర్పంచ్ కురందాసు శ్రీను కు చోటు దక్కింది. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో జిల్లా ఉపాధ్యక్షులుగా అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శ్రీను ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి అనితకు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని శ్రీను మాట్లాడారు.




# జిల్లాలో 2002..2025 ఓటర్లు మ్యాపింగ్‌పై కలెక్టర్ సమీక్ష

**గడవులోగా పూర్తి చేయకుంటే కఠిన చర్యలు: జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,నవంబర్25, ప్రభాతవార్త**

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్/జిల్లా అధికారి జిల్లాలోని మూడు నియోజకవర్గాలు - అరకు, పాడేరు, రంపచోడవరం - నియోజకవర్గాల ఓటర్ల మ్యాపింగ్‌పై ఉన్నతాధికారులతో మంగళవారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. 2002 నాటి ఓటర్ల మ్యాపింగ్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 లక్ష్యంగా, 2002 సంవత్సరంలో 35 ఏళ్లు పైబడిన ఎలక్టార్స్ 2025లో కూడా ఉన్నట్లయితే, వారందరి మ్యాపింగ్‌ను వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు అన్ని నియోజకవర్గాల ఈ అర్ ఓ లు, తహశీల్దార్లు, సూపర్ వైజర్లు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్స్ యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పాడేరు నియోజకవర్గంలోని జీ. మాడుగుల, కొయ్యూరు మండలాలతో పాటు, రంపచోడవరం నియోజకవర్గంలోని వై.రామవరం ప్రాంతంలో ఎలక్టార్స్ మ్యాపింగ్ ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నట్టు కలెక్టర్ గుర్తించారు. తక్కువ నమోదు కారణంగా పాడేరు నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (జాయింట్ కలెక్టర్) ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నవంబర్ 27వ తేదీన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున, ఈ రెండు రోజుల్లో ప్రొజనీ మ్యాపింగ్ మొత్తం పూర్తి చేయాలని కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు. రెండు రోజుల్లో పురోగతి మెరుగుపరచకపోతే, సంబంధిత బి ఎల్ ఓ లకు షోకాజ్ నోటీస్ ఇవ్వడం తో పాటు, ఈ సి ఐ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రోగ్రెస్ లేని బిఎల్ఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. నవంబర్ 27న జరుగనున్న చీఫ్ ఎలక్టోరల్ అధికారి వారి వీడియో కాన్ఫరెన్స్ నాటికి పెండింగ్ మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 7వ తేదీన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ అల్లూరి జిల్లాను సందర్శిస్తారని,



ఆ సమయానికి 2002 నుండి 2025 వరకు ఎలక్టార్స్ మ్యాపింగ్ శతశాతం పూర్తి చేయాలని, లోపాలు ఉంటే తహశీల్దార్లపై/ఎ ఇ ఆర్ ఓ లు పై కూడా కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. బిఎల్ఓలుగా పనిచేస్తున్న వి ఆర్ ఓ లు, విలేజ్ సర్వేయర్లతో పాటు, వ్యవసాయ సహాయకులు, ఎనర్జీ అసిస్టెంట్లు, ఫిషరీస్ అసిస్టెంట్లు, వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు సహా ఇతర శాఖల సిబ్బంది కూడా తమ పనిని పూర్తిగా కేంద్రీకరించాలని ఆదేశించారు. దీనికి ఎంపి డి ఓ లు మరియు సంబంధిత ఉన్నతాధికారులు పూర్తి సహకారం అందించాలని కోరారు. మ్యాపింగ్‌తో పాటు, కొత్తగా నమోదైన ఓటర్ల దరఖాస్తులు, చనిపోయిన ఓటర్ల తొలగింపు, ఓటర్ కార్డుల్లో సవరణలు, మరియు మైగ్రేషన్/షిఫ్టింగ్ దరఖాస్తులను కూడా వెంటనే విచారణ చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, పాడేరు ఆర్డిఓ ఎం వి ఎస్ లోకేశ్వర రావు, అన్ని మండలాల తహసీల్దార్లు, సూపర్వైజర్ లు, బిఎల్ఓలు తదితరులు హాజరయ్యారు.

## గిరిజనలకు ఎవర్ గ్రీన్ ఇంజనీర్స్ చీరలు,పంచెలు పంపిణీ

**గూడెం కొత్త వీధి నవంబర్ 25 ప్రభాతవార్త**

చింతపల్లి మండలం లోని లమ్మసింగి పంచాయతీ పరిధి గ్రామాలు పర్యాటకంగా ఎంతో గుర్తింపు చెందాయి. వీటిలో చెరువులవేనం, మేఘాల కొండ మీద నివసిస్తున్న గిరిజన కుటుంబాల వారి స్థితిగతులు చూసి చలించి విశాఖపట్నానికి చెందిన ఏయు ఎవర్‌గ్రీన్ ఇంజనీర్స్ వారి సహకారంతో సాన్ చారిటీ ఫౌండర్ మరియు పర్యాటక శాఖ మేనేజర్ సూరెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో 120 మంది గిరిజనులకు చీరలు, పంచెలు పంచారు. ఈ కార్యక్రమంలో దాతలు 15 మంది ఇంజనీర్లు, మాజీ సర్పంచ్ ఆర్.రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.





## ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**పాడేరు, నవంబర్ 25, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సర్కిల్ ఆఫీస్ మరియు ఏం ఆర్ టి డివిజన్ ఎ పీ ఇ పి డి సి ఎల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ (1104) ఎన్నికలు మంగళవారం పాడేరులో జరిగాయి. ఈ ఎన్నికలు డిస్కం సెక్రటరీ వి ఎస్ ఆర్ కే గజపతి,సూరకరాజు, చిరంజీవి అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి.యూనియన్ ప్రెసిడెంట్ గా ఏం.వి.రమణ(ఎం ఎఫ్ గ్రేడ్ 1,సెక్రటరీగా ఎస్.నాగమోహన్(జే ఇ),కోశాధికారిగా కె హెచ్ ఈశ్వరరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏం.గోవిందరావు, సర్కిల్ ఆఫీస్ : ప్రెసిడెంట్ గా ఏ.రాజా రవీంద్ర,సెక్రటరీగా ఎస్.సుందర రామారావు,కోశాధికారిగా ఈ.రామకృష్ణ,ఆఫీస్ సెక్రటరీగా జి.కుసుమ కుమారి,అసిస్టెంట్ సెక్రటరీగా టి.సంధ్యారాణి లను ఎన్నుకున్నారు.

## ఎర్రంపేటలో అన్నదాత పీఎం కిసాన్ రెండో విడత

**చింతూరు నవంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని ఎర్రంపేట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రైతు ఖాతాలో రాష్ట్ర వాటా క్రింద ..5000/ కేంద్ర ప్రభుత్వం వాటా క్రింద ..2000/ మొత్తం ..7000/ జమ చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశ లేఖ ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్టీ సెల్ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు ఇల్లా చిన్న రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ ఒబులేసేని నర్సింహా రావు, సయ్యద్ ఆసిఫ్, సురేష్ చౌదరి, జానీ గ్రామ పెద్దలు కారం కొండయ్య, మాజీ ఎంపీటీసీ వంట్లమ్ పొదయ్య, వంట్లమ్ సుబ్బారావు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవం

**పాడేరు,నవంబర్25, ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ మూర్తి మరియు మండల న్యాయ సేవాధికార సమస్త ఛైర్మన్ ఏ. రాములు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్త్రీలపై జరిగే రకరకాల ఇన్సులను వివరిస్తూ, వాటికి నివారణ మార్గాలను ప్రభుత్వ చర్యలను, న్యాయమూర్తి వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిట్టి అబ్బాయి మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీల మీద జరిగే హింసను నివారించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఎన్ఎస్ఎస్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి.రమేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా హింస నిరోధక దినోత్సవ చారిత్రక క్రమాన్ని వివరించారు. ప్రముఖ న్యాయవాది టి. ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ స్త్రీలు చట్టాలు అర్థించి విద్య ద్వారా హింస నుంచి కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## వనబసింగి పంచాయతీలో జంగిల్ కటింగ్

**ముంచంగిపుట్టు నవంబర్ 25, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల వనబసింగి పంచాయతీ సర్పంచ్ వి లక్ష్మణ్ ఆధ్వర్యంలో తడ్జాపల్లి నుండి తోంగి కోట గ్రామం వరకు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డుకి ఇరువైపులా దట్టంగా పెరిగిపోయిన తుప్పలను మంగళవారం తొలగించడం జరిగిందని పంచాయతీ సర్పంచ్ వి లక్ష్మణ్ తెలిపారు. రోడ్డుకి ఇరువైపులా తుప్పలు పెరిగిపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న దృశ్య జంగిల్ కటింగ్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.





## ఉపాధిహామీ వేతనదారుల సంఖ్యను పెంచాలి.. ఏపిఓ శ్రీనివాస్

**రాజవొమ్మంగి, నవంబరు 25, ప్రభాతవార్త**

ఉపాధిహామీ వేతనదారుల సంఖ్యను పెంచాలని రాజవొమ్మంగి ఉపాధి హామీ ఏ. పి. ఒ శ్రీనివాస్ క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. మంగళవారం ఉపాధిహామీ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్స్, టి. ఏ లతో వారాంతపు ప్రగతిపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏ. పి. ఒ శ్రీనివాస్ మాట్లాడుతూ జాబ్ కార్డులకు ఇ. కె. వై. సి వెంటనే పూర్తి కావాలన్నారు. భువన యాప్ లో పని ప్రదేశ ఫోటోలు ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలని అన్నారు. ఉద్యాన పంటల సాగు లబ్ధిలు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఏ. పి. ఒ శ్రీనివాస్, జె. ఇ శ్రీనివాస్ రెడ్డి, టి. ఏ లు అర్జున్ రెడ్డి, పార్వతి, తులసి తేజస్విని, రాజబాబు, లోవకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



## గత ఐదు ఏళ్ల వైసీపీ పాలన వ్యవసాయాన్ని గాలికొదిలేసింది

**రైతన్నను రోడ్డు పాలుచేసింది..దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి**

**ముంచంగిపుట్టు నవంబర్ 25, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమందారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో వైసీపీ పాలన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేసి రైతులను రోడ్డుపాలుచేసిందని ఆయన విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం రైతుకు చేయాల్సిన మేలు చేయకపోగా, వరుస వైఫల్యాలతో వ్యవసాయం నష్టాల్లో కూరుకుపోయేలా చేసిందని అన్నారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయకత్వంలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం పంచసూత్రాల ద్వారా వ్యవసాయాన్ని పునర్నిర్మాణ దిశగా తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. రైతుల ఇంటికే అధికారుల బృందాలు – సీఎం సూచనల లేఖ పంపిణీ ప్రతి రైతు ఇంటికి అధికారుల బృందాలు వెళ్లి ముఖ్యమంత్రి సందేశ లేఖ,కరపత్రాలు అందజేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టబడ్డాయని ఆయన తెలిపారు. రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించి, పంచసూత్రాల అమలుకు మార్గదర్శకత్వం అందించడానికి ఇది కీలక అడుగు అన్నారు. డిసెంబర్ 3న 2026–27 సంవత్సరానికిగానూ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం ఖరారు చేస్తుందని చెప్పారు. రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. తేమ శాతం వంటి సీసీఐ నిబంధనల కారణంగా రైతులు నష్టపోకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టంగా ఆదేశించారని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, అగ్రికల్చర్ అసిస్టెంట్ వరలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్,టీడీపీ నాయకులు గోపాలం మాణిక్యం, సాధురం రైతులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అరకులోయలో నీటి కష్టాలు తీర్చాలని నిరసన

**అరకులోయ, నవంబర్ 25, ప్రభాతవార్త**



పర్యాటక కేంద్రమైన అరకులోయ లో నీటి కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో శరభగుడ హౌసింగ్ కాలనీ నీటి కుళాయి వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. తక్షణమే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి అరకులోయ పట్టణంలో నెలకొన్న తాగునీటి కష్టాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయలో గత వారం రోజుల నుండి మంచినీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని, తక్షణమే ఆర్డబ్ల్యూఎస్ శాఖ మరియు పంచాయతీ అధికారులు స్పందించి తాగు నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. అరకులోయ లోని సి కాలనీ, బి కాలనీ, పోస్ట్ ఆఫీస్ కాలనీ, శరభ గూడ హౌసింగ్ కాలనీ, రెంటల్ హౌసింగ్ కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి కాలనీ, శరభగుడ, ఆదివాసి కాలనీ, కొండవీధి, అరకులోయ టౌన్ పరిధిలో సుమారు పదివేల మంది జనాభా కలిగి ఉన్నారని, గత వారం రోజుల నుండి మంచినీటి సరఫరా లేక ఆర్డబ్ల్యూఎస్ శాఖ మరియు పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వలన నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. మంచినీటి నిర్వహణ, మరమత్తు పేరుతో లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్న శాశ్వత పరిష్కారం జరగలేదని చెప్పారు. తక్షణమే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కారం చేయకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శరభగుడ హౌసింగ్ కాలనీ మహిళలు పూర్ణిమ, వరహాలమ్మ, కాసులమ్మ, లక్ష్మి, శాంతి, బుజ్జి, డొమిని, శరభగుడ హౌసింగ్ కాలనీ యూత్ శ్రీను, కుమార్, జనార్దన్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపు ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహణ

**గూడెం కొత్తవీధి నవంబర్ 25, ప్రభాతవార్త**



మండలం లో సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టి.ఆర్.సి. గ్రామంలో ఏ.పీ.ఆర్.టి.డబ్ల్యూ (బాయ్స్) స్కూల్‌లో డాక్టర్ పసుపులేటి. నారాయణరావు (యమ్.బి.బి.యస్), హెల్త్ సూపర్వైజర్ యన్.త్రినాథ్ ఆధ్వర్యం నిర్వహించిన సంచార చికిత్స మెడికల్ క్యాంపు లో పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చి చికిత్స చెయ్యడం జరిగింది. అలాగే చలికాలంలో ఉదయాన్నే లేచిన వెంటనే బ్రీతింగ్ యాక్సెస్రేజ్ చేయాలని వేడినీటినీ తీసుకోవాలనీ ,స్వేటర్స్, మంకీ క్యాప్ లు ఉపయోగించుకోవాలని వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలనీ చెప్తూ పరిసరాల పరిశుభ్రత లో భాగంగా స్కూల్ భోజనశాల, సీక్ రూమ్, టాయిలెట్స్, పరిసరాలు తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పసుపులేటి నారాయణరావు,స్కూల్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, హెల్త్ సూపర్ వైజర్ యన్.త్రినాథ్, స్కూల్ ఉపాధ్యాయులు, హెల్త్ సెక్రటరీ మర్రి.గౌరమ్మ , సంచార చికిత్స డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉషా, ఆశా కార్యకర్తలు కరుణామణి, సుమిత్ర, సంగీత, తులసి, చందు పాల్గొన్నారు.

## దామనపల్లి పంచాయతీలో రైతన్న మీకోసం

**గూడెం కొత్త వీధి, నవంబర్ 25, ప్రభాతవార్త**



మండలంలో దామనపల్లి పంచాయతీ పరిధిలో అగ్రికల్చర్ అసిస్టెంట్ కోసూరు ఉషా రాణి ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని మంగళవారం బోర్రమామిడి, దొడ్డికొండ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రైతులతో ప్రత్యక్షంగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేసా మండల ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు పాల్గొని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహిస్తున్నదీ, దాని లక్ష్యాలు, ఉద్దేశాలను రైతులకు వివరించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అని సూచించారు. లాభసాటి వ్యవసాయం వైపు రైతులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గేమ్మెల చిలకమ్మా గ్రామ పెద్దలు గెమ్మెల సుబ్బారావు, వసుపరి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## 30న అబ్దుల్ కలాం పాఠశాలలో నవోదయ మోడల్ పరీక్ష

**వి.ఆర్.పురం, నవంబర్ 25, ప్రభాతవార్త**



మండల కేంద్రం వి.ఆర్.పురంలోని అబ్దుల్ కలాం ప్రవేటు పాఠశాలలో 30 వ తేదీ ఆదివారం చింతూరు డివిజన్ పరిధిలోని నవోదయ ప్రవేశ పరీక్షలకు ఎంపికైన విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు, పాఠశాల కరస్పాండెంట్ ఎం.డి.సాదత్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కరస్పాండెంట్ సాదత్ ప్రభాతవార్త తో మాట్లాడారు. డిసెంబర్ 13 న జరిగే నవోదయ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులను అట్టి పరీక్షలకు సన్నద్ధం చేసే సదుద్దేశంతో తాము మోడల్ పరీక్ష నిర్వహించతలపెట్టినట్లు చెప్పారు. విద్యార్థులు ముందుగా మోడల్ పరీక్ష రాయటం ద్వారా పరీక్ష పట్ల విద్యార్థులు ముందు గానే మానసికంగా దృఢంగా తయారై, పరీక్ష రాసే సందర్భంలో ఎటువంటి భయము, తడబాటుకు గురికాకుండా సులభంగా, సంతోషంగా పరీక్ష రాస్తారని చెప్పారు. 30 న ఆదివారం ఉదయం 9 గంటలకు జరిగే నవోదయ మోడల్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు, 29 వ తేదీ శనివారం ఉదయం 10 గంతల లోపు తమ పేర్లను అబ్దుల్ కలాం స్కూల్ వి.ఆర్.పురం నందు నేరుగా కాని, చరవాణి ద్వారా కాని సంప్రదించి నమోదు చేసుకోవాలని కరస్పాండెంట్ స్పష్టం చేశారు.

## అభివృద్ధి పనులపై గ్రామసభలో తీర్మానాలు చేసిన సర్పంచ్ పాంగి

**ముంచంగిపుట్టు నవంబర్ 25, ప్రభాతవార్త**



అల్లూరి సీతారాముల జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ పరిధిలో 2026. 2027, సంవత్సరానికి సంబంధించి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ గ్రామ గ్రామసభ వరండపుట్ గ్రామంలో సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 గ్రామాల అభివృద్ధి పనులపై సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి తీర్మానాలు చేశారు. ఈ గ్రామ సభకి ముఖ్య అతిథిగా ముంచంగిపుట్టు మండల ఎంపీడీవో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి దేశానికి గ్రామలే పట్టుకొమ్మలని ప్రతి గ్రామం అభివృద్ధికి ప్రతి వ్యక్తికి ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ప్రతి వ్యక్తికి ఉపాధి కల్పిస్తున్నామని జాబ్ కార్డు లేని వారు ప్రతి ఒక్కరు జాబ్ కార్డులు చేయించుకోవాలని సూచించారు. ప్రజలందరికీ పని కల్పించడం వలసలు నివారించడం ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని పంచాయతీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని ఈ సందర్భంగా ఎంపీడీవో అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ మండల ఏపీవో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఉపసర్పంచ్ మధు పీసా కమిటీ కార్యదర్శి సాధురం ఉపాధ్యక్షులు మురళి పీస కమిటీ కార్యదర్శి త్రినాథ్ ఉపాధ్యక్షులు సిద్దు వార్డు మెంబర్లు టిడిపి నాయకులు నాగేష్ సహదేవ్ గోపాలం లలిత్ రామన్న ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి సిద్ధంగా చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం. ఆటంకంగా మారిన మార్చురీ గది

**చింతూరు, ప్రభాతవార్త**



చింతూరు కేంద్రంగా నిర్మించిన నూతన డిగ్రీ కళాశాల భవనం ప్రారంభోత్సవానికి ముస్తాబ్ అవుతుంది. కానీ పానకంలో పుడక లాగ ఆ కళాశాల నూతన భవనం ప్రాంగణంలో గత దశాబ్దాల కాలంగా మార్చురీ గది ఉన్నది. మార్చురీ గదిలో శవ పరీక్షలు నిర్వహిస్తూ ఉంటారు. మార్చురీ గదిని తొలగించకుండా కళాశాల భవనాన్ని ప్రారంభిస్తే చాలామంది విద్యార్థిని, విద్యార్థులు మార్చురీ గది గురించి భయపడి కళాశాలకు వచ్చే పరిస్థితి లేదు. గత టిడిపి ప్రభుత్వ హాయంలో చింతూరుకు నూతన డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి నిధులను మంజూరు చేసి నిర్మాణాన్ని చేపట్టారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం డిగ్రీ కళాశాల నిర్మాణం గురించి పట్టించుకోకపోవడంతో నిర్మాణం పూర్తికాకుండానే ఆగిపోయింది. మళ్లీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పెండింగ్ బిల్లులను చెల్లించడంతోపాటు భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు.నేడు ఆ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. భవనాన్ని ప్రారంభించి కళాశాలను అక్కడ నడపడానికి కళాశాల భవనం ప్రాంగణంలో శవ పరీక్ష గది ఆటంకంగా మారింది. శవ పరీక్ష గదిని అక్కడ నుంచి తొలగించి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతన భవనాన్ని నిర్మించాల్సి ఉంది. నూతన భవనం మంజూరు చేయడం శవ పరీక్ష గదిని తొలగించడం అనేది ప్రశ్నార్థకంగా మారింది. అయితే చింతూరుకు చెందిన జెకే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ప్రముఖ ఆయుర్వేద వైద్యులు టిడిపి మండల అధ్యక్షుడు ఎండి జమాల్ ఖాన్ మార్చురీ గదిని స్వచ్ఛందంగా తొలగించడంతోపాటు ఏరియా ఆసుపత్రిలో తాత్కాలిక భవనాన్ని శవపరీక్ష కోసం నిర్మించడానికి ఆయన ముందుకు వచ్చారు . కానీ ఈ పనులను చేపట్టడానికి అధికారుల నుంచి ఆయనకి ఆదేశాలు వస్తే స్వచ్ఛందంగా ఆ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆయన సిద్ధంగా ఉన్నట్టు మంగళవారం సాయంత్రం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉన్న మార్చురీ శవ పరీక్ష గదిని పరిశీలించిన ఆయన ప్రభాతవార్తకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, ఎస్ కే యం జానీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచాలు రక్తం మాణిక్యం వారి సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఆర్చరీ పోటీలకు ఎంపికైన సాయి తేజకు ఆర్థిక సహాయం..

**జిల్లాకు మరింత మంచిపేరు తేవాలి.. జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,నవంబర్ 25, ప్రభాతవార్త:**



జాతీయ స్థాయిలో క్రీడా ప్రతిభను చాటుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ తన దాతృత్వాన్ని, ప్రోత్సా హాన్ని అందించారు. సబ్ జూనియర్ నేషనల్ ఆర్చరీ పోటీల లో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యార్థి వంతాల లలిత్‌సాయి తేజకు కలెక్టర్ ఆర్థిక సహాయం అంద జేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విలువిద్యకు ఏకాగ్రత అవసరమన్నారు. హుకుంపేట మండలం, శోభకోట పంచాయతీకి చెందిన వంతల లలిత్ సాయి తేజ, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అరకు స్పోర్ట్స్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నాడు. ఆర్చరీ (విలువిద్య)లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్న ఈ విద్యార్థి, రాబోయే సబ్ జూనియర్ నేషనల్ పోటీలలో తెలుగు రాష్ట్రం తరపున పాల్గొనేందుకు ఎంపికయ్యాడు. లలిత్ సాయి తేజను కలెక్టర్ అభినందించారు. విద్యార్థి ప్రతిభను గుర్తించి, జాతీయ స్థాయి పోటీలకు హాజరయ్యేందుకు వీలుగా ప్రయాణ మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. లలిత్ సాయి తేజ నవంబర్ 30వ తేదీన అరుణాచల్ ప్రదేశ్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు మరియు స్పోర్ట్స్ స్కూల్ ఉపాధ్యాయులు అతనికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటు పరం చేయడం గర్హనీయం

గరివిడి నవంబర్,25 ప్రభాతవార్త



ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటు పరం చేయడం గర్హనీయమని గరివిడి మండల వైకాపా నాయకులు అన్నారు. ప్రభుత్వ వైద్య విద్య పేదలకు అందకుండా చేసేందుకు కూటమి సర్కారు తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకునే వరకు ఉద్యమం ఆగదని వారు హెచ్చరించారు. శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారా యణ, జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటీకరణకు నిరశనగా చేపట్టే కోటిసంతకాలు సేకరణ కార్యక్రమం మండలంలోని గెడ్డపువలస, దేవాడ, దుమ్మెద గ్రామాల్లో నిర్వహించారు. గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, ఎంపీపీ మీసాల విజయ లక్ష్మి, జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములు నాయుడు,మాజీ ఎంపీపీ కొనిసి కృష్ణం నాయుడు,వైకాపా యువ నాయకులు డా.బొత్స సందీప్, డా.బొత్స అనూష, గుడివాడ తమ్మినాయుడు,పల్లి జగదీష్,యాలకల అప్పలనాయుడు పాల్గొన్నారు.

## రైతన్న సంక్షేమమే ధ్యేయం:ఏ.ఏం.సి చైర్మన్ గోపాలరాజు

గజపతినగరం, నవంబర్ 25, ప్రభాతవార్త



రైతన్న సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్థానిక ఏ.ఎం.సి చైర్మన్ పి.వి.వి గోపాలరాజు అన్నారు. రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయన పురిటిపెంట గ్రామంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, అన్నదాతల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ గొర్లె బంగారు నాయుడు, అది లక్ష్మీ,బుజ్జి రాజు, డివిఆర్ మాస్టర్, వేణు, అప్పల స్వామి, మంత్రి త్రినాధ, సచివాలం ఉద్యోగులు, పాల్గొన్నారు.

## అగ్ని వీర్ ఉద్యోగాలకు నలుగురు ఎంపిక

చీపురుపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఒక్కసారిగా దేశ రక్షణ దళ ఉద్యోగంలో భాగంగా అగ్ని వీర్ సైనిక విభాగానికి ఎన్నిక అయ్యారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని ఉమామహేశ్వరితో పాటు, పాఠశాల ఎన్సిసి అధికారి మామిడి శ్రీనివాసరావు పలువు ఉపాధ్యాయ సిబ్బంది అగ్ని వీర్ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. 2023 10వ తరగతి బ్యాచ్కి సంబంధించి రామలింగాపురం గ్రామానికి చెందిన ముదిల పవన్ కుమార్, పురియవలస గ్రామానికి చెందిన గురాన లోకేష్, మెట్ట కాలనీకి చెందిన డబ్బాడ సాయి కిరణ్, అదే విధముగా 2021 పదవ తరగతి బ్యాచ్కు చెందిన రెడ్డి పేట విద్యార్థి రెడ్డి రవి అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్సిసి వింగ్ విద్యార్థిగా పనిచేసిన వీరు ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు చిట్టిబాబు మాస్టర్, పాఠశాల సిబ్బంది తదితరులు ప్రశంసించారు.

## లింగ వివక్షతపై అవగాహన ర్యాలీ

చీపురుపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త



జెండర్ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా లింగ వివక్ష, హింస, అసమానతలపై అవగాహన పెంపొందించడం చీపురుపల్లి మండల సమైక్య ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నయీ చేతన 4.0 మార్పు కోసం ముందడుగు అనే జెండర్ అసమానతలు తొలగించే జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా నాలుగు వారాలపాటు ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఏపిఎం అప్పలనాయుడు వివరించారు. ఈనెల 25 నుండి డిసెంబర్ 23 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. మండల సమైక్య ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో డిప్యూటీ ఎంపీడీవో జి అప్పలనాయుడు పాల్గొని మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత చూపు రాదని, ఆర్థిక సాధికారత పెంపుదల చేయుటకు ప్రతి ఒక్కరు కృషిచేర్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య సీసీలు, వి ఓ ఏలు, మహిళా సంఘాల ప్రతినిధులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ సెక్సువల్ అబ్యూస్‌పై శిక్షణ

మెరకముడిదాం, నవంబర్ 25 ప్రభాతవార్త



మండలంలో మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ భవనంలో చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ పై ఐసిడిఎస్, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ సిబ్బందికి ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించబడింది. ఈ శిక్షణలో చైల్డ్ సెక్సువల్ అబ్యూస్‌పై అవగాహన, ఫోక్సో చట్టం, జె.జె.చట్టం, బాల్యంలో జరిగే ట్రామా అనుభవం,ప్రభావం, పిల్లలను నమ్మించి, మోసం చేసి దగ్గరవ్వడం, సిఎస్ఏను పిల్లలు ఎలా వెల్లడిస్తారు, పిల్లల మానసిక స్థితిని అర్థం చేసుకోవడం వంటిపై శిక్షనిచ్చారు. సైకాలజిస్ట్ డాక్టర్ ఎస్ ఉదయ్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో బివి సుదర్శన్ పట్నాయక్, వైద్యాధికారి బి.పూజ, సి హెచ్ ఓ రామారావు, మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్, టి.ధర్మశ్రీ, సోషల్ వర్కర్ వై శ్రీనివాస్, ఐసిడిఎస్, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ సిబ్బంది, టీం సభ్యులు ఎన్జీవోలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్యస్పందన

మెరకముడిదాం, నవంబర్ 25 ప్రభాతవార్త



శ్రీ సత్యసాయి 100వ జన్మదిన సందర్భంగా జిల్లా అంత నివారణ సంస్థ, నవజీవన్ సేవా సంస్థ వారి సహకారంతో మెరకముడిదాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఓపీకి 105 మందికి కంటి తనిఖీలు చేయగా 52 మంది ఐ.ఒ.ఎల్ క్యాటరాక్ట్ ఆపరేషన్ అవసరమని గుర్తించారు. వీరిని అక్కడ చికిత్స నిమిత్తం విశాఖపట్నంలో ఉన్న శంకర్ ఫౌండేషన్ కి పంపించడం జరుగుతుందని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరేచర్ల భాస్కర రావు, ఎం కృష్ణమూర్తి రాజు, మెడికల్ ఆఫీసర్ అజిత్ బాబు, సి హెచ్ ఓ రామారావు, నవజీవన్ ట్రస్ట్ ప్రతినిధి సాదేం వెంకటరమణ, శంకర్ ఫౌండేషన్ క్యాంప్ ఇంచార్జి సిహెచ్ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు అభివృద్ధే.. కూటమి ప్రభుత్వం లక్ష్యం

కురుపాం,నవంబర్25 ప్రభాతవార్త



వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి రైతు అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలంలోని పెదఖర్జ గ్రామంలో మంగళవారం రైతన్నా! మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్తులో ఏం చేయబోతుందనే అంశాలను రైతులకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. సూపర్ సిక్స్ హామీలో భాగముగా అన్నదాత సుఖీభవ రెండు విడతలుగా రూ.14వేలు రైతులు ఖాతాలో జమ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదే అని అన్నారు. ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, మండల పార్టీ అధ్యక్షులు ఆదాకుల నరేష్, బిజెపి ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు మండంగి భూషణరావు, మాజీ సమితి అధ్యక్షులు వెంపటాపు భారతమ్మ, పిఏసి పర్లేటి శంకర్రావు, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, స్థానిక సర్పంచ్ మండంగి మల్లేష్, పశు వైద్యులు పి లక్ష్మణరావు, బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, సచివాలయ, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు డీఎస్పీ భవ్యారెడ్డి

రామభద్రపురం, నవంబర్25, ప్రభాతవార్త



జాతీయ రహదారిపైన, స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలు పెరుగుతున్నందున వాటి నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని బొబ్బిలి డిఎస్పీ భవ్యారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ నిబంధనలపై, ప్రమాదాల నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారిపైన,మండల కేంద్రంలోని బైపాస్ జంక్షన్ నుండి బొబ్బిలి సాలూరు జంక్షన్ వరకు పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణకు ఆక్రమణలు తొలగించి కొంతమేర ప్రమాదాల నివారణ చర్యలు తీసుకున్నామని అన్నారు.స్థానిక యస్ఐ,సిబ్బంది దాతల సహకారంతో ట్రాఫిక్ సూచనల రక్షణ బోర్డులు ఏర్పాటు చేసారని, అయినా ప్రజల్లో వాహనదారులకు అవగాహన, బాధ్యత లేక పోవడంతో ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు.మైనర్లకు వాహనం ఇస్తే వారి తల్లిదండ్రులు శిక్షార్హులవుతారని అన్నారు. స్థానిక యస్ఐ వెలమల ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణరావు, స్థానిక మండల పరిధిలోని వివిధ గ్రామాల యువకులు,అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణానికి విశాఖమేయర్ శంకుస్థాపన.. రెండు జిల్లాల ప్రజలు హర్షం

వేపాడ, నవంబరు25, ప్రభాతవార్త



వేపాడ మండలంలోని కృష్ణారాయుడుపేట గ్రామం వద్ద వంతెన నిర్మాణానికి మంగళవారం విశాఖ జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస రావు చేతుల మీదుగా శంకుస్థాపన జరపడంతో ఈ ప్రాంతీయులంతా హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. విశాఖ-విజయనగరం జిల్లాలకు సరిహద్దులో రైవాడ ఓపెన్ కాలువపై శిథిలావస్థకు చేరిన వంతెన మీదుగా గత నాలుగు నెలల నుండి వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ఈ ప్రాంత ప్రజలంతా తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ కృషి ఫలితంగా వంతెన నిర్మాణానికి 91 లక్షలు నిధులు మంజూరయ్యాయి. విశాఖ మేయర్ శంకుస్థాపన జరపడంతో నెలరోజుల్లో వంతెన నిర్మాణం పూర్తి చేస్తారని తద్వారా వాహనాల రాకపోకలు పునరుద్ధరణ జరుగుతుందన్న ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పారసాం పాఠశాల అభివృద్ధికి గ్రామ పెద్దల చేయూత

నెల్లిమర్ల, నవంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని పారసాం ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆ గ్రామ పెద్దలు, పలువురు పూర్వ విద్యార్థులు చేయూతను అందించారు.పూర్వ విద్యార్థులు, ఎంపీటీసీ సంగంరెడ్డి జగన్నాథం, సర్పంచ్ గొలజాన నారాయణరావు, బూర్లే పైడితల్లి తర్లాడ శంకర్రావు, మీసాల రామగురువులు, సంగం రెడ్డి శ్రీను, గొలజాన సూర్యనారాయణ తదితరులు పాఠశాలకు సుమారు 32 వేల రూపాయలు విలువచేసే ఫర్నిచర్ (టేబుల్స్)ను పాఠశాలకు మంగళవారం అందించారు. అలాగే పాఠశాల కళావేదిక (స్టేజి)ను సుమారు రూ.60 వేలతో నిర్మాణం చేసి వినియోగానికి అంకితం చేశారు. మంగళవారం ఆ కళావేదికను గ్రామ పెద్దలు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఇటీవల రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయుడు త్రినాధ రావును గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా గ్రామానికి కీర్తి ప్రతిష్టలు పెంచాలని వారు సూచించారు.

## ఎడమకాలువలో పడి విద్యార్థి మృతి

### హెడ్ కానిస్టేబుల్ ఎన్.ఈశ్వరరావు వెల్లడి

గరుగుబిల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త



తోటపల్లిప్రాజెక్టు ఎడమ కాలువలో ప్రమాదవశాత్తు విద్యార్థి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానిక హెడ్ కానిస్టేబుల్ ఎన్ ఈశ్వరరావు అందించిన వివరాలు ప్రకారం తోటపల్లి పంచాయతీ నందివానివలస గ్రామానికి చెందిన రెడ్డి మణికంఠ (17) మంగళవారం ఉదయం తన స్నేహితులతో కలిసి రన్నింగ్ కు వెల్లాడ న్నారు. రన్నింగ్ పూర్తి అయిన అనంతరం స్నానం నిమిత్తం ఎడమ కాలువలో దిగు తున్న సమయంలో ప్రమాద వశాత్తు కాలుజారి కాలువలోకి పడిపోవడం జరిగిందన్నారు. కాలువలో పడిపోయిన మణికంఠ నీటి ఉధృతికి కొట్టుకు పోతుండడంతో స్నేహితులు ఘటనపై స్థానికులకు సమాచారం అందించారన్నారు. కాలువలో పడి పోయిన మణికంఠను బయటకు తీసి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా అప్పటికే మృతి చెందడం జరిగిందన్నారు. మృతుడు కురుపాం జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడని హెడ్ కానిస్టేబుల్ ఎన్ ఈశ్వరరావు పేర్కొన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## తమ్మరాయుడుపేటలో రైతన్న.. మీకోసం..

గజపతినగరం, నవంబర్ 25,ప్రభాతవార్త



మండలంలోని మరుపల్లి మధుర గ్రామమైన తమ్మారాయుడుపేట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి సర్పంచ్ రామలక్ష్మి పాల్గొని ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. అలాగే గాజులరేగ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త పి.స్వాతి వరి, అపరాలు, మొక్కజొన్న లో వచ్చే తెగుళ్లు, పురుగులు వాటి నివారణ చర్యలు గురించి ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం :ఎక్సైజ్ సీఐ జనార్ధన్ రావు

దత్తరాజేరు, నవంబర్ 25,ప్రభాతవార్త



మండలంలోని ఏ గ్రామంలోనైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ జనార్ధన్ తెలిపారు గతంలో బెల్ట్ షాప్ కేసుల్లో పట్టుబడిన 11 మంది వ్యక్తులను దత్తరాజేరు తహసీల్దార్ కే హరికిరణ్ వారి ఎదుట మంగళవారం హాజరు పరిచి బిఎన్ఎస్ఎస్ 129 చట్టం ప్రకారం 11 మంది వద్దనుండి ఒక సంవత్సరం కాలపరిమితికి రెండు లక్షల రూపాయలకు బాండులను సమర్పించి బైండ్ ఓవర్ కేసులను నమోదు చేయడం జరిగింది. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన లేదా గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వాణకు వేలంపాటల నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు ఈ సందర్భంగా ఏ గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించిన లేదా నాటు సారాయి ఆనవాళ్లు ఉంటే నైన్ డబల్ ఫోర్ జీరో నైన్ జీరో టూ త్రీ సిక్స్ సెవెన్‌కు ఫోన్ చేసి ఆయనకు ఫిర్యాదు చేయవలెనని తెలియజేశారు. ఫిర్యాదు చేసిన వ్యక్తుల పేర్లు గోపియంగా పంచబడినని తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్‌సిఎండి జే భాష పిబిఎస్విఆర్ రాజు పాల్గొన్నారు.

## సరే వలసలో పొలం పిలుస్తుంది..

పాచిపెంట,నవంబర్ 25,ప్రభాతవార్త



రైతులు ఆదాయం వచ్చే పంటలను వేసుకోవాలని సాగు ఖర్చులు తగ్గించుకుని అదనపు ఆదాయం పొందే దిశగా ప్రణాళికలు రూపొందించడానికి తద్వారా వ్యవసాయ ఆదాయం మెరుగుపరచడానికి ప్రణాళికలు రూపొందించడానికి ఉద్దేశించిందే రైతన్న పొలం పిలుస్తోందిమీకోసం కార్యక్రమం అని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. మండలంలోసరే వలస ఎగువ శీల గ్రామాలలో నిర్వహించిన రైతులతో సాగు సమస్యలను చర్చించారు. ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న దిగుబడి తక్కువగా ఉంటుందని ప్రత్యామ్నాయంగా గంటెలు చోడి విత్తనాలు అందించాలని కోరారు. గ్రామ వ్యవసాయ సహాయకులు నూరాణి గోపాలకృష్ణ,పశుసంవర్ధక శాఖ సహాయకుల, ప్రకృతి సేద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో జాబ్ మేళా రేపు

నెల్లిమర్ల నవంబర్ 25 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నెల్లిమర్ల బి.వి.ఆర్ వొకేషనల్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా ఎస్.ఎస్.సి,ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ, డిప్లొమా,డిగ్రీ,బి టెక్, ఏదయినా పి.జి లలో ఉత్తీర్ణత సాధించి వయస్సు 18 నుండి 35 సవత్సరములు మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకులకు ఈనెల 27న గురువారం ఉదయం 9 గంటల నుంచి బి.వి.ఆర్ వొకేషనల్ కాలేజీ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్, ప్లేస్మెంట్ అధికారి భాస్కరరావు మంగళవారం తెలిపారు. ఈ జాబ్ మేళాకు 11 బహుళ జాతి కంపెనీల ప్రతినిధులు హాజరు ఎంపికలు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఆసక్తి కలిగినన నిరుద్యోగ యువతియువకులు తమ వివరములను హెచ్‌టిటిపిఎస్:// నైపుణ్యం. ఏపీ. జిఓవి. ఇన్‌వెబ్ సైట్ నందు తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసు కోవాలని సూచించారు. అడ్మిట్ కార్డుతో పాటుగా రెజ్యూమ్, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్, జెరాక్స్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశంలో హాజరు కావల సినదిగ వారు సూచించారు. వివరములకు 7989826953, టోల్ ఫ్రీ 9988853335లో సంప్రదించాలని సూచించారు.

## మత్తు పదార్థాలు నియంత్రణపై అవగాహన ర్యాలీ

భోగాపురం,నవంబర్ 25 ప్రభాతవార్త



ప్రస్తుత రోజుల్లో యువత అంతా కూడా మాదకద్రవ్యాలకు ప్రభావితమై యువత తప్పుదోవ పడుతుందని మత్తు పదార్థాలు నియంత్రణపై భోగాపురంలో అవగాహన ర్యాలీ భోగాపురం పోలీసుల ఆధ్వర్యంలో జరిగింది. భోగాపురం గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాలు నియంత్రణపై అవగాహన చేసి , వాటిని వాడటం వలన మనకు ఎంత నష్టం జరుగుతుందో అవగాహన ర్యాలీ చేశారు.

## శ్రీ శ్రీ కళావేదిక కవితల పోటి టాప్ 10 లో ఒకరిగా డాక్టర్ కోడూరు

సాలూరు నవంబర్ 25 ప్రభాతవార్త



సాలూరు పట్టణ శ్రీ వెంకట విద్యాగిరి పాఠశాల కరెస్పాండెంట్ డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాస్ కు శ్రీశ్రీ కళావేదిక నిర్వహించిన కవితల పోటీలలో అరుదైన పురస్కారం లభించింది. ఈ సందర్భంగా మంగళవారం తనకు లభించిన ఈ అరుదైన గౌరవాన్ని స్థానిక విలేకరులతో పంచుకున్నారు. ఆయన మాట్లాడుతు తెలుగు సాహిత్యంపై మక్కువతో ఎన్నో కథలు,నాటికలు వ్రాసిన తనకు 36 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీ శ్రీ కళావేదిక సంస్థ ద్వారా ఈ పురస్కారం లభించటం చాలా సంతోషంగా ఉందన్నారు.అలాగే అతి పెద్దసాహితి సంస్థగా పేరుపొందిన ఈ కళావేదికలో “అపూర్వ” బాల్యం అనే అంశం పై నిర్వహించిన కవితల పోటీలో టాప్ 10లో ఒకరిగా నిలవడం గర్వంగా ఉందని ఫీల్ అయ్యారు. అంతేకాకుండా ఈ నెల 30న సఖినేటి పల్లెలో జరగబోవు సంస్కృతిక ఉత్సవాలలో అవార్డు ప్రశంస పత్రం అందుతాయని తెలియజేశారు.అలాగే కళావేదిక చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కత్తిమండ ప్రతాప్ కు కోడూరు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన

దత్తరాజేరు నవంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని రాజుల రామచంద్ర పురం గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన పంటలపై రైతులకు బుధవారం అవగాహన చేపట్టారు ఈ కార్యక్రమానికి ఉద్యాన పరిశోధన శాస్త్రవేత్త కేవీకే రాస్తా కుంటు బాయ్ మాట్లాడుతూ మామిడి పంట రైతులకు పోత మరియు కాయ సీజన్లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు పురుగులు తెగుళ్ల రైతులకు వివరించారు వాటిని నివారణకు పిచికారి చేయవలసిన మందులు వివరములను వినియోగం వలన ప్రయోజనం గూర్చి తెలియజేశారు జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఆయిల్ సాగు వివరములను రైతులకు చేకూరా ప్రయోజనములు మరియు ఉద్యాన శాఖ ద్వారా అమలు చేయు వివిధ రకాల రాయితీ పథకంలో గూర్చి రైతులకు తెలియజేశారు వివిధ పంటలకు సంబంధించిన సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు క్షేత్రస్థాయిలో మామిడి తోటను సందర్శించి రైతులకు ఇప్పుడు వచ్చే పోత కాయ దశలో తీసుకోవాల్సిన చర్యలు గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఉద్యాన అధికారి దీప్తి సర్పంచు రైతులు పాల్గొన్నారు

విజయనగరం

పార్వతీపురం మన్యం

వార్త

## శ్రీ సూర్య పీఠంలో భారీ అన్న సమారాధన ఇరుముడి కార్యక్రమాలు

పార్వతిపురం, నవంబర్25, ప్రభాతవార్త:



శ్రీ సూర్య పీఠం సన్నిధానంలో మండల దీక్ష పూర్తి చేసుకున్న శ్రీ అయ్యప్ప స్వామి దీక్షాపరులైన భక్తులచే ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 2000 మందికి శ్రీ సూర్య పీఠం సయోధ్య మైదానంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్థాన మంటపంలో ఇరుముడి కార్యక్రమం బాల భాస్కర ఋషి వాటికలో పూజా దీక్ష కార్యా క్రమాలు నిర్వహించారు. అశేషేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆశీస్సులతో శ్రీ నాగేశ్వర స్వామి గురు స్వామి, శ్రీనివాస గురుస్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. వై.సంతోష్ స్వామి, రాగోలు శ్రీనివాస స్వామి దీక్ష వనరులు సమకూర్చగా అన్నదాన కార్యక్రమం స్వాములందరూ సమిష్టిగా నిర్వహించారు. శబరిమలేశుని దర్శనానికి యాత్రగా బయలుదేరారు.

## సమాజంలో స్త్రీ, పురుషులిద్దరూ సమానమే : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం, నవంబర్ 25, ప్రభాతవార్త :



సమాజంలో స్త్రీ, పురుషులిద్దరూ సమానమేనని, ఆ విషయాన్ని అందరికీ అర్ధమయ్యేలా విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు. జెండర్ సమానత్వం కొరకు జాతీయ ప్రచారంలో భాగంగా మెప్మా, డిఆర్డిఏ ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం కలెక్టరేట్లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. కలెక్టరేట్ నుంచి ర్యాలీ స్థానిక ఎంపీడిఓ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీ పురుషుల సమానత్వంపై జాతీయ స్థాయిలో ప్రభుత్వం ఒక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధారాణి, మెప్మా పీడీ డి.కృష్ణారావు, ప్రోగ్రాం మేనేజర్ డా. టి జగన్మోహనరావు, మహిళలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ అండర్ 19 పోటీలకు ఎంపికైన చందలూరు విద్యార్థులు

లక్కవరపు కోట,నవంబర్ 25, ప్రభాతవార్త



ఎల్ కోట మండలం చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సింగపరపు హేమంత్,వాడబోయిన లాస్య లు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఈ ఎంపిక పోటీలు విజయనగరం విజ్జి స్టేడియంలో అక్టోబర్ 27 వతేదీన ఎస్ జి ఎఫ్ సమక్షంలో టీంల ను ఎంపిక చేయడం జరిగిందని, ఈ ఎంపిక పోటీల్లో జిల్లా మొత్తం నుండి 110 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని, ఈ ఎంపికైన క్రీడాకారు లు ఈనెల 26 వ తేది నుండి 28 వ తేదీ వరకు విజయవాడ ఎన్టీఆర్ జిల్లాలో జరగబోవు రాష్ట్ర స్థాయి అండర్19 బాల బాలికల బాస్కెట్ బాల్ పోటీలలో విజయనగరం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీరాములు తెలిపారు. ఎంపికైన ఈ క్రీడా కారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ ఉపాధ్యాయులు, అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర జాతీయ స్థాయిలో పాఠశాలకు, జిల్లా కు మంచి పేరు ప్రఖ్యాతులు తావాలని ఆకాంక్షించారు.

## 21 మందిపై బైండోవర్ కేసులు

వేపాడ, నవంబరు25 ప్రభాతవార్త



వేపాడ మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 21 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని కొత్తవలస ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎస్సై వి.ఎన్.రాజు తెలిపారు. మంగళవారం తహసిల్దార్ జే. రాములమ్మ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ముద్దాయిలుగా ఉన్న 17మందిపై, అలాగే నాటు సారాయి నల్ల బెల్లం అమ్మకాల కేసులో ముద్దాయిలుగా వున్న మరో నలుగురిపై బైండ్ ఎవర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ బైండోవర్ కేసుల్లో ఉన్న 21 మందిలో ఎవరైనా ఇలాంటి అక్రమ కేసుల్లో భాగస్వామ్యులైతే ఒక్కొక్కరికి రూ.2 లక్షలు అపరాదరుసుంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పీ వీర్రాజు, బి హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతి

విజయ నగరం, నవంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి.



రైతు సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పూసపాటి అతిథి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆమె మండలంలోని చెల్లూరు రైతు సేవ కేంద్రం పరిధిలోని గొల్లల పేట గ్రామంలో రైతన్న మీకోసం, అన్న దాత సుఖీభవ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పీఎం కిసాన్ లబ్ది దారులతో మాట్లాడారు..రైతులకు రాయితీ విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఉద్యాన పంటలకు బిందు సేద్యం కొరకు 90 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. మార్కెట్ లో మంచి డిమాండ్ ఉన్న పంటల సాగుకు రైతులు దృష్టి మరల్చాలని, తద్వారా రైతులకు లబ్ది జరుగుతుందని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు పెంచాలని సూచించారు..రైతుల కోసం ప్రభుత్వం తయారుచేసిన వ్యవసాయ యాప్‌లను వాడుకుంటే మార్కెట్ ధరలు,వాతావరణ హెచ్చరికలు,ప్రభుత్వ సిబ్బంది ఫోన్ నంబర్లు,భూసార పరీక్షల ఫలితాలు కూడా తన మొబైల్ ద్వారా తేలుసుకోవచ్చున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన రైతులందరూ తప్పక ఇటువంటి యాప్ లు వాడాలని ఆమె సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్ఎసిపిసి-1, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. శ్రీనివాసరావు (అధీకృత అధికారి), మొబైల్ నెం.80743 66181, ఆస్తి తనిఖీ కొరకు సంప్రదించండి : 91003 49279

### ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత మరియు హామీదారులు: శ్రీ ఇంటి రామారావు, తండ్రి : లేటు సూరిబాబు, డి. నెం. 8-32-353, ఝాన్సీ నగర్, బంగారమ్మ గుడి దగ్గర, విటి అగ్రహారం, విజయనగరం-535004. వేరొక చిరునామా: శ్రీ ఇంటి రామారావు, తండ్రి : లేటు సూరిబాబు, ఫ్లాట్ నెం. 101, సుదుల' స్ కుటీర్, సంగివలస (గ్రామం), భీమునిపట్నం (మండలం), విశాఖపట్నం - 531163.

డిమాండ్ నోటీసు తేది: 20-06-2022 బకాయి మొత్తం: తేది.20-06-2022 నాటికి రూ.19,92,032/- + తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (ఏమైనా తదుపరి జమలు వున్నచో తీసివేయబడును).

షెడ్యూల్ ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం & మున్సిపాలిటీ పరిధిలో, అనిట్స్ కాలేజీ ఏరియా, బ్లాక్ నెం. 42, వార్డు నెం.9, సమీప డి. నెం. 7-42-169, సంగివలస గ్రామం, ఎస్. నెం.70/1లోని మొత్తం 293.6 చ॥గ॥లలో 37 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో గల స్థలం అందు "సుదుల' స్ కుటీర్" క్రింద అంతస్తులోని 1000 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ లోని 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో పునాది స్థాయి వరకు గల ఫ్లాట్ నెం.101. ఆస్తి/ప్రాజెక్టునకు హద్దులు: తూర్పు: మేడా కోదండమ్మ మరియు ఇతరుల స్థలం, దక్షిణం: 20 అ॥ల రోడ్డు, పడమర : మేడా కోదండమ్మ గారు మరియు ఇతరులు కలిసి ఇతరులకు అమ్మిన స్థలం, ఉత్తరం : మేడా కోదండమ్మ గారు మరియు ఇతరులు కలిసి ఇతరులకు అమ్మిన స్థలం. క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం. 101నకు హద్దులు : ఉత్తరం : మెట్లు & లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.19,65,000/- ధరావత్తు : రూ.1,96,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 02-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: తేది:26-11-2025 నుండి 01-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బీ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 25-11-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్



## ఐతం రైజ్ ఇన్క్యుబేటర్ లోగో, వెబ్‌సైట్ ఆవిష్కరణ!

టెక్కలి, నవంబర్ 25 ప్రభాతవార్త

టెక్కలి సమీపంలోని ఐతం ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐతం రైజ్ ఇన్క్యుబేటర్ అధికారిక లోగో, వెబ్‌సైట్‌ను మంగళవారం ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ ఎకో సిస్టమ్ అభివృద్ధి నిపుణుడు, తహాబ్ మాజీ సీఈఓ డా.మహంకాళి శ్రీనివాసరావు (ఎంఎస్ఆర్) ఆవిష్కరించారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో జరుగుతున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడం, వారిని స్టార్టప్ ప్రపంచానికి అనుసంధానం చేయడం లక్ష్యంగా రైజ్ ఇన్క్యుబేటర్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ప్రొఫెసర్ నాగేశ్వరరావు వెల్లడిస్తూ ఈ ఇన్క్యుబేటర్ విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు, పరిశోధన, నమూనా రూపకల్పన (ప్రోటోటైపింగ్), ప్రాజెక్ట్ అభివృద్ధి, స్టార్టప్ మార్గదర్శకత్వం వంటి అనేక అంశాలలో ప్రత్యక్ష మార్గనిర్దేశం అందించడానికి సమగ్ర వేదికగా ఉండనుందని తెలిపారు. పరిశ్రమ అధ్యాపక వేదికల సమన్వయం ద్వారా విద్యార్థులకు నిజ జీవిత సమస్యలను అర్థం చేసుకుని వాటికి సరైన పరిష్కారాలు కనుగొనే అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం మొత్తం మూడు సాంకేతిక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. అందులో భాగంగా ఆవిష్కర్ పేరుతో ఆవిష్కరణ అవగాహన సమావేశం స్టార్టప్ ఇంటరాక్షన్ మరియు వ్యాపార నమూనాలపై చర్చ వర్చ్యువల్ హాకథాన్ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యం, అభ్యాసోపేత ఆలోచన శక్తి మరింత పెరుగుతుందని నిర్వాహకులు అభిప్రాయ పడ్డారు. ప్రధాన అతిథి డా.మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత యువతకు ఉన్న అపార ప్రతిభ, ఆవిష్కరణలపై ఆసక్తిని గుర్తించి, విద్యాసంస్థలు స్టార్టప్‌లకు మద్దతునందించే విధానాన్ని అవలంబించడం సమయానుకూలమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్ రంగానికి ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇన్క్యుబేటర్‌ల ద్వారా విద్యార్థులు పరిశ్రమ అవసరాలను అర్థం చేసుకుని వాటికి తగిన పరిష్కారాలను అభివృద్ధి చేయగలరని అన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

సంతబొమ్మాళి/కోటబొమ్మాళి, నవంబర్ 25 ప్రభాతవార్త



దక్షిణ అండమాన్ సముద్రంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయుదిశగా కదులుతూ తీవ్ర వాయుగుండంగా మారు నుందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ముందస్తు జాగ్రత చర్యలతో తక్షణం సన్నద్ధం కావాలని సూచించారు. బంగాళాఖాతంలో నెలకొన్న అనుకూల పరిస్థితులు కారణంగా తుఫాన్ ప్రభావం రానున్న 48 గంటల్లో తీవ్రత పేరిగే అవకశాం ఉండదంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అలెర్ట్ చేయాలని నిర్దేశించారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, ఇటువంటి తరుణంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలన్నారు. ముఖ్యంగా వరి పంట కోతలు కోసిన రైతులు పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రైతులు ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోవాలని, రైతాంగానికి ఉచితంగా టార్పలిన్ పట్టాలను ప్రభుత్వం తరపున సరఫరా చేస్తున్నామని అన్నారు. వాటిని జిల్లా యంత్రాంగం నుంచి రైతులకు అందించే విధంగా చర్యలు తీసు కోవాలని సూచించారు. రాయలసీమ ప్రాంతంతో పాటు ఉత్తర కొస్తా అంతటా ఈ ప్రభావం ఉంటుం దని ఇప్పటికే విపత్తుల నిర్వహణ సంస్థ నుంచి హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులు గమనించి రైతులు సమాచారం అందివ్వాలని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు రైతులు పాటించాలని సూచించారు. సముద్రం అలజడిగా మారుతున్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావణ శాఖ హెచ్చరిక జారీ చేసిందని, ఇప్పటికే చేపలు వెళ్లిన మత్స్యకారులు ఒడ్డుకు చేరుకోవాని సూచించడం జరిగిందని అధికారులు సూచనలు పాటించాలని చెప్పారు. అదేవిధంగా విపత్తు నిర్వహణ బృందాలు పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు, రైతాంగానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చెప్పారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కోటబొమ్మాళి, నవంబర్ 25 ప్రభాతవార్త:



గత ప్రభుత్వ హయాంలో ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు సగం బిల్లులు పడి మిగిలినవి పెండింగులో ఉన్నాయని వాటిని లబ్ధిదారులకు అందించాలని మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఎండీవో కె.ఫణీంద్రకుమార్ నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారులు అడిగారు. ప్రస్తుత ఓటరు లిస్టుల్లో కుటుంబసభ్యులు పేర్లు వరుస క్రమంగా లేవని వాటిని సరిచేయాలని, శ్రీపురం కూరగాయల మార్కెట్ వద్ద శీతలగిడ్డంగి నిర్మాంచాలని రెవెన్యూ అధికారులు ప్రసాదరావును ఎంపీటీసీ బొడ్డు అప్పన్న కోరారు. ఉపాధిహామీ వేతనదారులు తప్పనిసరిగా ఈకెవైై చేయించుకోవాలని, ప్రభుత్వం నుంచి ఇల్లు మంజూరు కావాలంటే వారికి తప్పనిసరిగా జాబుకార్డు తీసుకోవాలని ఉపాధిహామీ ఏపీవో జి.హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల కామేశ్వరరావు, సభ్యులు హేమసుందరరాజు, బి.దివాకర్, పి.వెంకటరావు, మండల పరిషత్ కార్యాలయ ఏవో నారాయణరావు, అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగుపురంలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే 'మామిడి'



పాతపట్నం, నవంబర్ 25 ప్రభాతవార్త:

పాతపట్నం మండలం సింగుపురం గ్రామంలో మంగళవారం జరిగిన రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొని అక్కడి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాతలకు నమస్కారాలు తెలియజేశారు. వ్యవసాయం రాష్ట్రానికి బలమని, తను కూడా రైతు బిడ్డనేనని, రైతు సమస్యలు తనకు కూడా తెలుసని ఆయన అన్నారు. రైతును రాజును చేయడం కూటమి ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య కార్యక్రమాలను సంక్షిప్తంగా వివరించారు. స్థానిక గ్రామస్థులు నుండి వచ్చిన వినతులను ఎమ్మెల్యే స్వీకరించి తక్షణమే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పరామర్శ

కంచిలి, నవంబర్ 25 ప్రభాతవార్త:



కంచిలి మండలం జె.బైరిపురం పంచాయతీ గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు గన్ని రమాకాంత్, స్థానిక సర్పంచ్ ఇందుగు అరుణకుమారిల మాతృమూర్తి, అలాగే సర్పంచ్ భర్త ఇందుగు సీతారాం అత్తగారు గన్ని ఉషారాణి (65) ఇటీవలే స్వర్గ ప్రాప్తి పొందారు. వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబీకులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ దుర్గాసి ధర్మారావు, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, ఉపాధ్యక్షులు తలగాన తిరుపతిరావు, బోగాబెణి సర్పంచ్ గణప సింహాచలం, మండల యువజన కమిటీ కార్యదర్శి వంకల దుర్యోధన, కత్తివరం సర్పంచ్ దుర్గాసి శివ తదితర పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## మత్స్యకారుడికి లోళ్ళ రాజేష్ చేయూత



కవిటి, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలం కపాసుకుద్ది గ్రామానికి చెందిన మత్స్యకారుడు వంక చంద్రరావు గుజరాత్‌లో వేట చేస్తూ స్టవ్ మంటల్లో తీవ్రంగా కాలిన ఘటనపై జనసేన నాయకులు స్పందించారు. చికిత్స ఖర్చు సుమారు రూ.6 లక్షలు అవుతాయని వైద్యులు తెలపడంతో కుటుంబం ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ళ రాజేష్ ముందుకు వచ్చారు. రోగి పరిస్థితిని తెలుసుకున్న రాజేష్ వెంటనే రూ.5,000 ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వైజాగ్ ప్రైవేట్ వైద్య బృందంతో మాట్లాడి చంద్రరావుకు అవసరమైన మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చీకటి కృష్ణయ్య, కిరణ్, వెంకట్, పెద్దింటి రవీంద్ర వర్ధన్, దొంక ఉమాపతి, గ్రామ పెద్దలు బడే మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తుకు వ్యసనాలు అడ్డంకి కాకూడదు : ఎస్సై వెంకటేశ్వరరావు

కొత్తూరు, నవంబరు 26 ప్రభాతవార్త:



యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కొత్తూరు పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీలో సంకల్పం కార్యక్రమంలో భాగంగా యాంటీ డ్రగ్, పోక్సో చట్టం మరియు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్.ఐ వెంకటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, యువత క్షణిక ఆనందం కోసం డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసైతే, బంగారం లాంటి భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరించారు. విద్యార్థి దశ నుండే 'నో టు డ్రగ్స్' అనే నినాదాన్ని జీవితంలో పాటించాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్ల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వేధింపులు, మరియు అపరిచితులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. బాలల రక్షణ మరియు మహిళల భద్రత గురించి అవగాహన కల్పించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే కళాశాల యాజమాన్యం మరియు అతిథులు మాట్లాడుతూ 'దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉంది. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదు. చెడు స్నేహాలకు, వ్యసనాలకు దూరంగా ఉండి, తల్లిదండ్రుల కలలను నిజం చేసేలా విద్యార్థులు ఎదగాలి' అని పిలుపునిస్తూ విద్యార్థులచే మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా మరియు సైబర్ భద్రత పాటించేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల ఆదాయం పెంపునకు కృషి చేయాలి : అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్



రణస్థలం, నవంబర్ 25 ప్రభాతవార్త

రైతుల ఆదాయం పెంచేలా వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన కల్పించాలని అసిస్టెంట్ కలెక్టర్ డి.పృథ్వీరాజ్ కుమార్ వ్యవసాయ అధికారులకు సూచించారు. మండలంలోని రణస్థలం గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రైతన్న మీ కోసం కార్యక్రమం అమలు తీరును ఆయన పరిశీలించారు. ఆయన స్థానిక రైతులు, వ్యవసాయ అధికారులతో మాట్లాడి వ్యవసాయ సాగు విధానంలో అవలంభిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి వ్యవసాయ సాగు విధానంలో సాంకేతిక పద్ధతులను అనుసరించేలా అవగాహన కల్పించి రైతుల ఆదాయం పెంచేలా కృషి చేయాలని ఆయన వ్యవసాయ అధికారులకు సూచించారు. వరి పంట నుండి ఇతర పంటల వైపు రైతులను ప్రోత్సాహించేలా వారికి అవగాహన కల్పించి ప్రణాళికలు తయారు చేయాలని వ్యవసాయ అధికారులకు ఆయన ఆదేశించారు. స్థానిక ధాన్యం సేకరణ కేంద్రం ఏర్పాట్లును పరిశీలించారు. ఈ పరిశీలనలో తహశీల్దార్ ఎస్ కిరణ్ కుమార్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీనాయుడు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## తుఫాన్ సరుకులు మత్స్యకారులకు ఎప్పుడు పంపిణి చేస్తారో చెప్పండి

### సర్వసభ్య సమావేశంలో ఎఫ్‌డిఓను నిలదీసిన సభ్యులు

సంతబొమ్మాళి, నవంబర్ 25 ప్రభాతవార్త



మొంథా తుఫాన్ వెళ్లిపోయి సుమారు నెలరోజులు కావస్తున్న మత్స్యకార గ్రామాలకు ప్రభుత్వం ఇచ్చిన బియ్యం, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు ఇంతవరకు ఎందుకు పంపిణీ చేయలేదని ఎప్పుడు పంపిణి చేస్తారో చెప్పాలని మత్స్యశాఖ ఎఫ్‌డిఓ ధర్మరాజు పాత్రోను పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నిలదీశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. మత్స్య శాఖపై జరిగిన చర్చలో మత్స్యశాఖ ఎఫ్డిఓపై సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. తుఫాన్ సమయంలో వచ్చిన ఉల్లిపాయలు, బంగాళదుంపలు కుళ్ళి పోయావని వాటిని కనీసం పందులు కూడా తినవని ఎంపీపీ రాజేశ్వరి అప్పారావు, సర్పంచ్ జోగి రాములమ్మ, ఎంపీటీసీ సూరాడ రాజారావు తదితరులు మండిపడ్డారు. వచ్చిన సరుకులను ఇంతవరకు పంపిణీ చేయకుండా జాప్యం ఎందుకు చేస్తున్నారని మత్యాకారులకు సాయం పంపిణిలో కూడా రాజకీయమేనా అంటూ మండపడ్డారు. తుఫాన్ సమయంలో అనర్హులైన మత్స్యకారులకు డబ్బులు ఇచ్చారంటూ జగన్నాధపురం సర్పంచ్ రాములమ్మ మండిపడ్డారు. దీనిపై ఎఫ్‌డిఓ సమాధానం ఇస్తూ మొదటి మత్యకార గ్రామాలలో బోటు ఉన్న ఆధారంగా 1809మంది గుర్తించామని అయితే మత్యకార గ్రామంలో అందరికి సాయం పంపిణి కావాలని డిమాండ్ మేరకు మంత్రి సూచనలు పై అర్హులు జాబితా రివైజడ్ చేసి 4003మందిని గుర్తించి ప్రభత్వానికి పంపామని తెలిపారు. ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని దీనిపై ఎంపీడీవో సమాధానం చెప్పాలని సభ్యులు కోరారు. దీనిపై ఎంపీడీవో జయంతి ప్రసాద్ మాట్లాడుతూ గౌరవ వేతనం సంబంధించిమ ఈ ఏడాది జూలై వరకు అప్లోడ్ చేశామని అయితే బడ్జెట్ ఇంకా రాలేదని సమాధానం ఇచ్చారు. మీరు అప్లోడ్ చేస్తే అవి ఎక్కడ ఆగిపోయావో చెప్పాలని సభ్యులు కోరారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని ఎంపీటీసీ సభ్యులు తెలియజేశారు. కోటపాడు పంచాయతీలో రాజకీయ కక్షతోనే పౌజ్ పింఛన్లు ఆపుతున్నారని సర్పంచ్ కోత. ఇందిర సభ దృష్టికి తెచ్చారు. ఉమీలాడ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు కుళ్ళిన గుడ్లను పంపిణీ చేస్తున్నారని, మా మనవడు కే అరవై కుళ్ళిన గుడ్లు ఇచ్చారని ఎంపీపీ మేరుగ రాజేశ్వరి అన్నారు. దీనిపై చర్యలు చేపట్టాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు ఈనెల 30వ తేదీ లోపు గ్రామీణ ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల కోసం అప్లై చేసుకోవాలని గృహ నిర్మాణశాఖ అధికారులు కోరారు. సీతానగరంలో తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని నౌపడ సర్పంచ్ పిలకా బృందాదేవి రవికుమార్ కోరారు. గ్రామ సభ అనేది సర్పంచ్ ఆధ్వర్యంలో జరగాలని, అలాంటిది అధికార పార్టీ నాయకులు ఎప్పుడు చెప్తే అప్పుడు గ్రామ సభ నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. టిడిపి నాయకులు చేసే ఏ పనికి అడ్డు చెప్పలేదని, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోోందల తులసమ్మ, పిఏసియస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావు, తహసిల్దార్ హేమ సుందర్ రావు, ఎంపీడీవో జయంతి ప్రసాద్, ఎంఈఓ చిన్నవాడు, వివిధ శాఖలఅధికారులు, ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.



## న్యాయ విజ్ఞానసదస్సు

పాతపట్నం, నవంబర్ 25 ప్రభాతవార్త:

న్యాయ విజ్ఞాన సదస్సును పాతపట్నం కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ ఎం.రోషిణి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం ఇంటర్నేషనల్ డే ఆన్ ఎలిమినేషన్ ఆఫ్ వైలెన్స్ ఎగైనెస్ట్ ఉమెన్ డే ని పురస్కరించుకొని మహిళలకు ఉన్న హక్కులను గూర్చి వివరించారు. ఈ సదస్సులో బార్ సెక్రెటరీ ఎం.రమణ, రిమాండ్ అడ్వకేట్ యు.దాలయ్య, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## అరంగి మురళికి ఘనాభినందనలు

కవిటి, నవంబర్ 25 ప్రభాతవార్త



వైఎస్సార్సీపీ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన ఆరింగి మురళికి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఘన స్వాగతం లభించింది. శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మరియు ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ పిరియా విజయసాయిరాజ్ తన స్వగృహంలో ఛైర్మన్ మురళిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె కళింగ కమ్యూనిటీ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో ప్రసంశనీయమని పేర్కొన్నారు. ప్రాంతీయ అభివృద్ధి కోసం ఛైర్మన్ మురళి నాయకత్వం మరింత బలోపేతం అవుతుందని ప్రకటించారు.



## థీమ్ 5పై అవగాహన కార్యక్రమం

కవిటి, నవంబర్ 25 ప్రభాతవార్త

కవిటి మండల పరిషత్ కార్యాలయంలో థీమ్ 5 మీద డ్వాక్రా సంఘాల సభ్యులకు మరియు సి ర్ పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్రార్యక్రమంలో భాగంగా గౌరవ ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి సి ర్ పి లు ప్రతి వెయ్య ఇళ్లకు వెళ్ళి పొడి చెత్త తడి చెత్త మీద అవగాహన కల్పించాలని ప్రతి రోజూ చెత్త చెత్తబండికి అందించే విధంగా అవగాహన కల్పించాలని, మహిళా సంఘ సభ్యులకు క్లీన్ అండ్ గ్రీన్ మీద అవగాహన కల్పించాలని కోరడం జరిగింది. గౌరవ ఏవో, డిప్యూటీ ఎంపిడిఓ పాల్గొనడం జరిగినడి.

## సంకల్ప్ 2026 పేరుతో 50 రోజుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఇంటర్మీడియట్ విద్యాశాఖ

### కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులతో జూమ్ సమావేశం మార్గదర్శకాలు వివరించిన డీవీఈవో రేగ సురేష్ కుమార్

ఆమదాలవలస, నవంబర్ 25 (ప్రభాతవార్త)



రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఉత్తీర్ణత శాతాన్ని గణనీయంగా పెంపొందించేందుకు ఇంటర్మీడియట్ విద్యా శాఖ "సంకల్ప్2026" పేరుతో 50 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని శ్రీకాకుళం జిల్లా వృత్తి విద్యా శాఖ అధికారి రేగ సురేష్ వివరించారు. ఈ మేరకు ఇంటర్మీడి యట్ ఎడ్యుకేషన్ కమీషనర్ పి.రంజిత్ బాషా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపర్చడం సంకల్ప్ 2026 ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగా విద్యార్థుల వ్యక్తిగత అధ్యయనాన్ని మెరుగుపరచడం, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక మార్గ దర్శకత్వంలో రోజువారీ అధ్యయన పద్ధతిని పర్యవేక్షించడం వంటి అంశాలు 50 రోజుల ప్రణాళికలో చేర్చినట్లు డీవీఈఓ తెలిపారు. ఈ కార్యక్రమం 24 నవంబర్ 2025 నుండి ప్రారంభమై 20 ఫిబ్రవరి 2026 వరకు కొనసాగనుంది. నవరించిన కాలపట్టికలో ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రత్యేక అధ్యయన గంట ను కేటాయించారు. 'విద్యార్థుల వర్గీకరణ' అక్టోబర్ 2025లో నిర్వహించిన హాఫ్ ఇయర్లీ పరీక్షల ఫలితాల ఆధారంగా విద్యార్థులను ఎ (మంచి), బి (సాధారణం), సి (అనుతీర్థులు) మూడు వర్గాలుగా విభజించి అనంతరం ప్రీఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా ఈ వర్గాలను పునర్వ్యవస్థీకరించాలని తెలిపారు. ఈ మేరకు ప్రతి వారం కనీసం మూడు కళాశాలలను సందర్శించి కమిషనర్‌కు నివేదిస్తామని డీవీఈవో తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమల య్యేలా ప్రిన్సిపాళ్లు నిరంతరం పర్యవేక్షించాలని జూమ్ సమావేశం ద్వారా వివరించారు. ప్రతి సబ్జెక్టుకు కేటాయించిన కేర్ టేకర్లు విద్యార్థుల పురోగతిని నమోదు చేసే సబ్జెక్ట్ వైజ్ మానిటరింగ్ రిజిస్టర్ నిర్వహించాలన్నారు. సంకల్ప్ 2026 అమలులో ఏవైనా నిర్లక్ష్యాలు చోటు చేసుకుంటే, సంబంధిత ప్రిన్సిపాళ్లు, కేర్ టేకర్లు, సబ్జెక్ట్ లెక్చరర్లు సమిష్టిగా బాధ్యత వహించాల్సి ఉంటుందనీ సురేష్ కుమార్ స్పష్టం చేశారు. జూమ్ సమావేశంలో సీనియర్ ప్రిన్సిపాల్ బొమ్మాళి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## అక్రమ గంజాయి పట్టివేత... నిందితుడు అరెస్ట్


### వరుస కేసులతో పెరుగుతున్న అక్రమ గంజాయి నిల్వలు



నరసన్నపేట, నవంబర్ 25 ప్రభాతవార్త

నరసన్నపేట మండలంలో గల మడపాం టోల్ ప్లాజా వద్ద నరసన్నపేట ఎస్సై అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఇరవై కిలోల ఎనిమిది వందల అరవై గ్రాముల గంజాయిని, ఒక రెడ్‌మీ స్మార్ట్ ఫోన్‌ను మధ్యవర్తి సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు షేక్ రియాజ్ అహ్మద్, తండ్రి లేటు అబ్దుల్ సమద్ పలు వ్యసనాలకు లోనై చిన్ననాటి నుండి పలు కేసుల్లో నమోదవుతూ పలు సార్లు జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం ధార్వాడ జైలులో శిక్ష అనుభవిస్తూ ఉన్నాడు. ఆ తర్వాత వాళ్ళ కుటుంబ సభ్యులు ఇతనికి వివాహం చేయుటకు గాను పెరోల్‌కి ధరఖాస్తు చేసుకోగా కోర్టు 60 రోజులు పెరోలు మంజూరు చేయగా బయటకు వచ్చిన వ్యక్తి జైల్లో అక్రమ గంజాయి తరలిస్తున్న నిందితుల పరిచయాలు ఆధారంగా వారికి తెలిసిన వారి వద్ద నుండి గంజాయిని తరలిస్తూ నరసన్నపేట పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ విషయమై సిఐ ఎం.శ్రీనివాసరావు స్పందిస్తూ యువత డ్రగ్స్ మాదకద్రవ్యాలకు బానిస కాకుండా కష్టించే మనస్తత్వం, తల్లిదండ్రులతో ఎక్కువసేపు గడపడం వంటి పనులను అలవాటు చేసుకోవాలని అన్నారు.

# శ్రీకాకుళం వార్త



## లింగాలవలస పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ సామాగ్రి అందజేత



జలుమూరు, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని జడ్పీహెచ్ఎస్ లింగాలవలస పాఠశాలకు శ్రీకాకుళం ఐడిబిఐ బ్యాంకు జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ పాఠశాల అభివృద్ధికి ఒక లక్షా నలభై వేలు విలువైన వస్తువులను ప్రధానోపాధ్యాయులు గురువిల్లి వెంకట రమణకు అందజేశారు. విలువైన విద్య కార్యాలయ సామాగ్రిని మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్.ఎస్ ప్రసాదరావు చేతుల మీదుగా అందజేశారు. పాఠశాలల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని వారికి పాఠశాలలపై ఉండే మక్కువ ఎనలేనిదని బి.మాధవరావు తెలిపారు. పాఠశాలకు ఉపయోగపడే హెచ్.పి ల్యాప్టాప్, ఆఫీస్ ఛైర్, ఆఫీస్ టేబుల్, స్టాండ్ ఫ్యాన్, ఛైర్స్, ఫాన్స్, అలమర, ప్రింటర్, ఎల్జీ సౌండ్ బాక్స్ అందజేశారు. ఈ సహాయంతో పాఠశాల మౌలిక వసతులు మెరుగుపరచడమే కాకుండా విద్యార్థుల అకాడమిక్ అభివృద్ధికి కూడా ఎంతో దోహదపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువిల్లి వెంకటరమణ, పాఠశాల సిబ్బంది అభిప్రాయపడ్డారు. సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న ఐడిబిఐ బ్యాంకుకు పాఠశాల కుటుంబం, మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బమ్మిడి శ్రీనివాసరావు, జల్లు రమణమూర్తి, గార విశ్వనాథం, గన్నేమ్మ, దమయంతి కుమారి, కాత్యాయిని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవోఎం సమావేశంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు



వీరఘట్టం, నవంబరు 25 ప్రభాతవార్త:

మంగళగిరిలో డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల ప్రమోషన్లపై జి ఓ ఎం సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను మంత్రి అచ్చెన్నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.



## ప్రభుత్వ విప్‌కు ఉపాధ్యాయులు సన్మానం

ఇచ్ఛాపురం, నవంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు మండల ఉపాధ్యాయ ఐక్యవేదిక ఘనంగా సన్మానించింది. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరువురు ఎమ్మెల్యేలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాధం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు స్వర్ణభారతి విద్యార్థులు

ఇచ్ఛాపురం, నవంబర్ 25 ప్రభాతవార్త



స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో కౌశిక్, మధుమోహన్, యోగేష్, అండర్ 17 విభాగంలో సంతోష్ అర్హత సాధించారు. ఈ నెల 29 నుంచి 30 విజయవాడ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని విద్యాసంస్థల ఛైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి చెప్పారు. విద్యార్థులను హెచ్‌ఎం శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ చాట్ల టీనారెడ్డి, లీలాలక్ష్మిలు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీని బూత్‌స్థాయిలో బలోపేతం చేయాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 25 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీని బూత్‌స్థాయిలో బలోపేతం చేయాలని ఏఐసీసీ పరిశీలకులు సూరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక లాలాపేట మసీద్‌రోడ్డులో జరిగిన కార్యక్రమంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కార్యకర్తలే బలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ లక్కరాజు రామారావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాసుపత్రి చక్రవర్తి, పేడాడ పరమేశ్వరరావు, కొరికాన తరిణిరావు, ఉప్పాడ భీమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్

### లబ్ధిదారులకు రూ.3,30,089లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.. రూ.కోటి 20 లక్షలతో మంజూరైన రోడ్డుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



రాజాం, నవంబర్ 25 ప్రభాతవార్త:

శ్రీకాకుళం రోడ్డులో గల బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్‌ను రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ప్రారంభించారు. కొద్దిసేపు క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. క్రీడలు శారీరిక దృఢత్వాన్ని అందిస్తాయని, క్రీడాకారులు ఈ బాక్స్ క్రికెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం శ్రీకాకుళం రోడ్డులో గల జెసి గ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజాం మండలం గృహ నిర్మాణ శాఖ, విద్యుత్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించారు. అనంతరం ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ.3,30,089 లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. రాజాం మండలం బుచ్చిపేటకు చెందిన బలివాడ రమేష్‌కు రూ.20,524ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. రాజాం మండలం సోపేరు గ్రామానికి చెందిన చింతగుంట రాధాకు రూ.30,276ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. ఒమ్మి గ్రామానికి చెందిన సిగడాన రమణమ్మకు రూ.30,786 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. సంతకవిటి మండలం, సంతకవిటికి చెందిన ముడిదాన వరలక్ష్మికి రూ.23,400 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. రేగిడి మండలం ఉంగరాడ మెట్టకు చెందిన పద్మావతి కి రూ.35,785 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన దేవాది కుమారికి రూ.73,836 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. సంతకవిటి మండలం వాల్తేరు గ్రామానికి చెందిన అక్కయ్యకు రూ.85,481 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. కొండగూడెం గ్రామానికి చెందిన రావులపల్లి సూరీడమ్మకు రూ.30వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలు భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం కొత్తవలసలో కోటి 20 లక్షలతో మంజూరైన రోడ్డుకు భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు కూటమి ప్రభుత్వంలో పల్లెల్లో భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఆర్థిక సమస్యలు అధిరోహించి అభివృద్ధి సంక్షేమం వైపు కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. అలాగే యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంగా సీఎం బాబునాయుడు, మంత్రి లోకేష్ ముందుకు సాగుతున్నారని వెల్లడించారు. యువతకు 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా బాబు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు దేశ, విదేశాలనుంచి రాష్ట్రానికి పెట్టుబడులు పరుగులు పెట్టి వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆరికివలసలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణి



సంతబొమ్మాళి, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని ఆరికివలస ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం దుప్పట్లు పంపిణి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లఖినాన వెంకటరమణ తల్లి లఖినాన సరస్వతమ్మ జ్ఞాపకార్థంగా 30 మంది విద్యార్థులకు దుప్పట్లను మండల విద్యాశాఖ అధికారి జలుమూరు చిన్నవాడు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గున్న దండాసి, పొన్నాడ రామారావు, పంగ మురళి, ఉపాధ్యాయులు హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే కలమట



పాతపట్నం, నవంబర్ 25 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని శ్రీకాకుళం పార్లమెంట్ తెదెపా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి అన్నారు. పాతపట్నం మండలం కె.గోపాలపురం గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. రాష్ట్రంలో గల రైతులకోసం తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నుంచి నేటి వరకు రైతుల అభ్యున్నతి కోసం చేపడుతున్న కార్యక్రమాలు, అలానే రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులతో కలసి ఆయన పాల్గొన్నారు.

26-11pg8exHMNWJQE.qxd:26-11pg8exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1



# పైరసీలో రాటుదేలిన నేరగాడు రవి

● కంటెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా సినిమాలు పోస్టింగ్

● ఇంకా నడుస్తున్న వెబ్‌సైట్లు ● వెబ్-3 టెక్నాలజీతో ప్రమాదం: అదనపు సిపి శ్రీనివాస

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక సినిమాలతో పాటు ఓటిటి కంటెంట్లను పైరసీ చేస్తూ సినీ రంగాన్ని సంక్షోభంలో నెట్టిన పైరసీ కేటుగాడు ఇమ్మంది రవి గోల్‌మాల్ వ్యవహారాలపై నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) శ్రీనివాస్ సంచలన విషయాలను వెల్లడించారు. మంగళవారం బషీర్‌బాగ్‌లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇమ్మంది రవి రాటుదేలిన నేరగాడని అన్నారు. రవి తన గోల్‌మాల్ కార్యకలాపాల కోసం మొదట ఐ బొమ్మ డొమైన్‌ను ఎన్‌జల అనే కంపెనీలో రిజిస్టర్ చేసుకున్నాడని, దీని తరువాత మరో కంపెనీ నుంచి హోస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఐ బొమ్మ వెబ్‌సైట్ సొంతంగా కాకుండా మరో కంపెనీ నుంచి హోస్ట్ చేసినట్లు తమ విచారణ లో వెలుగు చూసిందని, ఇందుకోసం అనేక అడ్డదారులు తొక్కాడని ఆయన తెలిపారు. ఇక రవి కంటెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా సినిమాలను పోస్ట్ చేసేవాడని, తనను ఎవరూ పట్టుకోలేదని రవి అనుకునేవాడని, అయితే చట్టం నుంచి అతను ఎంతో కాలం తప్పించుకోలేక పోయాడని శ్రీనివాస్ వెల్లడిం చారు, పైరసీ వల్ల రవి ఇప్పటి వరకు సుమారు 20 కోట్ల రూపాయల వరకు సంపాదించినట్లు తమ విచారణలో తేలిందని ఆయన అ న్నారు. రవి ఐ బొమ్మతో పాటు బప్పం వెబ్‌సైట్‌ల ద్వారా సినిమాలను పోస్ట్ చేసేవాడని ఆయా వెబ్ సాఫ్ట్‌వేర్‌లో రీడైరక్ట్ స్క్రిప్ట్ రాశాడని, దీంతో పాటు గేమింగ్, బెట్టింగ్ వెబ్‌సైట్లకు వినియోగదారుల సమాచారం వెళ్లేదని ఆయన తెలిపారు. రవి అరెస్టు వెనుక అతని భార్య ఇచ్చిన సమాచారం పోలీసులకు ఉపయోగపడిందనేది అవాస్తవమని ఆయన తెలిపారు. అతన్ని తాము సొంత సమా చారంతోనే పట్టుకున్నామని శ్రీనివాస్ తెలిపారు. ఈకేసులో రవి భార్యను తాము విచారించలేదని ఆయన తెలిపారు. ఇక పైరసీ కేసుల విచారణ చాలా సంక్లిష్టతతో కూడుకున్నదని శ్రీనివాస్ చెప్పారు. రవి ఒంటరిగాడని లక్ష డాలర్లు వెచ్చించి కరేబియన్ దీవుల్లో పౌరసత్వం పొందాడని, చట్ట ప్రకారం ఇతను ఇప్పుడు భారత పౌరుడు కాదని ఆయన తెలిపారు. తాను చేసిన నేరాల తాలూకు భయంతో రవి వారానికి ఒక దేశం మారుతుం దేవాడని, ఈ క్రమంలోనే అతను ఈజీ మనీకి అలవాటు పడ్డాడని, జల్సా జీవితం గడుపుతుండే వాడని ఆయన అన్నారు. మన దేశ చట్టాల ప్రకారం విదేశీయులు ఇక్కడ నేరాలకు పాల్పడితే అది నేరమేనని, వారిపై విచారణ సాగుతుందని, నేరగాళ్ల అప్పగింతపై అనేక దేశాలతో మనకు ఒప్పందాలు న్నాయని శ్రీనివాస్ తెలిపారు. కాగా రవి వెబ్‌సైట్లక నిఖిల్ అనే వ్యక్తి డిజైన్ చేసేవాడని అదనపు పోలీసు కమిషనర్ తెలిపారు.

### పైరసీ వెబ్‌సైట్లు ఇప్పటికీ నడుస్తున్నాయి...

ఇదిలావుండగా రవి అరెస్టు తరువాత కూడా పైరసీ వెబ్‌సైట్లు నడుస్తున్నా యని అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) శ్రీనివాస్ వెల్లడించా రు. తమిళ్ ఎంవి, మూవీరూల్జ్ లాంటి పలు పైరసీ వెబ్‌సైట్లు ఇప్పటికీ కొనసాగుతూనే వున్నాయని, వీటి నిర్వాహకులను పట్టుకునేందుకు ప్రయత ్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఐ బొమ్మ పాపులర్ అయ్యాక దాని పేరును చాలా మంది వాడుకుంటున్నారని, సినిమాల సమీక్షలకు ఈ వెబ్ సైట్‌ను వాడుకోవడం పెరిగిందని ఆయన తెలిపారు. త్వరలో వెబ్ 3 టెక్నాలజి రాబోతుం దని, ఇది వచ్చేస్తే సినీ పైరసీని పట్టుకోవడం చాలా కష్టమని, ఈ విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీనివాస్ తెలిపారు.

### ఐ బొమ్మ రవిని మరో వారం రోజుల కస్టడీ కోరుతూ పోలీసుల పిటిషన్

పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవిని మరో వారం రోజుల పాటు కస్టడీలోకి అనుమతించాలని సిటీ సైబర్ క్రైంపోలీసులు మంగళవారం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. మొదటి దఫాగా రవిని గత గురువారం నుంచి సోమవారం వరకు ఐదురోజుల పాటు పోలీసులు విచారించడం తెలి సిందే. ఈవిచారణలో రవి పెద్దగా సహకరించ లేదని,ఈ నేపథ్యంలో అతని గోల్‌మాల్ వ్యవ హారాలపై మరింత సమాచారం సేకరించాల్సి వున్నందున మరోవారం రోజులపాటు కస్టడీకి అనుమతించాలని పోలీసులు కోర్టును కోరారు. దీనిపై బుధవారం విచారణ జరగనుంది.

---

# ఏపి లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

● ఐదు అంశాలను అనుసంధానించనున్న ఎపి లింక్ ● ఎపిలింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలి ● సచివాలయంలో ఉన్నత సమీక్షలో సిఎం చంద్రబాబు



విజయవాడ నవంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం సచివాల యంలో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హోల్డింగ్ కంపెనీ తరహాలో ఏపీలింక్ వ్యవహరించనుంది. మొత్తంగా ఐదు రంగాలను ఈ కార్పొ రేషన్ అనుసంధానించనుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులు.. వీటిని అనుసంధానిస్తూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడంతో పాటు... లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ఏపీ లింక్ బాధ్యత తీసుకోనుంది. ఇక రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషనుకు ఓ ఎండీ, వివిధ అనుబంధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సలహా కమిటీ, క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను అమలు చేయడానికి జిల్లా స్థాయి సెల్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ వివరాలను ఐ అండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్యమంత్రికి వివరించారు. ఏపీ లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని, అలాగే క్షేత్ర స్థాయిలో వివిధ రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ అందించే విషయంలో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

---

# మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాది



విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: మన సంస్కృతి, నాగరికత భారత దేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సనా తన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మ గౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష ్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలాకాలం తర్వాత ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయాత్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తుందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం (జెండా ఎగురవేయడం) కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని.. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

---

# మ్యూల్ ఖాతాల ద్వారా రూ.24 కోట్ల దోపిడీ

## రాజస్థాన్ సైబర్ నేరగాళ్లకు ఖాతాలిచ్చిన 8మంది అరెస్టు



సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు ఇచ్చిన నేరగాళ్ల నుంచి స్వాధీనం చేసు కున్న వస్తువులను మీడియాకు చూపుతున్న నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) శ్రీనివాస్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** రాజస్తాన్‌లోని బడా సైబర్ నేరగాళ్ల సైబర్ నేరాలకు సహకరించడంతో పాటు వారి దోపిడీకి ఉపయోగప డేందుకు మ్యూల్ బ్యాంకు ఖాతాలు సమర్పించిన హైదరాబాద్ వాసులు ఎనిమిది మందిని సిటీ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం 127 మ్యూల్ ఖాతాలు సైబర్ నేరగా ళ్లకు అందగా వీటి ద్వారా 24 కోట్ల 20 లక్షల రూపా యలకు పైగా అమాయకుల డబ్బులను నేరగాళ్లు దోచు కున్నారు. మ్యూల్ ఖాతాల విషయంలో కొంతకాలంగా కఠినంగా వుంటున్న పోలీసు విభాగం ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న వారిపై నిఘా వుంచి వీ రిని అరెస్టు చేసింది. ఈ సందర్భంగా మ్యూల్ ఖాతాలు ఇచ్చిన వారి నుంచి పెద్ద సంఖ్యలో పాస్ పుస్తకాలు, క్రెడిట్, డెబిట్ కార్డులతో పాటు మరి కొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) శ్రీనివాస్ మంగళవారం మీడి యాకు వెల్లడించారు. రాజస్తాన్‌కు చెందిన కన్నయ్య, రమేష్, పూనం అనే సైబర్ నేరగాళ్లు దేశ వ్యాప్తంగా తిరుగుతూ అమాయకులను, అత్యాశపరులను ఎంచుకుని వారికి కొంత కమీషన్ ఆశ చూపుతూ మ్యూల్ ఖాతాలు తెరిపిస్తుంటారు. ఈక్రమంలో 2023లో కన్నయ్య హైదరాబాద్‌కు రాగా ఒక ఆటోలో సికింద్రాబాద్ ప్రాంతంలో వెళ్లాడు. ఈ ఆటో డ్రైవర్ బోడుప్పల్‌కు చెందిన పూజారి జగదీష్ (31)తో మాటలు కలిపి, అతని ఆర్థిక పరి స్థితిని తెలుసుకుని తనతో చేతులు కలపాలని, సైబర్ నేరాలకు సహకరించాలని, ఇందుకోసం మ్యూల్ ఖాతాలు తెరిచి, వాటిని తమకు ఇవ్వాలని కోరాడు. ఇందుకు జగదీష్ అంగీకరించడంతో పాటు తన కుటుంబసభ్యులు, సన్నిహితుల చేత మొత్తం 127 మ్యూల్ ఖాతాలను తెరిచాడు. వీటి ద్వారా వచ్చిన పాస్ బుక్కులు, ఎటిఎం కార్డులు, ఇతరత్రా అన్నింటిని జగదీష్ కన్నయ్యకు ఇచ్చాడు. ఇలా జగదీష్ ఇచ్చిన 127 మ్యూల్ ఖాతాల ద్వారా కన్నయ్య బృందం దేశ వ్యాప్తం గా అనేక ప్రాంతాలలో పలురకాల సైబర్ నేరాలకు పాల్పడి మొత్తం 24 కోట్ల 10 లక్షల 16 వేల 618 రూపాయలను దోచుకుంది. ఇదే సమయంలో మ్యూల్ ఖాతాల నుంచి 23 కోట్ల 99 లక్షల 31 వేల 550 రూపాయలను నేరగాళ్ల ముఠా విత్ డ్రా చేసుకుంది. మ్యూల్ ఖాతాలలో వున్న 16 లక్షల 31 వేల 155 రూపాయలను పోలీసులు జప్తు చేశారు. అయితే ఎఫ్ఐ ఆర్‌లలో వున్న సైబర్ నే రాల తాలూకు డబ్బులు కోటీ 60 లక్షల 56 వేల 201 కావడం గమనార్హం. కాగా కన్నయ్య బృందానికి మ్యూల్‌ఖాతాలు ఇచ్చిన నేరగాళ్లలో జగ దీష్‌తో పాటు బోడుప్పల్ నివాసి గురుదాస్ సునీల్ కుమార్ (27),గుంటి మన్‌దీప్ (27),పర్లపల్లి నిఖిల్ (29), పొలాస్ ప్రవీణ్ (29), జూబ్లీహిల్స్ కు చెందిన బల్వంత్ బాలాజి (27), బీబీనగర్‌కు చెందిన బొల్లు బాలు (21), అంబర్‌పేట్‌కు చెందిన బత్తుల పవన్ (24) లను అరెస్టు చేశారు. ఎని మిది మంది తమ స్నేహి తులు, కుటుంబ సభ్యుల పేరిట పలు బ్యాంకుల్లో ఖాతాలు తెరిపించి చెక్కు పుస్తకాలు, ఎటిఎం కార్డులు, పాస్ బుక్కులు, పాన్ కార్డులు, ఆధార్ కార్డులను సైబర్ నేరగాళ్ల బృందానికి ఇవ్వడంతో వారు యథేచ్ఛగా సైబర్ నేరాలకు పాల్పడి రెండేళ్ల వ్యవధిలో 24 కోట్ల రూ పాయలను దోచుకున్నారు. కాగా మ్యూల్ ఖాతాలు తెరిచినందుకు ప్రతీ ఖాతాకు 1500 రూపాయల నుంచి మూడు వేల రూపాయలను సైబర్ నేరగాళ్ల ముఠా అందించేది. దీంతో పాటు సైబర్ నేరాలు జరిగినపుడు కొంత కమీషన్ ఇచ్చేది. పట్టుబడ్డ నిందితుల నుంచి 11 బ్యాంకు పాస్ పుస్తకాలు, 14ఎటిఎం కార్డులు, 12 చెక్కు బుక్కులు, ఆరు సిం కార్డులు, ఎనిమిది సెల్‌ఫోన్లు, ఒక టాబ్, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. పట్టుబడ్డ సైబర్ నేరగాళ్లు రాచకొండలోని వనస్థలిపురం, సైబరా బాద్‌లోని రాజేంద్రనగర్, కర్నాటకలోని ఎలహంక, సెన్ సెంటర్, బిల్వారాలో నేరాలకు పాల్పడినట్లు తేలింది. సైబర్ నేరగాళ్లకు ఎవ రైనా మ్యూల్ ఖాతాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సైబర్ క్రైం డిసిపి అర విందబాబు, టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివా సరావు, ఎసిపిలు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# గంజాయి విక్రేతల ముఠా అరెస్టు

## 4 కేజీల గంజాయి, 8 సెల్ ఫోన్లు, రూ.2700 నగదు, బైకు స్వాధీనం



అనంతపురం కలెక్టరేట్, నవంబరు 25 ప్రభాతవార్త: అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన అనంతపురం త్రీటౌన్ పోలీసులు. విశాఖ జిల్లా తునిలో కొనుగోలు చేసి అక్రమంగా రైలులో తరలించడం అనంతపురం, బాగేపల్లిలో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని త్రీ టౌన్ సిఐ రాజేంద్ర యాదవ్, వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు చెప్పారు. మంగళవారం సిఐ ఆధ్వర్యంలో గంజాయి విక్రేతల ముఠా ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు సీఐ చెప్పారు అరెస్ట్ అయిన వారిలో అనంతపురం జిల్లా వాసులు హాజీ రహమత్, కురుగుంట బువ్వమ్మ, ఎట్టి మనోజ్ కుమార్, షేక్ అస్లాం బాష, బందలవాడ రవి కుమార్, ఏలూరు సాలోమన్, జ్యోతుల ప్రవీణ్ కుమార్, సొల్లెం దినేష్ గౌడ్, ప్రస్తుతం అరెస్టయిన వారిలో ఎట్టి మనోజ్ కుమార్, షేక్ అస్లాం బాష గంజాయి, తదితర మత్తు పదార్థాలకు, జల్సాలు, చెడు అలవాట్లకు లోనయ్యారు. ఇందుకు సరిపడా ఆదాయం లేకపోవడంతో ఎలాగైనా సులువుగా డబ్బు సంపాదించాలని భావించి నెల క్రితం హాజీ రహమత్, కురుగుంట బువ్వమ్మతో పరిచయం ఏర్పరుచుకున్నారు. మిగితా నలుగురు నిందితులను కూడా కలుపుకుని ముఠాగా ఏర్పడ్డారు. డబ్బు సులువుగా అక్రమ మార్గం ద్వారా సంపాదించాలని పథకం పన్నుకున్నారు. వీరిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసులు రావు పర్యవేక్షణలో అనంతపురము త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి.రాజేంద్రనాథ్ యాదవ్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది సోమవారం సాయంత్రం 5.00 గంటల సమయంలో అనంతపురము రూరల్ మండలము, రాజీవ్ కాలనీ నుండి నేషనల్ పార్కుకు పోవు దారిలో నాగులకట్ట వద్ద అరెస్టు చేసామని పోలీసులు చెప్పారు. వీరందరిని విశాఖ జిల్లా తునిలో కొనుగోలు చేసి అనంతపురంలో విక్రయిస్తున్న ఏడుగురు గంజాయి విక్రేతల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న అనంతపురము త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ జి.రాజేంద్రనాథ్ యాదవ్, సబ్‌ఇన్‌స్పెక్టర్ సి, వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

---

# ఊగిసలాటకు తెరదించండి

## ఏదో ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది: సీఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, నవంబరు 25:** కర్ణాటకలో సీఎం మార్పు ఊహాగానాలకు సాధ్యమైనంత తొందరగా తెరదించాలని, ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కాంగ్రెస్ హైకమాండ్ కు విజ్ఞప్తి చేశారు. నవంబర్‌లో సీఎం మార్పు ఉండవచ్చునని ఎప్పటి నుంచో ఊహాగానాలు మొదలయ్యాయి. నవంబర్ నెల ముగింపునకు వచ్చినా ఆ ఊహాగానాలకు ఇంకా తెరపడటం లేదు.ఈ ఊహాగానాలపై సిద్ధరామయ్య మరోసారి స్పం దించారు. ఆ వార్తలకు శుభం కార్డు వేసేలా త్వరలో నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. 2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ గద్దెనెక్కిన నాటి నుంచి రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. నవంబర్ 20తో ఆ రెండున్నరేళ్ల గడువు ముగిసింది. దాంతో కర్ణాటక రాజకీ యాలు వేడెక్కాయి.

---

## దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆశిష్ మెహ్రోత్రా



**తార్నాక, నవంబరు 25 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐ.ఆర్.ఎస్.ఈ.ఈ.) 1992 బ్యాచ్ అధికారి ఆశిష్ మెహ్రోత్రా సికింద్రా బాద్‌లోని రైల్ నిలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. దక్షిణ మధ్య రైల్వేలో సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరిం చడానికి ముందు ఆయన న్యూఢిల్లీలోని ఉత్తర రైల్వేలో చీఫ్ ఎలక్ట్రికల్ డిస్ట్రి బ్యూషన్ ఇంజనీర్ (సి.ఈ.డి.ఈ)గా బాధ్యతలను నిర్వర్తించారు. న్యూఢిల్లీ లోని నార్తన్ రైల్వేలో చీఫ్ ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ ఇంజనీర్‌గా పటియాలాలోని లోకోమోటివ్స్ వర్క్సులో ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా సేవలను అందించారు. ఇందులో ఆయన విద్యుత్ పంపిణీ మరియు మౌలిక సదుపా యాల నిర్వహణ రంగంలో గణనీయమైన కృషి చేశారు. మెహ్రోత్రా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీని చేశారు. భారతీయ రైల్వేలలో బలమైన విద్యానేపథ్యంతో పాటు విస్తృతమైన వృత్తిపరమైన అనుభవాన్ని ప్రతిబింబిస్తూ వారు మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎం.బి.ఎ) ను కూడా పూర్తి చేశారు.ఆయన భారతీయ రైల్వేలలో న్యూఢిల్లీ లోని ఐ.ఆర్.సి.ఓ.ఎన్ కు చీఫ్ జనరల్ మేనేజర్, రైల్వేబోర్డులో డైరెక్టర్ (సేఫ్టీ), న్యూఢిల్లీ డి.ఎం.ఆర్.సి జాయింట్ జనరల్ మేనేజర్ అండ్ జనరల్ మేనేజర్, వంటి వివిధ ముఖ్య మైన పదవులలో సేవలను అందించారు. ఆయనకు 1995లో ప్రతిష్టాత్మకమైన ప్రెసిడెంట్ మెడల్ (ఆర్.ఎస్.సి), 2000లో ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్స్ అవార్డు, 2006లో రైల్వే మంత్రి అవార్డు మరియు 2023లో అతి విశిష్ట్ రైల్ సేవా పురస్కార్ ప్రధానం చేశారు.

---

# కర్రెగుట్టల్లో సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్

## మావోయిస్టుల అడ్డాలో భద్రతా బలగాల స్థావరం



కర్రెగుట్టల్లో ఏర్పాటు చేసిన సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్‌లో భద్రతా బలగాలు

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను ఏరివేసే లక్ష్యంతో వున్న భద్రతా బలగాలు మరో ముందడుగు వేశాయి. నిన్నటి వరకు మావో యిస్టుల అడ్డాగా వున్న కర్రెగుట్టల్లో పారామిలటరీ బలగం సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్ ఏర్పాటయ్యింది. తె లంగాణ, ఛత్తీస్‌ఘడ రాష్ట్రాల మధ్య విస్తరించి వున్న కర్రెగుట్టల్లో ఇటీవల పలుమార్లు భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించడం తెలిసిందే. ఈ సందర్భంగా పలుమార్లు ఎదురుకాల్పులు కూడా జరిగాయి. ఈ కాల్పుల్లో పలువురు మావో యిస్టులు మరణించగా మరికొందరు గాయపడి నట్లు వార్తలు వచ్చాయి. అయితే భద్రతా బలగాల రాకను గమనించిన మావోయిస్టులు ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయడంతో ఇక్కడ బేస్ క్యాం ప్‌ను ఏర్పాటు చేయాలని సిఆర్‌పిఎఫ్ ఉన్నతా ధికారులు నిర్ణయించారు. దాడుల సమయంలో మావోయిస్టుల పలు రహస్య భూగర్భ స్థావరాలు, ఆయుధాలు బయట పడ్డాయి. ఆయుధాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు నక్సలైట్ల స్థావరాలను ధ్వంసం చేశారు. కాగా కర్రెగుట్టల్లో భవిష్యత్తులో మావోయిస్టులు రాకుండా వుండేం దుకు సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్‌ను పోలీసు శాఖ ఏర్పాటు చేసింది. ములుగు జిల్లా వాజేడు మండలం మోర్ముకూరు వద్ద ఏర్పాటైన ఈ బేస్ క్యాంప్‌ను సిఆర్‌పిఎఫ్ దక్షిణ విభాగం ఐజి త్రివిక్రం మంగళవారం లాంఛనంగా ప్రారంభిం చారు. సిఆర్‌పిఎఫ్ 39వ బెటాలియన్‌గా దీనికి నామ కరణం చేశారు. ఈ సందర్భంగా త్రివిక్రం మీడియాతో మాట్లాడుతూ కర్రెగుట్టల్లో అతి తక్కువ సమయంలోనే భద్రతా బలగాలు పట్టు సాధిం చాయని అన్నారు. భవిష్య త్తులో ఈ ప్రాంతంలో నక్స లైట్ల సమస్య వుండదని ఆయన హామీ ఇచ్చారు. కర్రెగుట్టల్లో సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్ ఏర్పాటుతో నక్సలిజం ఫ్రీ ఇండియా దిశగా మరో కీలక ముందడుగు పడిందని ఆయన తెలిపారు. ఒకప్పుడు నక్సల్స్ అడ్డాగా వున్న కర్రెగుట్టలను ప్రజల కోసం సురక్షిత ప్రాం తంగా తీర్చిదిద్దు తామని ఆయన వెల్లడించారు. త్వరలో కర్రెగు ట్టపై రోడ్డును నిర్మిస్తామని, గుట్టల పై భాగం లోనూ సిఆర్‌పిఎఫ్ క్యాంపు వుండేలా చూస్తామని ఆయన తెలిపారు.ఈప్రాంతంలో అభివృద్ధి జరిగే లా ప్రజలుకూడా సహకరించాలనిఆయన కోరారు.

---

# అపార్ట్‌మెంట్ పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య

## మార్కులు తక్కువ వచ్చాయని తండ్రి మందలింపే కారణం



**హైదరాబాద్ (తార్నాక)త,నవంబరు 25 ప్రభాతవార్త:** మార్కులు తక్కువ వచ్చాయని తండ్రి మందలిం చడంతో ఓ విద్యార్థిని అపార్ట్మెంట్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని హబ్సిగూడలో జరిగింది. ఈ సంఘట నకు సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ పోలీసుల కథనం ప్రకారం. హబ్సి గూడ కాకతీ యనగర్‌లో నివాసముండే కె.సుకుమార్ రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. సుకుమార్ రెడ్డి భార్యతో పాటు పెద్ద కూతురు కర్క సిరి వైష్ణవి(15), కుమారుడు వార్విన్ రెడ్డి ఉన్నారు. కాగా వైష్ణవి శ్రీచైతన్య స్కూల్ హబ్సిగూడ బ్రాంచ్‌లో పదవతరగతి చదువుతుంది. ఆమెకు మ్యాథ్స్‌లో మా ర్కులు తక్కువవచ్చాయి. దీనితో మంగళవారం సాయంత్రం తండ్రి కూతురు ను మందలించి భవిష్యత్ కోసం కష్టపడి చదు వుకోవాలని చెప్పాడు. దీనితో బాలిక తీవ్ర మనోవేదనకు, ఒత్తిడికి గురై మం గళవారం తెల్లవారుజామున వారుండే అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు టెర్రాస్‌పై నుంచి దూకి మృతి చెందింది. ఇది గమనించిన ఆమె తండ్రి సుకుమార్ రెడ్డి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

---

# నాతో పెట్టుకుంటే దేశం మొత్తం బిజెపి పునాదులు కదిలిస్తా



**బనగావ్(పశ్చిమబెంగాల్), నవంబరు 25:** పశ్చిమ్ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. బనగావ్‌లో నిర్వహించిన ఈ ర్యాలీలో కేంద్ర ఎన్నికల కమిషన్ , బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజకీ యంగా బిజెపితనతో పోరాడలేదని, తనను ఓడిం చడం వారికి అసాధ్యమని బెంగాల్ సీఎం స్పష్టం చేశారు. అంతేకాదు, బెంగాల్‌లో తనకు సవాల్ విసరాలని చూస్తే దేశం మొత్తం బిజెపి పునాదు లను కదిలిస్తానని దీదీ హెచ్చరించారు. రాజ్యాంగ బద్ధమైన ఎన్నికలకమిషన్ నిష్పాక్షికంగా వ్యవ హరించడంలేదని ఆరోపించారు. ఎన్ని కల కమి షన్ బిజెపి కమి షన్‌గా మారిం దని తీవ్రస్థా యిలో దుయ్య బ ట్టారు.బీహార్ లో ఎస్ఐఆర్ వల్లే ఫలితాలు ఆలా వచ్చా యని, అక్కడబిజెపి గేమ్‌ను ప్రతిపక్షాలు అంచనా వేయలేక పోయా యని మ మతా బెనర్జీ అభిప్రా యపడ్డారు. అంతే కాక, ఎన్నిక లకు కొద్దిరో జుల ముందు మహిళలకు రూ. 10,000 ఇవ్వడంపై దీదీ తీవ్ర స్తా వించారు. "నేను ముందు గానే చె ప్పే స్తు న్నా, గుజరాత్‌లో (ప్రధాని నరేంద్ర మోదీస్వస్థలం) బీజేపీ ఓడిపో బోతోంది బెంగాల్‌లో గెలవడానికివారు గుజరాత్‌ను కోల్పోవాల్సి వస్తుందని దీదీ జోస్యం చెప్పారు. ఒకవేళ అక్రమ బంగ్లాదేశీ యులను తొలగించడమే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లక్ష్యమైతే బీజేపీ అధికారంలో ఉన్న రా ష్ట్రాల్లో ఈ ప్రక్రియను ఎందుకు నిర్వహిస్తున్నారని దీదీ నిలదీశారు. అంటే 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వ రాష్ట్రాల్లో చొరబాటుదారులు ఉన్నారనేది బీజేపీ అంగీకరిస్తోందా? అని ప్రశ్నిం చారు. ఇంతకాలం సరిహద్దు జిల్లాల్లో అక్రమ వలసదారులు నిజంగానే ఉండి ఉంటే ఇంటర్నేషనల్ బోర్డర్‌ను కాపాడే బాధ్యతఎవరిదని నేను అడగాలనుకుం టున్నాను? విమానాశ్రయాలు, కస్టమ్స్ అన్నీ కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉంటాయి. కానీ నేను ఇక్కడ ఉన్నంత వరకు వాళ్లు మిమ్మల్ని వెళ్లగొట్టడానికి నేను అనుమతించనని దీదీ ఉద్ఘాటించారు. రాష్ట్రంలోని మతువా కమ్యూనిటీ మెజారిటీ ప్రాంతాల్లోని ఓటర్లు 'పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)'కింద తమను తాము విదేశీయులు గా ప్రకటించుకుంటే తక్షణమే ఓటర్ల జాబితా నుంచివారి పేర్లు తొలగిస్తారని బెంగాల్ సీఎం అన్నారు. ఎస్ఐఆర్ ముగిసి రాష్ట్రంలో ముసాయిదా ఓటర్ల జాబితా వెలువడిన తర్వాత ఈసీ, బిజెపి సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్నికలకు ముందు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని, రెండు, మూడేళ్లపాటు నిర్వహిస్తే తాము సహకరిస్తామని చెప్పారు.

26-11 pg 9.qxd:26-11 pg 9.qxd 1/1/02 5:50 AM Page 1



# 'ప్రియ'మైన మంచినీళ్ల సీసా



నువ్వు ఎప్పుడూ పక్కనే ఉండాలని ఆశ. అందుకే ఎక్కడికి వెళ్తే అక్కడికి నిన్ను తీసుకెళ్తుంటా. కానీ ఎందు కిలా నన్ను వేధిస్తున్నావ్? బండిలో పెడితే జారిపోతావ్. బ్యాగులో పెడితే కారిపోతావ్. పోనీ నేనే పట్టుకుందాం అంటే మర్చిపోతా. మర్చిపోయి నీ కోసం సినిమా క్లైమాక్స్‌లో హీరో, హీరోయిన్‌ని వెతుక్కున్నట్టు వెతుకుతుంటా. ఏం చేయడం చెప్పు? నిన్ను కొనడం ఇష్టం. కడగడం మాత్రం కష్టం. ముందు బద్ధకం అడ్డుపడుతుంది. తర్వాత నీ మూత పరీక్ష పెడుతుంది. అందులో వేళ్లకు దొరకని జిడునడ ఎంతో తోమనా పోదు. నీలో నీళ్లు పోసి బ్రష్ పెట్టి పైకి తీసేనత చాలు. ఆ సబ్బునీళ్లు నాకు స్నానాలు చేయించేసునతన్నాయ్. ఎందుకిలా? పాతవి పారేయలేను. కొత్తవాటికి ఫ్రిడ్జ్‌లో చోటులేదు. మూతలు విరిగి కొన్ని, అడుగులు కరిగి కొన్ని ఇలా ఎన్నని? సరే నీకు, నాకు ఎన్నయినా ఉండనీ కానీ.. కాసనత ఎప్పుడూ పక్కనే పద్ధతిగా ఉండవోయ్! నా మంచి.. మంచి నీళ్ల సీసా కదూ! మన శరీరంలో నీరు కేవలం 2 శ్రాతం తగ్గినా.. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, సామర్థ్యం తగ్గడం మొదలవుతుంది. సరిపడా నీళ్లు తాగడం జీర్ణవ్యవస్థను, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అధికశక్తిని ఇవ్వడంతోపాటు బరువును అదుపులో ఉంచుకునేందుకు దోహదపడుతుంది. మరి ఎక్కడికి వెళ్లినా వెంట మంచినీళ్ల సీసా తీసుకెళ్తారు కదూ! ◻

# చలివేళ జాగ్రత్తలు

చలి మొదలైంది. చర్మం పొడిబారొద్దని ఎన్నెన్ని జాగ్రత్తలు తీసుకుంటామె. అప్పటివరకూ వాడుతున్న క్రీముల్నీ మార్చేస్తుంటాం. మరి మాడు పరిస్థితేంటి?



చలి ప్రభావం మాడు చర్మం మీదా పడుతుంది. ఫలితమే తలలో పొట్టులా రాలడం, దురద వగైరా. దీన్ని పట్టించుకోవడం మానేస్తే.. కురులు రాలడానికీ దారితీస్తుంది. దీన్ని మనం చుండ్రు అనుకుంటాం కానీ కాదు. అక్కడి చర్మం పొడిబారడం వల్ల వచ్చే సమస్యలివి. తగ్గాలంటే తేమ అందించాలి. ఇందుకోసం జొజొబా, ఆర్గన్ వంటి ఫ్యాటీయాసిడ్లు ఎక్కువగా ఉండే నూనెలను కొబ్బరినూనెలో కలిపి రాయొచ్చు. లేదంటే నచ్చిన నూనెకు లావెండర్, టీట్రీ వంటి ఎసెన్షియల్ ఆయిళ్లను రెండు మూడు చుక్కలు కలిపి రాసుకున్నా మంచిదే. పొట్టు రాలడం కనిపించగానే చాలామంది యాంటీ డాండ్రఫ్ సాంపూలకు ఆరిపోతారు. ఇది మంచిది కాదు. పైగా మాడు మరింత పొడిబారుతుంది. కాబట్టి, సల్ఫేట్లు లేని షాంపూలకు మారండి. ఎంత హాయిగా అనిపించినా వేడి ఎక్కువగా ఉన్న నీటిని స్నానానికి వాడొద్దు. ఇవి తేమను హరించడమే కాదు, జుట్టునీ గడ్డిలా మారుస్తాయి. కాబట్టి, వీటికీ దూరంగా ఉండాలి గాల్లో తేమ తగ్గడం వల్లే ఈ సమస్యలంతా. వీలుంటే ఇంట్లో హ్యూమిడిఫయర్ ఏర్పాటు చేసుకుంటే ఇంకా మేలు. అలాగే హీటింగ్ స్టైల్స్, రసాయనాల ఉత్పత్తులకు ఈ కాలం వీలైనంత దూరంగా ఉండాలి. దాంతోపాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండే అవిసెలతోపాటు గుడ్డు, నట్స్, బాదం వంటివి ఎక్కువగా తీసుకోవాలి. అప్పుడే మాడు ఆరోగ్యంగా ఉండి, కురులూ బలహీనమవకుండా ఉంటాయి. గమనించుకుంటారుగా మరి? ◻

# ఐర్లాండ్ తొలి మహిళా ప్రెసిడెంట్

**ప్రపంచవ్యాప్తంగా మహిళా శక్తినీ నాయకత్వాన్నీ చాటుతూ.. తాజాగా ఐర్లాండ్‌కి అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు కేథరీన్ కొన్నోలీ. మేరీ రాబిన్సన్, మేరీ మెక్ అలీస్‌ల తరవాత ఆ దేశానికి ఎంపికైన మూడో మహిళా ప్రెసిడెంట్ ఈమె!**



'ఐరిష్ భాష పునరుద్ధరణ, వాతావరణ పరిరక్షణ, ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండేలా చూడటం, వలస రాజ్యాల వారసత్వ నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తా'నని ప్రమాణం చేశారు కేథరీన్ కొన్నోలీ. గత బ్రిటిష్ పాలనకు నిలయంగా ఉన్న డబ్లిన్ కోటలో 68 ఏళ్ల ఈ మాజీ న్యాయవాది.. ఐర్లాండ్ 10వ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు తీసుకున్నారు. స్వతంత్ర వామపక్ష శాసన సభ్యులుగా పోటీచేసి మరీ అధ్యక్ష పదవికి ఎంపికవడం చెప్పుకోదగ్గ విశేషం. ప్రతిపక్ష వామపక్ష పార్టీలన్నింటినీ ఏకం చేసి, యువ ఓటర్లను ఉత్తేజపరిచి, అధికార పార్టీ అభ్యర్థి హీథర్ హంఫ్రీస్‌ను 64 శాతం ఓట్లతో ఓడించారు. ఇంతవరకూ ఏ ప్రెసిడెంట్‌కీ ఇంత మెజారిటీ రాలేదట. 'ఏకాభిప్రాయాన్ని వ్యతిరేకించడానికీ భయపడని అధ్యక్షులు ఐర్లాండ్‌కి అవసరమంటూ ఈమె చేసిన ప్రచారం ఫలించిందనే చెప్పాలి. నిజానికి ఐర్లాండ్‌లో అధ్యక్ష పదవి నామమాత్రమే. కానీ ఆ దేశ మూడో అధ్యక్షురాలిగా, తొలి మహిళా ప్రెసిడెంట్‌గా ఎన్నికైన మేరీ రాబిన్సన్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. తరవాత ఆ పదవిలోకి వచ్చినవాళ్లూ ఆ పదవి పరిమితులను విస్తరింపజేసి జాతీయ, అంతర్జాతీయ సమస్యల్ని చర్చించి పరిష్కారం చూపగలిగేలా చేశారు. ఆ పద్ధతినే కొన్నోలీ కూడా కొనసాగించాలని భావిస్తున్నారు. ఈ పదవిలో ఈమె ఏడేళ్లు ఉంటారు.

**తొమ్మితో సంతానం :** ఈమె తండ్రి ఓడలు, పడవల తయారీలో పనిచేసేవారు. తల్లి గృహిణి. వీళ్లకి ఏడుగురు అమ్మాయిలు, ఏడుగురు అబ్బాయిలు. తొమ్మిదో సంతానం కొన్నోలి. తొమ్మిదేళ్ల వయసులో తల్లి మరణించడంతో తండ్రి, అక్కల సంరక్షణలోనే పెరిగారు. 'ఆదర్శ విలువలున్న కుటుంబంలో పుట్టి పెరిగాను. మా నాన్న మమ్మల్ని ఎంతో కష్టపడి పెంచారు. అంత పెద్ద కుటుంబంలో పెరిగాను కాబట్టి అందరి అభిప్రాయాల్నీ గౌరవిస్తూ ముందుకెళ్లడం నాకు సహజంగానే వచ్చింది అంటారీమె. విద్యార్థి దశలోనే వృద్ధులకు చెందిన స్వచ్ఛంద సంస్థలతో పనిచేసిన కొనోనవలి.. సైకాలజీలో మాస్టర్స్ చేశాక కొంతకాలం క్లినికల్ సైకాలజిస్ట్‌గానూ పనిచేశారు. న్యాయవిద్య మీద ఆసక్తితో అదీ పూర్తిచేసి న్యాయవాదిగానూ సేవలందించారు. మారథాన్ రన్నర్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి కూడా. మంచి వక్త. 2020లో ఐరిష్ పార్లమెంట్‌కు డిప్యూటీ స్పీకర్‌గానూ ఎన్నికయ్యారీమె. తాజాగా తనదైన ప్రచార వ్యూహాలతో సోషల్ మీడియా స్టార్‌గానూ మారిన ఈ కొతనత ప్రెసిడెంట్.. ఐర్లాండ్ పాలన యంత్రాంగంలో ఎలాంటి మార్పు తీసుకురానున్నారో వేచి చూడాల్సిందే. ! ◻

# సుబ్రహ్మణ్యషష్ఠి

శివుని రెండవ కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి, కార్తికేయుడు, స్కందుడు, షణ్ముఖుడు, మురుగన్, గుహుడు అనే మొదలగు పేర్లతో పిలవబడుతున్నాడు. మార్గశిర శుద్ధ షష్టిని సుబ్రహ్మణ్య షష్టి అని అంటారు. దీనినే ,సుబ్బరాయుడు షష్టి అని ,తమిళులు దీనిని స్కంద షష్టి అని అంటారు. దేవేంద్రుడు మార్గశిర శుద్ధ షష్టినాడు దేవసేనతో సుబ్రహ్మణ్యస్వామి వారికి అత్యంత వైభవంగా వివాహము జరిపించిన రోజునే "శ్రీ సుబ్రహ్మణ్య షష్టి"గా వ్యవహరిస్తారు. కుమారస్వామి మాతృగర్భం నుండి పుట్టిన వాడు కాదు, కథా క్రమంలో పుత్రుడిగా పార్వతి పరమేశ్వరులు స్వీకరించారు. పూర్వం ముడులోకాలను భయభ్రాంతులచే పీడిస్తున్న "తారకా సురుడు" అనే రాక్షసుని బారి నుండి రక్షణ పొందుటకై దేవతలు బ్రహ్మదేవుని శరణువేడారు. అప్పుడు ఆ బ్రహ్మ వారికి ఒక సూచన చేసాడు. ఈ తారకాసురుడు అమిత తపోబల సంపన్నుడు, బలశాలి కావునా చంపడం మన తరంకాదు కాని ఈశ్వర తేజాంశ సంభవుని వల్లనే వీడికి మరణము ఉంటుంది అనిచెప్పాడు. కావున మీరు శివుడికి హిమవంతుని పుత్రిక అయిన పార్వతీదేవితో వివాహం జరిపించండి. వారికి కలుగు పుత్రుడే తారకాసురుని సంహరించగల సమర్థుడు అవుతాడు అని తరుణోపాయం చెప్పాడు. దేవతలు శివున్నిఒప్పించి పార్వతితో పెళ్ళి జరిపించారు. ఒకనాడు పార్వతీ పరమేశ్వరులు ఏకాంత ప్రణయా నందగా ఉన్నసమయంలో అగ్నిదేవుడు పావురం రూపంలో వారి ఏకాంత మందిరంలోకి ప్రవేశిస్తాడు. అది గమనించిన పరమ శివుడు తన దివ్య తేజస్సు ను ఆ అగ్నిహోత్రునిలోకి ప్రవేశపెడతాడు. దానిని భరించలేక ఆ దివ్య తేజమును గంగానదిలో విడచి పెడతాడు. ఆ తేజము ఆ సమయమందు ఆ నదిలో స్నానమాడుచున్న షట్‌కృత్తికల దేవతల గర్భాన ప్రవేశిస్తుంది. ఆ రుద్రతేజమును వారు భరించలేక పొదలలో విసర్జిస్తారు. ఆరుముఖాల తేజస్సుతో ఒక దివ్యమైన బాలుడుగా ఉద్భవిస్తాడు. ఈ విషయం తెలుసుకున్న పార్వతీ పరమేశ్వరులు రుద్రాంశ సంభూతునిగా ఆ షణ్ముఖుని అక్కున చేర్చుకుని కైలాసం తీసుకుని వెళతారు. ఆరుముఖాలు కలవాడు అగుటవల్ల షణ్ముఖుడని, కార్తికేయుడని, అతడు గౌరీశంకరుల పుత్రుడగుటచే కుమారస్వామి అని, సుబ్రహ్మణ్యస్వామి అని పేర్లతో పిలువబడ్డాడు.

- పాలపర్తి సంధ్యారాణి

# మెరిసే చర్మానికి ద్రాక్ష గింజల నూనె



మచ్చలు, ముడతలు లేని, వృద్ధాప్య ఛాయలు దరిచేరని మృదువైన మెరిసే చర్మం ప్రతి మహిళ కోరిక. అందుకు అనుగుణంగా ఎన్నో చర్మసంరక్షణ విధానాలను పాటిస్తుంటారు కూడా. కానీ ద్రాక్ష గింజల నూనెను వాడి చూశారా.. దీనివల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు నిపుణులు..అవేంటంటే..

✦. దీని తేలికైన స్వభావం అన్ని నూనెల్లా చర్మరంధ్రాలకు అడ్డుపడదు. ఇట్టే చర్మంలో ఇంకిపోతుంది కూడా. జిడ్డూ ఉండదట. అందుకే ఏ కాలంలో అయినా దీన్ని మాయిశ్చరైజర్‌గా ఉపయోగించొచ్చు. మేకప్ తీశాక క్లీన్‌అప్‌లకూ వాడొచ్చట.

✦ ఈ నూనెలోని న్యూట్రియంట్లు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, పాలీఫినాల్స్.. వంటివి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటినిక సహాయపడతాయి. కాలుష్యం వల్ల చర్మంపై పేరుకుపోయే పిగ్మెంటేషన్‌ను తొలగిస్తాయి.

✦ దీనిలో ఉడే లినోలిక్ ఆమ్లం చర్మ రంధ్రాలు ఉత్పత్తి చేసే నూనెలను సమతులనయం చేస్తుంది. తద్వారా ముఖానికి తాజాదనాన్ని అందిస్తుంది.

✦ ఆస్ట్రింజెంట్ ముడతలు, సాగే గుణం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇది అన్ని చర్మరకాలకు అనువైనది. రాత్రుళ్లు నిద్రపోయే ముందు ముఖం చల్లని నీళ్లతో శుభ్రం చేసుకుని రెండు నంఉచి మూడు చుక్కలు అప్లైచేసి.. పది నిమిషాలు తేలికగా మసాజ్ చేస్తే చాలు. మెరిసే చర్మం మీ సొంతమవుతుంది. ◻

# నాటు కోడి మసాలా

ఆసక్తి, అభిరుచి ఉండాలే గానీ.. చికెన్‌తో ఎన్నో రకాలు చేయొచ్చు. నాటుకోడితో మసాలా కూర చేశారంటే ఇంటిల్లిపాదికీ నచ్చేస్తుంది.


**కావలసినవి :** నాటు కోడి మాంసం ఎముకలతో సహా–750 గ్రాములు, ఉల్లిపాయలు–3 టొమాటోలు–4, ఉప్పు–రుచికి తగినంత, వెల్లుల్లి రెబ్బలు–8, అల్లం–అంగుళం ముక్క ఎండుమిర్చి–10, మిరియాల పొడి–టీస్పూన్, ధనియాల పొడి–టేబుల్ స్పూన్, పసుపు–అర టీస్పూన్, నెయ్యి–2 టేబుల్ స్పూన్లు, నూనె టేబుల్ స్పూన్, కొత్తిమీర–గుప్పెడు.



**తయారీ :** చికెన్ ముక్కలను కడిగి, ఉప్పు, పసుపు వేసి అరగంట మ్యారినేట్ చేయండి. అల్లం, వెల్లుల్లి, ఎండుమిర్చి మిరియాలను వేయించండి. అవి చల్లారాక.. మెత్తగా నూరి.. మసాలా పేస్ట్ సిద్ధం చేయండి. ఉల్లి, టొమాటోలను సన్నగా తరగాలి. ప్యాన్‌లో నెయ్యి, నూనె వేసి ఉల్లి తరుగును బంగారురంగు వచ్చే వరకూ వేయించండి. అందులో టొమాటో ముక్కలు జోడించండి. అవి మెత్తగా ఉడికాక. సిద్ధం చేసుకున్న మిర్చి మసాలా పేస్ట్‌ను చేర్చండి. నిమిషం తర్వాత.. మ్యారినేట్ చేసిన చికెన్ ముక్కలు జతచేసి ఐదు నిమిషాలు వేయించండి. కొన్ని నీళ్లు పోసి మూత పెట్టి సన్నసెగమాద 30 నుంచి 40 నిమిషాలు ఉండికించండి. చివర్లో కొత్తిమీర వేసి దించేయండి. నాటు కోడి అయితేనే టేస్ట్ అద్భుతంగా ఉంటుందని గుర్తుంచుకోండి. నెయ్యి వాడటం వల్ల మసాలాకు స్మోకీ ఫినిస్ వస్తుంది. మిరియాలు సరిపడవు అనుకుంటే కొంచెం మోతాదు తగ్గించవచ్చు. కానీ అసలు రుచికి వీటి ప్రభావం తోడవుతుంది. నూనె తేలుతూ బంగారు రంగులో పసందుగా కనిపించే ఈ కోడి కూరను కొత్తిమీర, నిమ్మచెక్కలతో గార్నిష్ చేసి పక్కన అన్నం బౌల్ ఉంచారంటే.. నోరూరిస్తూ ఎప్పుడెప్పుడు తిందామా అనిపిస్తుంది. ◻

తెర

# 'పెద్ది' చికిరి చికిరికి భారీ హైప్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ భారీ పాన్ ఇండియా మూవీ పెద్ది నుండి ఫస్ట్ సింగిల్ చికిరి చికిరి సాంగ్ ప్రపంచవ్యాప్తంగా ఒక వేడుకగా మార్చింది. విడుదలైన నిమిషం నుండే ఈ పాట ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను అదరగొట్టింది. అకాడమీ అవార్డు విన్నర్ ఎ.ఆర్. రెహమాన్ స్వరపరిచిన చికిరి చికిరి ఖండాలలో ప్రతిధ్వనించింది. భాషా సరిహద్దులను అప్రయత్నంగా దాటింది. వైరల్ బీట్‌లు, జానపదమూలాలున్న పల్స్, సినిమాటిక్ సౌండ్‌స్కేప్ ప్రపంచంలోని ప్రతి మూల నుండి శ్రోతలను అలరించాయి. అన్ని భాషల్లో సాంగ్ 100+ మిలియన్ల వ్యూస్ ని క్రాస్ చేసింది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న పెద్ది విడుదలకు ముందే భారీ హైప్ సృష్టించింది. తొలి సింగిల్‌నే గ్లోబల్ చార్ట్‌బస్టర్‌గా మారడంతో, సినిమాపై ఉన్న అంచనాలు ఆకాశాన్ని తాకాయి. రాబోయే ఏడాది పెద్ది బిగ్గెస్ట్ గ్లోబల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'ఆంధ్ర కింగ్ తాలూకా' స్పెషల్ మూవీ



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ ఖిఆంధ్ర కింగ్ తాలూకాఖి తో అలరించబోతున్నారు. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. హైఆక్టేన్ ఎనర్జీ, రొమాన్స్, అభిమానులతో కూడిన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్‌స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. వివేక్ మెర్విన్ స్వరపరిచిన ఈ సినిమా సంగీతం ఇప్పటికే అందరినీ ఆకట్టుకుంది, నాలుగు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా మారాయి. ట్రైలర్ అద్భుతమైన రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలని భారీగా పెంచింది. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలోకి వస్తుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ మహేశ్ బాబు పి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమాకి ఆంధ్ర కింగ్ తాలూకా అనే టైటిల్ పెట్టడానికి కారణం ?**

ఈ టైటిల్ కి చాలా మీనింగ్ ఉంది. అది మీరు సినిమా చూస్తున్నప్పుడు అర్థమవుతుంది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి బయటకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ కి చాలా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది.

**ఆంధ్ర కింగ్ క్యారెక్టర్ కోసం ఉపేంద్ర గారిని తీసుకోవడానికి కారణం?**

రానా గారు ఉపేంద్ర గారితో ఒక ఇంటర్వ్యూ చేయడం చూశాను. అందులో ఉపేంద్ర గారు ఖినేను బయటకంటే సినిమాలోనే రియల్ మనిషిఖి అని చెప్పారు. ఆ మాట నాకు చాలా కనెక్ట్ అయింది.

**ఈ కథ రామ్ గారికి చెప్పినప్పుడు ఆయన రియాక్షన్ ఏమిటి?**


మైత్రి మూవీ మేకర్స్‌కి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సైట్ అయ్యారు. రామ్ గారు అప్పటికే చాలా పెద్ద స్టార్ డైరెక్టర్స్‌తో వర్క్ చేశారు. నేను ఒక సినిమా మాత్రమే చేసిన దర్శకుడిని. ఆయన కాల్ చేసి 20 నిమిషాల్లో కథ చెప్పగలవా అని అన్నారు. నేను అప్పటికే పూర్తి కథని రాసుకున్నాను. ఆయనకి ఏది చెప్పాలి ఏది చెప్పకూడదని రాత్రంతా ఆలోచించాను. ఆయనకి కలిసి కథ చెప్పాను. పూర్తి కథ విన్నారు. తర్వాత మైత్రి మూవీ మేకర్స్ నుంచి నాకు కాల్ వచ్చింది. 'ఆయన ఫస్ట్ సిట్టింగ్లో ఓకే చేసిన కథ ఇదే' అని చెప్పారు. చాలా ఆనందంగా అనిపించింది

# సేతుపతి షూటింగ్ పూర్తి



వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ క్రేజీ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పూరిసేతుపతి షూటింగ్ పూర్తయింది. ఇంటెన్స్ మాస్‌యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రారంభమైన ఈ చిత్రం చిత్రీకరణ చివరి రోజు పూరి, విజయ్ సేతుపతి, చార్మీ కౌర్ మధ్య ఎమోషనల్ మూమెంట్స్ కి సంబధించిన వీడియోను టీం విడుదల చేసిందివీడియోలో, పూరి, మొత్తం యూనిట్‌తో కలిసి పనిచేయడాన్ని తాను ఎంతగా మిస్ అవుతున్నానో విజయ్ సేతుపతి తెలియజేస్తూ, ఈ ప్రయాణాన్ని మెమరబుల్, ఆనందకరమైన అనుభవంగా చెప్పారు. పూరి, చార్మీ తమ భావాలను పంచుకున్నారు.

# 'స్వయంభు' శివరాత్రికి



పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ కార్తికేయ 2తో దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిన నిఖిల్, ఇప్పుడు తన ప్రతిష్టాత్మక 20వ చిత్రం 'స్వయంభు'తో ప్రేక్షకులను ఆకర్షించబోతున్నాడు. భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ హిస్టారికల్ యాక్షన్ ఎపిక్ కి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించారు. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, పవర్ ఫుల్ పాన్‌ఇండియా విజన్‌తో వస్తున్న స్వయంభు నిఖిల్ అత్యంత ప్రతిష్టాత్మక వెంచర్లలో ఒకటిగా నిలుస్తుంది. ఈ రోజు మేకర్స్ భారీ అప్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. రెండు సంవత్సరాల ప్రయాణం,170 రోజుల ఇంటెన్స్ షూటింగ్ తర్వాత ఈ మహత్తర చిత్రీకరణ పూర్తి చేసిందని టీం గర్వంగా ప్రకటించింది.

# అఖండ 2 బ్లాక్ బస్టర్



అఖండ 2లో బాలయ్య బాబు విశ్వరూపం చూస్తారు. ప్రతి యాక్షన్ సీక్వెన్స్‌కి గూస్‌బంప్స్ రావడం ఖాయం: ఫైట్ మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా ఖిఅఖండ 2: తాండవంఖి. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2D, 3D రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.అఖండ 2' ఫైట్స్ ఎంత కొత్తగా ఉండబోతున్నాయి ? అఖండకి మించిన అంచనాలు అఖండ 2 పై ఉన్నాయి. అఖండలో బాలకృష్ణ గారి పాత్రని అఖండగా పరిచయం చేశారు.


# 'ద్రౌపది 2' ఫస్ట్ లుక్

నేతాజి ప్రొడక్షన్స్, జిఎం ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ల మీద రిచర్డ్ రిషి హీరోగా సోల చక్రవర్తి నిర్మింస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపది 2' ఈ మూవీని మోహన్. జి తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. హీరోయిన్ రక్షణ ఇందుచూడన్ పోషిస్తున్న ద్రౌపది దేవీ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ద్రౌపది దేవిగా రక్షణ ఎంతో గాంభీర్యంగా, ఎంతో హుందాగా కనిపిస్తున్నారు. ఆమె కట్టూబొట్టూ, ఆహార్యం ఇలా అన్నీ కూడా మెప్పించేలా ఉన్నాయి. వెనకాల బ్యాక్ గ్రౌండ్‌లో ఉన్న సెట్ వర్క్‌ని చూస్తుంటే సినిమా స్కేల్ ఏంటో అర్థం అవుతోంది. భారీ



బడ్జెట్‌తో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మాత గొప్పగా ఈ మూవీని నిర్మిస్తున్నాడని తెలుస్తోంది.

# 'జిగ్రీస్' 14న రిలీజ్



నాన్న బిజినెస్, అమ్మ గృహిణి. నాన్నకు కూడా సినిమాల్లో నటించాలనే కోరిక ఉండేది. అయితే ఆయనకు వీలు కాలేదు. నేను కూడా చిన్నప్పటి నుంచి నటనపై ఉన్న ఇష్టంతో అష్టాచమ్మా చిత్రంలో హీరో చిన్నప్పటి పాత్రలో నేను నటించాను. కొన్ని షార్ట్ ఫిల్మ్స్‌లో యాక్ట్ చేశాను. మహేంద్ర చక్రవర్తిగారి దగ్గర యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్న తర్వాత సినీ ఇండస్ట్రీలో అవకాశాల కోసం మరింత గట్టిగా ప్రయత్నించాను. RRRకోసం రాజమోళిగారు ఆడిషన్స్ చేస్తున్నారని తెలిసింది. అయితే నాకు చిన్న యాక్సిడెంట్ కారణంగా చెయ్యి ఫ్రాక్చర్ అయ్యిండింది. అయినా కూడా ఆడిషన్ చివరి రోజు అని తెలిసి వెళ్లాను. అప్పటికే చాలా మంది ఆడిషన్స్ చేసున్నారు. నేను ఫ్రాక్చర్‌తో ఉన్నప్పటికీ ఆడిషన్‌లో పాల్గొన్నాను. అది నచ్చటంతో ఆ మూవీలో ఓ చిన్న రోల్ చేశాను. అది ఎడిటింగ్‌లో పోయింది. అయితే ఆ మూవీకి చేసిన ఆడిషన్.. ఆ సమయంలో నా సిట్యువేషన్ ఇవన్నీ నాలో తెలియని కాన్ఫిడెన్స్ పెంచి ఎనర్జీనిచ్చింది. ఎందుకంటే ఫ్రాక్చర్ అయ్యిందిగా నేను వెళ్లకుండా ఉండుంటే అవకాశం నాకు దక్కేది కాదు. కష్టపడ్డాను కాబట్టి అంత పెద్ద సినిమాలో యాక్ట్ చేసే చాన్స్ వచ్చింది. ఏదేమైనా యాక్టర్‌గా నిరూపించుకోవాలనే పట్టుదలకు.. ఇంకా ఎక్కువ కష్టపడితే కచ్చితంగా మంచి అవకాశాలు వస్తాయనే ధైర్యం వచ్చింది. దీంతో 100కి పైగా ఆడిషన్ వీడియోస్ షూట్ చేసి యూ ట్యూబ్‌లో అప్ లోడ్ చేశాను.